Sri Ch. Parahrama Naidu:—The point raised by the Hon. Chief Minister is a point which has already been decided by this House. The question whether we are to obtain explanation before sending it to the Privileges Committee, does not at all arise. It had been our practice and the procedure of this House is that when a Member has made an allegation it is *prima facie* considered true. It may be; there may be other presumptions of law in other forums of examinations, but in so far as this forum is concerned, it had already been laid down that the matter will have to be taken as *prima facie* correct. The mere fact that the other man concerned is a District Collector is absolutely of no consequence. That gentleman is as good as any other citizen and on the other hand the fact he is a District Collector enhances the gravity of his being. So the point that the Hon. Chief Minister has raised is not quite relevant at this stage. We have a laid down procedure and according to that, let that gentleman come to the Privileges Committee if the Hon. Speaker thinks that there is *prima facie* case in respect of breach of privilege. On that aspect I have a brief submission. In so far as the first part of the happening viz., that which relates to the conduct at the meeting, it may be said that it is discourtesy However gross, however abusive, however bad, it is arguable that there is a thin line between refusal and throwing and abuse. The Hon. Speaker may kindly appreciate that between these things the distinction will be very thin. Here it is not merely discourtesy but an aggressive affront an aggressive prevention of the performance of duty. The other aspect of it viz., what happened at the Travellors' Bungalow is a clear undisputable case of breach of privilege. Firstly, the Member was refused interview. There was a G. O. no doubt that discourtesy to a Member is not a privilege. But, Sir, where an interview itself is refused,

interview is a part of performance of our duty. Where an interview is refused merely because he asked this gentleman to make a statement in the presence of a number of persons, does no tmean giving an interview by itself. Inherently means that it shall be a separate interview-an opportunity to represent in the best manner possible in the best menner that he could be understood. The second part of it is much more. The second part is refusal to receive the petition presented by the Member. Refusal to receive .

Mr. Speaker :—All those details have come.

Sri Ch Parasura na Naidu :—It is a straight case of privilege. That is what I submit. I do not want to go into the details So, here is a *prima facie* case of breach of privilege to the Member and of the House. It is a common case of ours. Therefore, at this stage the matter may be referred to the Privileges Committee and the gentleman, however big he may be .... it is unfortunate that these people think that they are the successors of I. C. S. Let him come as any other citizen and let him justify himself and then the facts can be heard.

(శ్రీ కె. లక్ష్మణ బాపూజీ (భువనగిరి):— అధ్యక్షా, బహుశా ప్రివిలేజి కమిటీకి పోయి ఎంక్వయిరీ చేసే అవసరము లేకుండానే ఆఫీసరు కన్సర్న్డ్ నుంచి ఒక పర్సన్ తమ దగ్గరకు రావచ్చును గాక. ప్రివిలేజి మోషను యిచ్చిన శ్రీనివాసులరెడ్డిగారికి సమాధానము కలిగి. అవసరము వుంటే, అడ్మిట్ అయివుంటే the House without sending it to the Privileges Committee can give punishment if it is committed one. Therefore, every case of privilege motion or every privi'ege motion need not be sent to the Privileges Committee. When I say so, I am not suspecting the truth o· the correctness of the version of Sri N. Srinivasulu Reddy. But at the same time, I pers nally feel and there ard such cases in the Parliament and even perhaps in our Assembly previously such cases occurred where the version of the officers concerned was also obtained and thereafter the Speaker decides if it is to be sent to the Privileges Committee. It can be sent or straight away if the officer, supposing he accepts the version of Sri Srinivasulu Reddy and expressess regret; he may even apologise, without sending the case to the Privileges Committee, the House can either condone or take necessary action to punish. Therefore, every case need not be sent to the Privileges Committee for enquiry unless it is disputed. There is no point to send it straight-away to the Privileges Committee. Therefore, it is quite correct when the Chief Minister suggested that the other side version may also be taken before the Speaker decides the future course of action.

(శ్రీ యస్. అమరనాథ రెడ్డి (వాయల్‌పాడు):—అధ్యక్షా, 24వ తేది నాటికి కలెక్టరుయొక్క సమాధానమును కూడ తీసుకొని ఆ పైన స్పీకరు ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆ విధంగా చేయవచ్చును. కలెక్టరుగారు ఫంక్షనుకు రాని విషయాన్ని శ్రీనివాసులరెడ్డిగారు చెబుతున్నారు. ఫంక్షనుకు వారు ఎందుకు రాలేదు. వీరు బ్రాకెక్డ్ వాటర్ సప్లయి స్కీమును ఓపెన్ చేయాలని.....

Sri P. V. Narasimha Rao :—Sir, There is no need to go into all these things As I just submitted in the next two or three days I will get the version of the collector and place before you. Thereafter whatever you want us to do, we shall do

శ్రీ డి. వెంకటేశం (కుప్పము):— అధ్యక్ష, శ్రీనివాసులురెడ్డిగారు చెప్పింది అందరూ విన్నారు. శ్రీనివాసులురెడ్డిగారు ఎంతోబాధపడి ఇక్కడ అది తెచ్చినారు. పెర్సనల్‌గా ఇంటర్‌వ్యూ యిచ్చి తిట్టివుంటే అది వేరు విషయము. అందరిముందు మస్తానా సాహెబుగారు యిచ్చిన పిటిషను వారి మొగాన పడవేయడముతో జరిగిన అవమానము చాలా హృదయవిదారకముగా సభ్యులు యిక్కడ చేసిదీసినపుడు కలెక్టరు మంచి ఎక్స్‌ప్లనేషన్ వచ్చిన తరువాత కన్సిశర్ చేద్దాము అంటే అంతకంటె ఘోరమైన అన్యాయము వేరే వీమీ వుండదు 560 మంది ముందు ఒక శాసనసభ్యుని అవమానపరచిన తరువాత, అవమానపరచినారని గౌరవసభ్యులు చెప్పినతరువాత ప్రివిలేజెస్ కమిటీకి పంపకుండా ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేద్దాము If we are not satisfied let us consider అని చెప్పడము భావ్యమైన పని కాదు. అందువల్ల తప్పనిసరిగా దీనిని ప్రివిలేజెస్ కమిటీకి పంపించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. వి. కె రావు (కాకినాడ):-అధ్యక్ష, జనరల్ ప్రిన్సిపుల్ విషయములో ఉద్యోగులకు శాసనసభ్యులకు మధ్యన సరియైన సంబంధాలు వుండాలంటే దానికి బాధ్యత ప్రభుత్వముమీద వుందని చెప్పాలి. ప్రత్యేకముగా ఈ కేసు విషయము తీసుకొన్నపుడు శాసనసభ్యులు అనేక ప్రజా సమస్యలమీద ప్రభుత్వ యంత్రాంగము ముందుకు తీసుకు వచ్చే పరిస్థితి వున్నప్పుడు మర్యాదగా, గౌరవముగా, హేతు దృక్పథముతో చూడవలసిన బాధ్యత వుంది. అది లేనప్పుడు ఘర్షణ వస్తుంది. వచ్చినపుడు ప్రభుత్వ పక్షము తక్షణమే దానిని తొలగించడానికి చూడాలి ఈ పరిస్థితులలలో ఇక్కడ ఒక విషయము వచ్చినపుడు కోర్టువలె నమ్మవచ్చునా, నమ్మకూడదా అనే దృక్పథము ఎవరికి వుండకూడదు అని నేను భావిస్తున్నాను. ఇక్కడ ఒక శాసన సభ్యుడు తనకు అవమానము జరిగింది అన్నపుడు .... అవమానము జరిగినదా లేదా అనే విషయముమీద విచారించడానికి ఒక మెషినరీ వుంది. ఆ మెషినరీకి సోమోలో రూలు 199 క్రింద స్పీకరుగారు రిఫర్ చేయవచ్చును. ప్రతిపక్షములో వున్న ఒక గౌరవసభ్యుడు తనకు అవమానము జరిగిందన్నపుడు ఇన్వెస్టిగేటింగ్ మెషినరీ ముందుకు వెళ్లాలి అని మనవి చేస్తున్నాను. అధికారినుంచి ఎక్స్‌ప్లనేషను తీసుకొంటాను అని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఆ అధికారి తనకు వున్న సాక్ష్యాలను పెట్టుకొనవచ్చునుకదా. ఇవతల ప్రతిపక్షములో వున్న మా గౌరవసభ్యుడు కూడ తన సాక్ష్యాలను పెడతారుకదా.అందువల్ల 199 రూలును పురస్కరించుకొని తాము దీనిని ప్రివిలేజి కమిటీకి రిఫరు చేయాలని కోరుతున్నాను రూలు 199 క్రింద కానపుడు రూలు 177 క్రింద అన్నమాట, రూలు 177 క్రింద అవతల ఎవ్వరూ అభ్యంతరపెట్టలేదు. రూలు. 177 క్రింద వారు అభ్యంతరపెట్టినట్లయితే ఇక్కడ లీవ్ ఇవ్వడానికి ఉగిన అవకాశము వున్నపుడు అప్పుడు లీవ్ ఇస్తారా లేదా అని ఆయన అడగవచ్చును. ఇక్కడ అనుమతి ఇవ్వడానికి ప్రతిపక్షములోని 25 మంది నిలబడితే డిస్పోజ్ చేసే అవకాశము ఎట్లావుందో చూడవలసిన పరిస్థితి వుంది. ప్రతిపక్ష సభ్యుని అగౌరవపరచడము జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులు అందరూ చెడ్డవారు

అనదము లేదు. ప్రత్యేకముగా వాన్ని పరిస్థితులలో అని సాధారణము, వ్యతిరేక భావము వుంది. ప్రతి యంత్రాగములో నిర్లక్ష్యము చూపించవచ్చు ప్రతి నిమిషము, ప్రతి సెక్షను రక్షణకు గురిఅవ్వే పరిస్థితి వస్తున్నది. ఇక్కడ అపాలజీ క్వశ్చను రానేరాదు ఎ గుచేత అంటే ప్రతిపక్షములో వున్న ఒక గౌరవ సభ్యుడు ఇక్కడ చెప్పినపుడు అది రైట్. రాంగో మేము నమ్ముతున్నాము. ఇటువంటివారిని విచారణకి అపరల ఓ మెషినరీ నిలబెట్టి దానిముందుకు ఇన్వెస్టిగేషనుకు వెళ్లాలి. దాని ప్రూవ్ చేయటానికి ఎవిడెన్స్ వారాలు పున్నవని విశ్వసిస్తున్నాను, ఈ విషయంలో వివిధంగాను కృషి చేస్తున్నామని అరకోపద్దని మనవిచేస్తున్నాను

శ్రీ యు. ఓంకార్ (నరసంపేట): -అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు వివరించిన దాని చరిత్రము దాదాపుగా ఎరిష్కారములోనుహా అంతా ఒక మాటలోనే ఏదో వారికి అనుకూలమైన ఒక్కలిలో చెప్పాడు. ఇది చాలా సీరియస్ మేటర్, పైగా ప్రివిలేజెస్ కమిటీ పున్నది కూడా యిటువంటివి చర్చి చరానికే. అసలు ఎరువు పరిస్థితి తీవ్రంగా వుంది. దాని మీద హౌస్ శ్రద్ధలో కేంద్రీకరించాలి అని అనుకున్నప్పుడు, ముఖ్యమంత్రి గారు, ఒక పాయింటుతో కవిలసిదానికి, యింత చర్చను సాగదీయడం జరిగింది. పోలీసు అధికారుల చేతుల్లో కొంత నుంది మంత్రుల చేతుల్లో నేను కూడా ఎరాభవానికి లోను అయిన మనిషినే, ఏది అయినప్పటికి యీ సమస్య మాత్రము చాలా తీవ్రమైన సమస్య. మీకున్న అధికారాన్ని పురస్కరించుకొని తప్పకుండా దీనిని ప్రివిలేజ్ కమిటీకి పంపించాలి. మంచి చెడ్డలు అందులోనే విచారించబడుతాయని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె. శకుంతలాబాయి(ఎల్లారెడ్డి): -అధ్యక్ష, ఇందులో ప్రివిలేజ్ వుంది మనము అందరము గ్రహిస్తున్నాము. కలక్టర్ హియ్యాడ్ ఎ పైడ్ సర్వెంట్ ....ఒక అసెంబ్లీ మెంబరు అంటే లక్ష ప్రజలకు సచ్ఛ చెప్పి వారి ఓట్లతో ఎన్నిక అయినటువంటి మెంబరు, అటువంటి మెంబర్‌ను ఐ విల్ పుట్ యిట్ లైక్ దిస్ . నపొట్ ఒక పీఠికి మీద కలక్టరుకు అని వేసిన చైర్‌ను ఎం ఎల్. ఎ. తీసి వేసి ఆయన కూర్చోవడానికి అవకాశము లేదు. నేను కూర్చోంటాను అని అన్నప్పుడు హౌ హి ఫీల్స్ అనేది ఆలోచించాలి ఇంత యిస్పల్టి అయిన తరువాత యిన్ని ఆర్డర్స్ వైట్, చేపి, కలక్టరు రాకుంటే, అతను వుండే స్థలానికి వెళ్లి నమయము యివ్వండి అంటే యివ్వలేదు అంటే ఆ కలక్టరుకు యింత గర్వము అహంకారము వుండంటే యీ మినిస్టర్లు ఎందుకు అని అడుగుతున్నాను. ఒక పైడ్ సర్వెంట్ యిది ఒక ఆపోజిషన్ వారికేగాదు, యిక్కడ సభలో కూర్చుండే ప్రతి ఎం.ఎల్ ఎ. కు వర్తిస్తుంది ఇవాళ కాకపోతే రేపు వారు కూడా తీసుకురావచ్చు. మేము ప్రతి విషయములో కలక్టరును తరహిల్దారును అడుగవలసి వస్తుంది. అటువంటప్పుడు పిటిషన్ తీసుకువస్తే ముఖము పైన పడవేస్తే, యింత డైరెక్టు యిన్సల్టు జరిగితే ప్రివిలేజ్ లేదంటే ఏమి అర్థమువుంది ? శ్రీనివాసులురెడ్డిగారు ఒప్పుకొని అక్కడే ఆగిపోయినారుగాని నా లెక్క ఉంటే కలక్టరుకు సరియైన జవాబుచెప్పిఉంటే దాన్ని.I cannot tolerate these things నేను ఒప్పుకునే మనిషినుగాదు, డబ్బు తీసుకొని, పీఠం సంపాదించుకొని

కార్పులో తిరుగుతూ ఫ్లాన్ల క్రింద కూర్చుండే విధంగా గాదు, పల్లెటూర్లకు పోవాలంటే వంద రెండు వందలు ఖర్చు అవుతుంది అయ్యా బాబు అంటే ఎప్పుడైన టీ్ యిస్తే తీసుకోవాలి లేకపోతే జీప్ లేకుండానే పోవాలి. అటువంటి దారుణ గురు అవుతున్నాము. అటువంటి కారణ సభ్యులు పోయి అమ్మా అంటే పర్వాలేదుకుండా పోవడం జరిగింది. మనకు ప్రివిలేజెస్ కమిటీ వుంది, సాంప్రదాయం వుంది, అందు కని దీనిని ప్రివిలేజెస్ కమిటీకి పంపించాలి, కొంచాక్మణ్ చూడాలీగారు, యిది ప్రివిలేజెస్ కమిటీకి పోవడం అవసరము లేదేమో అనుకుంటాను అన్నారు. అది సరిగాలేదు, దీనిని ప్రివిలేజెస్ కమిటీకి పంపిస్తే బాగుంటుందని మరచి చేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ(పెనుగొండ):— అధ్యక్ష, ఇక్కడ రెండు క్వశ్చన్స్ వున్నవి, ఒక సభ్యుడు ఒకకు జరిగిన అన్యాయాన్ని అవమానాన్ని హౌస్ దృష్టికి తీసుకువచ్చినప్పుడు రెండవ సైడ్ వినాలా లేదా, అది విని తీరాలని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. అసలు అక్కడ జరిగింది అవమానము అని సభ్యుడు ఫీల్ అయి హౌస్‌లోకి తీసుకరావడం అంటే అది సామాన్యమైన విషయముగాను, తన డ్యూటీస్‌ను పెర్ ఫార్మ్ చేయడానికి కలక్టరుపద్దకు వెళ్లినప్పుడు, సభ్యుడు అవమానపరచబడ్డాడు అనుకుంటే, అది హౌస్‌లో మూవ్ చేసినప్పుడు పబ్లిష్ అవుతుంది. దీని మీద సభ్యుడు ఎంతో రిస్క్ ఫేస్ చేసి యీ సబ్జెక్టును హౌస్‌కు తీసుకువచ్చారు అనేది గమనించి ఆలోచించాలి. ఒక వ్యక్తి ప్రజాప్రతినిధి, తన డ్యూటీస్‌ను నెరవేయస్తున్నప్పుడు పబ్లసర్ మేటర్‌గాని యితర కార్యక్రమము కాని అయితే అది వేరే విషయము, దానికి వేరే అవకాశము వుంది, అన్యాయము జరిగితే న్యాయము చేసుకోవడానికి తన డ్యూటీస్‌ను నెరవేర్చడానికి కలక్టరు వద్దకు వెళ్లినప్పుడు కలక్టరు అవమానపరిచినప్పుడు ఆ సభ్యుడి పొజిషన్ ఎట్లా వుంటుందో ఆలోచించాలి ప్రతిపక్ష సభ్యుడు అని గాదు, అసెంబ్లీ సభ్యులు ఎవరైనా సభ్యులేగాదు, మంత్రులకు కూడా జరుగుతూ వుంటుంది, ఐ ఎ. ఎస్. ఆఫీసర్సు. సీనియర్ ఆఫీసర్సు మంత్రులను కూడా అవమానపరుస్తూ వుంటారు యివాళ మంత్రి కాకపోవచ్చు, రేపు ఎం ఎల్.ఏ.గా వుండవచ్చు ఇక్కడ క్వశ్చన్ ఏమంటే ప్రజా ప్రతినిధి తన డ్యూటీస్‌ను నెరవేర్చడానికి ఒక వుద్యోగి వద్దకు వెళ్లినప్పుడు ఆయన ప్రవర్తన గురించి ఆ సభ్యుడు సభలో చెప్పుకువచ్చాడు అంటే తెలిక అయిన విషయం గాదు, సభ్యుడు చాలా సఫర్ అయి, యిది పబ్లిక్ దృష్టికి వస్తుంది, కొంత నష్టము వస్తుంది, తన నియోజకవర్గములో అని తెలిసి కూడా అట్లా నష్టపోయి కూడా తన హక్కును రక్షించుకోడానికి యీ హౌస్‌కు తీసుకువచ్చాడని మనవి చేస్తున్నాను. అటువంటప్పుడు కలక్టరు పర్మన్ వినాలి అంటే ఎట్లా ఇక్కడ రక్షణ వుంది, సభ్యుడు తన డ్యూటీస్‌ను పర్ ఫార్మ్ చేయడానికి, ప్రజల కోరికను తీర్చడానికి మంత్రుల వద్దకు కలక్టర్ల వద్దకు వెళ్లతారు, దట్ యీజ్ ఆవర్ డ్యూటీ యాజ్ ఎం.ఎల్.ఎస్. డ్యూటీస్ పెర్ ఫార్మ్ చేసేప్పుడు అధికారులు అడ్డము వస్తే డెఫినెట్లీ యిట్ విల్ కం అండర్ ప్రివిలేజ్. ప్రభుత్వము రెండు జి. ఓస్. యిస్యూ చేసింది. కలక్టర్లు, ప్రజా ప్రతినిధులు వచ్చినప్పుడు తగిన మర్యాదతో వారి భావాలు వినాలి. రూల్సుకు అనుకూలంగా వుంటె చెయవచ్చు. లేకపోతే చేయకపోవచ్చు అని స్పెసిఫిక్ డైరక్షన్స్ జి. ఎ డి. నుండి గత ముఖ్యమంత్రిగారు యిచ్చినటువంటి డైరక్షన్స్ వుండగా, వాటిని వాయలేట్ చేయడం రెండవది, సభ్యుడిని అవమానపరచడం

జరిగింది. ఆయన అవమానపరచబడ్డాడని బాధపడుతున్నాడు, తమరు దయచేసి యీ విషయాన్ని సీరియస్‌గా ఆలోచించి స్ట్రేట్‌ఎవే కమిటీకి పంపించాలి. ముఖ్యమంత్రి గారు తీసుకువచ్చే సమస్యలు గాని యితరులు చెప్పే సమస్యలు గాని రెడ్డిగారు తీసుకు వచ్చే సమస్యలు గాని ప్రివిలేజెస్ కమిటీలో ఫ్యాక్ట్స్‌నుబట్టి డిసైడ్ అవుతుంది, అందుకవి దీనిని ఆ కమిటీకి పంపించాలని కోరుతున్నాను

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు) :—అధ్యక్షా, ఇది చాలా యింపార్టెంటు యిస్యూ. పీపుల్స్ డెమొక్రాటిక్ గ్రూపు తరపున మా అభిప్రాయము తెలియ జేస్తున్నాను ఇక్కడ ఇస్యూ వుంది, యిది నిజమా అబద్ధమా అనే సంగతి కాదు, అది యిప్పుడు స్టేజిలో లేదు, రూల్స్ ప్రకారముగా ప్రివిలేజస్ కమిటీకి వెళ్ళినప్పుడు నిజమా అబద్ధమా అనేది తరువాత తేలుతుంది. నిజము అని తేలితే పనిష్‌మెంటు అవుతుంది, అబద్ధము అని తేలితె ప్రివిలేజ్ అవసరము వుండదు. ఇక్కడ చిన్న డిఫికల్టీ గమనించాలి, జ్యుడిషియల్ ప్రొసీడింగ్సుకు హౌస్ ప్రొసీడింగ్సుకు తేడా వుంది. జ్యుడిషియల్ ప్రొసీడింగ్సు ఎలిగేషన్స్ చేసినప్పుడు, అదరు సైడ్ వివి, రెండు విషయాలు ఆలోచించి ఒక నిర్ణయము తీసుకోవడం జరుగుతుంది, కాని యిక్కడ మెంబర్సుకు ఒక ప్రివిలేజ్ యిచ్చారు, ఆ ప్రివిలేజ్‌నుబట్టి మెంబరు ఒక ఎలిగేషన్ చేసినప్పుడు అంతవరకే రన్ ఫైన్ కావాలి గాని దానిమీద ఆఫీసరు దగ్గర నుండి ఎక్స్‌ప్లేనేషన్ తీసుకొని అది నిజమా యిది నిజమా అని స్పీకరుగారు ఆలోచించడము గాని లేకపోతే హౌస్‌లో డిస్కషన్‌కు పెట్టడము గాని గాదు, ఇప్పుడు వచ్చినటువంటి మేటర్‌నుబట్టి యిది ప్రివిలేజ్ అవుతుందా కాదా అనేంతవరకే రన్ ఫైన్ కావాలి కాని దానికి ఒక స్టేటుమెంటు యిప్పించి నిజనిజాలు బోయేటటువంటి స్టేజి ప్రస్తుతము లేదని భావిస్తున్నాను. మేటర్‌నుబట్టి చూస్తే యిది ప్రివిలేజెస్ కమిటీకి పంపించవలసిన అవసరము వుందని భావిస్తున్నాను. ఎందకంటే యీ డిఫికల్టీ—అబ్జెక్షన్ మెంబర్స్‌కు వస్తే అవతలివారు సంతోషించడము గాని లేకపోతే అవతలివారికి కష్టము వస్తే మేము సంతోషపడే సమస్య గాదు, యిది అందరికి సంబంధించిన సమస్య. యీనాడు కలక్టరు అన్నాడు, యీ రకంగా పోతే తరువాత విషయాలలో ప్రతి ఆఫీసరు కూడా అటువంటి ఒక దృక్పథాన్ని తీసుకునే ప్రమాదము వుంది. అడ్మినిస్ట్రేటివ్‌గా చాలా నిరంకుశంగా వుంది. ప్రతివారు పడుతున్నారాధే. అటు కాంగ్రెస్‌వారు కూడా యీ బాధపడుతున్నారు, యిది అందరికి సంబంధించిన విషయము గాబట్టి స్టేటుమెంటు గాకుండా వున్న మేటర్ సరిపోతుంది. అందుకవి దీనిని ప్రివిలేజ్ కమిటీకి పంపించవలసిందిగా కోరుతున్నాము.

మిన్టరు స్పీకరు :—ఈ సమస్య వచ్చినప్పుడు, సభ్యులు—ప్రతిపక్ష సభ్యుల సమస్య కాదీయండి, లేదా అధికారపక్ష సభ్యుల సమస్య కాదీయండి, ప్రివిలేజ్‌కు సంబంధించినంతవరకు మనము ఎప్పుడు ఆ విధంగా చూడకూడదు.....

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజి (భువనగిరి) :—నేను చెబుతామనుకున్నాను, ప్రొజెరీ బెంచెస్ నుండి ఆ విధంగా మేము ఆ విషయం చూడతం లేదని, అందుకని ఒక నిమిషము సైము యివ్వమని అడిగాము, మేము చెబితే గౌరవంగా వుంటుంది, మా తరపున తమరు.....

మిస్టరు స్పీకరు :—ఎవరు చెప్పినా ఒకటే.....

శ్రీ సి. వి. కె. రావు :—ఎవరు చెప్పినా వాస్తవము వాస్తవమే.....

మిస్టరు స్పీకరు :—శ్రీనివాసులు రెడ్డిగారు జరిగినటువంటి విషయము చెప్పారు. ఇతర గౌరవసభ్యులు యిది అందరి శాసనసభ్యులకు సంబంధించి వుంది అన్నప్పుడు. మీరు కానీయండి లేకపోతే యిటు పక్షములో వున్నవారు కానీయండి, సభ అంతా కూడా దీనిని ఎంత తీవ్రంగా ఆలోచిస్తున్నదో లేదా దీనిపైన బాధ కలుగజేస్తున్నదో. దానిలో నేను కూడా భాగస్వామిని అనేటటువంటిది మీకు చెబుతున్నాను. అసలు ఇందులో ఏ విషయం నమ్మడము, ఏ విషయం నమ్మకపోవడం అనేది లేదు. అటువంటి భావమే ఉంటె యీ సమస్య ఇప్పుడు అక్కరలేదనవచ్చు. శ్రీ సి. వి. కె. రావుగారు చెప్పిన రూలు ప్రకారంగా నిరాకరించవచ్చు, అనుమతించవచ్చు. కాని నేను కూడా ఇది తీవ్రమయిన సమస్యగా భావించి మనం ఒక నిర్ణయం తొందరబాటు లేకుండా చేయాలనే ఉద్దేశంతో సభముందు యీ సమస్య తీసుకుని రావడం జరిగింది. ఇప్పుడు ఇందులో ఉన్న ముఖ్యాన్ని గుర్తించి చాలా జాగ్రత్తగా చూడాలనే విషయం అందరూ చెప్పారు. యీ విషయాలు మనస్సులో ఉంచుకుని మనం యీ సభలోకాని బయటకాని వచ్చిన విషయాలను మనం ఇంకా అతి జాగ్రత్తగా చూడాలి. దానికి తొందరబాటులేకుండా జరిగిన విషయాలను సాకల్యంగా ఆలోచించి ఒక న్యాయమయిన నిర్ణయానికి వచ్చామనే భావంతోమనం ఉంటె యీ సభయొక్క గౌరవము. హుందాతనమూ ఇంకా పెరుగుతాయి. మరొక విషయం ఉంది. శ్రీ శ్రీనివాసులు రెడ్డిగారు యీ విషయాన్ని నాకు పంపించినప్పుడు ఆయన నాతో చర్చించారు. చాలా గౌరవంగా హుందాతనముతో యీ సమస్యలోవి లోతుపాతులు తెలుసుకొనడానికి ప్రయత్నించాను. వారు హుందాగా ఒకమాట చెప్పారు. నాకు వారు చెప్పిన మాటలో సందేహం కాని అనుమానంకాని అవాస్తవికతగాని ఏమీ కనిపించలేదు. వారు ఇంకా సభయొక్క హుందాతనం పెరిగేట్లుగా అవసరమయితే మీరు ఒక నిర్ణయానికి వచ్చేముందు తమకుతోచినరీతిలో సమాచారం తెప్పించండి అనేది చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా అధికారిని పంపించి విచారణ చేయడంగాని వారి ఎక్స్‌ప్లనేషన్ తెప్పించి నేను నిర్ణయానికి వచ్చే సమస్య లేదు. కాని మరొక పోర్టు ద్వారా ఇండిపెండెంటుగా అక్కడ ఏమి జరిగింది అనే విషయాలను అంత శంపె అధికారంలోఉన్న మరొకరిద్వారా సమాచారం తెప్పించి నాకు అందచేయడానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. కనుక ఒక నిర్ణయానికి వచ్చేముందు కొంత అవకాశం ఇచ్చినట్లుగా ఉండడం కొంత అవసరం. భవిష్యత్తులో.....

Sri Ch. Parasurama Naidu (Parvathipuram) ;—Sir, you will kindly excuse me At this stage, I am sorry you are self-contradictory. On one side you were pleased to say prima facie the statement of Mr. Srinivasulu Reddi is to be accepted and you are again stating that the facts will have to be ascertained from one source or the other. So, it casts doubt on this point.

Mr Speaker :–Do you want that I should disbelieve the member? I have great respect for the member.

Sri Ch. Parasurama Naidu :--I have no doubt, you give consideration to the member's statement, at that stage of the member. If there is a prima facie case for privilege, it will have go to he Privilege Committee. Let there be no distinction as between citizen and citizer. Whatever it is, it is a question of prestige before the House. Whether there is a prima facie breach of privilege or not, will have to be decided. So the matter will have to go to the Committee. There is no question of obtaining information or ascertaining it through any source, which is an invidiou procedure, having regard to the dignity of this house.

శ్రీ వంకా సత్యనారాయణ :—తమరుచెప్పినదానికిమేము బద్ధులయి ఉంటాము. అయితే తమరు అధికారిని పంపించడమంటె అది ఒకప్రసిడెంటు అవుతుంది. కాబట్టి తమరే వారిని ఇక్కడకురప్పించి విచారణ చేయించమనికోరుతున్నాను. ఇంకొ కేసు విషయంలో అలాగ చేశారు.

మిస్టర్ స్పీకర్ :—నేను ఇంకా చెప్పలేదు. మధ్యలో ఇంటరప్టు చేశారు. You leave it to me. I will go in detail further into the matter. I will bear in mind all the speeches made by the Members and come to a conclusion and then take necessary action. Leave that matter at that stage.

శ్రీ డి. వెంకటేశం :—అసభ్యంగా ప్రవర్తించినందువలన సభ్యులు అవమానాన్ని భరించలేక సభలోచేప్పినప్పుడు దెలి ఈజ్ డేంజరస్ అనేసాకుతో తమను రిక్వస్టుచేశాము. తమరే ఒక డిసిషను తీసుకోవాలని కోరుతున్నాను.

re : Defective seating arrangement in Parade grounds on 15th August, 1972.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజి :—నిన్నజరిగిన ప్రివిలేజి విషయం అసలు ఎవరూ చెప్పలేదు.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షి, నిన్నటిరోజున ఆగస్టు 15 వ తేదీన సికింద్రాబాదు పెరేడ్ గ్రౌండులో పొగ్రాములు చూడడానికి యం. యల్. ఎ.ను యం. యల్. పిలను అందరకూ ఆహ్వానించారు. తమకు తెలుసు, సమావేశ స్థలానికి 20 నిముషాలు ముందుగావచ్చి సీట్లులో కూర్చోవాలని వ్రాశారు. 20 నిముషాలేకాదు 30-40 నిముషాలు ముందుగా అక్కడకు వెళ్లాము. అప్పటికే షామియానాలో ఉన్న కుర్చీలన్ని నిండిపోయినాయి. వెనుకగా నిలబడ్డాము. మేము 50 మందివరకూ యం. యల్. ఎ లము- యం. యల్. పీలమూ కలిసి చెంటు అంతా వెదికాము. ఎక్కడా కుర్చీలు కాళీగాలేవు. మంత్రులకు ఇతర అధికారులు కూర్చున్న స్థలములో నిలబడితే పోలీసులు వెనుకకు నెట్టారు. తరువాత తమరు కూర్చున్న షామియానాలోకివచ్చి గ్రౌండులో కూర్చున్నాము. తమరుచూచారు. అక్కడ ముగ్గులు వేశారు, ఏమయినా జీపులూ కారులూ రావచ్చునని కొందరను వెనుకకు తీసుకనిరావడం తటస్థించింది. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు రావడం వెంటనే ప్లాగ్ హాయిస్టింగు చేసే స్థలానికి వెళ్లడం అక్కడ ఇంకా ఎక్కువగా తోయబడడం ఇలాంటి పరిస్థితులు అన్నీ జరిగాయి. శాసనసభ్యులను పిలువకుండా ఉండినా బాగుండేది, పిలచి

నప్పుడు ప్రత్యేకమైన స్థలం కేటాయించి కుర్చీలు వేయకపోయినా జంఖానాలు వేసి అయినా కూర్చోపెట్టే అవకాశం కలుగజేస్తే బాగుండేది. ఇలా చేయడం ఇక్కడే కాదు ఆధ్యక్ష, ఇంతకుముందు కూడా ఇటువంటివి అనేక పర్యాయాలు జరిగాయి. ఈ హౌసులో అటువంటి చర్యలుకూడా జరగడం తటస్థించింది. అక్కడ ప్లాగ్ హాయిస్టింగు చేసేదానికి కడిప్రక్కన కుర్చీలువేసి ఉంచబడింది. అది కేవలం అధికారుల కొరకు ఉంచబడిన స్థలం. అక్కడ ఎలాంటి రష్ లేదు. అక్కడ చాలా మంచిగా ఉంది. అక్కడ అటువంటివారిని కూర్చో పెట్టడం అలాంటివన్ని జరిగి పోయాయి. ఈ కారణంగా ఈ లెజిస్లేటర్సును పిలవడం అవమానపరచడం ప్రభుత్వానికి తగిన పనికారు మీరు సరైన ఏర్పాట్లు చేయని పరిస్థితి ఉంటే పిలవకుండా ఉండడం న్యాయం కాని మీరు పిలచినప్పుడు ఈ ప్రకారంగా అవమానం చేయడం సరైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఈ దృశ్యాన్ని సభాధ్యక్షులైన మీరు స్వయంగా చూశారు. కాబట్టి ఇలాంటి విషయాలు ఇట్లా చేసినందుకు బాధ్యులైన అధికారులమీద సరైన చర్య తీసుకోవలసిందిగా ఎమద్వారా సభాదృష్టికి, ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్ష, ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు ఇటువంటి సంఘటన జరిగితే ఈ సభలోనే ముఖ్యమంత్రిగారికి చెప్పాము. ఇకముందు ఇటువంటి సంఘటనలు జరుగకుండా చూస్తామని ముఖ్యమంత్రిగారుచెప్పారు. శ్రీ రంగాదాసు గారు చెప్పినట్టుంటి ఇబ్బంది మాకందరికికలిగింది. నిన్న లాల్‌బహదూర్ స్టేడియంలో కూడా ఫంక్షను పెట్టారు. అక్కడ ఒక ప్రక్క లెజిస్లేటర్సుకని ఒక బోర్డు పెట్టారు. మేము అక్కడికి పోయేదప్పటికి కుర్చీలు ఖాళీ లేవు నిలబడి ఉన్నాము. అక్కడ కనుసెరస్టు ఆఫీసరు ఉన్నాడు. ఆయనను పిలిచి ఇక్కడి లెజిస్లేటర్సుకని బోర్డు పెట్టినారు ఇక్కడ కూర్చున్న వాళ్లంతా లెజిస్లేటర్సేనా అని అడిగినాను. లేదండి, వాళ్లకు కార్డు ఇచ్చారు వాళ్లు తీసుకుని వచ్చారు. మేము ఏమి చేస్తామని అన్నారు. శ్రీ రంగదాసుగారు చెప్పినట్లు లెజిస్లేటర్సును పిలువకుండా ఉంటే చాలా మంచిది. పిలిచినప్పుడు వాళ్లకు సెపరేటుగా అరేంజ్‌మెంట్సు చేయాలి. వాళ్లు అలస్యంగావచ్చినా కూర్చుంటారు; తొందరగావచ్చినా కూర్చుంటారు. ఈవిధంగా అరంజ్‌మెంట్సు చేయకుండా మెంబర్సును పిలవడంఎందుకు; మేము అక్కడనిలబడి ఉండగా కుర్చీలుకూడా తీసుకొని వచ్చి వేయడానికిలేదు. నిలబడి నిలబడి ఆఖరికి మేమే కుర్చీలు తీసుకొనివచ్చి వేసుకొని కూర్చున్నాము. ఇలా ఆఫీసర్సు ఎందుకని చేస్తున్నారు; కావాలనివారు చేస్తున్నారు. మొన్న ఇటువంటి సంఘటన గురించి హౌసులో వచ్చింది. మరల పెరెడ్ గ్రౌండులో అదేగతి. తరువాత లాల్‌బహదూర్ స్టేడియంలోకూడా అదేగతి. దీనివిషయంలో కన్‌సరన్డు ఆఫీసర్సు ఈ విధంగా ఎందుగా చేస్తున్నారు; వాళ్లపై గట్టిగా యాక్షను తీసుకోవాలి. మీరు ఏ ఫంక్షను పెట్టినా ఈ 280 మెంబర్సుకు సీట్సు ఉండేట్లు చేయాలి. మేము గంటల తరబడి నిలబడినా మమ్మలిని అడిగేవారెవరూలేరు. మీరు అలా అరేంజిమెంట్సు చేయకపోతే మమ్మలిని అవాయిడ్ చేయండి. పిలిచినప్పుడు రానీయండి. రానీయకపోనివ్వండి 280 సీట్సు ఉండాలి. అలాచేస్తే మేము ఎప్పుడొచ్చినా కూర్చోవడానికి అవకాశం కలుగుతుంది. ఇప్పుడు పెరెడ్ గ్రౌండులో

జరిగినటువంటి అవమానం మీరు స్వయంగా చూసారు. లాల్‌బహదూర్ స్టేడియంలో కూడా నిన్న అలాగే జరిగింది. దాని విషయంలో కన్‌సెర్డ్ ఆఫీసర్స్‌పై ఏమిచర్యలు తీసుకుంటారు ? ఎందుకు ఈ విధంగా జరిగిందో మాకు రిప్లయి ఇవ్వాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మొన్న నిన్న జరిగిన రెండు ఘట్టనలకూ నేనుఉన్నాను. జి. ఏ. డి నుంచి మాకు ఇన్‌విటేషన్సు వచ్చాయి ఒక అర్ధగంట ముందు రండి మీకు సిటింగు అరేంజిమెంటు ఉంటుంది అని చెప్పారు లేకపోతే అంతకుముందు అందరితో పాటు ఎక్కడో మూర్చాన్ని చూసేవాళ్లం. ఇక్కడ ఎమ్. ఎల్. ఏలకు అరేంజిమెంటు ఉంటుంది. అనే దృష్టిలో వెతుక్కుంటూ పోయాము. ఎక్కడ ఉందోకూడా మాకు అర్థంకాలేదు నాకు తెలిసినంతవరకు అక్కడ జరిగినపని ఏమంటే ఆఫీసర్లు వాళ్లకు కావలసినటువంటి సామానంతా చక్కగా అరేంజిమెంటుచేసుకొని ఇంకా మిగిలి ఉంటే అందరిని తీసుకొనివచ్చి అక్కడ బాగా క్రిక్కిరిసేటట్లు కూర్చోపెట్టారు. వెళ్లిన ఏ ఎమ్. ఎల్. ఏకు అక్కడ సీటు ఉందని చెప్పడానికి అవకాశం లేనటువంటిపరిస్థితి చేశారు. ఇలా ప్రతిసారి జరుగుతూ ఉంటున్నది. వాళ్లను కొంచెము తీవ్రంగా మందలించకపోతే ఈ శాసనసభ్యులంటే ఎంత గౌరవం ఉందో అర్థం అవుతుంది. తరువాత నిన్న లాల్‌బహదూర్ స్టేడియంకు వేళ్లినప్పుడు అక్కడ లెజిస్లేటర్సుకు ఒక బ్లాకు నిర్ణయించి బ్లాకు ఎ అని చూపించారు. మమ్ములను పిలిచినప్పుడు మినిస్టర్లు మానుంచి సెగ్రిగేట్ అయ్యారు అనుకున్నారో మినిస్టర్లనుంచి మమ్ములను సెగ్రిగేట్ చేయాలని అనుకున్నారో కాని మినిస్టర్లసీట్సు. గెస్ట్సుసీట్సు ఇవన్ని వేసుకొని దానివెనుక ఒకటి, రెండు వేలమందికి కుషన్ సీట్సు వేయించుకున్నారు. ఎమ్. ఎల్. ఏలకు ఇనపకుర్చీలు తీసుకొనివచ్చి ఒక ప్రక్కన పడేశారు. మినిస్టర్లకు శాసనసభ్యులకు మధ్య ఇంకో కాటగిరిని సృష్టిస్తున్నారు. అక్కడకూర్చున్న వాళ్లలో ప్రెస్ కరస్పాండెంట్సుకూడా ఉంటారు. వారికి ఎక్కడ ఇచ్చినా అభ్యంతరం లేదు. వెనుక ఉన్నవాళ్లలో ఎన్నో తరగతులవాళ్లుఉన్నారు. వాళ్లకు మినిస్టర్ల వెనుక చక్కగా కుషన్సులో అరేంజిచేసి ఎమ్. ఎల్. ఏలకు వేరే రకంగా చేయడం బాధ్యతతో చేసే పద్ధతికాదు. ఇంతకుముందు రవీంద్ర భారతిలో ఇటువంటి సమస్య ఒకటివస్తే గవర్నమెంటు కొన్ని స్టెప్సు తీసుకున్నది. అందుకని మినిస్టరులు. మినిస్టరుల తరువాత ఎమ్ ఎల్. ఏను ఉండే పద్ధతి ఉండాలి. కాని మధ్యలో ఇంకో కాటగిరిని సృష్టించిపెడితే శాసన సభ్యులను తగిన పద్ధతిలో చూసినట్లుకాదు, ప్రభుత్వం ఇది సీరియస్‌గా తీసుకొని దానిమీద నిర్దిష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అక్కడనుంచి ప్రొసెస్షన్‌తో బయటికి వద్దామని అంటే అగస్టు 15 అయిపోయింది. ఇండిపెండెన్సు సెలిబ్రేషన్సు జరుగుతూ ఉన్నప్పుడు అటువంటి సంఘటనలు జరగడం మాకు మనస్కరించక అక్కడ కూర్చున్నాము. చివరకు మినిస్టర్లకు థాంక్‌లేకవారు ఇబ్బంది పడవలసివచ్చింది, అది మేము చేయాలని చేసినటువంటిపని. అందుచేతవారు అలా చేయడం గౌరవానికి భిన్నంగా ఉంది. కాబట్టి ఇటువంటివి జరగకుండా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ :—అధ్యక్ష జరిగింది చాలా ఘోరంగానేఉంది. అయితే సాయంకాలం కార్యక్రమంలో మాత్రం మంత్రివర్యులకు అసెంబ్లీ సభ్యులు

శిక్షించారు. మళ్లీ ఇంకా శిక్షించే అవసరం ఉండదు. కాని ఇది కేవలం నారీ అనే దానితో అంతం కావలసినటువంటి సంగతికాదు. ముఖ్యమంత్రిగారులేచి I regret for the things happened, అనేమాట అంటారు. దానితరువాత మేముకూడా ఊరుకుంటాము. కాని ముందరి సంగతి ఏమిటి? ప్రధానమంత్రిగారు వచ్చినప్పుడు బేగంపేటలోకూడా ఇదే పరిస్థితి జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రిగారు ఇటుముందు జరగకుండా చూస్తామని అన్నారు అది ముఖ్యమంత్రిగారు కాని మంత్రులు కాని స్వయంగా నిలబడి చూసుకునే పరిస్థితికాదు అది అడ్మినిస్ట్రేషనుకు సంబంధించినటువంటిది. అడ్మినిస్ట్రేషను చాలా ఆధ్వాన్నంగా అయిపోయిందని చెప్పడంలో నేను ఏమీ సందేహించడంలేదు ఏదైనా ఇండివిడ్యుయల్ కేసులలో ఆఫీసర్సు టాస్క్స్ఫర్సు విషయంలో అసెంబ్లీ మెంబర్సుపోతే అది బాగుండదు కొందరు పోతున్నారని ఆఫీసర్సు చెబుతున్నారు అది కాకుండా పబ్లిక్ మాటర్సులోకూడా రిప్రజంటుచేస్తే రెస్పాన్సు ఉండేటటువంటి వ్యవహారంలేదు. నిన్న జరిగినటువంటి ఫంక్షనులో మంత్రి వర్యులకు కొన్ని సోఫాలుపేసి వాటికి వెనుకి ఆఫీసర్లు చాలా సోఫాలు నిపేసుకున్నారు. లెజిస్లేటర్సుకు అక్కడ అందరికు కేవలం ఐరన్ ఫోల్డింగ్ చైర్స్ మాత్రమే వేశారు. తరువాత మంత్రివర్యులు కూర్చొన్నటువంటి బాకులో ఎనకి వెనువైపున చూస్తే పిల్లలు, జల్లలు, వి. ఐ పి లనే పేరుతో గాయేవారు కూడా ఉన్నారు. వి ఐ. పి లు అంటే ఎవరు? ఒ వైపు సోషలిస్టు పేట్రన్ అఫ్ సొసైటీ అండ్ యిక్వాలిటీ అనే మాట మాట్లాడుతూ భేదభావం పెట్టడమే అవుతుంది నేను ఒక సలహా ఇవ్వదలచినాను, ఇకముందు మీరు ఎవరికి సోఫాలు వేయించకండి. ఎంత పెద్ద వి ఐ పి. వచ్చినా కాని వాండరికి ఫోల్డింగ్ చేర్స్ అరేంజ్ మెంటు చేయించండి. కొంతపు ఆ ఫోల్డింగ్ చేర్స్ మీద వారు కొంతసేపు కూర్చోవడానికి ఇబ్బంది ఏమిటి? లేకపోతే ప్రతి ఫంక్షనుకు వ్రంటుకు కొన్ని సోఫాలు వేసి వాటికి కొద్దిగా వెనుక వైపున కొన్ని చేర్స్ పెటండి ఇంకొక సిస్టమ్ ఏమిటంటే మంత్రివర్యులకు వారితోపాటు వారి ఫామిలీకి కూడా అరేంజ్ మెంటు చేస్తారు. ఆట్లాగే వి. ఐ పి లు వారి పిలలను అందరిని తీసుకొని వస్తారు. అదే మాదిరిగా లెజిస్లేటర్స్ కూడా వస్తారని ఆనుకున్నప్పుడు సీట్స్ రిజర్వేషన్. వీరికి పేరు పిస్టర్ అండ్ మిసెస్‌తోనైనా కాని సీట్ రిజర్వ్ చేసి ఇంకా వారితో పిల్లలు ఉన్నట్లయితే వెనుక ఉన్న కొన్ని సీట్సు వదలిపెట్టినట్లు ఉంటే లెజిస్లేటర్సు అందరూ సక్రమంగా సీట్సు ఆక్రమించుకొనే అవకాశాలు కలుగుతాయి. ఆ పద్ధతి లేదు. ఇప్పుడు ప్రొటకూల అంటే ప్రొటకూల అన్నంతవరకు మినిస్టర్లు. స్పీకరు, స్పీకర్ అండ్ చైర్మన్ ఆఫ్ ది కౌన్సిల్. హైకోర్టు జడ్జిలు వీరి విషయంలో ఉంది. వీరి విషయంలో యే ప్రొటకూల అబర్వ్ చేసిన అన్నిచోట్ల చేసినట్లు అవసర కాదు రాష్ట్రపతి వచ్చినప్పుడు రిసీవ్ చేయాలంటే ఇటువంటివి ఉండవచ్చును. మినిస్టర్స్ లెజిస్లేటర్స్ ఒక ప్రక్కన ఉండడం, లేకపోతే మినిస్టర్స్ జడ్జెస్, చైర్మన్ మరియు స్పీకర్‌ను ఒక కేటగిరిలో ఉంచిన తరువాత వెనుకవైపు ఒక భాగంలో లెజిస్లేటర్సును ఇంకొక భాగంలో ఆఫీసర్సును, ఇంకొక భాగంలో పబ్లికును యేదో విధంగా ఎడ్జస్టు చేయండి. కాని లెజిస్లేటర్సుకు ఒక సిస్టమ్ ఏర్పర్చడం చాలా అవసరం. లేకపోతే చాలా అవమానకరంగా అక్కడకు వెళ్ళడం, వెళ్ళిన తరువాత అవమానం జరిగిందని

లెజిస్లేటర్స్ మరల అనుకోవడం వీటిని సీరియస్‌గా ప్రభుత్వాధికారులు గమనించక పోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. దీనికి ప్రివిలేజ్ మోషన్ యిచ్చినట్లయితే యీ ప్రివిలేజ్ మోషన్‌కు కేవలం సారి అని అనడం కాకుండా కన్సర్న్‌డ్ ఆఫీసరు ఎవరు ? ఆ కన్సర్న్‌డ్ ఆఫీసరు దానిని ఎందుకు ఫాలో చేయలేదు ? వారిని శిక్షిస్తేనే దారికి వస్తారేమోనన్న విషయం గమనించవలసిన అవసరం ఉంది ముందు ప్రభుత్వం ఏ విధంగా భారం వహించదలచుకుందో స్పష్టం చేయడం చాలా అవసరం అని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. అప్పన్నదొర :— నేను కొంతవరకు అదృష్టవంతుడను. ఎందుచేత నంటే నేను పెరేడ్ గ్రౌండ్‌కు వెళ్లలేదు. కారణం మాకు యిన్విటేషన్స్ రాలేదు. 14వ తారీకున సెషన్స్ తెలిసికూడా ప్రభుత్వం మా యిళ్లకు కనీసం ఒక యిన్విటేషన్ కాఫీ డ్రాప్ చేయకపోవడం రాత్రి 12-12 నిమిషాలకు సెషన్స్ అయిపోయిన తర్వాత లెజిస్లేచర్ సెకరట్రీగారిని బ్రతిమాలి 2 కారు పాస్‌లు తీసుకోవడం మాకు ఖర్మ పట్టింది. నేను ప్రొద్దున్న లేచి ఆలోచించాను. అక్కడ కూడా యిట్లాగే ఉంటుందని వెళ్లడం మానివేస్తే బాగుంటుందని మానివేసినాను. వెళ్లినటువంటి మిత్రులంతా మీకు సవినయంగా మనవిచేశాను. కేవలం యిది ఆఫీసర్ల తాలూకు అహంభావం అని నేను నిర్మోహమాటంగా చెబుతున్నాను. వారికి నాన్ ఆఫీషియల్స్ అంటే యేవిధమైనటువంటి మర్యాదకూడా లేదు. ఇదే జిల్లాలలో, పోలీస్ స్పోర్ట్సులో లేకపోతే జిల్లా ఫంక్షన్స్‌లో కూడా వారి తాలూకు ఆఫీసర్ల ఒక విధంగా రిసీవ్ చేసుకోవడం, నాన్ ఆఫీషియల్స్‌ను యింకొకవిధంగా రిసీవ్ చేసుకోవడం నేను కళ్ళారా అనేక విషయాలలో చూశాను. వాళ్లలో ఒక మానసిక మైన మార్పు వస్తేనేకాని ప్రతి ఒక ఫంక్షన్‌లోను ప్రభుత్వం ఎదుర్కొనవలసినటు వంటి విషయం. యిటువంటి చిక్కును యెదుర్కొనవలసి వస్తుంది. ఈ విషయంలో మాకు జరిగినటువంటి అవమానం ప్రభుత్వానికే జరిగిందని నేను ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను. 2వది మేము సాయంత్రం అక్కడకు వెళ్లితే ఎం.ఎల్.ఏ లకు ఆడిటోరియం అరేంజ్ చేశారు ఒక ప్రక్కన అరేంజ్ చేశారు. అయితే దానికికూడా నేను చింతించలేదు. వారికి సోఫాలు యివ్వనివ్వండి దానికికూడా నేను చింతించలేదు. లెజిస్లేటర్స్ మేము ఆ ఏరియాలోకి పోతే కుర్రవాడు, కాస్త రిఫ్రెష్‌గా అక్కడ కూర్చోవడం కళ్లారా చూశాము. లెజిస్లేటర్స్‌కు వేరే అరేంజు చేసినప్పుడు లెజిస్లేటర్స్‌నె అలా చేస్తే బాగుంటుంది. అక్కడకు మేము వెళ్ళేటప్పటికి అక్కడ లెజిస్లేటర్స్ కానటువంటివారు అనేకమంది కూర్చోవడం చాలాబాధాకరమైన విషయం. అందుచేత ప్రభుత్వం హోమ్ డిపార్టుమెంటుకు కాకపోయినా మన లెజిస్లేచర్ సెకరట్రియేట్‌కు గవర్నమెంటు ఫంక్షన్స్‌లో బాధ్యత అప్పగించి మాకు యేపైతే స్పేస్ అలాట్ చేశారో ఆ స్పేస్‌లో మమ్ములను కూర్చోపెట్టేటట్లు, మాకు మర్యాద జరిగేటట్లు లెజిస్లేచర్ సెకరట్రీగారిమీద పెడితే వారైనా తెల్లవారితే వారిని రోజూ కలుస్తాం మనము కాబట్టి వారు మమ్ములను గౌరవంగా రిసీవ్ చేసుకొని మా స్థలాలు మాకు మా వారికి అప్పగించాలని, యికముందు జాగ్రత్తగా ఉండి రిపోర్టు రాకుండా చర్యతీసుకుంటారని నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాదు) :—అధ్యక్షా, మొదటిరోజున చాలామంది గౌ. సభ్యులకు యిన్విటేషన్‌కార్డ్సు అందలేదని లెజిస్లేటర్ సెక్రటరీ గారికి చెప్పుకొనడం జరిగింది. అవి జి. ఎ. డి. నుంచి వస్తాయని చెప్పడం జరిగింది. ఎమ్. ఎల్. ఏస్. కు ఎమ్. ఎల్.సీస్‌కు యిక్కడనే కాకుండా వారి నియోజకవర్గాలలో కూడా జరిగేటటువంటి గౌరవం ఏవిధంగా ఉంటుందో ఒక విషయం తమ దృష్టికి తేదలచుకున్నాను. నా నియోజకవర్గంలో జహీరాబాద్ మున్సిపల్ కమీషనర్‌గారు మొన్న ఆగస్టు 15 కు ఒక యిన్విటేషన్ యీ తీర్లుగా పేర్లు వ్రాసి పంపించినారు. అది యిప్పుడే తమకు సబ్‌మిట్ చేస్తాను. అయితే తాలూకాలో ఆఫీషియల్స్‌కు నాన్ ఆఫీషియల్స్‌కు తేడా ఏవిధంగా పెడుతున్నారంటే —నా పేరు 54 నంబరులో సబ్ యిన్స్‌పెక్టరు, సూపర్‌వైజర్స్ మొత్తం అందరి తర్వాత వుంది. ఆఫీషియల్స్ నాన్ ఆఫీషియల్స్ అని వేరుగా లేదు. బి. డి. ఓ. పేరు 3 వ నంబరుమీద, సమితి ప్రెసిడెంటు పేరు 56 నంబరుమీద, ఎమ్. ఎల్. ఏ. పేరు 54 నంబరుమీద, లాండ్ మార్టుగేజ్ ప్రసిడెంటు పేరు 57 నంబరుమీద, లాండ్ మార్టుగేజ్ సెక్రటరీవారి పేరు 5 వ నంబరుమీద వున్నవి. ఈ తీరుగా పేపర్ ఏజంట్స్‌కు, సూపర్‌వైజర్స్‌కు హెడ్ కానిస్టేబుల్స్‌కు వారు అందరూ అయిన తర్వాత యీ విధంగా ట్రీట్‌మెంట్ జరుగుతున్నదని, దానిని చూడవలసిందని నేను యీ విషయం డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు అప్పుడే చెబితే వారు కేర్‌లెస్‌నెస్ అని అంతకన్నా యింపెన్‌షన్ యేమీ వుండదు అని అన్నారు. ఇది చాలా కేర్‌లెస్‌నెస్ మునిసిపల్ కమీషనర్‌ను అడుగుదామనుకుంటే ఆయన జహీరాబాద్‌లో ఉండరు, అప్పుడప్పుడు వస్తూవుంటారు. వారం రోజులముందు యిక్కడ సంతకం పెట్టి హైదరాబాద్‌కు వచ్చినారట-ఆ కమీషనర్‌గారు 15 ఆగస్టుకు మరల వస్తారు అప్పుడు మేము కనుక్కుంటామంటే యీ పేపర్ మీకు సబ్‌మిట్ చేయాలని తెచ్చియిచ్చినాను.

Mr. Speaker :—Why not we close this, because we have got another important discussion.

శ్రీ ఎ. వీరప్ప (నల్లమడ) :—అధ్యక్షా, యీ అరేంజ్‌మెంట్ చేయడంలో కొంతవరకు అనుకున్న ప్రకారం ఏర్పాట్లు జరగకపోవడం మేము వాటిని గురించి తెలియజేస్తూ ఉండడం వరిపాటి అయిపోయింది. మొన్న పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన విషయం అనుకుంటే శాసనసభ్యులకు యితరవర్గాలవారికి అన్యాయం జరిగిందని చెప్పాలి. మేము, సోమశేఖర్ వగైరా మిత్రులు, ఎల్లప్ప వగైరా, మా జిల్లా మెంబర్స్ అంతా అక్కడకు వెళ్ళినప్పుడు ఏదో ఫలానిచోట అని చూపించినారేగాని అక్కడ బాగాలేదు. అక్కడ ఒకరినొకరు చూసుకుంటూ ఉంటే అక్కడకు పోలీసు వచ్చింది. పోలీసువాళ్ల మూకిన సందర్భంకూడా ఉంది. పోలీసువాళ్ల లాఠి దెబ్బలు తగలడంకూడా జరిగింది. అది చెప్పుకోవడానికి అవమానంగా ఉంది. ఇటువంటి పరిణామాలు జరుగుతున్నప్పుడు యీ యేర్పాట్లలో యిన్ని లోపాలు యెందుకు జరుగుతున్నాయనేది చాలా ఆలోచించవల్సిన విషయం. అందువల్ల ముఖ్యమంత్రిగారికి నేను ముఖ్యంగా మనవి చేసేదేమిటంటే యిటువంటివాటిలో కేవలం చిన్నవి అయినా ఒక ఫంక్షన్‌లో ఇటువంటి లోపాలు జరిగినప్పుడు ప్రతి ఒక సభ్యునికి బాధ కలుగుతుందనిమాత్రం మరచిపోరాదని మనవిచేస్తున్నాను. ఇటువంటి విషయాలలో యే విధమైనటువంటి చిన్న విషయాలు

అయినా కానివ్వండి ఒక నిర్దిష్టమైన బాధ్యతాయుత విషయాలు తీసుకుంటే చాలామంది సభ్యులకు అనుకూలం కలిగించినట్లు, ప్రత్యేకంగా సభ్యులయొక్క మన్ననలు పొందిన వారవుతారని ప్రత్యేకంగా మనవిచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి రామచంద్రారెడ్డి :—అధ్యక్ష. నిన్నటి రోజున గ్రౌండుకు అంబరికంటే చాలా ముందర పోయినవారిలో నేను ఒకడిని. అక్కడ వందలాది పోలీసు వాళ్లు రోడ్లమీద కార్లకు డైరక్షన్స్ ఇచ్చేందుకు ఉన్నారుగాని టెంట్స్ దగ్గర మాత్రము ఒక్క కాన్‌స్టేబుల్ కూడా లేడు జి. ఏ డీ వారు నాలుగు మూలల నలుగురు నిలబడి లిస్టులు పట్టుకొని మంత్రులకు, ప్రముఖులకు, ఎమ్. ఎల్ ఏల కంటే ఎక్కువ వి. ఐ. పీస్ అనుకునేవారికి వారు గైడెన్స్ ఇస్తూ ఉన్నారు. నేను పొరబాటున పోయి వెనుక ఉన్న పేరు చూసుకోకుండా ఒక సోఫామీద కూర్చున్నాను వెంటనే చాల ప్రాంప్టుగా ఎలర్టుగా డ్యూటీఫుల్‌గావచ్చి నన్నులేపి వెనుకగా ఒక ఇనుప కుర్చీపైన కూర్చుండ బెట్టినారు మాకుకూడా అట్లాగే చీటీము వేయవలసింది అని నేను అన్నాను. నేను పోయి ఇనుప కుర్చీమీద కూర్చున్నాను. తరువాత ఒ రి తరువాత ఒకరు వస్తూ పోయినారు మేము 5 మంది తప్ప శాసన సభ్యులను ఎక్కడైతే వారు కూర్చుండ బెట్టాలని అనుకున్నారో అక్కడ ఇంకెవరూ శాసన సభ్యులు లేరు, 15 నిమిషాలలో అందరూవచ్చి అన్ని సీట్లు ఆక్రమించుకున్నారు. ఆ మధ్యలో 5 మంది శాసనసభ్యులము మేమే మిగిలిపోయినాము. తరువాత మా తోటి శాసనసభ్యులు ఒక వంద మంది ఒకేసారివచ్చి వారితో మాట్లాడి వెనుకకు వెళ్ళిపోయారు వారు వెనుకకు వెళ్ళేసరికి వాళ్లకు సీట్లు ఉన్నవోలేవో నాకు తెలియదు. అందరినీ కూర్చోమని, పెరేడు ఆటంక పడచవద్దని చెప్పుటకు కొందరి స్నేహితుల దగ్గరకు నేను మధ్యలో పోయి, నేను, నా మిత్రులు నరసింహాచార్యులు, ఎమ్. ఎల్. సి. ఇంకా 5, 6 గురు మెదక్ జిల్లా వారు బయటకు వెళ్ళి ఇంటికి పోదామనుకొని మాకార్ల దగ్గరికి వెళ్ళినాము అక్కడ కార్ పార్కింగు పద్ధతిపలన, పెరేడ చూసిన వారు అందరూ బయటకు వెళ్ళిన తరువాతనే నా కారు బయటకు వెళ్ళ గలిగినది. నేను పెరేడూ చూడలేక పోయినాను, నా కారులో ఇంటికివచ్చి కూర్చోనూ లేక పోయినాను నాకు 8 నబడ్డంతవరకు అక్కడ పోలీసు బందోబస్తు బాగా లేదు ఆ టెంటుకు శాసన సభ్యులువచ్చి మాకు స్థలం ఎక్కడా అని నిలబడగానే ఎడుమ వైపునుంచి వేలాది మంది జనము క్యాస్ చేసుకుంటూ ఫెన్సని జంప్ చేసుకుంటూ వస్తుంటే ఒక్క పోలీసు వాడు కూడా ఆపలేదు. దానికి బదులు ఇద్దరు సబ్—ఇన్స్‌పెక్టర్లు వచ్చి ప్రతిసారీ శాసన సభ్యులనే కూర్చోండి, కూర్చోండి అంటూ పోయినారు ఈ విధంగా ముఖ్యమంత్రిగారు పెరేడు తీసుకునే స్థలం వరకూ సాధారణ జనం వచ్చినారు. పోలీసు వారి ఏర్పాట్లు సరిగా లేవు అవడంలో అతిశయోక్తి లేదు. ఇద్దరు సబ్—ఇన్స్‌పెక్టర్లు తప్ప కాన్‌స్టేబుల్స్ లేరు. ఆ ఏరియా ఎవరికి అప్పచెప్పినారు ఎవరు ఇన్‌చార్జి ? మొత్తం బాధ్యత పోలీసు వారిదేనని నేను భావించినాను వారు ఎక్కడా ఆపినట్లు నేను చూడ లేదు. నేను రోడ్డు మీదకువచ్చి నిలబడిన తరువాత ప్రతివాడు మేన్ గేటు దగ్గరకువచ్చి నిలబడ్డాడు. ఈ విధంగా నిలబడడంవల్ల సెలిబ్రేషన్ స్పిరిట్ ఉండవలసిన విధంగా లేదు. దీనికి ప్రత్యేకంగా పోలీసువారే బాధ్యులు. ఇక ముందు మమ్ములను పిలవదలచుకుంటె పరిఅయిన ఏర్పాట్లుచేసి పిలవండి గాని అమర్యాద చేయకండి. కుర్చీలను ఎక్కడం, దెబ్బలన్ను

రాకడం కాదు. మెయిన్ టెంట్‌లోనే ఇలా ఉంటే తక్కిన టెంట్స్‌లో ఎలా ఉందో? ఇకముందు మేము వచ్చినా రాకపోయినా మా పేర్ల చీటీలు వేసి పెట్టండి, మా సీట్లు అలా ఉండాలేగాని ఎవరో వచ్చికూర్చోవడం మంచిది కాదు. మంత్రుల కుటుంబ సభ్యులు రావచ్చును గాని మంత్రుల పి. వీ. ల కుటుంబ సభ్యులను అందరినీ శాసన సభ్యుల సీట్లలో కూర్చుంద బెట్టడం మేము సహించజాలము. పి. వీ. లు మంత్రులు కారు పి. వీ లు ఒది మందిని 20 మందిని తీసుకొనివచ్చి కూర్చోపెట్టడం సరి కాదు, ఇటువంటిది నేను చూచాను. ఇది ఎవడనైనా ప్రత్యేకమైన విమర్శకాదు. మమ్మల్ని పిలిస్తే సగౌరవంగా పిలవండి. మా జిల్లాలోఉంటే మేము అందరికంటే ప్రయారిటీలో నిన్నటి సెరిబ్రేషన్స్ మేము జరుపుకొనేవాడం ఇక్కడకువచ్చి ఈ లమర్యాద పొందాము. ఇక ముందు మమ్మల్ని పిలవదలచుకుంటే మమ్మల్ని మర్యాదగా చూడండి అగౌరవం పొందేందుకు కాదు మేము ఇటువంటి సభకువచ్చేది. ఆఫీసర్లకు మంత్రిని గౌరవిస్తే చాలు శాసన సభ్యులకు అక్కరలేదు అనేధిందగు ఉంది. అది పోవాలి. మీకుకావలిస్తే మంత్రుల్ని, ఆఫీసర్లు అందరూ వేరే సోఫాసెట్లు వేసుకొని కూర్చోండిగాని ఒక చోట రెండు లైసులు సోఫాసెట్లు తక్కినవి బట్టు చింపే ఇనుప కుర్చీలు వేసి మమ్మలను కూర్చోనడం చేస్తే మేము కూర్చోము ఈ విధంగా ఇకముందు జరగని ఓనిలో ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా శ్రద్ధ చేసుకొని చూస్తారనికోర్తాను.

Sri Ch. Parasurama Naidu :—Mr. Speaker Sir, This is not a new problem coming up before the House. It was coming very repeatedly, and the unfortunate Chief Minister was obliged to apologise for what was happening What I wish to submit is that there is not one instance wherein officers responsible for this sort of conduct or for whose sake the Chief Minister was obliged to tender apology were dealt with There is no doubt a G.O. that discourtesy to legislators is a serious matter and will be dealt with. But is there one case in the entire history of the legislature wherein this sort of discourtesy has been dealt with. The unfortunate thing is that these officers, who are no doubt big men and who are no doubt also intellectuals have also developed an attitude which is something that is not quite desirable towards the Members of this House, I do not know how high intelligent they are or what type of intellectuals they are; but even though some of us are not so much lettered as they, we are still part and parcel of the sovereignty of the State. I take pride that I am a M.L.A, We are the rulers of the State—287 of us have been vested by the constitution with power to rule the State. It may be today I am here, tomorrow I will be there. We are all one and the same, when members of this Legislature individually have been insulted. Mr. Srinivasulu Reddy has a tale of woe: and several members had their own tales of woe. When the Prime Minister has come: it was done; and yesterday, this tale of woe which I have heard is a very Poignant one. When these things are happening, what is being done? There is I said, a G. O. but is the G. O. being implemented, If once action is taken against these officers—there must be some officers who have been vested with the duty yesterday of seeing that the seating has been properly provided for the Members, and of receiving the legislators—if those people have failed in their duty, something has to be done, and that has to be done with an iron hand. unfortunately, for

us, the hon. Ministers have a delicacy, have a softness, and these big officers come and say; I am absorbed in this: I am absorbed in that''; and then there is a tendency to excuse; and a tendency to leave the matter with an apology here. The unfortunate Chief Minister will be obliged to tender an apology here to the House. Of course, he is constructively responsible there is no about that; but he is the head of a huge machinery, So for everything we cannot hold him directly responsible. The whole thing is an attitude, which is chronically disease-ridden and this disease will have to be sent out, and it could be sent out only with an iron hand Therefore, disciplinary action will have to be taken on the biggest men—Head of Administration' who are responsible. In this respect, the Minister is slack. on be half of the House and on be half of all the Members I request that the honour of this House, the honour of the Legislature may be vindicated by the Chief Minister by taking disciplinary action against the persons responsible for this.

శ్రీ సి.వి.కె. రావు :— అధ్యక్ష, ఈ రాష్ట్రంలో 287 శాసనసభ్యులూ శాసనమండలి సభ్యులూ ఉన్నారు. వారందరికీ ముఖ్యమంత్రిగారు బాధ్యుడు. ఇక్కడ ముఖ్యమంత్రిగారు లీడర్ ఆఫ్ దిహవుస్, అక్కడ ఇంకొక మంత్రిగారు. ప్రభుత్వం తరపున ఆహ్వానాలు వస్తున్నాయి. ఆహ్వానాలు పచ్చిన మీదట మేము రావడం తప్పా ? మేము హాజరు అయినప్పుడు కనీసం రిసీవ్ చేసుకోవక్కరలేదా ? రిసీవ్ చేసుకోనప్పటికీ కూడా మా అంతట మేము వెళ్ళి అక్కడ ఏదో తడుముకొని కూర్చోడానికి వెడితే బెంచీమీద నుంచో పెశతారా ? విస్మటి రోజున నన్ను బెంచీ మీద నుంచో బెట్టారు. నేను భరిస్తాను. ఎందుకంటే ప్రజల ప్రతినిధిగా ఉన్నప్పుడు సప్పరింగు ఈజ్ ది బ్యూటీ అనే సూత్రాన్ని నేను స్వీకరించాను. ఈ పద్ధతిలో సహచరులు ఇలా చెప్పినపుడు ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా కొంచెం శ్రద్ధ వహించాలి. మేము ఇది చెప్పామంటే ఏదో మాకు అగౌరవం జరిగిందిమమ్మల్ని నెత్తిమీద పెట్టుకొని ఊరేగించాలి. మాకు ప్రత్యేకతలు కావాలి అని కోరుకోవడం వంటి సమస్యకాదు ప్రజలు ఎన్నుకొన్నారు గనుక ప్రజలతరపున మాట్లాడతాము. ప్రజలతరపున పోరాడుతాము, గౌరవమర్యాదలు ఏమిటో తెలుసును. కాని ఆహ్వానించినమీదట అగౌరవపరచవద్దని అంటున్నాను. ముఖ్యంగా నేను చాలాచోట్ల చూచాను, రాకపోతే నామీద కోపమువస్తుందేమోనని వస్తాను. నేను భాగస్వామిని గనుక కొన్ని ఈలాంటి తద్దినాలకు నేను వెళ్ళవలసివస్తుంది. అసలు మాతండ్రి తద్దినము నేను చేయను. వారిపట్ల గౌరవము మాత్రము పెట్టుకొంటున్నాను. కాని ఇలాంటి పరిస్థితులలో ప్రత్యేకంగా 10 మంది సహచరులతోటి ఉండడము భావ్యము అయినతరువాత రావలసివస్తుంది. ఇకపోతే కార్డు తీసుకొని ఇంకొకచోటికి పోదామనుకొంటే, అక్కడ పోలీసువాళ్లు డిటెయిన్ చేస్తారు, మరి నేను సి.వి.కె. రావును, ఎం.ఎల్.ఏ. ను అని చెప్పుకోవలెనా ? వారికి ఆ కార్డుకూడా చూపించడం జరిగింది. వాళ్ళు దానివి లెక్కచేయలేదు. కనుక, లేదా మమ్ములను పిలవకుండావుంటే మంచిది, పిలిస్తే మట్టుకు, మమ్ములను రిసీవ్ చేసేందుకు ఒక మనిషిని పెట్టండి. అదికూడ సాధ్యము కాకపోతే, నాకుచెప్పండి, నేను నా సహచరులనందరిని ఆహ్వానిస్తాను. నేను ఇప్పుడు ముఖ్యమంత్రిగారికి ఒకటి చెప్పుతున్నాను, వారిని వైరాగ్య దృక్పథాన్ని కాస్తా విడిచి

పెట్టమని కోరుతున్నాను; వారు పైరాగ్యాన్ని విడిచిపెట్టి కొంత అనురాగము కలిగి ఉన్నట్లయితే ఇటువంటివిరావు. మాపైన కాస్తా అనురాగము ప్రసాదించమని సీరియస్‌గా అడుగుతున్నాను. ఈ పద్ధతి అవలంభించేటట్లయితే చాలా చిక్కులు వస్తాయి రాష్ట్రానికి. ఇది చిన్న విషయము అనుకోకుండా, ఎందుకంటే చాలా పెద్ద పార్టీని నడిపేటప్పుడు అందులో విమర్శలు బయలుదేరుతాయి. ఇక్కడ సరియైనటు వంటి బలములేకుండా అది పతనము కొతుంది. దీంట్లో ప్రత్యేకమైన బాధ్యత చీఫ్ మినిస్టరుగారికి ఉన్నది కనుక కొంచెము అనురాగము అక్కడ ఉన్నటువంటి కొండాలక్ష్మణ్ బాపూజీగారి వైపు చూపిస్తూ తరువాత మాపైన కూడ చూపించమని కోరుతూ, ఈ విషయంలో కొంత బాధ్యతతో వ్యవహరించమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

కుమారి ఎం. కమలమ్మ (నెక్రకల్) :—అధ్యక్ష, నిన్న సాయంత్రము సాల్‌బహదూర్ స్టేడియం దగ్గరకు నేను వెళ్ళినప్పుడు కార్డు చూపిస్తే, నంబరు ఎ. గేటుదగ్గర, ఇక్కడ కాదు అక్కడ వెళ్ళండి అన్నారు. మంచిదని వేరే గేటు దగ్గరకు వెళ్ళాము వెళ్ళితే అక్కడ తాళమువేసి ఇక్కడనుంచి పోవడానికి వీలులేదన్నాను. అప్పుడు అక్కడ ఒకరు ఈమె ఎం ఎల్.ఏ. మీరు అట్లామాట్లాడుతారేమిటి అని అంటే, మరి ఎం ఎల్.ఏ. ఐతే ఇట్లా ఉంటుందాఅని అన్నాడు అక్కడుండే అతను. మరి ఎం.ఎల్.ఏ ఐతే ఎట్టుండాలో నాకు అర్థంకావడంలేదు. నేను వీదదానిగా కన్పిస్తానేమో, ఆడంబరముగా లేకుండా మామూలు మనిషిగా ఉన్నందుకు ఆట్లా అనుకొన్నాడేమో. పోనీ కార్డు చూపిస్తే ఎందుకు తెలుసుకోకూడదు, ఆయనకు చదువురాదా ? సరే ఆ తరువాత ఏదోవిధంగా లోపలికి వెళ్లాము. అప్పుడు మాతో డిప్యూటీ స్పీకరుగారి భార్యకూడా ఉన్నది. లోపలికి పోయినతరువాత లోపల కుర్చీలు లేవు. అప్పుడు ఇంకొక సబ్-ఇన్‌స్పెక్టరు పచ్చి దయచేసి అక్కడ కుర్చీలు మీరు తీసుకొనివచ్చి కూర్చోండన్నాడు. మరి ఈ విధంగా ఉంటే మా పరిస్థితి, ఇక మాకు గౌరవము ఏమైనా ఉన్నదాఅని అడుగుతున్నాను. అప్పుడు మా తమ్మునితో కుర్చీలు తెప్పించుకొని వేయించుకొన్నాము, అప్పుడు ఇంకొకతను అక్కడ ఉన్నటువంటతను ఏమయ్యా ఆమె ఎం.ఎల్.ఏ. ఆట్లా మాట్లాడతారు అంటే అప్పుడు ఇంకొక సబ్-ఇన్‌స్పెక్టరు ఆది మాకు తెలియదు అంటాడు. అంటే మేమేమైనా మొకాన వ్రాసుకోవలనా ఎం.ఎల్.ఏ. నని, లేక మేమే చెప్పుకోవాలా, కార్డు మీదలేదా ? తరువాత మొన్న నిలోఫర్ హాస్పిటల్‌కు వెళ్ళినప్పుడు లోపలిపోయేటప్పుడు, అప్పుడు ఒకతను ఈమె ఎం ఎల్.ఏ. అని చెప్పినాకూడ, అప్పుడు అక్కడ ఉండేవాడు ఏమంటాడు ఎం ఎల్.ఏ. ఐతే మాకేమి చేస్తుంది అంటాడు. ఈ విధంగా మన ప్రభుత్వములో పనిచేసేవాళ్ళ ఇటువంటి పరిస్థితికి దిగజారిపోతున్నారన్నమాట. ఆవిధంగానే మొన్న ఒక కాలేజికి వెళ్ళి ఆ ప్రిన్సిపాల్‌తో మాట్లాడాలని చెప్పంపిస్తే, ఇంకొక గంట అయినతరువాత రమ్మని చెప్పంపిస్తే, మరి మాకేమి విలువఉంటో ఆలోచించండి. కనీసం ఎం.ఎల్.ఏ. గదా మాట్లాడుదాము అనికూడ కన్సిడరేషన్ లేకపోయింది ఆ ప్రిన్సిపాల్‌కు. మరి ప్రభుత్వఉద్యోగులు ఈవిధంగా ములకనగా మాపట్ల చూపిస్తున్నారంటే, మరి ఎక్కడ ఈ లోపము ఉన్నదో అర్థంకావడంలేదు. నిన్న మాత్రము ఈ విధంగా జరిగింది. కనుక, ప్రభుత్వములో ఎక్కడలోపము

ఉన్నదో కాస్తా దయచేసి చూస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారిని, ఇతర మంత్రులను కూడ కోరుతున్నాను.

శ్రీ సి. సూర్యారావు (విశాఖపట్నం-2) :— అధ్యక్షా, నిన్న ఇక్కడనుంచి సిల్వర్ జూబిలి సెలిబ్రేషన్సు చూడడానికిగాను మెంబర్స్‌కోసం ఏయు క్వార్టర్స్‌లు, న్యూ క్వార్టర్స్‌కు ఒకే బస్సు అరేంజ్ చేశారు. మరి మేము ఎలావెళ్లాలి ఇంతమంది ఒక బస్సులో. బహుశా వాళ్లు అనుకొని ఉండరు, మాదాచివాళ్లే ఏదో ఎంతమంది వస్తారులే. వాళ్ళు వచ్చినాకదే, రాపోయినా బుద్ధేసిని అధికమీ లీసుకొన్నారేమోనని అనుకోవచ్చని యిటుంది సరే అక్కడికి వెళ్ళినతరువాత చూడడానికి అక్కడ అకామడేషనులేదు ఒక చాంపు పెస్తే, అది చూడాలంటే మేము కుర్చీ ఎక్కితే వెనకల స్త్రీలు ఉన్నారు వారికి కనిపించడంలేదన్నారు పరిస్థితులేదు చేయమంటారు అక్కడ మెట్లుంటే మెట్లమీదకరు వెళ్లాము అక్కడ కొంత కనిపిస్తుందని వెళ్లాము ఏదో స్వాతంత్ర్యము వచ్చి 25 సంవత్సరాలు ఐంది, ఒక రోజయినా ఈసెలిబ్రేషన్స్ చూస్తామని పోయాము పోతే ఈ మాదిరి శిక్ష అనుభవించాము సరిగా కనపడదం లేదని నా ప్రక్కన ఒ చెట్టుంటే దానిమీది ఎక్కుదామనుకొంటే రాళ్లుగా పోలీసులు చూచి దిగు దిగుమని అంటే అదొక టగాడా. అక్కడ 144 సెక్షను ఉంది కదా. అలాంటప్పుడు మంత్రులు ఆ గడ్డల వాళ్ల క్వార్టరోపాటు మాబస్సు కూడ వెళ్ళి ఉన్నట్లయితే బాగుండేది, మనమైనా చూచేఅవకాశం ఉండేది మరి ఏదో ఒకరకంగా పోయి చూచివచ్చాము మరునాడు ట్రాఫిక్, పోలీసు ఏవిధంగా ఉన్నదో పోలీసు మంత్రిగారు ఇక్కడ లేరనుకొంటాను ఇక్కడ పోలీసుమంత్రిగారు ఉంటే బాగుండేది ట్రాఫిక్ గంటన్నరసేపు అక్కడ ఆగిపోయింది. నాకు హైదరాబాద్ పూర్తిగా తెలియదు, సికింద్రాబాద్ పూర్తిగా తెలియదు మా బస్సు ఎన్నో కార్నర్స్ తిరిగి తిరిగి ఓల్డ్ ఎం ఎల్ ఏ క్వార్టర్స్‌కు వచ్చి న్యూ ఎం.ఎల్ ఏ. క్వార్టర్స్‌కు వచ్చేటప్పటికి 12 గంటలు ఐంది. ప్రభుత్వానికి, మీకు విజ్ఞప్తి చేస్తున్నది ఏమంటే-మాకు గౌరవం అక్కరలేదు. కనీసం మీరు రమ్మన్నప్పుడు మమ్మలను ఆదరించేటట్లు చూడండి మాకు సోఫాలు ఉన్నాయా, ఏమిఉన్నాయి, అన్నది అక్కరలేదు తక్కిన ప్రజలవలె మాకుకూడ కాలుపేసి కూర్చోబెట్టండి. వేలాది ప్రజలను పిలుస్తున్నాము ఆ ప్రజలు చూడవలసిన కావలసిన ఏర్పాట్లు ప్రభుత్వం ఏమిచేసిందని ఆడుగుతున్నాను ఎం.ఎల్ ఏలను గురించి నేను అడగలేదు వేలాది ప్రజలు అక్కడకువస్తే పోలీసుకూడ ఆ ప్రజలను ఆపలేకపోయిన పరిస్థితి ఉంది. వేలాది ప్రజలు పెరేడ్ గ్రౌండ్‌కు రావడం జరిగింది. ఇక రాత్రిసంగతి చెబుతాను. మాకు లెజిస్లేచర్స్ బ్లాక్ అని ఒక పోర్షన్ ఉంది. మంత్రులకు ఒ బ్లాక్ అని ఉన్నదోలేదో తెలియదు మాకు ఒక బ్లాక్ అని వేసి మమ్మల్ని శిక్షించడం జరిగింది మాలాల్లి చట్టంక్రింద పెట్టారు వచ్చిన ప్రజలతోబాటు మమ్మల్ని కుర్చోబెడితే ఫరవాలేదు. ఎం.ఎల్ ఏ. లకు ఒక బ్లాక్, మనకొకరికి మరొక బ్లాక్ - అని పెట్టటంవల్ల ఇది మాలాల్లి చట్టమని అనుకోవాలా ? మంత్రులకు ఒక బ్లాక్, వారి చుట్టాలకు ఒక బ్లాక్ లెజిస్లేటర్స్‌కు ఒక బ్లాక్ - అని పెడితే - మా భార్య వస్తే మా భార్యనుకూడ తీసుకు వెళ్ళటానికి అవకాశములేదు. మాకు అసలు యీ పాస్‌లు రాలేదు.

మిన్టర్ స్పీకర్ :—పాస్‌లు మీకు జాగ్రత్తగా పంపించారు.

శ్రీ పి. సన్యాసిరావు :—నాకు పాస్ అందలేదు. నా బట్టతల చూపించి, నా ఎం.ఎల్.ఏ. పాస్ చూపించినతర్వాత నన్ను వెళ్ళనిచ్చారు. ప్రభుత్వం ఇట్లాంటి ఏర్పాట్లు చేసినపుడు సరైన పద్ధతులలో ఏర్పాట్లు చేయకుండా అవమానపర్చే పద్ధతి మంచిదికాదని మనవిచేస్తున్నాను మీరు ఫంక్షన్‌కు పిలవకపోతె మరింతమంచిది. కాని యీ విధంగా అగౌరవపర్చటం మంచిదికాదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri M Narayan Reddy (Bodhan) :—Sir, I do not want to go into the details of yesterday's incidents because that embarrassment was shared by the hon Minister also.

Apart from that, Sir, in the recent past, we had similar experiences at the Raj Bhavan meeting also where many strangers were allowed into an exclusive meeting to be addressed by the Prime Minister. As I saw arrangements at the gate the M.L.As and their cars were stopped and it was insisted that they should show passes, where the meeting was confined to Legislators only–whereas others were let off. The staff that is posted on such occasion, neither recognise the legislators nor they have a minimum degree or amount of courtesy as to how to behave or how to ask or how to approach and all that.

Similarly, we had the Budget Dinner. These are all State functions. In the budget dinner, we had more than 50 per cent strangers who just happened to drop in, with the result aow much there was over-crowding and embarassment to hon. members. I sympathise with our hon. Minister for Finance who was alone waiting to receive the hon. Members. There was no officer. It was a State function. There is no particular arrangement in the G. A. D. (Political) as to how to manage the frequent incdents and episodes. That way they do not seem to have changed much in this regard. Inspite of several experiences, we are only going from one experience to another. I would only say that the officers who have been in charge of these arrangements have totally failed in their duties. Therefore, it is high time that the Government should review the whole position and see whether there is a need for change of personnel or for some orientation or some sort of trainig should be given and all that.

Issue of invitations to legislators has become more a ritual than any thing else. If arrangements cannot be made in any particular function, it is always better and desirable that no invitations are issued. But once it is considered that invitations should go to the legislators, then it should also be ensured that that they are properly accommodated and it should be seen that they are not put to any undue embarassment. It is not necessary that they should be given invitation to several functions.

It is always better and desirable to associate one or more officers of our own Secretariat where legislators are involved. In that

particular block which is reserved for the legislators, it is, better that one of our own officers, as is done elsewhere, is placed on duty so that he can recognise the members He is trained as to how to received and know the legislators It will save embarassment to the members even if a member has misplaced his invitation or if he has not received any invitation and yet he chooses to go there. All these things can be avoided if our own officers are posted and they are made in charge to receive the legislators.

Even regarding the posting of police, Sir, the policemen who normally supervise the bandobust duties in the premises or outside the Assembly-most of them - have become familiar and they recognise the legislators. Even the constables do recognise the members So, it is better for the Commissioner of Police and other Police Officers who are charged with this duty to post such officers of police in this particular section. They can easily identify and make arrangements.

One more thing. We have been seeing here as well as at the district headquarters that whoever makes these bandobust arrangements it is seen that conventionally more attention is paid to the officers than the members. Officers are very easily recognised by those other officers who are there and they are given all courtesies and arrangements are made for them, whereas for members it is not done. Members or individuals do not claim any thing. They cannot claim any thing. But as accredited representatives of the people and also as the members of the sovereign body, they are naturally expected to claim. Here, there is no ruling party or opposition All members have to get the same facilities and receive the same courtesy and there should not be any cause for embarrassment. Since you have seen the overwhelming sense of the House in this matter, we only hope that steps would be taken in such a matter and in such a way that there will not be any need or scope for discussion here or outside And at the same time there should be some check as for the present failures also, when persons who are responsible should be taken to task and that alone can ensure the members..

Mr. Speaker:—With a view to have more time for discussion on drought in the State, we have even dispensed with the question hour....

(శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం):—అధ్యక్ష, ఇపుడు నారాయణరెడ్డిగారు చెప్పిన విషయాలన్నీ కూడ వాస్తవమే. నేను గత 5 సం.ల నుంచి కూడ యీ ఇండిపెండెన్స్—పెరేడ్‌కు వెళ్లి చూస్తున్నాను. ఈ సంవత్సరం జరిగినంత ఇన్‌డిసిప్లిన్డ్‌గా ఎప్పుడూ జరగలేదు. అరేంజ్‌మెంట్స్ మెంబర్స్‌కు సఫిషియంట్‌గా లేవు. వచ్చినవారు ఎక్కడ కూర్చోవాలో తెలియదు. అక్కడ ఆర్గనైజ్ చేయటానికి సఫిషియంట్ పోలీసు బందోబస్తు సరిగా లేదు. చాలా బాధాకరమైన విషయం ఏమిటంటే—మనం లెజిస్లేటర్స్‌గా ఇతరులకు ఆదర్శ ప్రాయంగా ఉండవలసినది బదులు కొందరు మిత్రులు ఇండిసిప్లైన్డ్‌గా మనమే బిహేవ్ చేశామని చెప్పటానికి నేను విచారిస్తున్నాను. పెరేడ్ అంటే ఒక డిసెంట్ పెర్‌ఫార్మెన్స్. దానికి ఒక పార్క్‌లైన్ ఉంటుంది. ఆ పార్క్‌లైన్‌కు లోపల ఎవరూ ఉండకూడదని ఉంటుంది. కాని మన లెజిస్లేటర్స్‌లో కొంతమంది పెండాల్

వదలిపెట్టి ఆ లైన్ ప్రక్కనే కూర్చొన్నారు. మిలిటరీ ఆఫీసర్స్ వచ్చారు. పోలీసు ఆఫీసర్స్ వచ్చారు. వారిని రిక్వెస్టు చేశారు. పబ్లిక్ అంతా వెనక్కు వెళ్ళిపోయారు గాని లెజిస్లేటర్స్ అందరూ ఆ మిలిటరీ ఆఫీసర్స్‌ను కూడ రెపిస్టు చేసి ఇన్‌డిసిప్లైన్డుగా బిహేవ్ చేశారని చెప్పటానికి బాధపడుతున్నాను. We must be an example to others before preaching morals to others. We must practise and then only we must preach to others. అదికాకుండా, మన లెజిస్లేటర్స్ కొంచెం అన్‌డ్యూ ప్రివిలేజ్ తీసుకొని ఆ విధంగా చేయటంవల్ల దాని బ్యూటీ పాడవటమే కాకుండా దానిని అదునుగా తీసుకొని పబ్లిక్ కూడ—పెద్దవారు అక్కడ కూర్చుంటే మనకు ఏమిటి—అని మిగతా జనమంతా ఆ లైన్‌లోనికి దూరిపోవటం, ఒక పేండిమోనియమ్ క్రియేట్ కావటం, పెండాల్‌లో కూర్చున్నవారికెవరికి చూడటానికి అవకాశం లేకుండా పోవటం జరిగింది. ఫ్యూచర్‌లో అయినా—ఏ ఫంక్షను అరేంజ్‌మెంట్స్ అయినా ప్రాపర్‌గా ఉండకపోతే యీ విధంగా మన లెజిస్లేటర్ ఫ్రెండ్స్ అన్‌డ్యూ ప్రివిలేజ్ ఫీల్ కాకుండా డిసిప్లైన్డుగా ఉండి, మనం ఆదర్శప్రాయంగా ఉండి ఇతరులు ఆ లోపు పని చేయకుండా చూడవలసిన బాధ్యత మనపైన ఉన్నదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు : —మెంబర్స్ ఇన్‌డిసిప్లైన్డుగా ప్రవర్తించారు అంటారా ? అరేంజ్‌మెంట్స్ సరిగా లేవంటారా ? The way in which the hon. member is talking is undesirable. We are not responsible for what he said. We have given our experience to you to protect us.

ముఖ్యమంత్రి (శ్రీ పి. వి. నరసింహారావు) :—అధ్యక్ష, దీనిని ముగిస్తే మంచిది.

శ్రీ వి. నర్సానారాయణ : —మేము డిసిప్లైను బ్రేక్ చేశామని అన్నప్పుడు మేము ఎక్స్‌ప్లెయిను చేయాలి.

Sri P. V. Narasimha Rao:—I was informed about the incidents that had happened or the inconvenience that was caused at the Parade by Mr. Krishna Rao, the Social Welfare Minister, for the first time yesterday towards the evening. Until that time I had no means of knowing because we were moving from place to place in connection with the functions. I came there exactly at 8-30 a. m. and unlike all other occasions, I myself found that there was a very large crowd between the point where I alighted and the dais. This has never happened before. When I went to the dais

శ్రీ పి. సన్యాసిరావు : —తెలుగులో చెప్పమనండి.

శ్రీ పి. వి. నరసింహారావు :—నేను ఆ వేదికమీదకు వెళ్ళిన తరువాత ఆ వేదికకు దాదాపు ఒక గజం దూరంవరకు చాలా పెద్ద జనసముదాయం—ముఖ్యంగా విద్యార్థులు, చిన్న చిన్న పిల్లలు—వచ్చి ఉన్నారు. వారిని వెనక్కు నెట్టటం సాధ్యపడలేదు. వారు అట్లాగే ఉండిపోయారు. కృష్ణరావుగారు చెప్పిన తర్వాత నేను వెంటనే చీఫ్ సెక్రటరీగారిని పిల్చి మాట్లాడాను. ఎంత రాత్రి అయినాసరే—ఇది ఎందుకు జరిగింది, ఏమి జరిగింది, దీనికి బాధ్యులు ఎవరు—అన్నది నాకు చెప్పవలసిందిగా వారికి ఉత్తరవు కూడ ఇచ్చాను. నేను ఇక్కడకు వచ్చిన తర్వాత వారు రాత్రే ఆ విషయాలన్నీ పరిశీలించి వారు ఏమి జరిగిందని తెలుసుకొన్నారో అంతవరకు నాకు ఒక చిన్న నిచేదిక పంపించారు. ఈ సందర్భంలో నేను వేరే

ఎవరిని అడిగి తెలుసుకోవలసిన అవసరం లేదు. తమరు స్వయంగా అక్కడ ఉన్నారు కాబట్టిఇక నేను ఎవరిని అడగదలచుకోలేదు. జరిగిన ఏర్పాట్లు ఏమి, చేయబడిన ఏర్పాట్లు ఏమి, అవి ఎంతవరకు సరిగా ఉన్నవి, సరిగా లేవు, నిన్నటి పరిస్థితులు ఏమిటి, ఇవన్నీ కూడ నేను తమతో చర్చిస్తాను. మనమందరం శాసన సభ్యులకు గౌరవం ఇప్పించటానికి బాధ్యులమై ఉన్నాము. శాసన సభ్యులను ఎక్కడైనా ఆహ్వానిస్తే, యీ ఆహ్వానించినచోట్ల వారికి సరైన సదుపాయాలు కల్పించటానికి బాధ్యులమై ఉన్నాము. ఆ సదుపాయాలు వారికి అందించటానికి బాధ్యులమై ఉన్నాము ; అనేదానిలో సందేహం లేదు మమ్ములను పిలువవద్దు అనే మాట శాసన సభ్యులు అనవద్దని చెబుతున్నాను. శాసన సభ్యులు లేకపోతే ప్రభుత్వానికి అసలు శోభ లేదు. ప్రజాస్వామ్యానికి అంతకన్నా శోభ లేదు. అందుకని శాసన సభ్యులు అక్కడ ఉండే హక్కు వారికి ఉన్నది, పిలవబడవలసి నటువంటి హక్కు వారికి ఉన్నది. పిలిచే బాధ్యత నిర్వాహకులకు ఉన్నది. ఈ విషయంలో రెండు అభిప్రాయాలు లేవు. మమ్ములను పిలవవద్దని ఏ గౌ. సభ్యులు చెప్పారో వారితో నేను ఏకీభవించటంలేదు. వారికి నేను మనవిచేస్తున్నాను. అసలు యీ ఆలోచన మీరు పెట్టుకోవద్దు.

It is your right to be there and it is the duty of the organisers of any such function to call you and see that reasonable convenience is afforded. అందులో ఎలాంటి సందేహం లేదు. తమతో నేను మాట్లాడుతాను. ఇందులో ఇదివరకు ఇచ్చినటువంటి ఇన్‌స్ట్రక్షన్స్ నేను చూశాను. ఇంకా కొన్ని ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వవలసిన అవసరం నాకు కనబడుతున్నది. సప్లిమెంట్ చేయవలసిన అవసరం నాకు కనబడుతున్నది. విన్న—ఎవరు బాధ్యులు అన్న మాట గురించి పరిశీలిద్దాము. అదేకాకుండా ఇదివరకు ఇచ్చినటువంటి ఉత్తరువులు ఏ మేరకు మళ్ళీ సప్లిమెంట్ చేయాలనే విషయం కూడ ఒకటి ఉంది. తమరితో నేను మాట్లాడి తమ సమక్షంలో దీనికి సంబంధించిన అధికారులను పిలిపించి మనం ఒక నిర్ణయానికి వద్దామని మనవి చేస్తున్నాను. ఒక విషయం పరిశీలించటానికి అవకాశం ఉంటుందని అనుకొంటున్నాను. ఇక మీదట యీ సోఫాలన్నిని తీసివేస్తే మంచిది అనుకొంటున్నాను. There will be only one type of chairs There won't be any distinction between the front line and back line and we shall not observe this distinction between the seats. If there are sofas there will be sofas for all and if there are no sofas there will be chairs for all, perhaps of the same make, of the same type, of the same convenience or inconvenience as the case may be. On this question, Sir, we can ensure that even between the seating arrangements there is no discrimination made, We are prepared to do that. I am not at all in favour of any particular kushi seats given to the Ministers or any body. There should be one seating arrangement for all. So far as protocol is concerned, naturally we have to treat people according to the positions they hold. Just as we have to treat Legislators as honoured guests and representatives of the people. there may be other guests from other States, V. I. Ps etc. That protocol has to be strictly observed. So far as that is concerned, we shall try to see that in observing protocol, no particular inconvenience is caused to any one. I

shall discuss all the details with you. Between you and the hon. Chairman of the Council and myself, we will be able to sort out the whole thing satisfactorily.

(శ్రీ వి సత్యనారాయణ :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి స్టేట్ మెంట్ బాగానే ఉంది, ఇపుడు మన ప్రకాశరరావుగారు చేసిపోనిది-అక్కడ ఎం.ఎల్.ఏలు. ఎం.ఎల్.ఏస్‌గా బిహేవ్ చేయలేదని ఒక ఎస్‌పర్షన్స్ కాస్టు చేశారు. అట్లా జనరలైజేషన్ చేసే హక్కు వాకిలేదు మొత్తం అందరం, ప్రతిపక్షం పరపక్షం స్వపక్షం అనే బేధం లేకుండా అందరూ కలసి వెళ్లిన తర్వాత పాస్ లేకపోతే వారు డిమార్కేట్ చేసిన దానికి లోపలకాకుండా బయటే కూర్చోవటం జరిగింది మాకు ఎం ఎల్ ఎస్ బ్లాక్ అని లాల్ బహదూర్ స్టేడియంలో ఒక బ్లాక్ ఏర్పాటుచేశారు. మేము అక్కడ కూర్చున్నాము. కాని మంత్రులకు ఏర్పాటుచేసిన బ్లాకులో అయన వెళ్లి కూర్చున్నాడు. How he got speciality, I do not know.

Sri Kudipudi Prabhakar Rao :—The hon. member is mis-representing the facts on the floor of the Hou e, Sir.

Sri V. Satyanarayana :—I am not yielding, Sir.

Sri P. V. Narasimha Rao :—This aspect also is going to be covered in the discussions which we shall have Sir, because this aspect is also very important I have seen people mobbing, crossing the barricades in their thousands and I have also seen that people; yesterday, in their numbers were more because of the speciality of the occasion than at no time in the past.

Sri Kudipudi Prabhakara Rao:—I am a member of the Sports Council and I have got an invitation through the Sports Council.

(శ్రీ వంకా సత్యనారాయణ :—మన మాజీ మంత్రి కొండాలక్ష్మణ్ బాపూజీగారు వచ్చిన తరువాత....

Mr. Speaker :—After having discussed over this matter, please forget about the whole thing. The Chief Minister has said and we are going into the matter to set right thing and it will be seen that nothing of what has happened yesterday would happen in future. While that is so, I am not going into this matter because many members have referred about the seating arrangement and this and that. But I am one of those who have the privilege of attending this Parade from the last 10 years and more. I would like to tell to the Chief Minister that nothing of the nature of what has happened yesterday, I never had an occasion to see during the last ten or twelve years. Therefore, I would like the Chief Minister to probe into the matter. whether it was deliberate, intentional or lapse, why this year alone should things happen in the way they have happened yesterday. You have got the report already, But anyway go into the matter.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, మీరు ఆ విషయం చెప్పినందుకు చాలా సంతోషం, చాలామంది పర్మిషన్స్ ఇచ్చారు. మొన్న యీ హౌస్‌లోనే

ఆయన అపాలజీ యిచ్చారు పొరబాటు అయినదని. అది జరిగినప్పటికి, తిరిగి అదేవిధంగా జరుగుతూవున్నది యీ చీఫ్ సెక్రెటరీ వచ్చినప్పటినుంచి ...

Mr. Speaker :—Do not go into the individual's names.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ముఖ్యమంత్రిగారు చెప్పినప్పటికి, లెక్క పెట్టకుండా, ఎం.ఎల్.ఏస్ అంటే మాత్రం కూడా లెక్క లేకుండా, ఆఫీసర్సు యీ విధంగా చేస్తున్నారు; ఐ.ఎ.ఎస్ ఆఫీసర్స్ రాజ్యం అయిపోయింది; మిస్టర్ కాంగానే సెకండ్ రోల్.....

మిస్టర్ స్పీకర్ :—దయచేసి మీరు కూర్చోండి; స్త్రీలు అంతగా కోప్పడ కూడదు.

ANNOUNCEMENT
re: CHANGE IN PARTY POSITION

మిస్టర్ స్పీకర్ :—ఈ చర్చ ప్రారంభించేముందు ఒక చిన్న ఎనౌన్స్‌మెంట్ చేయవలసి ఉంది. గౌరవ సభ్యులు యెడ్లపాటి వెంకట్రావుగారు తాము యిదిపరకు వున్న యస్.టి.పి యస్.ఎఫ్. నుంచి రాజీనామా యిచ్చి, ఇండిపెండెంట్ సభ్యులుగా ఉంటామని తెలియజేస్తున్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—చర్చను ప్రారంభించేముందు తమకు ఒక మనవి. నా ప్రివిలేజ్ మోషను ఒకటి తమపద్ద వున్నది. మంత్రిగారు కూడా వచ్చారు. అది కూడా రేపు టేకప్ చేస్తే బాగుంటుంది.

మిస్టరు స్పీకర్ :—చెప్పానుగదా We will discuss tha. also. Naturally this is a matter which attracted the concern of every Member. What shall we do? We had hardly three hours.

(At this stage several members suggested that there should be a sitting of the Assembly next day instead of in the evening)

Mr. Speaker: --We shall proceed with the discussions. Then I shall go to my Chambers, discuss the matter with the leaders of the Opposition and the Leader of the House.

DISCUSSION ON DROUGHT CONDITIONS AND SCARCITY OF DRINKING WATER

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్ష, దీనిపై ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యివ్వడం జరిగింది. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ రూపంలో కాకపోయినా, మరొక రూపంలో మనం దీనిపై చర్చకు అవకాశం కల్పించడం, యీ నాడు యీ సమస్య యొక్క తీవ్రతను గుర్తించి, దీన్నిగూర్చి గవర్నమెంటు దృష్టికి కొన్ని విషయాలు తీసుకు రావడమునకు అవకాశం కల్పించినందుకు చాలా సంతోషం. నిన్ననే మనం స్వాతంత్ర్య దినోత్సవం. రజతోత్సవం చాలా ఉత్సాహంగా జరుపుకున్నాం. ఇక్కడ ఏ ఉత్సాహాన్ని ప్రదర్శించామో, అటుప్రక్కన ఒకసారి గ్రామీణ పరిస్థితులను గనుక చూస్తే, పత్రికలలో వస్తున్న వార్తలను గనుక వింటే. చాలా తీవ్రమైన పరిస్థితులు, యీ ఆనందంలో పాలు పంచుకోవడానికి వీలులేని పరిస్థితులు గ్రామాలలో వున్నాయని

చాలా హృదయ విదారకరమైన పరిస్థితులు వున్నాయనే విషయం మనం గమనించాలని మనవిజేస్తున్నాను. బ్రిటిష్ వారి పరిపాలనా కాలంలో, సాధారణంగా యీ కరువు పరిస్థితుల యొక్క తీవ్రతను ఒయటపెడితే వారి ప్రభుత్వంపై ఏమి అసంతృప్తి వస్తుందోనని, వారు బయటకురాకుండా చేసేవారు. ఆ సర్వసుకు అలాంటి ఇన్‌స్ట్రక్షన్స్ వుండేవి. కాని, యీ నాడు యీ పరిస్థితుల తీవ్రత అసెంబ్లీలోగాని, బయటగాని బయటకు వచ్చినందువలన ప్రభుత్వం ఆందోళన పడవలసిన అవసరంలేదు. పరిస్థితుల తీవ్రత ఎంతగా మనం గుర్తించగలిగితే అంతగా చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అందువలన, యీ విషయమై, పరిస్థితి యొక్క తీవ్రతగూర్చి పూర్తిగా చర్చకు రానిచ్చి, తెలుసుకొని, పరిస్థితి గురించే తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి ఆ కాన్‌ఫిడెన్స్‌తో మనం వుండాలి, ఈనాడు ధరలు పెరగడంవలన, అనావృష్టి పరిస్థితులవలన యీ రాష్ట్రంలో ఏర్పడిన యీ పరిస్థితులకు సంబంధించి యింకో రాష్ట్రం ఆదుకునే పరిస్థితులు కూడా లేవు. దేశం మొత్తం మీద, పన్నెండు రాష్ట్రాలలో యీ రోజున, యీ పరిస్థితులు చాలా తీవ్రరూపం ధరించి వున్నాయి. సుమారు 7 కోట్ల 30 లక్షల మంది డ్రాట్ ఎఫెక్టుడు ఏరియాస్‌లో వున్నారని తెలుస్తున్నది. సదరన్ స్టేట్స్‌లో యీ పరిస్థితులు రెండు సంవత్సరాల నుంచి వున్నాయి మహారాష్ట్రలో, మన రాష్ట్రంలో, మైసూరులో యీ పరిస్థితులు వుంటూ వచ్చాయి. ముఖ్యంగా, సభ్యులు అంతా చెబుతున్న విషయం, మన రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాంతమూ మినహాయింపబడకుండా ఫామిన్ ఎఫెక్టు ఆయిన విషయం ప్రత్యేకంగా గుర్తుంచుకోవాలి. ఏదో తాత్కాలికంగా అనంతపురం డిస్ట్రిక్టులో కొద్దిగా వర్షం కురిసినది అని కాదు; రాష్ట్రం మొత్తంమీద తీవ్ర పరిస్థితులు వున్నాయి. నేను మూడు ప్రాంతాలకు సంబంధించి మూడు ఉదాహరణలు యివ్వగలను, 'No rains since eight months in Chipurupalli Taluk, Pray immediate action and declare it drought'. ఇది పంచాయితీ సమితి, ఉపాధ్యక్షుడు, చీపురుపల్లి నుంచి యిచ్చిన టెలిగ్రాం. అలాగే భువనగిరి తాలూకాలో 1966 నుంచి అనావృష్టి ప్రాంతంగా ఏర్పడినది. మళ్ళీ "71" లో తీవ్రమైన కరువుపరిస్థితులు ఏర్పడినవి. మళ్ళి తిరిగి యీ సంవత్సరం కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. ఇది తెలంగాణా ప్రాంతంగురించి మామూలుగా రాయలసీమలోగాని-కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలలోగాని, సేద్యంచేసే మాగాణి ప్రాంతాలలోకూడ నీరు సప్లయికాక, నాట్లు పడక 80 పర్సెంటు మాత్రమే సేద్యమైనదని ప్రభుత్వమే అంగీకరించినది. పడిన పైర్లనుకూడా ఎంతవరకు పంట దక్కించుకోగలమనే సంశయాస్పదంగా ఉన్నది. అది కూడా గుర్తుపెట్టుకోవాలి. కె. సి. కెనాల్ క్రింద యిప్పటికి కొన్ని ప్రాంతాలు సేద్యం కాలేదు. కడపకు వెళ్ళ వలసిన నీరు వెల్లకపోవడంవలన ఆఫీసర్సును పంపించి నీరు వచ్చేటట్లు చేయమని టెలిగ్రాములు వచ్చాయని మంత్రిగారికి చెప్పాను. "No water in the sub channel of K. C. Canal. Crops failed due to severe drought; please take immediate action in and out Assembly." ఇది వీరారెడ్డిపల్లి నుంచి వచ్చినది. అల్లగడ్డ తాలూకాలోని కొన్ని ప్రాంతాల గురించి వచ్చిన రిపోర్టు యిది. పరిస్థితులు చాలా తీవ్రంగా ఉన్నాయి. చివరకు సర్‌ప్లస్ డిస్ట్రిక్ట్స్ అనుకున్న కృష్ణా, గుంటూరు జిల్లాలలో కూడా పంటలు లేవు. కృష్ణా జిల్లాలోని నందిగామ తాలూకాలో ఇప్పటికే

పనులు లేక ప్రజలు పస్తులు పండుకునే పరిస్థితి వచ్చింది. ఎక్కడో పనిచేసి ఒక రూపాయ తెచ్చుకొని తిరిగినా కూడా గింజ దొరకని పరిస్థితి ఉన్నది. అక్కడ నుంచి వచ్చిన సభ్యులు ఆ వివరాలన్నీ చెబుతారు. దేశం మొత్తం మీద దాదాపు 12 రాష్ట్రాలలో ఇంత తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నప్పుడు దీనిని ఎదుర్కొడానికి చాలా తీవ్రమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. చాలా స్ట్రింజెంట్ మెజర్సు తీసుకుంటామనీ, వార్ ఫుటింగ్‌మీద పరిష్కారం చేసుకానికి ప్రయత్నాలు చెస్తామనీ ప్రకటనలు చేస్తున్నారు. కాంప్లసెన్సీ ఏ విధంగానూ పనికిరాదు. అది ఇప్పటికే నష్టం కలిగించిందని మనవి చేస్తున్నాను. ఇదివరకే యీ విషయం చర్చకు వచ్చినప్పుడు యిక్కడ మంత్రులకుగానీ, కేంద్రంలో వున్న మంత్రులకుగానీ, ప్రధాన మంత్రికి గానీ ఆఫీసర్సు బ్రీఫ్ చేసేటప్పుడు వారికి కాంప్లసెన్సీ కలిగేటట్లుగా వివరాలు చెప్పినందువల్ల నష్టం జరిగిందనేది దృష్టిలో పెట్టుకోవాలి. ఏప్రిల్ నాలుగవ తేదీన లోక్‌సభలో రాష్ట్రపతి ఎడ్రసు మీద చర్చ జరుగుతున్నప్పుడు ప్రధానమంత్రి ఒక మాట చెప్పారు. అప్పటికీ యిప్పటికీ పరిస్థితులు ఎట్లా వున్నాయో, అప్పుడు ఆఫీసర్సు ఎట్లా చెప్పారో దృష్టిలో పెట్టుకుంటే ప్రభుత్వం వారు ఎట్లా కాంప్లసెన్సీతో ఉన్నారో అర్థమవుతుంది. "Of cours. there has been rise in prices. No body is doubting. But I think that it has been contained with reasonable limits and that it is the measure of the success of the various steps that we took last year. State regulation of crop in banning the forward trading" ధరలు తగ్గుతున్నాయనీ, తగ్గే అవకాశం ఉన్నదనీ, అదుపులో పెట్టామనీ, పరిమితులు దాటిపోలేదనీ ఆమె అక్కడ చెప్పగలిగారంటే ఆమెను ఎట్లా బ్రీఫ్ చేసి ప్రక్క దారి పట్టించడానికి ప్రయత్నం చేశారో అనేదానికి ఉదాహరణ. The Prime Minister described the performance of the economy is nothing short of a miracle and dismissed the price increase and added however, that the prices have already come down a little and it is expected that they will come down further. జులై 31 వ తేదీన యీ విషయం చెప్పారంటే ధరలు తగ్గుదల పడుతున్నాయి, ఇంకా తగ్గుదలకు తెస్తాము, అదుపులో పెట్టగలం అని చెప్పే పరిస్థితులు వచ్చాయంటే ఏ విధంగా ప్రభుత్వాన్ని, మంత్రులను మిస్‌లీడ్ చేసే రిపోర్టు యిచ్చి తప్పుదారి పట్టిస్తున్నారో గుర్తు పెట్టుకోవాలి. అంతకుముందు ఎకనామిస్టును చాలా రెవ్యూ చేసి 71-72 నూ రాబోయే పరిస్థితినీ కూడా సర్వే చేసి జాగ్రత పడాలని చాలా సీరియస్‌గా హెచ్చరికలు చేసినప్పటికీ కూడా దానిని తోసేసి అధికారులు ఆ విధంగా చెప్పడం జరిగింది. అలా చెప్పిన సలహాదారులను, పదవిలోనుండి రివర్టు చేసి యాక్షను కూడా తీసుకోకుండా తప్పుడు దారి పట్టించేవారి మాటలను విని యీ విధమైన స్టేటుమెంట్సు చేయడం జరుగుతున్నది. ఈ నాడు దేశంలో వున్న పరిస్థితులు మనకు తెలుసు. ఈ నాడు దేశంలో వుండే అన్ని రాజకీయ పార్టీలు, మంత్రులు, బాధ్యతగలవారు ఆఫీసర్సు అంతా కూడా ఎమర్జన్సీ డిక్లేర్ చేయవలసిన పరిస్థితులు ఎదుర్కొబోతున్నాము, తీవ్రమైన చర్యలు తీసుకోవాలి అనడం జరుగుతుంటే మరి జులై 12 వ తేదీన ప్రధాన మంత్రిని మిస్‌లీడ్ చేసినది ఎవరు? అందువల్ల అలాంటి ఆఫీసర్సు మీద ఆధారపడకుండా డైరెక్టుగా ప్రజలతో సంబంధం పెట్టుకోవాలనేది మొట్టమొదటి విషయంగా గుర్తు పెట్టుకోవాలి. తరువాత, దీని సీరియస్‌నెస్‌ను కూడా గుర్తించి తగిన చర్యలు

తీసుకోవాలి. కాంప్లసెన్సీ మాత్రం వీమాత్రమూ ఉండకూడదు. ఇప్పుడు ధరలు ఎట్లా వున్నాయనేది ఆలోచించాలి. దేశంలో ఒక వైపు వర్షాభావంవల్ల పంటలు దెబ్బతింటుంటే కొన్ని ప్రాంతాలలో అసలు బావులలో నీరేలేక మంచినీటి కొరత ఏర్పడుతున్నది. వర్షాభావంవచ్చి దేశంలో పంటలు దెబ్బతిన్నాయనే పరిస్థితి దేశంలో వచ్చిన పెంటనే ధాన్యం తెచ్చి దొంగమార్కెటులో ప్లరిష్ అవుతూ ధరలను చాలా తీవ్రంగా పెంచే ప్రమాదం కూడా వున్నది. వర్షాలు లేకపోడం వల్ల మామూలుగా దొరికే పని కూడా ప్రజలకు దొరకడం లేదు. కూలీలకు పనులు తగ్గినాయి. ధరలు పెరిగినాయి. వ్యవసాయ కార్మికులు, పేద రైతాంగం, చేనేత పారిశ్రామికులు, ఇతర వృత్తులవారు, పట్టణాలలోని కార్మిక వర్గం మూడు వైపులనుంచి దెబ్బతినే ప్రమాదం ఉన్నదనే విషయం దృష్టిలో పెట్టుకోవాలి. ఇప్పుడు కలరా వ్యాప్తిలో ఉన్నది. చాలా చోట్ల నుంచి రిపోర్టు వస్తున్నాయి. టెలిగ్రాములు వస్తున్నాయి. కలరా ఎపిడమిక్‌కూడా వ్యాపించే ప్రమాదమున్నది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని అన్ని వైపుల మంచీవస్తున్న యీ తీవ్రమైన పరిస్థితులనుంచి తప్పించుకోడానికి పరిష్కారమార్గాలు ఉండాలి. దీనిని ప్రభుత్వం గుర్తించాలి.

[మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్]

పార్లమెంటులో ఒక గౌరవసభ్యుడు చెప్పినట్లు హంగర్‌కీ యాంగర్‌కీ మధ్యన తేడాఏమీ లేదు. కడుపు మాడేవాడు ఊరికే కూర్చోడు. మన రాష్ట్రంలోనే సుమారు పది పన్నెండు ప్రాంతాలలో ధాన్యం, బియ్యం, ఇతర తిండి గింజలు — నిత్య జీవితావసర వస్తువులు దాటవేయడానికి దొంగ మార్కెటులో ప్రయత్నములు చేస్తుంటే ప్రభుత్వ సిబ్బంది దానిని పట్టుకొని డిస్ట్రిబ్యూషనుకు సరైన ఏర్పాటు చేయకపోతే ఆ పోతున్న ధాన్యాలను అవి ఎక్కడికక్కడే పంచుకొనే ఘటనలు చాలా చోట్ల ఉన్నాయి. పోలీసులు అటువంటి ఘటనలను దోపిడీ క్రింద లెక్కకడతారు. కానీ మానవత్వం వున్న ప్రతివాడూ అట్లా దొంగ మార్కెటులోకి పోయేదానిని పట్టుకొని పంచుకోవాలని చూడడం సహజం. అవసరమైతే అట్లా పట్టుకున్నదానికి రేటు నిర్ణయించి పంచాలి కానీ దొంగ మార్కెటును సాగనీయడానికి ప్రభుత్వం పూనుకోకూడదు. ఇలాంటి తీవ్రమైన పరిస్థితులు మన రాష్ట్రంలో అక్కడక్కడ వస్తున్నాయి, యితర రాష్ట్రాలలో యింకా ఎక్కువగా జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. వాటిని డెకాయిటీ కేసులుగా పోలీసువారు పట్టుకొని అరెస్టులు వంటివి చేయడం, కేసులు పెట్టడం పనికిరాదు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని వారి మెషినరీని ఎలర్టు చేసి పరిష్కారం చేయవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను. ప్లానింగు కమీషను ఇప్పుడు గుర్తించింది — ధరలు విపరీతంగా పెరుగుతున్నాయనే మాటను. చవన్‌గారు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయనీ, అదుపులో పెట్టడానికి మెజర్సు తీసుకుంటామనీ, ప్రయత్న చేస్తామనీ, తగినన్ని డిపోలు ఏర్పాటు చేసి సప్లయి చేయడానికి ప్రయత్నం చేస్తామని చెబుతున్నారు. ఫకృద్దీన్ అలీ అహ్మద్‌గారు రాష్ట్రములనుంచి వ్యవసాయ మంత్రులను పిలిపించి పంటలను పెంచడానికీ, యిది వరకు వున్న పంటకు తగ్గకుండా ఎక్కువగా పెంచడానికీ కావలసిన మెన్యూర్సు మున్నగు యిన్‌పుట్స్ యిచ్చి రాబోయే పంట ఎర్లిగా వచ్చే విధంగా ప్రయత్నం చేసి ఎక్కువ పంట తీసుకురావడానికి కావలసిన అన్ని సలహాలూ, సహాయాలూ

యిస్తామని చెబుతున్నారు. చెప్పే మాటలకూ చేసే పనులకూ మాత్రం పొంతనలేని పరిస్థితి ఉండకూడదు. ఒక నిర్ణయంతీసుకొని దానిని సక్రమంగా అమలు చేసే ఎడ్మినిస్ట్రేటివు మెషినరీ కూడా సరైన పద్ధతిలో పెట్టుకొనకపోతే తీసుకున్న నిర్ణయాలూ, చేసే ప్రకటనలూ కూడా గాలికి పోతాయని గమనించాలి. అది గమనించకపోతే ఎంతమంది నిర్ణయాలు తీసుకున్నా ఉపయోగం లేకుండా పోయే ప్రమాదం ఉన్నది. సరైన ఎడ్మినిస్ట్రేటివు మెకానిజం పెట్టుకోడానికి ప్రయత్నించాలి. ఇందులో ప్రజల పార్టిసిపేషన్ కావాలి. అట్లాకాక, బురాక్రసీకి పదిలితే, ఓల్డ్ పెట్ ఆఫ్ మెషినరీకి పదిలితే చట్టాన్ని సరిగా ప్రతిదీకూడా ఏ ఫలితమూ రాకుండా దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉన్నది. యుద్ధం వస్తే బాధపడేవారు, తాగ్యాలు చేసేవారు, ఆహుతి అయ్యేవారూ ఒకరు, దానిపల్ల ప్లరిష్ అయ్యేవారు కొందరు. యుద్ధం వచ్చినప్పుడు ధరలు పెంచి లాభాలార్జించేవారు కొంత మంది ఉంటారు. యుద్ధం వచ్చినా, కరువు వచ్చినా పరిస్థితుల నుపయోగించుకొని దొంగ మార్కెట్లు లోనూ, లంచగొండితనంలోనూ డబ్బు సంపాదించేవారుంటారు. అది మనం దృష్టిలో పెట్టుకోకపోతే చాలా ప్రమాదం ఉంటుంది. అది ప్రధాన్య దృష్టిలో ఉండాలి. ఈనాడు కరువు పరిస్థితులు వస్తున్నాయని అప్పుడే దాచివేశారు. చక్కెర స్కార్సిటీ వస్తున్నదంటే చక్కెర దాచివేస్తారు డ్రౌట్ కండిషన్సు వస్తున్నాయంటే ధాన్యం దాచివేస్తున్నారు. దొంగ మార్కెట్లకు అప్పుడే తయారు అవుతున్నాడు గృహ దహనాలు జరిగితే, ఇండ్లు పోయిన వారికి డబ్బు ఇవ్వాలంటే, ఇల్లు పెద్దది అని వ్రాసి నగం కాజేసేవారున్నారు. వరదలలో నష్టపోయిన వారికి పరిహారం ఏదైనా ఇవ్వాలంటే ఉన్నవి లేనివి పేర్లతో లిస్టు వ్రాసి డబ్బు దుర్వినియోగం చేయడం. ఈ పరిస్థితులు మనకు తెలుసును. ఇదివరలో జరిగాయి, ఇప్పుడూ జరుగుతున్నాయి. ఈ రోజున నీళ్లు పుష్కలంగా రాక నీళ్ళను సర్దవలసి వస్తున్నది. కరువులో పంట దక్కించుకోవాలంటే ఇరిగేషను శాఖలో టోపేజి గుమాస్తానుంచి సి.ఇ వరకు ముడుపులు చెల్లించాలి. ఎక్కడికక్కడ గండ్లు కొట్టుకుంటారు. నీరు పుష్కలంగా లేదు కాబట్టి కూర్చి కోసం జనం బాధపడుతుంటే డబ్బు ఎట్లా సంపాదించాలా అని వాటర్ డిస్ట్రిబ్యూషన్‌నే బంగిల్ చేసే ప్రమాదం ఉంది. సక్రమంగా నీరు పంపిణీ చేయడానికి శ్రద్ధ తీసుకోవాలి. ఎక్కడైనా కంప్లయింట్ వస్తే ఇమీడియట్‌గా ఎక్షెండ్ కావాలి. ఇటువంటివి సీరియస్‌గా ఆలోచించి గట్టి చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. వాస్తవ పరిస్థితులను మనం దృష్టిలో పెట్టుకున్ననాడే తీవ్రతను కూడా మనం గుర్తించగలము. దేశం మొత్తం మీద 1971-72 లో గ్రైన్ ఔట్‌పుట్ అంతకుముందు సంవత్సరం కంటే 20 లక్షల టన్నులు తగ్గింది. ఈ సంవత్సరం ఇంకా తగ్గబోతోంది. స్కార్సిటీ పెరిగి బ్లాక్ మార్కెట్ పెరిగే అవకాశం ఉంది. 1961 తో పోల్చి చూస్తే ఫుడ్ ఆర్టికల్స్‌కు సంబంధించినంతవరకు ఆనాడు 100 పాయంట్స్ ఉంటే ఈనాడు 250 ఐనది ఆలిండియా ఇండెక్స్ ప్రకారం. మొత్తంమీద ధరల పరిస్థితి 200 కు పెరిగింది. కొన్ని ఉదాహరణలు ఇస్తాను. మనకు వచ్చిన వార్తలను బట్టి జమ్మలమడుగులో 66 సేర్ల జొన్నల బస్తా రూ 95 లకు అమ్ముతోంది. కంది బేడలు రూ. 74 లు బియ్యం సేరు రూ. 2 లు నుంచి రూ. 2-80 లు ఉంది. ఆహార శాఖా మంత్రిగారు

ఇక్కడ లేరు కాని రూపాయికి కిలో బియ్యం అమ్ముతున్నాము అంటారు. ఆయన స్వయంగా రాయలసీమలోని పరిస్థితులు తెలుసుకోడానికి ప్రయత్నంచేయాలి. తూర్పు గోదావరిజిల్లాలోని రాజోలు తాలూకా బాగాపట్టండే ప్రాంతమేకదా. అక్కడ కూడా రూ 1-25లకు ఎక్కువకు బియ్యంచొక్కడంలేదు. మంచిబియ్యం రూ.1-10పైసలకు తక్కువ లేదు. రాయలసీమలో ఉదాహరణ, రాజోలు తాలూకా ఉదాహరణ రెండూ చెప్పాను ధరలు ఎట్లా పెరుగుతూన్నాయో దీనినిబట్టి అర్థం అవుతుంది. ధరలను అదుపులో పెట్టడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. మనకు కావలసింది బోల్డు డెసిషన్స్, అనెస్టు ఇంప్లిమెంటేషన్. ఇంతవరకు ప్రభుత్వం, కేంద్రంలో కాని రాష్ట్రంలో కాని, ఏ నిర్ణయం తీసుకున్నా సాహసోపేతమైన నిర్ణయం తీసుకోడానికి ప్రయత్నం చేయలేదు ఎన్నిసార్లు చెప్పినా, ఎంతకాలంగా చెబుతున్నా, ఆహార పదార్థాల టోకు వ్యాపారం ప్రభుత్వమే తీసుకోడం జరుగలేదు. అదిచేసిననాడు ఉన్న సరుకును చేతులలో పెట్టుకుని సక్రమంగా పంపిణీ జరిగేట్లు చేయడానికి వీలుంటుంది. డెసిషన్ మేకింగ్ బాడీస్‌లోను ఎడ్మినిస్ట్రేషనులో అన్ని లెవెల్స్‌లోను కో-ఆర్డినేషన్ సరిగా ఉండాలి నేషనలైజేషన్ ఆఫ్ ఫుడ్ ట్రేడ్, షుగర్ ఇండస్ట్రీ, టెక్స్‌టైల్ ఇండస్ట్రీ, అయిల్ ఇండస్ట్రీ తప్పకుండా చేయాలి. మనం తీర్మానం కూడా చేసాము షుగర్ ఇండస్ట్రీకి సంబంధించి. కేంద్రం ఆమోదించింది కూడా. ఐనప్పటికి నిర్ణయం చేయడం లేదు. ఇటువంటి బోల్డు డెసిషన్స్ తీసుకోకుండా బంగిల్ చేసి జోన్స్ మార్చాలనో మరేదో పద్ధతి అవలంబిస్తే పరిస్థితులు సరికావు. కాసనసభలో మనం చర్చించినప్పుడు అవసరమైనప్పుడు అటువంటి చర్య తీసుకుంటామని చెప్పారు. ఇప్పుడు మనకు ఎమర్జెన్సీ ఏర్పడింది. వెంటనే బోల్డు డెసిషన్ తీసుకోవలసిన సమయంఆసన్నమైనది. అటువంటి చర్య వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను. హోర్డింగ్ అనేది లేకుండా చైతన్యకులాగారి. ఢిల్లీలో ఈ మధ్యనే హోర్డర్స్‌పై దాడి చేసారు. 30 లక్షల రూపాయిల కిమ్మత్తు కలిగిన గైర్, గోధుమ పట్టుకున్నారు. ఒక్కసారి అన్‌ఎర్తు చేయగలిగారు. మరునటి క్షణంలో పంచదార, బియ్యం ధరలు ఢిల్లీలో పడిపోయాయి. హోర్డింగ్ గట్టిగా చొరవతో ఎదుర్కుంటున్నారని గమనిస్తే హోర్డింగ్ చేయడం తగ్గుతుంది. ధరలు దానితో అదుపులోకి వస్తాయి ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకుంటున్నది, ఆఫీసర్లు పట్టుకుంటారు, హోర్డు చేస్తే ముద్దాయిగా అవుతాం అని తెలిసిననాడు ధరలు అవే అదుపులోకి వస్తాయి. ఢిల్లీతో జరిగిన దానిని బట్టి ఈ విషయం రుజువైనది. హోర్డింగ్ ఎక్కడ జరిగినా ఏ రూపంలో జరిగినా దానిపై కన్‌సర్టెడ్ ఎటాక్స్ ఆన్ ఆల్ సైడ్స్ జరగాలి. ఫిజికల్ కంట్రోల్ ఓవర్ ది డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఎసెంషియల్ కమోడిటీస్ ప్రభుత్వానికి ఉండాలి. కొంతమంది చిన్న రైతులను మినహాయించినా గ్రేడెడ్ పద్ధతిపై లెవీ అమలు చేస్తే 8 లక్షల టన్నులవరకు ప్రభుత్వానికి లభిస్తుంది. ఓపెన్ మార్కెట్‌లో ఒకటిన్నర లక్షల టన్నులు తీసుకుని మొత్తం పది, పదిన్నర లక్షల టన్నుల బఫర్ స్టాక్స్‌తో మనం ఉంటే బాగుంటుంది. ఇప్పుడు మనకున్న స్టాక్స్ మూడు మాసాలకంటె చాలవని అన్నారు. ఇప్పుడున్న పద్ధతులలో చౌక డిపోలకు సప్లయి చేయడానికి మూడు మాసాల ఎంటె రావని అన్నారు. ఉన్న చౌక డిపోలు చాలవు. ఉన్న వాటికైనా

పుష్కలంగా సప్లయి చేస్తున్నారా అంటే లేదు. తగినన్ని స్టాక్స్ చేతులలో పెట్టుకోవాలంటే కనీసం 10 లక్షల టన్నులైనా ఉండాలి. దీనికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకున్నప్పుడు తీసుకోవలసిన చర్యలు అనేకం ఉన్నాయి. కోఆపరేటివ్ సొసైటీల ద్వారా కాని ఎల్. ఎమ్. బి ల ద్వారా కాని జాతీయం చేసిన బాంకుల ద్వారా కాని వచ్చే క్రెడిట్ అంతా పూల్ చేసి ఉన్న పంటను దక్కించుకోడానికి ఎక్కువ పెట్టుబడి పెట్టడానికి ఏర్పాట్లు చేయాలి. నోట్‌లో చెప్పారు. ఇది జాగ్రత్తగా ఫీజిలేబుల్‌గా చేయాలి. ఎప్పటికప్పుడు రివ్యూ చేసే పద్ధతి ఉండాలి. ఇవన్నీ సరిగా అమలు జరిగేది లేనిది పర్‌స్యూ చేయడానికి అవసరమైతే ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయాలి. ఫర్టిలైజర్స్, మిగతా ఇన్‌పుట్స్ వెంటనే వెళ్లాలి. ఎఫ్ సి ఐ ద్వారా కాని ఎవరు ధాన్యం ఇస్తే వారికి ఎరువులు ఇస్తామని కాని మరొక పద్ధతిలో కాని మరొక పద్ధతిలో కాని ఇన్‌పుట్స్ వారికి చేరాలి. వ్యవసాయశాఖ మంత్రిగారు పెరిగ్రాములు చూపిస్తూ ఉంటారు. బాగా డిస్ట్రిబ్యూషన్ జరుగుతోంది అంటారు. డిస్ట్రిబ్యూట్ కావడం లేదని అందరు సభ్యులు చెబుతున్నారు. దీనితోపాటు ఇప్పుడున్న క్యాప్స్‌ను సేవ్ చేయాలి. తిరిగి పంటలు వేయడానికి ఎప్పుడు వానకురిస్తే అప్పుడు డిపార్టుమెంటు అలెర్టుగా ఉండి విత్తనాలు యిచ్చే పద్ధతిలో సరియైన సమయానికి విత్తనాలు యిచ్చి అమలుకోవాలి. కోఆర్డినేటు చేసి యిరిగేషను వర్క్స్, పవరు పర్‌స్, రూరల్ వాటరు వర్క్స్ హౌసింగ్ పనులు పంచాయతి పనులు ప్రభుత్వ పనులు మొత్తం అన్నీ తూడా పని లేకుండా ఉన్న వారికి పని కల్పించినట్లవుతుంది కనుక వారిచేత పని చేయించాలి. ఆ విధముగా పనులు పూర్తి అవుతవి సమయానికి పనులు దొరుకుతాయి అటువంటి వెంటనే చేసి కూలిని ధాన్య రూపంలో యిప్పించాలి. అందుకు తగినంత ధాన్యం నిలవ చేసుకోవాలి పీటిని అమలుపరచడానికి పాపులర్ కమిటీస్‌ను ఎం. ఎల్. ఏస్‌తో ప్రజాప్రతినిధులతో వేసి సరియైన డిస్ట్రిబ్యూషన్, సరియైన ప్రొక్యూర్మెంటు చేయాలని సూచన చేస్తూ దీనిని సీరియస్‌గా గమనించి చర్యలు తీసుకోకపోతే చాలా తీవ్రమైన పరిస్థితులు రాబోతున్నాయి. ఆకలితో ఉన్నవాడు అగ్రహంలో ఉంటాడు. తప్పకుండా అమానుషమైన పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉంది. దానిని దృష్టిలో పెట్టుకోవాలని హెచ్చరిక చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కే. రామిరెడ్డి (పోలవరం) :—అధ్యక్షా, దీని గురించి ఎక్కువ చెప్పవలసిన అవసరం లేదు. ఎందుటంటే ప్రతి గౌరవసభ్యుడు కూడా చాలా ఆందోళన పడుతున్న విషయం. ఈ మధ్య నేను నా కాన్‌స్టిట్యూయాన్సీకి పోయినప్పుడు కొన్ని దారుణమైన పరిస్థితులు చూడవలసి వచ్చింది. గ్రామాలలో ప్రజలకు ఎటువంటి పనులు లేవు. కనీసం ఆహార ధాన్యాలను అయిన సప్లయి చేసే పరిస్థితిలో ఈ రోజు మనం లేము. పోయిన సంవత్సరం మన రాష్ట్రంలో డ్రాట్ ఉన్నందువల్ల ఈ సంవత్సరం మనం యింకా ఎక్కువ తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొనవలసి ఉన్నది. అటుపోయిన సంవత్సరం కరువు లేనందువల్ల కొంత ధాన్యం నిలువ చేసుకోగలిగాం. రైతులు గ్రామాలలో కొంత ధాన్యం నిలువ చేసుకునే అవకాశం ఉండె. అందువల్ల పోయిన సంవత్సరం మొదటి భాగంలో అంత తీవ్రత కనిపించలేదు. పోయిన సంవత్సరం డ్రాట్ ఉన్నందువల్ల ఈ సంవత్సరం మొదటినుంచి మనకు తీవ్రపరిస్థితి

ఏర్పడినది. ముఖ్యంగా మంచి నీటి కరువు చాలా తీవ్రంగా ఉంది. రిగ్సు పంపడం విషయంలో పంపుతున్నామని ప్రభుత్వం చెప్పడమే గాని చాలవరకు ఫెయిల్యూర్‌గా ఉంది యూసెఫ్ రిగ్స్ పంపితేనే గాని సరిగా పనిచేసే పరిస్థితి లేదు. ఒక దగ్గర బోర్ వేస్తే పైప్స్ వేయకుండా మధ్యలో విడిచిపెట్టడం జరిగింది. ఒక రిగ్‌నుతాలూకాకు పంపించినారంటే అక్కడ కావలసిన అవసరాలను పూర్తి చేయకుండా మళ్ళా తిరిగి పంపించినారు. అందుచేత అక్కడ అవసరాలు నెరవేరలేదు. ఎక్కడైతే బోర్ వేసినారోఅక్కడ పైవ్‌లైన్ వేయడం జరగలేదు. కనుక ఆ చర్యలు కూడా మొట్టమొదట తీసుకోవలసిన అవసరంఉంది. ఏ ప్రభుత్వంకూడా ఎవరూ సాధించలేని విషయంపశువులమేత. ఇప్పటికి 50 శాతము పశువులు చనిపోవడంజరిగింది. ఈమధ్య నా కాన్‌స్టిట్యూయన్సీకి పోయినపుడు చూశాను. ఎక్కడ చనిపోయిన పశువులను అక్కడనే వదిలారు. పాతిపెట్టే పరిస్థితికూడా లేదు ఒక రైతు ఎటువంటి రైతు అయినప్పటికి ఒకరోజు ఉపవాసం ఉండడానికైనా వెనుకాడడుకాని ఒక పశువు ఆకలితో చస్తుంటే సహించలేడు ఆటువంటి దారుణమైన విషయాన్ని తప్పక ఎదుర్కొనవలసి వుంది. కనుక పశువుల మేత విషయమై మనం వెంటనే ఒక నిర్ణయం తీసుకుని గడ్డి ఎక్కడ వున్నప్పటికీ ప్రభుత్వం సేకరించి ఉచితంగా సప్లయి చేస్తే పశువులను రక్షించుకునే అవకాశం ఉంది. ఫారం లేబరు గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను ఒకనెలనుంచి గ్రామాలలోవారికి ఎటువంటి పనికూడా లేదు ఇంతకుముందు ఒకసారి ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. పోయిన సంవత్సరం డ్రాట్ ఉన్నందువల్ల ఈ సంవత్సరం మొదటి భాగం డ్రాట్ రిలీఫ్ వర్క్సు కంటిన్యూ చేయాలి, స్టాప్ చేయడానికి వీలులేదని చెప్పాను. ఆమేరకు తప్పక కన్‌సిడరు చేస్తామని ప్రభుత్వం చెప్పడమేకాని దానిగురించి తగిన డెసిషను తీసుకున్నట్లు కనిపించ లేదు. నెలనుంచి మా కాన్‌స్టిట్యుయెన్సీలోనూ హైదరాబాదు జిల్లాలోను పనులు ఆగిపోయినవి. కూలిపని చేసి వచ్చినదానితో జీవనం గడుపుకొనే పరిస్థితి ఉంది. ఒకరోజు వారికి పని కల్పించకపోతే ఆరోజు వారు పస్తులు వుండవలసినదే మా కాన్‌స్టిట్యూయెన్సీలో చూశాను. అక్కడ ఈతచెట్లలో వున్నటువంటి గడ్డి తిని నీరు త్రాగుతున్నారు. అందువలన కడుపునొప్పితో నెలరోజులనుంచి బాధపడుతున్నారు. అందుచేత రిలీఫ్ వర్క్సు ఎంతవరకు వీలయితే అంతవరకు చేపట్టాలని కోరుతున్నాను. ఆ పనులు కంట్రాక్టర్సుకు యివ్వకుండా ప్రభుత్వం స్వయముగా డిపార్టుమెంటుద్వారా చేయించాలి. డిపార్టుమెంటు పనిచేస్తే ఏ లేబరును డెయిలీ ఎంగేజి చేస్తున్నామో ఒక రికార్డు మెయింటెయినుచేసి ఇంజనీర్సు స్వయముగా లేబరును ఎంగేజిచేసి పనులు చేయిస్తే ఎక్కువ పని చేయించే అవకాశం ఉంటుంది. చిన్న చిన్న రోడ్సు కంప్లీటు కానివి ముందు తీసుకుని కంప్లీటు చేసే విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది. పెద్ద ప్రాజెక్టుల విషయం అటెన్షను డైవర్టు చేయకుండా చిన్న పనులు తీసుకోవాలని మనవిచేస్తున్నాను మైనరు యిరిగేషను విషయంలో ఫీడరు చానల్సు మరమ్మతుచేస్తే యిరిగేషను అభివృద్ధిలోనికి తెచ్చినట్లు అవుతుంది. రేపటిరోజు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టినవారము అవుతాము రేషనుషాపు విషయం చెప్పదలచుకున్నాను. నా నియోజకవర్గంలో ఒక లక్ష 30 వేల జనాభా ఉంటుంది. అక్కడ 500-600

సంచులు పంపిస్తే ఒకరోజుకు పూర్తి అవుతాయి. అటువంటి చోటనంలో ఫెయిర్ ప్రైయిస్ షాప్స్ పెంచి ప్రతి గ్రామానికి ఒటిగాని పెద్ద గ్రామం అయితే రెండు చొప్పున ఫెయిర్ ప్రయిస్ షాప్స్ పెట్టి ధాన్యం సప్లయి చేసినాడు మనం ప్రజలను తృప్తిపరిచినవారం అవుతాము. గ్రామాలలో గంజిపంద్రాలు పెట్టి ప్రతిరోజు ప్రతి ఒక్కరికి ఒక్కపూటయినా ప్రభుత్వం ఎటువున గంజి సప్లయి చేస్తే కొన్నిరోజులు బ్రతికించినవారం అవుతాము. కృష్ణా గోదావరి జిల్లాలను సెపరేటుగా తీసివేస్తే ఫుడ్ గ్రెయిన్స్‌కు ఫ్రీ మూవ్‌మెంటు వస్తుంది. ప్రయిసెస్ తగ్గే అవకాశం వస్తుంది. డ్రాట్ రిలీఫ్ వర్క్స్ ను తొందరగా తీసుకుని పారం లేబరియస్ ఎనుం ఎర్పిస్తే బాగుంటుందని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ కొండాలక్ష్మణబాపూజీ :—అధ్యక్ష, క్షామపరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో చాల భయంకరమైన రూపమును ధరించినది. ప్రభుత్వము ఒక నోట్‌ను సర్క్యులేట్ చేసినది. దీనిలోని చాలా విషయాల్లో పునరాలోచన చేసే అవసరము వుంది. త్రాగే నీటిని అందించాలనే కార్యక్రమముక్రింద రిగ్స్ కార్యక్రమాన్ని పెట్టుకొన్నారు. 11½ కోట్లరూపాయలు దానికి ప్రత్యేకముగా కేటాయించారుఅం. కొన్ని రిగ్స్ వచ్చినవని కొన్ని రావలసివుందని అన్నారు. మొత్తం సంఖ్యను చూసినప్పుడు ఇప్పుడి అవసరాలకు ఏమాత్రము సరిపోతుందనే నమ్మకము కలుగలేదు. ప్రోగ్రామ్ 3 సం లలో 22 కోట్లు ఖర్చుపెట్టి తీసుకురావాలనే ఒక పట్టుదల వుందన్నారు. ఇప్పుడు క్షామపరిస్థితులను గమనించి 3 సం లు అని కాకుండా తక్షణమే ఎంత ఎక్స్‌పెన్సివ్‌గా చేపట్టవచ్చుననేది గమనించవలసివుంది 7 వేల దావులు ఎర్పిచ్చాలనే అభిప్రాయము ప్రభుత్వానికి వున్నట్లు తెలిపారు. 60 రిగ్స్ ఈ సం. ములో అములో పెట్టాలని అనుకొంటున్నారు. అవి ఎక్కడనుంచి వస్తాయనే ఆశమాత్రము ఎన్పించడములేదు భారతప్రభుత్వము ఇంతవరకు కేవలము 7.5 లక్షలు కేటాయించారని ఈ నోట్‌ద్వారా తెలుస్తున్నది. బీహారు పరిస్థితి గురించి రేడియోలో విన్నాము అక్కడ 10 కోట్ల రూపాయలవరకు పెద్దమొత్తములమీద స్కీములు తయారు చేసినట్లు, భారతప్రభుత్వము కూడ పెద్దమొత్తములో సహాయానికి పూనుకొన్నట్లు రిపోర్టులు వున్నవి. కాని ఆంధ్రప్రదేశ్ విషయములో 2½ కోట్లు రిలీజ్ చేస్తానే వార్త వుంది. కార్యరూపములో చురుకుగా జిల్లాలలో పని ప్రారంభమయినట్లు ప్రజలకు నమ్మకం లేదు. నమ్మిక కల్గాలి. అడ్మినిస్ట్రేటివ్ లెవెల్‌లో వారికి సంతృప్తి వుండవచ్చును. కాని ప్రజలకు అందుబాటులో కార్యక్రమాలు వున్నవనే నమ్మకం కలగనిదే ఎంత ఎనిచేసినా లెక్కకురాదు. రిగ్స్ ప్రపంచములోని ఏయే దేశాలనుంచి ఏయే చోటనుంచి అధికసంఖ్యలో తీసుకవచ్చినపుడే ఈ క్షామపరిస్థితులను ఎదుర్కొడానికి సాధ్యమవుతుందని అన్పిస్తున్నది. జిల్లాలో 1200 గ్రామాలకంటె ఎక్కువగా వున్న పరిస్థితుల్లో జిల్లాకు రెండు రిగ్స్ చాలవు అనేది స్పష్టము. ఈ విషయములో భారతప్రభుత్వముమీద వత్తిడి తీసుకువచ్చే అవసరమునిలగలేదు. వాటర్ సప్లయ్ సెక్యూరిటీ ఇప్పుడే చాలా వుంది. ప్రయారిటీ బేసిస్‌మీద అన్నపుడు కొన్ని అన్‌డ్యూ ఇన్‌ప్లూయెన్స్ పనిచేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఎక్కడ ప్రభావపుగల వ్యక్తులు వున్నారో అక్కడ వీటికొరత లేకున్నప్పటికి రిగ్స్‌ని తీసుకువెళ్ళడము జరుగుతున్నది. గత 4 సం. లుగా క్షామ పరిస్థితులు వున్న కొన్ని ప్రాంతాలలో కుండనీరు 35.40 రూపాయలకు అమ్ముతున్న

పరిస్థితులు వున్నవి. వున్నవారు ఖరీదుచేసుకొనవచ్చును. పేదప్రజలకు డబ్బుపెట్టి తీసుకునే పరిస్థితి లేనందువల్ల చాల కష్టాంపాలవుతున్నారు. అందువల్ల గవర్నమెంటు లెవలునుంచే ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చి క్షామపరిస్థితులు ఎక్కువకాలముగా వున్న ప్రాంతాలలో రిగ్స్ ఎక్కువగా పనిచేసేటట్లు శ్రద్ధ తీసుకోవాలి. అటువంటి రిపోర్టులు ఎప్పటికప్పుడు వచ్చేటట్లు చూడవలసిన భారము ప్రభుత్వము తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అప్పుడే అధికముగా క్షామ పరిస్థితి వున్న ప్రాంతాలలో, చాల కాలమునుంచి మంచి నీరు లేని ప్రాంతాలలో ఎక్కువగా రిగ్స్ వేసి ప్రజల కష్టాలను తొలగించడానికి దోహదము కల్గించే విధంగా ఆ వ్యవస్థ ఉండగలదు. ఫుడ్ సప్లయి విషయములో స్టాక్సు మన దగ్గర తక్కువ ఉందన్నారు. భారత ప్రభుత్వము దగ్గర 60 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉన్నవి. ఒక్క గింజ కూడ ఇతర దేశాలనుంచి తీసుకొనము క్షామ పరిస్థితులను ఎదుర్కొంటామనే హామీని కేంద్రప్రభుత్వమువారు ఇస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో ఇంతో అంతో సప్లయి జరుగుతోంది కాని గ్రామసీమలలోని పేదప్రజలకు ధాన్యాలు అందడము లేదు ఇచ్చే సప్లయి కూడ గ్రామానికి 2, 3 బస్తాలు యిస్తే అవి తీసుకపోవడానికి ఎకనామిక్‌గా లేకపోవుటవల్ల తీసుకుపోరు. తీసుకుపోయినా సగము వారు వేరే అమ్ముకొన్నా చూపే దిక్కులేదు తీసుకువెళ్లినదానిలో పేదవారికి అందుబాటులో ఉండే వ్యవస్థ అసలే లేదు. మొత్తము భారమును ప్రభుత్వమే వహించలేదు కాని దానికి ప్రత్యేకముగా ఒక వ్యవస్థ ఏర్పాటు చేయాలి పంచాయతీరాజ్‌ని వుంచినంతవరకు ఈ డ్రాట్ వర్క్సుకి వచ్చేదానిలో సగము స్వాహా అవుతుంది కాని ప్రజలకు అందుబాటులో వుండదు అనేది ప్రభుత్వము స్పష్టముగా అర్థము చేసుకొనవలసిన అవసరము వుంది. పంచాయతీ సమితులను తక్షణమే రద్దుఅయినా చేయాలి లేకపోతే ఆ ఏజన్సీని వాడుకొనకుండా వేరే వ్యవస్థను ఏర్పాటుచేసి సప్లయిచేసే మార్గము ఆలోచించాలి. అప్పుడే ప్రజలకు అందుబాటులో వుండే పరిస్థితి ఏర్పడుతుంది అనే నమ్మిక వుంది. ధాన్యము సప్లయి విషయమేకాదు. ఉద్యోగాలు కల్పించడములోనేమి, ఆదాయాన్ని కల్పించడములోనేమి. రిలీఫ్ వర్క్సు కల్పించడములోనేమి పంచాయతీ రాజ్ ఏజన్సీ కాకుండా చేసినపుడే న్యాయముగా పని జరుగుతుందనడానికి వీలు వుంది. ఇపుడే వాటిల్లో దోపిడీ విధానము వుంది. ప్రభుత్వము ఎందుకు చర్య తీసుకొనడము లేదు? సెషను వుందనా? వాటిని రద్దు చేస్తూ బిల్లును తీసుకువస్తే చర్చ చేయకుండా చప్పట్లు కొట్టి ఏకాభిప్రాయముతో అంగీకరిస్తాము. అట్లా చేయకుండా వాటిని పట్టుకొని లేనిపోని యిబ్బందులు ప్రజలకు ప్రభుత్వానికి కల్గించుకొనడము ఎందుకో తెలియకుండా వుంది. వార్ పుటింగ్‌మీద డ్రాట్ కండిషన్స్‌ని ఎదుర్కొంటామన్నపుడు సమితులు పెద్ద ఆటంకముగా వున్నవని నేను మనవి చేయదలచుకొన్నాను. దానినిగురించి ప్రభుత్వము సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను ఫుడ్ సప్లయి విషయములో భారత ప్రభుత్వము నెలకు 20 వేల టన్నులు వదులుతున్నట్లు చెప్పారు. 8 వేల టన్నులు అదనముగా యిస్తామంటున్నారు. సరిగా వ్యవస్థ చేసివుంటే అది సరిపోదు అనేవి ఒప్పుకొనవలసి వుంటుంది. నెలకు 28 వేల టన్నులు సరిపోదనేది దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేయవలసి వుంటుంది. డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ని ఏదో కొత్తగా దోపిడీకి అవకాశము లేకుండా ఏర్పాటు చేస్తున్నామంటున్నారు. అది ఎటువంటిదో మా దృష్టికి రాలేదు. ప్రభుత్వములో

కొంతమంది అవినీతిపరులు వున్నారు. ప్రభుత్వము తాను పహించే పాత్ర ఎక్కువ లేనందువల్ల ఆయా ప్రాంతాలలోని ప్రజల సహకారము వుండాలంటున్నారు. పీపుల్స్ కమిటీలు అనే స్లోగన్ కమ్యూనిస్టు పార్టివారు అంటున్నారు. దాని అర్థము ఏమిటో నాకు తెలియదు. కాని కనీసము ప్రజాసహకారము వచ్చేటట్లు కమిటీలను నిర్మాణము చేయడము అవసరమని మనవిచేస్తున్నాను. ఢిల్లీనుంచి వచ్చే సరుకే కాకుండా ఇంక ఇంటర్నల్ ప్రొక్యూర్‌మెంటు విషయము వుంది. మన రాష్ట్రములోని పెద్ద పెద్ద భూస్వాములు పెద్దమొత్తములో ధాన్యాన్ని వారివద్దవుంచుకొన్నారనే దానిలోసందేహము లేదు. గవర్నమెంటు వాటిని ప్రొక్యూర్ చేయకపోతే ప్రజలు లూటీచేయడానికి వెనుదీయరని హెచ్చరిక చేస్తున్నాను. పెద్ద పెద్ద భూస్వాములు, గోడౌన్స్‌లో దాచినవి గాని, భూమిలో గోతులుతీసి వాటిల్లో దాచిపెట్టిన ధాన్యముగానిప్రభుత్వము కంపల్సరీగా సేకరించి ప్రజలకు అందుబాటులో వుంచేవిధంగా వ్యవస్థచేయాలని కోరుతున్నాను. ఇకపోతే ఎంప్లాయిమెంటు సంగతివుంది. ఈ నోటులో జనరల్‌గా అగ్రికల్చరల్ లేబరు గురించివున్నది. గ్రామాలలో అనేక రకాల ఆర్టిజన్స్ వుంటారు, అగ్రికల్చరల్ లేబరేగాకుండా మత్స్యపారిశ్రామికులు, గీత పారిశ్రామికులు, నేత పారిశ్రామికులు. వడ్రంగి, కుమ్మరి, కమ్మరి, యిట్లా వివిధ ప్రొఫెషన్స్‌లోవున్న ఆర్టిజన్స్ వుంటారు. వారికి ఏ విధంగా పని కల్పించాలనే కార్యక్రమము తీసుకోలేదు, అగ్రికల్చరిస్టు తరువాత ఎక్కువ సంఖ్యలో వున్నవారు వీరున్నే విషయము అందరికీ తెలిసినదే. వారు యీనాడు సరుకు విడుదలగాక అనేక యిబ్బందులు పడుతున్నారు, సరుకు విడుదల అయ్యే మార్గము చూడాలి. లేకపోతే వారికి పని కల్పించడము సాధ్యముగాదు, వారికి కొంత సబ్సిడీ, లోన్ వితౌట్ యింటెరెస్టు యివ్వాలి, లోన్స్‌పైన స్టాక్స్‌ను సేకరించి వారికి పని కల్పించడానికి అవకాశము వుంటుంది. ఆ విధంగా వేరే వృత్తులవారికి పనులు కల్పించే కార్యక్రమానికి పూనుకోవాలి. రోడ్లు, భావులు త్రవ్వించే కార్యక్రమము అంటే లిమిటెడ్ నెంబరు ఆఫ్ పర్సన్స్‌కే పని దొరుకుతుంది. కాబట్టి మిగతావారికి కనీసము ఒక పూట భోజనముచేసే మార్గము అయినా చూడాలి. ఈసారి రిలీఫ్ వర్క్స్‌ను న్యూ ఎప్రోచ్‌లో తీసుకునే అవసరము వుందని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వమునుండి వచ్చే డబ్బు చాలా తక్కువగా వుంది, లెజిస్లేచర్స్ ఏమి చేయాలో అది చేయడానికి, మా బాధ్యతను నెరవేర్చడానికి మేము సిద్ధముగావున్నాను. పత్రికలవారు డ్రౌటు కండిషన్స్ విషయములో చాలా పెద్దఎత్తున అంటే భయాందోళన పరిస్థితులు నిర్మాణము అయ్యేట్లుగాకుండా, భారత ప్రభుత్వము సహాయపడే విధంగా చూడాలని అట్లా తమబాధ్యతను నిర్వహిస్తే బాగుంటుందని వారిని కోరుతున్నాను. పోతే అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి నాకు చాలాడౌటువుంది, ఇప్పుడు వుండే పీక్‌నెస్ యిన్ అడ్మినిస్ట్రేషన్‌ను దృష్టిలో పెట్టుకుంటే. ప్రస్తుత అడ్మినిస్ట్రేషన్‌తో యిటువంటి భయాందోళన పరిస్థితులను ఎదుర్కొవడం సాధ్యం అవుతుందా అని, అడ్మినిస్ట్రేషన్‌ను టోనప్ చేయాలి, మంత్రివర్యులు బాధ్యతవహించి అడ్మినిస్ట్రేషన్‌ను చాలా టోనప్‌చేసి యీ కార్యక్రమము జరిగేట్లు చూడవలసిన అవసరము వింతైనా వుంది, అప్పుడే మనమందరముకలసి యీ పరిస్థితిని ఎదుర్కొడానికి వీలుఅవుతుంది. పోతే ఫాడర్ విషయము, నోటులో ఎక్కడాకూడా ప్రభుత్వమువారు, యింతవరకు

పశువుల గ్రాసము గురించి ఆలోచించినట్లు కన్పించడములేదు, యింతవరకు, కొన్ని పశువులు చనిపోయాయని, నమ్మిక కలిగినతరువాతనే, బాధ్యత తీసుకొని చెబుతున్నాను, మనుష్యులు చచ్చినవార్త రాలేదు. పశుగ్రాసం విషయములోవెంటనే శ్రద్ధ తీసుకోవాలి. పెద్ద మొత్తమువైన పశుగ్రాసం ప్రభుత్వ పక్షమునుండి దిగుమతి చేయించి సప్లయి చేయించే కార్యక్రమానికి పూనుకోవాలి. ప్రభుత్వము ప్రభుత్వ సిబ్బంది ఎక్కువ భారము వహించి యీ కష్ట కాలాన్ని ఎదుర్కొనానికి, ప్రజల లెజిస్లేటర్ల సహకారాన్ని తీసుకొని ముందుకు సాగుతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) టి. పురుషోత్తమరావు (వర్ధనపేట) :—అధ్యక్ష, కని విని ఎరుగని కరువు పరిస్థితులు రాష్ట్రమంతటా విలయతాండవం చేస్తున్నాయి. ఈ విపరీత పరిస్థితి మన రాష్ట్రములోనే గాకుండా యీసారి దేశము మొత్తము మీద దాని ప్రభావము వుంది, ముఖ్యంగా మన రాష్ట్రములో కేవలము యీ సంవత్సరము వచ్చినటువంటి పరిస్థితి గాదు, దాదాపు 5 సంవత్సరాల నుండి వర్షాలు సరైన కాలములో పడకుండా, పడిన వర్షాలవల్ల వుపయోగము లేకపోవడమువల్ల 5 సంవత్సరాల నుండి రాష్ట్రములో అక్కడక్కడ కరువు పరిస్థితులు వచ్చాయి, ముఖ్యంగా పరిస్థితి మూడు సంవత్సరాల నుండి తీవ్రంగా వుంటున్నది. కాబట్టి యీ సంవత్సరము దీనియొక్క ప్రభావము, కేవలము యీ సంవత్సరము వర్షాలు లేకపోవడమువల్లనే అనేది గాకుండా వరుసగా మూడు సంవత్సరాల ప్రభావము యీ సంవత్సరము మీద వుంది. వీటి అన్నింటి ఫలితంగా గ్రామసీమలలో పశువులకు మేత లేదు, తినడానికి ప్రజలకు తిండి లేదు, చేయడానికి పనులు లేవు, యిది వాస్తవమైన పరిస్థితి. ఈ పరిస్థితిని ప్రభుత్వము తీవ్రంగా గుర్తించి అర్థము చేసుకొని ఎదుర్కొడానికి సరైన పద్ధతిలో వున్నట్లు కన్పించడము లేదు, దానికి ముఖ్యమైన ఆధారము ప్రభుత్వము యిచ్చిన నోటు, ఈ నోటులో, ఆర్.డి.ఓ.ను అడిగినట్లు, ఏ కారైలో ఎంత వర్షము పడింది, ఎంత శాతము నాట్లు పడ్డాయి ఏమిటీ అనేది ఏదో రొటీన్ పద్ధతిలో యిచ్చినట్లు నోటును యిచ్చారు, గాని గ్రామ పరిస్థితులను అవగాహన చేసుకొని వాటిని ఎదుర్కొడానికి ఏమిచేయబోతున్నారనే దాని గురించి ఒకమాట కన్పించడములేదు, ఈ నోటులో చెప్పినమాటల దృష్ట్యా చూచినాగాని వారు చెప్పినటువంటి పద్ధతి ప్రకారముగా As regards the wet crop while transplantation in a delta District has been around 60-80%, transplantation in the tank-fed areas has in many districts hardly gone beyond 10 to 20% of the normal. Paddy nurseries have withered and even the areas in which there was some transplantation under tanks are likely to suffer badly on account of failure of subsequent irrigation. ఇది మొత్తము రాష్ట్రములో వున్న పరిస్థితి. 10 నుండి 20 శాతమువరకు నాట్లు పడ్డాయి, కాని 10 నుండి 20 శాతమువరకు నాట్లు పడినా వర్షాలు లేక అవి కూడా ఎండిపోవడం జరుగుతోంది. నోటులో చెప్పిన విషయము గుర్తించాలి, అంతే గాకుండా పునాస పంటలు పోయినవి. పోయినసారి శాసన సభలో యీ విషయము చర్చించి ఒక డ్రైవ్ తీసుకోవలసిన అవసరము వుండె, కాని పోయినసారి ఎంత చెప్పినా ముఖ్యమంత్రిగారు సీరియస్‌గా తీసుకోకపోవడము, యీ విషయము గురించి చర్చించకపోవడమువల్ల చాలా తీవ్రమైన లోపము చేశామని చెబుతున్నాను. అప్పటి

నుండి యిప్పటి దాకా గ్రామాలలో వున్న దీర్ఘమైన పరిస్థితిని దృష్టిలోకి తీసుకొని ఎట్లా తట్టుకోవాలనేది ఆలోచించలేదు, అందుకని ప్రభుత్వము యిప్పటికైనా కళ్ళు తెరచి పరిస్థితిని అర్థము చేసుకొని ఆచరణలో కార్యక్రమా కి పూనుకోవలసిన అవసరము వుంది. కేవలము కలక్టర్లు, ఆఫీసర్లకు ఏదో రొటీన్‌లో ఆర్డర్సు వేశాము, డబ్బు రిలీజ్ అవుతుంది, ఫేర్ ప్రైస్ షాప్స్ ఓపెన్ చేశాము, తిండి గింజలు డిస్ట్రిబ్యూట్ అవుతాయనే పద్ధతిలో యీ పని జరుగదని మనవిచేస్తున్నాను. రాష్ట్రములో వున్న మంత్రులు అందరు జిల్లాలకు వెళ్లారి, వారు తమ కార్యాలయాలను జిల్లాలకు మార్చుకోవాలి, అక్కడ వున్న అధికారులతో ఆలోచించి ప్రతి గ్రామానికి కావలసిన సౌకర్యాల గురించి చూడాలి, ప్రతి గ్రామములో ఏమి జరుగుతుందో తెలుసుకోవాలి గాని యిక్కడ కూర్చుని ఆర్డర్సు వేసి కలక్టర్సు నుండి రిపోర్టు తెప్పించుకుంటామంటే లాభము లేదు, ముఖ్యంగా ఇంజినీ విభాగము చాలా లోప భూయిష్టంగా వుంది. ఫేర్ ప్రైస్ షాప్స్ ద్వారా రూపాయకు 3లో అందిస్తున్న మాట వాస్తవానికి దూరము, ఒక్క గ్రామములో కూడా అట్లా యివ్వడం జరుగలేదు. తహసిల్ నుండి కూపన్ యివ్వడాని, దానివి గ్రామానికి తీసుకవెళ్ళేసరికి అయ్యే ఓవర్ హెడ్ చార్జెస్, డీలర్స్ చార్జెస్ యివి అన్నీ దృష్టిలోకి తీసుకోవడము లేదు, అవి అన్నింటిని దృష్టిలో ఉంచుకొని—ప్రభుత్వము యిచ్చే గ్రాంట్లు, కమర్షియల్ బ్యాంక్స్ ద్వారా, కోఆపరేటివ్ బ్యాంక్సు ద్వారా యితర విధాలుగా వున్న టోటల్ గ్రాంట్సును ఒక పద్ధ క్రింద తెచ్చి ఒకే ఏజన్సీ ద్వారా ఖర్చు పెట్టాలి. ఈనాడు పంచాయతి సమితిలో వున్న ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు, రెవిన్యూ ఇనస్పెక్టరు, నాయబ్ తహసిల్దారు, వీరందరిని ఒకే ఏజన్సీ క్రిందకు తీసుకువచ్చి వీరో రెండు గ్రామాల పని అప్పజెప్పి, వీలై నంతవరకు గ్రాంట్సు యిచ్చి, రోడ్సు మాత్రమే గాక బావులను త్రవ్వించడానికి, ఖచ్చా బావులను బాగుచేయడానికి సాధ్యమైనంత ఎక్కువగా డబ్బు ఖర్చు పెట్టాలని కోరుతున్నాను.

ఒక్కొక్క బావివల్ల అర ఎకరమునకు నీరువచ్చినా 2 మాసాలకు సరిపడ జొన్నకాని, పశువుల మేతకాని పండించుకునే అవకాశం ఉంటుంది. దురువాత పశువుల మేత విషయం ఇప్పటి పరిస్థితికాదు. క్రిందటి సంవత్సరం తెలంగాణాలో పశువుల మేత దొరకనందువలన ఇతర ప్రాంతాలనుంచి మోపు ఒక్కింటికి 10 రూ.ల చొప్పున కొన్నారు. ఇప్పుడు అలాగ కొనాలన్నా మేత దొరకడంలేదు. కెనాల్సుక్రింద ఉన్న ప్రాంతాలనుంచి ఇప్పుడు గడ్డి కొందామన్నా దొరకడంలేదు. ఫాడర్‌కు 50 రూ.లు అప్పు ఇస్తామంటారు కాని అది సాధ్యంకాదు. కాబట్టి సిస్టమెటిక్‌గా స్కిమెటిక్‌గా ఎడ్మినిస్ట్రేటివ్ మిషనరీ నడచుకునేట్లుగా చూచి ప్రొసిజరల్ డిలే తగ్గించి రైతుకు కనుక తనభూమిలో బావి త్రవ్వుకుందామంటే వెంటనే శాంక్షనుచేసి ప్రతిగ్రామములో వార్ఫుటింగ్ డ్రయివ్‌లో రిగ్సు ద్వారా బావులు త్రవ్వించాలి. పశువులకు మేత లేనందువలన నగంవరకూ పశువులు చనిపోయినాయి. 12వ తేదీ ప్రెస్ నోటులో చూస్తే ఆకలిచావులు అనే విషయంఉంది. "70 starvation deaths in Warangal. 10 persons died of starvation in Mahabubabad Taluk during July-August, it is reliably learnt, due to non availability of foodgrains and employment. Failure of monsoon this year severely effected Warangal District. Acute scarcity of fodder and drinking water is so much in evidence." కాబట్టి ఇప్పటికయినా సత్వరచర్యలు తీసుకోకపోతే పరిస్థితి

విషమిస్తుంది. తరువాత మూరోజు ధరలు పెరుగుతున్నాయి. ఈ ధరలు పెరుగుదలకు ప్రభుత్వంయొక్క పొత్తుకూడా ఉంటుని భావిస్తున్నాను. ఒకసారి యీ రోజు ఉన్న ధర 2, 3 మాసములకు రెట్టింపు కొతుంది తరువాత తగ్గుతుంది మరొకదాని ధర తరువాత పెరుగుతుంది. ఇలాగ సైకిల్ సిస్టమ్ ప్రకారంగా ధరలు పెరుగుతున్నాయి. ఇందులో ప్రభుత్వంచేయి కూడా ఉంటని భావిస్తున్నాను. ప్రభుత్వం కూడా బ్లాక్ మార్కెటును ప్రోత్సహిస్తున్నారు. 25 సంవత్సరాల స్వాతంత్ర రజితోత్సవం పండగచు చేసుకున్న ఈ సందర్భంలో సామ్యవాద పద్ధతి ప్రభుత్వంలో లేదు. ఒకరికి ఓపెన్ మార్కెటు ధరకు మరొకరికి కంట్రోలు ధరకు ఇస్తున్నారు. ఈ రోజు సొసైటీలో బాగా పలుకుబడి ఉండినవారికి కంట్రోలు ధరకు సరుకులు దొరుకుతున్నాయి కాని సామాన్యులకు దొరకడంలేదు కాబట్టి యీరోజు మంత్రి మండలిలో ఉన్నవారు హైద్రాబాదునుంచి జిల్లాలకు తరలివెళ్ళి కలక్టరులను, బి.డి.ఓ. లను, సమితి ప్రసిడెంటులను, యం.యల్.ఏ లను పిలిచి ఏ ఏ గ్రామములో ఏవిధంగా పనిచేయాలి అనేది స్వయంగా చూచి కార్యక్రమాలను సరిగా నిర్వహించాలి. ఏదో 10 గ్రామాలు చూచామంటెకాదు రాష్ట్రమంతా ప్రతిగ్రామంలో ఈ పరిస్థితి ఉంది. కాబట్టి ప్రతిగ్రామము చూచి ఫయర్ ప్లయిన్ షాపులు పెంచి గ్రామాలలో పనులు ప్రారంభించాలని కోరుతున్నాను. తరువాత మీరు ఇచ్చే గ్రాంట్సు విషయంలో కలక్టరులకు ఇవ్వకుండా రైతులకు వారి భూములలో బావులు త్రవ్వుకుంటామంటే బ్రోసిజరల్ డిలె లేకుండా వెంటనే స్పాట్ శాంక్షను ఇచ్చినట్లయితే వారు 2, 3 నెలల్లో పండే షార్ట్ టరమ్ పంటలయినా పండించుకునే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

కుమారి ఎం పద్మజమ్మ :-- అధ్యక్ష, ఈ రోజు ఉన్న డ్రాట్ కండిషన్ విషయం అందరికీ తెలుసు. ఏదో ఏ ఒక్క జిల్లా అని కాకుండా ఆంధ్రప్రదేశ్ అంతా ఈ డ్రాట్ కండిషను ఉంది. ఒక్కొక్క ప్రాంతములో త్రాగడానికి మంచినీరులేదు. మా నల్లగొండ ప్రాంతము రాతినేల కాబట్టి అక్కడ అసలు మంచినీరు లేదు. ఏవో 4 రిగ్సు వచ్చాయి. అందులో 2 రిగ్సు పాడయినందువలన తిరిగి పచ్చటకు వాపసుచేశారు. ఈ విషయం నేను మంత్రిగారికి చెప్పాను. చీఫ్ ఇంజనీరుగారికి ఒక అప్లికేషనుకూడా ఇచ్చాను. వంద అడుగులు వంద మువ్వయి అడుగులు లోతుకు త్రవ్వినప్పటికి నీరు రావడంలేదు. కాబట్టి వీలయినంత తొందరలో మంచినీరు సప్లయి చేసేట్లుగా చూడాలని కోరుతున్నాను. కొండప్రాంతాలలో బాక్వర్డ్ తెగలవారు, లంబాడీలు ఉంటున్నారు. వారికి మంచినీరు దొరకడంలేదు. ఈ రోజు రేషనుద్వారా భోజనం కొరికే అవకాశం కల్పించాలి అన్నం దొరికే పరిస్థితిలేదు. ముందు ఫుడ్ కార్పొరేషనువారు బియ్యం సప్లయి చేసారు ఇప్పుడు మిల్లులవారు సప్లయి చేస్తున్నారు. మిల్లులవారు బియ్యంలో సగంవరకూ ఇసుక కలిపి సప్లయి చేస్తున్నారు. ఆ బియ్యం వండుకోడానికి ఉపయోగంగాలేవు. రూపాయికి కె.జి. బియ్యం అమ్ముతున్నపటికి ఆ బియ్యంలో సగం ఇసుక ఉండడంవలన ఉపయోగంగా ఉండడంలేదు. డ్రాట్ విషయం అందరకూ తెలుసు. రిలీఫ్ ఫండ్ విషయంలో షిండెగారు ప్రకటనచేశారు. డ్రాట్ ప్రాంతాలకు రిలీఫ్ ఇస్తున్నామన్నారు. నాగార్జున సాగరులో లిప్టు ఇరిగెషను స్కీమ్సు ఉన్నాయి. వాటికి ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షనులేదు. ఇప్పుడు అది చేసివ్వచేస్తే ప్రజలకు పని కల్పించవచ్చు. లెఫ్ట్ కెనాలు నీరు అక్విడెక్టు

ద్వారా పోవడానికి 10 లడుగుల సయికి కట్టారు. ఉన్నసీమవరం నల్లగొండజిల్లా బాగుపడుతుందనుకున్నాము. కాని కృష్ణాపెల్లారు వీరుపోతున్నది మాకు నీరు అందడంలేదు. ఆయకట్టుమీదకు రమ్మంది. అది పరిశీలించి ఇ జనర్ద్వారా ఎత్తిన చేయించి అది మార్చాలి. ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారితో కూడా చెప్పాము. కొన్నిచోట్ల ఏవైతే పనులు జరుగుతున్నాయో వాటికి ఇంకాడబ్బు ఇస్తున్నారు ఒక్కొక్క కాలువను నాలుగుసార్లు రిపేరు చేస్తున్నారు. అసలు అది మంచిగా ఉపయోగపడుతున్నదా లేదా అని చూడడంలేదు. ఆ విషయంలో ఇంజనీర్స్ ఏం చేస్తున్నారు అనేది తెలియడంలేదు. అటువంటప్పుడు కాంట్రాక్టర్స్ని ఏమ్మా ఇంజనీర్స్ని ఏమ్మా అనే విషయం చూడాలి. రేపువారం మనకు ఇప్పుడివరకు వర్షాలు ఉండవేమో. ఇది చూస్తూంటే భగవంతుడు మనమీద కక్ష కట్టినట్లుగా ఉంది. ఈరోజు మొన్న టమాటా కొనుకొనే పరిస్థితి లేదు. పశువులకు మేత లేకుండగాఉంది. నేమీద ఎరువులేని పచ్చగడ్డికూడా వర్షాలు లేక మాడిపోవుచున్నది. అంతేగాకుండా మా జిల్లాలో ఎండా ఎక్కువుంది. నేను మొన్న నా కాన్స్టిట్యూయన్సీకి వెళ్ళినప్పుడు 4 గ్రామాలలో ఇద్దరు, ముగ్గురు చనిపోయారు. అక్కడ మందులు సప్లయి సరిగా లేవు ఆగస్టు 15 కు ప్రజలు చాలా సంతోషంగా వుంటారని అనుకున్నాను కాని అక్కడ వారి పరిస్థితిచూస్తే చాలా విచారకరంగా ఉన్నది. చిన్నచిన్న సన్నకారు రైతులకు రోజూ ఇస్తున్నారు. ఆ లోన్సు ఎరువులకోసం యిస్తున్నారు వర్షాలు లేక ఎండిపోయినవి కొని ఏమి చేసుకుంటారు? దానికిబదులు యిదివరకు లాగా యిస్తే వాళ్ళు కొంపిగి, బ్రతికినా కొనుక్కొనడానికి అవకాశం ఉంటుంది. పశువులకు గడ్డి కొనడానికి అవకాశం వస్తుంది. లేకపోతే ప్రభుత్వమైనా గడ్డి కొని ఇస్తే బాగుంటుంది. లేకపోతే తహసిల్దార్లకు, కలక్టర్లకు డిస్ట్రిబ్యూషన్ యిచ్చి గడ్డినిమార్కెట్ తొందరలో రైతులకు యిచ్చేందుకు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఇప్పుడు చిరుపుప్రాంతాలకు కరువువనులకని చెప్పి ఒకకోటి రూపాయలు ఇచ్చారు. అవి 20 జిల్లాలకు పంచితే మీకు సరిపోతాయి? మీరు వెంటనే కొన్ని వర్కుస్ కోడ్ చేయాలి అప్పుడు పనులు వాళ్ళకు పనికల్పించినవాళ్ళం అవుతాము. పనులు అలా చేయకపోతే మేము మానియోజకవర్గాలకు వెళ్ళలేము. మేము అక్కడికి వెళ్ళినప్పుడు వారు ఏమైనా అడిగి ఏదో సహాయం చేయగలమా అనే పరిస్థితులలో వున్నాము. వారికి పనులు కల్పించవలసిన వారికి కూలిచెము అన్నంపెట్టినవాళ్ళం అవుతాము. తరువాత నీటి సరఫరా విషయంలో వెంటనే రిగ్గు తీసుకోవాలని కోరుతున్నాను. ఒంటాయితీ గ్రామంలో 3 వేలు రూపాయలు. ఇచ్చి ఒక బావి తవ్వివ్వమన్నారు. 3 వేల రూపాయలలోపల ఒక రిగ్గు పడుతుంది. కాబట్టి ప్రతి గ్రామంలోను రిగ్గులను వేయించాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి అభినందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి :—అధ్యక్ష, ఈ అవకాశం యిచ్చినందుకు ప్రప్రథమంగా మీకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. తెలంగాణాలో దరిద్రదేవత కాపురం పెట్టుకున్నదని మీకు జ్ఞాపకం చేస్తున్నాను. అందులో హయత్‌నగర్‌లో చూస్తే స్థిరస్థాయిగా కాపురం పెట్టుకుంది అన్నట్లుగా అనిపిస్తున్నదని అనదానికి నేను విచారపడుతున్నాను. ముఖ్యంగా నీళ్ళ విషయమై మీ దృష్టికి తీసుకొనిరావాలనుకొనుచున్నాను. రిగ్గు పున్నాయని అంటున్నారు. 12 పచ్చాయి 20 వచ్చాయి అని

స్టేట్‌మెంట్సు ఎన్నోసార్లు చూస్తున్నాను. హైదరాబాదు డిస్ట్రిక్టులో ఒకే స్థలానికి పోయి అక్కడ రెండు నెలలు ఉంటే అది నిజంగా పని కాదనిమాత్రం మనవి చేస్తున్నాను. రిగ్గులను ఒక గ్రామానికి తీసుకొనిపోయినా అవి అక్కడ సరిగా పనిచేయక 3, 4 రోజులకు ఒక బోరు వేస్తూ ఉంటే ఎంత కష్టం అవుతుందో మీరే గమనించాలని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా హరిజనవాడలు చాలా వెనకబడి వుంటాయి. ఇప్పుడు ఏ గ్రామంలోచూచినాకూడా అదేస్థితి ఉంది కాబట్టి వాళ్ళకు బాగా నీటి సరఫరా లేకపోతే కష్టం. అందుచేత ప్రతి ఊరికి 4, 5 బోర్లు వేసే ఆరేంజిమెంటు ప్రభుత్వం చేయించాలని మీద్వారా ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అంతేగాకుండా పశువులకు గడ్డిలేదని ఇప్పుడు సభ్యులందరూ తమతో మనవిచేసినమాట మరొకసారి గుర్తుచేస్తున్నాను. చిగురులో వుండిన గడ్డి వర్షాలు లేక పూర్తిగా ఎండిపోయినదవి ఒకసారి మీకు జ్ఞాపకం చేస్తున్నాను. ఇప్పుడు పశువులు దానిని మేయలేకుండా ఉన్నాయి. 600 రూ. లు. విలువచేసే ఎద్దును బజారులకు తీసుకొనిపోయి 30, 40 రూపాయలకు కసాయివాళ్ళకు ఇస్తూ వున్నారన్న మాట ఎంతో శోచనీయం, ఎంతో విచారకరమని మనవిచేస్తున్నాను. భగవంతుడు కష్ట కట్టినాడా అన్నట్లుగా అనిపిస్తున్నది. రైతుమీద ఇంకా కష్ట సాధిస్తున్నాడా భగవంతుడు అనేమాట ఒకసారి గుర్తుకు వస్తున్నదనికూడా మనవిచేస్తున్నాను. మా హైదరాబాదు డిస్ట్రిక్టులో ఎలక్ట్రిసిటీ ఉన్నదని ప్రోపగాంద ఉంది. ఉంటే ఏమి లాభము? దానిని ఉపయోగించుకొనే విధానంకూడా ఉండాలి. చిన్న చెరువులు ఎన్నో ఉన్నాయి. ఎంతోకాలంనుంచి మొరపెట్టుకొంటున్నాము కాని అవి వినే పరిస్థితులలో లేనట్లుగా నాకు కనిపిస్తున్నది. అది రీజినల్ కమిటీకి వచ్చినప్పుడల్లా అదికాదు, ఇదికాదుఅని ఆఫీసర్లు వ్రాయడం చాలా శోచనీయం. ఆ స్మాల్ టాంక్సును రిపేరు చేస్తే మా గ్రామాలలోనే దాదాపు 15, 16 వందల ఎకరాలభూమి ఇరిగేట్ అయ్యేపరిస్థితి ఉంది. మూసీనది వాటర్‌కూడా తీసుకొనిపోతే యిరిగేట్ అయి రైతులు లాభపడతారు. దేశంలో ప్రొడక్టివిటి ఎక్కువ కావడానికి కూడా వీలుంటుందని మనవిచేస్తున్నాను. తరువాత గడ్డి, చొప్ప దొరికే గ్రామాలనుంచి అవి తీసుకొనివచ్చి అవి లభించని గ్రామాలకు ఇవ్వాలి. ఖరీదు ఎంతయినా పరవాలేదు. అక్కడ లారీలను యిప్పించడానికి ప్రయత్నం చేస్తామని ట్రాన్స్‌పోర్టు మంత్రిగారు చాలా అనుగ్రహంతో చెబుతున్నారు. లారీలద్వారా అయినా తీసుకొనివచ్చి మాకు ఇస్తే అది గ్రామాలలో డిస్ట్రిబ్యూట్ చేయడానికి పనికివస్తుంది. మొన్న ప్రభాకరరెడ్డిగారు బోర్లు విషయంకాని పశువులకు మేత విషయంకాని చాలా శ్రద్ధ తీసుకుంటామని కలెక్టరుగారికి ఆదేశం యిస్తామని రైతులకు చెప్పారు. దానిని ప్రభుత్వం అమలులో పెట్టాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా సిటీ వాటర్ సప్లయిస్ మీదృష్టికి తీసుకొనివస్తున్నాను. ఇది ఏండ్లనుంచి చూస్తూ ఉంటే ప్రెషర్ లేదని ఒక మాట చెబుతూ ఉంటారు. అది ఏమి న్యాయము. ఇదివరకు అన్నమో రామచ్చంద్రా అనేవారు. ఇప్పుడు నీళ్ళో నరసింహారావు అంటున్నారు. నిజంగా శివుడికి దయవచ్చి తనకు చాలా ప్రియమైన రెండవ భార్యను ఆకాశం నుంచి, భూలోకంనుంచి పాతాళలోకానికి తీసుకొనిపోయి అక్కడనుంచి నీళ్లు ఇస్తున్నాడు. ప్రభుత్వానికి దయరాదా? మునిసిపాలిటీకి వాటర్ వర్క్సును తీసుకొని వచ్చి హ్యాండ్ ఓవర్ చేయాలని రీజనల్ కమిటి డెసిషన్ కూడా ఉంది, ఆలా ఎందుకు

చేయరు ? అలాచేస్తే ప్రాబ్లమ్ కొంతవరకైనా సాల్వ్ అవుతుంది. ఆడవాళ్లకు ఎక్సర్‌సైజు కావాలని మంత్రిగారు చాలా సోచనీయంగా మాట్లాడారు. వంచేవాళ్లకు, విసిరేవాళ్లకు, కూలిపనులు చేసేవారికి ఎక్సర్‌సైజు ఎందుకు ? అది ధనిక వర్గానికి, ఇంటిలో కూర్చొనే వాళ్లకు కావాలి, నెత్తిమీద బిందె పెట్టుకొని 4 మైళ్లు నడిచి నీళ్లు తెచ్చుకోవాలి. ఆలా నీళ్లపట్టుకొని ఇంటికి వచ్చేటప్పటికి ఇంకా వంటరాలేదని దబదబ బాదే భర్తలు మన భారతదేశంలో ఉన్నమాట మళ్లీ జ్ఞాపకంచేస్తున్నాను. అలాంటప్పుడు నీళ్లు సక్రమంగా దొరకకపోతే ఎంత కష్టపడవలసి ఉంటుందో తమరే గమనించాలని మనవి చేస్తున్నాను. మిమ్ములను తీసుకొని పోయి చూపిస్తాను. మీకైనా కనికరం ఉంటుంది మీరు యువకులు, మ్యుమంత్రిగారిని కూడా తీసుకొనిపోయి చూపిస్తాను. అక్కడ 4, 5 గంటలు బిందలు పెట్టుకొని ఆడవాళ్లు కూర్చుంటారు అది ఏమి న్యాయము ? ఎంత విపరీతమైన విషయము. అక్కడకూడా నేను ముంచటే నేనుముందు అని కొట్లాటలు కూడా అవుతున్నాయని మరొకసారి జ్ఞాపకం చేస్తున్నాను 100 మంది మగవాళ్లు కలసి ఉంటారు కాని ఇద్దరు ఆడవాళ్లు కలసి ఉండరనే మాట నేను స్త్రీని అయినా మరొకసారి జ్ఞాపకం చేస్తున్నాను. మంజీరా వాటర్ వర్క్స్ సెకండు ఫేజు లో ఇస్తామని అంటున్నారు అది ఏమి న్యాయం ? సెకండు ఫేజులో పైపు లైన్సుకు పెట్టే డబ్బు అంతా తీసుకొనిపోయి బిల్డింగు కనస్ట్రక్షన్సుకు పెడుతున్నారు. అది న్యాయంకాదు, సమంజసంకాదు. పైపులైసు ఎక్కువ మైలేజికి ఇస్తారా ? ఏమి చేస్తారు ? మనం ఎంతకాలమని ప్రజలకు చెబుతాము. అన్నం అంటే రేషను అంటాము. నీళ్లు కూడా కాదని అంటే మన పరువు ఏమి ఉంటుంది ? ప్రాగదానికి నీళ్లు లేకుండా మావి ప్రోగ్రెస్సివ్ పాలసీలు అంటే బాధ పడే అవకాశం కూడా ఉంటుందని మనవి చేస్తున్నాను, బిల్డింగు కనస్ట్రక్షన్సుకు డబ్బు తీసుకొని వచ్చి పైపు లైన్సు మీద ఎక్కువ ప్రామినెన్సు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఈ పైపు లైన్సు చేసిన తరువాత సిటిలో ఎక్కడెక్కడ పీలు అయితే అక్కడ ఓవర్ హెడ్ టాంక్సు కట్టించాలి. దాని ద్వారా నీళ్లు ఆగిపోయినా కూడా దినం అంతా నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తూ మీరు దయతో, అనుగ్రహంతో బెల్ కొట్టకుండా సమయం ఇచ్చినందుకు మరీ మరీ అభినందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

ڈاکٹر سلطان صلاح الدین اویسی - مسٹر اسپیکر سر - آج قحط اور خشک سالی کے موضوع پر اس ایوان میں بحث ہورہی ہے لیکن جسطرن پورے آندھرا پردیس میں قحط ہوگیا ہے اسی طرح اس اسمبلی میں بھی متعلقہ منسٹر صاحب کا قحط ہوگیا ہے۔ وہ یہاں نظر نہیں آرہے ہیں۔ آخر ہم جو مسائل پیش کرینگے ان کا جواب کون دیگا۔ انکی عدم موجودگی سے خود ان کا اندازہ ہورہا ہے کہ ان کو قحط اور خشک سالی سے کتنی دلچسپی ہے۔ اس وقت ایوان میں متعلقہ منسٹر نہیں ہیں اور نہ ہی چیف منسٹر صاحب ہیں۔ خیر اسکے باوجود میں اپنے خیالات کا اظہار کرتے ہوئے یہ کہونگا کہ شہر حیدرآباد میں جو سستے اناج کی دوکانیں کھولی گئی ہیں ان میں باوجود رکارڈ رکھنے کے اناج نہیں دیا جارہا ہے۔ اس تعلق سے برابر نمائندگیاں کی جاتی رہیں لیکن کچھ بھی نہیں کیا گیا۔ اس کے بعد

خود آٹھ دن پہلے کلکٹر صاحب کا بیان اخبار میں آیا تھا کہ اس وقت ایک لاکھ سے زاید بوگس کارڈ درج رجسٹر ہوں۔ ان پر نام نہیں ہے۔ صرف دس لاکھ کے دیدئے گئے ہیں۔ یہ اعداد و شمار آٹھ دن پہلے کلکٹر حیدرآباد نے دیئے تھے۔ اس کا انہوں نے اعتراف کیا ہے۔ اس کا نتیجہ یہ ہورہا ہے کہ اناج کے لئے جاتے ہیں تو نہ تو سکر ملتی ہے اور نہ چاول ملتے ہیں۔ دوکاندار صاف طور پر کہتے ہیں کہ ہم نے ایک ایک دوکان کے لئے ہزاروں روپیہ دیکر دوکان الاٹ کروائے ہیں اگر پورا غلہ ہم کو سپلائی کریں تو پھر اس رسوب کی بھرپائی کہاں سے کیجائے۔ حکومت کی جانب سے ویجلنس سل قائم کیا گیا ہے۔ جب وہاں کے عہدہ داروں سے میں نے گفتگو کی تو انہوں نے کہا کہ میں کیا کروں میرے پاس صرف ایک ہی انسپکٹر ہے میں اتنے دوکانات کی نگرانی کیسے کرسکتا ہوں۔ اڈمنسٹریشن کا یہ عالم ہے کہ سکایت کرنے کے باوجود کوئی ایکشن نہیں لیا جاتا۔ دوکانات انہی لوگوں کو الاٹ کیگئی ہیں جنکا پچھلا ریکارڈ خراب تھا۔ اور دوکانات کی تقسیم بھی برابر عمل میں نہیں لائی گئی۔ چنانچہ خود میری کانسٹیٹیونسی یاقوت پورہ میں ایک ہی سائیڈ پر (۶) دوکانات ہیں۔ اگر ان دوکانات کو مختلف محلوں میں رکھا جائے تو لوگوں کو سہولت ہوگی۔ شکر بھی جو دیجاتی ہے وہ خالص شکر نہیں ہوتی بلکہ اسمیں مختلف قسم کی چیزیں ملائی جاتی ہیں اور جب ہم یہ شکر استعمال کرتے ہیں تو شکر گھل جاتی اور کچرا نیچے رہ جاتا ہے۔ کئی مرتبہ اس سلسلہ میں اخبارات میں شکایتیں آچکی ہیں لیکن کوئی توجہ نہیں کی جاتی۔ اسی طرح شہر میں پینے کے پانی کا کال ہے۔ جب اس جانب توجہ دلائی جاتی ہے تو کہا جاتا ہے کہ پانی کم ہے سوال یہ پیدا ہوتا ہے کہ آخر اس کا حل کیا ہے۔ حیدرآباد کے نئے محلوں میں جو کالونیس بنائی جارہی ہیں ان کے لئے تو پانی دیا جاتا ہے۔ لیکن پرانے شہر میں پینے کے پانی کے نل نہیں لگائے جاتے۔ پرانے شہر کے اکثر محلوں میں ہفتہ میں دو دو تین تین دن نل بند رہتے ہیں۔ خصوصاً ماما بختاور کا ہاٹ وغیرہ جیسے محلوں میں۔ میں نے اس سلسلہ میں کئی مرتبہ مہتمم آبرسانی سے گفتگو کی وہ کہتے ہیں کہ پانی کا لیول کم ہوگیا ہے اس لئے ہم پانی نہیں دے سکتے۔ چنانچہ پرانے شہر کو آٹھ دن میں تین دن پانی نہیں دیا جاتا۔ اسکی وجہ یہ بتلائی جاتی ہے کہ پانی کا لیول کم ہے۔ اور دوسری طرف ہم دیکھتے ہیں کہ منسٹروں کے مکانات میں جو ہریالی کے لانس ہیں ان کو پانی دیا جاتا ہے۔ چیف منسٹر صاحب کے مکان میں جو لان ہے اسکو تو پانی برابر دیا جاتا ہے۔ مکانات کی خوشحالی برقرار رکھنے کے لئے تو پانی دیا جاتا ہے لیکن انسانوں کے پینے کے لئے پانی نہیں دیا جاتا۔ یہ کونسا انصاف ہے۔ یہ کونسی جمہوریت ہے۔ یہ کسی عوامی حکومت ہے جسمیں انسان پانی کے لئے ترس رہے ہیں۔ آپ ایک طرف تو پینے کے لئے پانی نہیں دیتے لیکن دوسری طرف پانی کی فضول خرچی کرتے ہیں۔ پانی نکالنے کے لئے بورنگ مشین لایا جاتا ہے

وہ مشین خراب ہو جاتا ہے اسکو درست کرنے کی کونسس کیجاتی ہے اور یہ سلسلہ چھ مہینے تک چلتا رہتا ہے۔ وعدے تو کئے جاتے ہیں کہ ہم مشین لگائینگے۔ پمپ کے ذریعہ پانی نکالا جائیگا۔ لیکن میں پوچھتا ہوں کہ کتنے مقامات پر آپ نے پانی نکالا ہے۔ بعض مشین بلدیہ کے تفویض کئے اور پرانے شہر میں ان مشینوں کے ذریعہ پانی نکالنے کی کوشش کی گئی لیکن (۷۰) فیصد فیل ہوچکے ہیں۔ ان باتوں سے یہ صاف ظاہر ہوتا ہے کہ حکومت پانی کا کوئی انتظام نہیں کرسکتی۔ میں حکومت سے خواہش کرونگا کہ وہ اس تعلق سے کوئی واضح اقدام کرے میری تجویز یہ ہے کہ جن مقامات پر پانی کا انتظام نہیں ہوسکتا وہاں بلدیہ کی موٹروں کے ذریعہ پانی کی سپلائی کیجائے۔ عوام کو پینے کے پانی کے لئے جن دقتوں کا سامنا کرنا پڑرہا ہے۔ اوسکا اندازہ اس سے لگایا جاسکتا ہے کہ لوگ کسطرح بستر لاکر نلوں کے قریب سوجاتے ہیں تاکہ صبح پانی حاصل کرسکیں۔ اگر منسٹر صاحب اسکو دیکھنے کی زحمت گوارہ کریں تو میں لیجا کر دیکھا سکتا ہوں۔ لوگ ٹھلیاں لاکر اور بستر لگاکر سوجاتے ہیں۔ اگر عوامی نمائندوں کے ساتھ چل کر یہ منظر دیکھیں تو معلوم ہوگا کہ عوام کسطرح پریشان ہیں۔ آزادی کی تیسویں سالگرہ منا کر اور لائٹس وغیرہ لگاکر آپ مسئلہ کو حل نہیں کرسکتے۔ عوام پینے کے پانی کے لئے مر رہے ہیں۔ اگر حکومت اس مسئلہ کو حل نہیں کرسکتی تو وہ استعفا دے دے۔ افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ حکومت نے جو وعدے عوام سے کئے تھے انہیں پورا نہیں کیا۔ اکثر مقامات پر نل کے پائپ ٹوٹ گئے ہیں اور ان میں سے پانی بہہ رہا ہے۔ لیکن ان کو درست نہیں کیا جاتا۔ اگر حکومت عوام کی مصیبتوں کو کو دور کرنے کی طرف توجہ نہیں کریگی تو پھر عوام اور دورے اپوزیشن کے ممبرس مہم شروع کردینگے اور نلوں کے پائپ میں ہم اپنے اسے کنکشن لاکر لگا دینگے اور پانی حاصل کرینگے۔ اسی طرح اناج برابر سپلائی نہیں کیا جائیگا تو ہم اناج کی دوکانات پر قبضہ کرلینگے اور خود بیٹھ کر تقسیم کرینگے۔ یہ چیز یقینا ہمیں کرنا پڑیگا۔ میں کھلے الفاظ میں یہ کہدینا چاہتا ہوں کہ اگر آپ نل نہیں لگائینگے تو ہم اپنے پائپ لاکر کنکشن لگالینگے۔ اور اگر اناج کی بلیک مارکٹنگ کو ختم نہ کیا جائیگا تو عوام خود دوکانات پر قبضہ کرلینگے اور اناج کی تقسیم کیجائیگی۔ اسکے جو بھی نتائج ہونگے اسکو ہم بھگت لینگے کیونکہ بھوکے مرنے سے جیل جانا ہی بہتر ہوگا وہاں کم از کم دو وقت کا کھانا تو مل سکیگا۔ منسٹر صاحبین یہاں بیٹھ کر باتیں بناتے ہیں لیکن مسائل کو حل نہیں کیا جاتا۔

శ్రీమతి విజయలక్ష్మి (తుని):—అధ్యక్ష, ప్రస్తుత దుర్భిక్ష పరిస్థితి రీత్యా మన రాష్ట్రి వ్యాప్తంగా ఉన్నటువంటి క్షామ పరిస్థితులను చర్చించడానికి సదవకాశము కల్పించినందుకు ప్రభుత్వానికి నా ధన్యవాదాలు. మా తుని తా లూకా అనావృష్టి కారణంగా ప్రకృతియొక్క నిర్దాక్షిణ్య వైఖరివల్ల చాల విపరీత పరిణామాలలో ఉన్నది. ముఖ్యంగా ఆఫ్ లాండు ఏరియాలో ఉన్నటువంటి ప్రజలు, పశుగణం కూడా

త్రాగడానికిమంచినీరు లేక చాల భీభత్స పరిస్థితులలో అల్లాడుతున్నారు. కనుక ప్రభుత్వం వెంటనే ఆక్కడ శాశ్వత మంచినీటి సహాయార్థం ప్రభుత్వం రిగ్స్ శాంక్షన్ చేసి సప్పటికీ ప్రభుత్వం యొక్క స్వంత ఖర్చుతో ఆక్కడ బోర్ వెల్స్ తియించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆచట వర్షాభావము వలన వ్యవసాయ కూలీలకు పనులు లేవు. వారు ఆకలి చప్పులతో అల్లాడుతున్నారు. కనుక వెంటనే ఆక్కడ ఫామిన్ వర్క్స్ ప్రారంభించాలని కూడా నేను మనవి చేస్తున్నాను. మా ప్రాంతం వర్షాధారము పైననే సాగు అయ్యే మెట్ట ప్రాంతం. అది సముద్ర సమీపాన ఉండడం చేత లరచు తుఫానులకు కూడ గురి అవుతున్నది కనుక ప్రభుత్వం వెంటనే సత్వర చర్యలు తీసుకొని ఆక్కడ ఫామిన్ వర్క్స్ ప్రకటించాలి. ఫామిన్ వర్క్స్ కల్పించడానికి కనీసం బోర్స్, వెల్స్ త్రవ్వించవలసి ఉంటుంది. కాని జిల్లా కలెక్టర్‌ను అడిగితే బోర్స్ వేయడానికి అవకాశం లేదు, మాకు గ్రాంట్స్‌లేవు అని అంటున్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితులలో బోర్స్, అట్లాంటివి వేయకపోతే ఏ విధంగా ఆక్కడ ఉన్న పీడిత ప్రజానీకానికి సహాయం చేస్తారో నాకు అర్థం కావడం లేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే సత్వర చర్య తీసుకోవాలి. మాకు కోస్టల్ బెల్టు ఉన్నది. ఆక్కడ రహదారి సౌకర్యం లేక ప్రజలు ఎన్నోఇబ్బందులకు గురి అవుతున్నారు. అంతే కాకుండా కోస్టల్ బెల్టు అంటే అది అతి ముఖ్యమైనది. రేపు మనకు ఏదైనా ఎమర్జన్సీ వచ్చినచో రహదారి సౌకర్యం చాల అవసరం. కాబట్టి కనీసం పెరుమల్లాపురం నుంచి ఒంటిమామిడి వరకు అయినాసరే రోడ్డులను అతి శీఘ్రకాలంలో చేయాలి. తాండవ పంపా రిజర్వాయర్స్ పూర్తిగా ఎండిపోయినవి. తాండవ రిజర్వాయర్ ను శీఘ్రకాలంలో పూర్తి చేస్తేనే తప్ప శాశ్వత కరువు నివారణ ఇక్కడ కాదని నేను ప్రభుత్వానికి మరొకసారి విన్నవిస్తూ ఉన్నాను. అంతేకాకుండా అక్కడ కొన్ని విలేజెస్‌ను తాండవ రిజర్వాయరునుంచి ఇగ్నోరు చేశారు. ఇలా ఇగ్నోరు చేయడంవల్ల సేద్యానికి చాల ఆటంకదాయకంగా ఉన్నది కాబట్టి కనీసం కొత్తకొట్టము, పాతకొట్టము ఇన్‌సూరువంటి గ్యారంటీలను అయినా సరే ఈ కుడి కాలవను పొడిగించి దాని క్రిందకు వచ్చేలాగ చేయవలసిందని ప్రభుత్వానికి మనవిచేస్తూ ఉన్నాను. ప్రభుత్వం బకాయిలను వాయిదా వేయడమే కాకుండా రైతులకు పరపతి సౌకర్యాలను కల్పించవలసిందిగా నేను మనవిచేస్తున్నాను. తక్కావి ఋణాలను వెనువెంటనే బ్యాంక్స్ ద్వారా అమలు జరపాలని కూడా నేను మనవిచేస్తున్నాను. భవిష్యత్తులో అయినా ప్రకృతి అనుకూలించి వరుణదేవుడు కటాక్షిస్తే మరల మేము వరిపైరును వేసుకోడానికి అవకాశం ఉన్నది కాబట్టి మేలు రకమైన విత్తనాలను, ఎరువులను కూడ సప్లయి చేయవలసిందిగా కోరుతున్నాను. పశుగ్రాసము లేదు. బీడులు పూర్తిగా ఎండిపోయినవి. ఎన్నో పశువులు ఆక్కడ నష్టం అవుతున్నవి. అంతేకాకుండా కొత్త తాటి కమ్మలు కొట్టి పశువులను మేపుచున్నారు. దానివలన పూర్తిగా పశునష్టం అయిపోతున్నది. కాబట్టి ప్రభుత్వం వెంటనే పశుగ్రాసాన్ని కూడ సప్లయి చేయాలని మనవి చేస్తున్నాను. నేను చెప్పిన విషయాలన్నింటిని బట్టి మా తుది ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా లెక్కించి వెనువెంటనే ప్రభుత్వం సహాయం చేయాలని మనవిచేస్తున్నాను. లేకపోతే ఆక్కడ పరిస్థితి విషమించి

ఇంకా తీవ్ర పరిస్థితికి దారి తీస్తుందని కూడా మరొకసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి సరోజి నీలానందబాయి :—అధ్యక్షా, స్వతంత్రం వచ్చి 25 సం.రాలు అయింది. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని మనం స్థిర పరచుకున్నాం. రజితోత్సవాలు చేసుకున్నాం. అయినప్పటికీ సామాన్య మానవునకు కావలసిన అవసరాలు కూడ మనం తీర్చలేని పరిస్థితిలో ఉన్నాము అంటే ఎంతో విషాదకరమైన సంగతి. ఈ నాడు గన్నవరం నియోజకవర్గం ప్రజలు 3 సం.రాలుగా పంటలు లేక ఎంతో ఇబ్బందిపడుతున్నారని తమకు తెలియచేయడానికి ఎంతో చింతిస్తున్నాను 3 సంవత్సరాలు అనావృష్టిలో ఉన్నప్పటికి మన ప్రభుత్వం దానికి ఏ విధమైన నీటిపనరులూ ఏర్పించలేకుండుట ఎంతో విషాదకరమైనది పెద్ద పెద్ద స్కీములువేసి, కోట్లకొలది రూ.లు వెచ్చించి అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు మనం చేపట్టి దానిద్వారా ఎక్కువ ఫలితాలను అనుభవించలేక పోతున్నాము. కాని చిన్న చిన్న స్కీముల ద్వారా మైనర్ ఇరిగేషన్ ద్వారా క్రేష్ ప్రోగ్రామ్స్ ద్వారా చిన్న చిన్న పనులు చేసి పరి కొన్ని నీటి వనరులు కల్పించి ఇరిగేషన్ సదుపాయాలు కల్పించి వారియొక్క ఆవసరాలను తీర్చి నట్లయితే అనేకమంది ప్రజలు ఈ నాడు ఇటువంటి దుస్థితిలో ఉండకుండా ఉండేవారు. ఇప్పటికైనా చేయి జారిపోయింది ఏమీ లేదు. సెంట్రల్ గవర్నమెంటునుంచి కొంత ధనం తెచ్చుకొని మైనర్ ఇరిగేషన్‌కి క్రేష్ ప్రోగ్రామ్స్‌కి మనం డబ్బు కేటాయించి నట్లయితే చిన్న చిన్న పనులు త్వరగా నిర్వర్తించి సరి అయిన అవసరాలను తీర్చడానికి మనం తోడ్పడిన వారం అవుతాము. ఈ రోజుల్లో నియోజకవర్గం వెళ్ళితే వారి దుస్థితి చూస్తే ఏవిధంగా వారిని ఓదార్చాలో అర్థం కానటువంటి పరిస్థితులో ఉన్నాము. తాగడానికి నీళ్లుగాని తినడానికి తిండిగాని చేసుకొనడానికి పనిగాని కల్పించ లేనటువంటి పరిస్థితి ఉన్నదని మీకు మరొకసారి మనవి చేసుకుంటున్నాను. వెంటనే ఏదైనా కార్యక్రమాన్ని తలబెట్టి వారి అవసరాలను తీర్చకపోతే తీవ్రమైన విమర్శకు లోను అయి ప్రజలు ప్రభుత్వంపై ఉన్నటువంటి విశ్వాసాన్ని పీరు కోల్పోయే పరిస్థితి వచ్చిందని మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ హబీబుల్లా (రాయచోటి) :—అధ్యక్షా, భారత దేశంలో నిన్ననే 25 వ వార్షిక రజితోత్సవం జరుపుకున్నాము. మరి ఈ 25 సంవత్సరాల్లో భారత ప్రభుత్వం ఎన్ని కార్యకలాపాల్లో ముందడుగు వేసిందనే విషయాలు అందరికి గుర్తుకు తెచ్చారు. చాలా సంతోషం. కాని ఈ 25 సంవత్సరాలలో పేద ప్రజానీకం ఇంకా రానురాను ఎంత వెనక్కుపోతున్నది. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఈ ఫామిన్ పరిస్థితిలు ప్రతి సంవత్సరం ఎట్లా ప్రజలను బాధిస్తూ ఉన్నవీ, ఈ సమస్యలను ప్రభుత్వానికి ఎన్నోదఫాలు ఇదే ఫ్లోర్‌లో సక్రమంగా ప్రజలకు కావలసిన సదుపాయాలు కల్గిస్తామని హామీలు కూడ ఇస్తూ వస్తున్నారు. కాని ప్రయోజనం ఇంతవరకూ శూన్యంగా కనబడుతూ ఉన్నది. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఒకనాడు రత్నాలసీమగా విలపిల్లిన రాయలసీమ ఈ నాడు రాళ్ళసీమగా మారింది. దానికి ముఖ్యకారణం ఆనాడు రారాజుల కృషి ఫలితమే రత్నాలసీమగాఉంది. ఈనాడు ఏకృషి అక్కడలేకుండా వున్నందువల్ల అది రాళ్ళ సీమగా మారిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మా ప్రాంతం ప్రజానీకం ఒక్క సంవత్సరం కాదు. రెండు సంవత్సరాలు కాదు. ప్రతి సంవత్సరం

కరువుకు గురి అవుతూ వస్తున్నారు. అక్కడ పర్మనెంటుగా రిలీఫ్‌వర్క్స్ చేయడంలో ప్రభుత్వం ఇంతవరకూ ఏమి పూనుకోవడం లేదు. ముఖ్యంగా మంచినీటికొరత విషయంలో ఇంతవరకు సభలో గౌరవసభ్యులు ఎందరో చెప్పినారు. మరి మా పార్లమెంతానికి మంచినీటి కొరత అనేది ఎల్లప్పుడూ ఉంటుంది. దాదాపు కొన్ని మైళ్ళ దూరంనుంచి నీళ్లు తెచ్చుకోవలసిన పరిస్థితులు మనకు ఉన్నాయి. మంచినీటి కొరత కడప జిల్లా రాయచోటి పట్టణం ఎన్నో పర్యాయాలు ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకోవడం జరిగింది. దాదాపు అందుపైన ఎస్టిమేట్స్ తయారుచేసి ఈ నాడు ప్రభుత్వానికి పంపించారు. 12 లక్షల రూపాయలు ఎస్టిమేటు తయారు అయినది. లోకల్‌గా 25 శాతం కంట్రిబ్యూషన్‌కి కూడ మేము సిద్ధంగా ఉన్నాము. అటువంటి స్కీములు మాకు అవసరం. తప్పనిసరిగా శాంక్షన్ చేయాలని ప్రభుత్వానికి ఎన్నో అర్జీలు పెట్టుకోవడం జరిగింది. అర్జీలు అర్జీలుగానే ఉన్నాయి. కాని ఇంతవరకు మా రోడ్లు అట్లాగే ఉండిపోతున్నాయి. కనుక ఈ ప్రాంతములో కరువు, నీటి సమస్య తీర్చేదానికి ప్రభుత్వము తప్పకుండా కొన్ని ఇరిగేషన్ స్ప్రింగ్ ఛానల్సు, ముఖ్యంగా రోడ్‌వర్క్స్ చేపట్టాలని కోరుతున్నాను. ఆ విధంగా చేసినట్లయితే, మనము కొంత అగ్రికల్చర్ లేబర్ ప్రొవైడ్‌చేసినవారము అవుతాము. తరువాత ఫుడ్‌గ్రెయిన్సు సప్లయి విషయంలో ఈ నాడు ఈ విషయము చర్చకు వచ్చినప్పుడల్లా, ఎంతో అల్లకల్లోలముగా చెప్పుకోవడం జరుగుతున్నది. అయినా పరిస్థితి మారలేదు. ముఖ్యంగా ఈ ఫుడ్ గ్రెయిన్స్ విషయంలో ఎవరికైతే లైసెన్సు మంజూరు చేసినారో వారు బాహాటంగా, విచ్చలవిడిగా బ్లాక్‌మార్కెట్‌లో అమ్ము కొంటున్నారు అంచే అతిశయోక్తికాదు. ముఖ్యంగా ఈనాడు సప్లయిచేసిన మెమొరాండము విషయంలో ప్రభుత్వమువారు డిస్ట్రిక్ట్సులో ఈ కమిటీను ఏర్పాటుచేసినప్పుడు, ఎవరిని సంప్రతించారు, అది ఏనాడు జరిగిందో తెలియదు. అయితే ముఖ్యంగా, శాసనసభ్యులను తప్పనిసరిగా ఆ కమిటీసులో ఉంచుకొని వారి సలహాలను తీసుకొని డిస్ట్రిబ్యూట్ చేసేటట్లుగా ప్రభుత్వము కలెక్టర్సుకు తగిన ఆదేశాలను పంపాలని కోరుతున్నాను. ముఖ్యంగా, మా ప్రాంతము చాలా వెనుకబడినది. రాజకీయంగా గాని, ఆర్థికంగా గాని, ఎంతో వెనుకబడిన ప్రాంతము. అలాంటి పరిస్థితులలో ఈ కలెక్షన్ ఆఫ్ లాండ్ సెస్, మరియు లోన్సు బలవంతంగా వసూలుచేయవద్దని కలెక్టర్సుకు ఆదేశాలు ఇచ్చినామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఈనాడుకూడ ప్రజలనుంచి ఏలాంటి ములాజా లేకుండా లాండ్ సెస్ జబర్దస్తీగా వసూలుచేయడం జరుగుతున్నది. కలెక్షన్ విషయంలో వారికి అవకాశము ఇవ్వలేదు, అందువల్ల ముఖ్యంగా లోన్సును కలెక్షన్ చేయకుండా ఈ డ్రాట్ కండిషన్సు ఉండే పరిస్థితిలో వాటిని పూర్తిగా, మినహాయించి తగు ఏర్పాటుచేయవలెనని మీద్వారా ప్రభుత్వమును కోరుతున్నాను. తరువాత లాండ్ సెస్‌కు పూర్తిగా, మా ప్రాంతములో, రెమిషన్ ఇవ్వాలని, తప్పనిసరిగా ఈ డ్రాట్ కండీషన్సును నివారించుటకు ఏలాంటి జాప్యము లేకుండా ఇమ్మిడియెట్ యాక్షన్ తీసుకోవలెనని మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకొంటూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్‌అలీ :— అధ్యక్ష, మన ఆంధ్రదేశము దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొంటున్నది. వర్షాభావమువలన గత రెండు, మూడు సంవత్సరాలుగా

ఈ దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొంటున్నాము తమరు ఇచ్చినటువంటి నోట్‌లో వర్షము చాలా తక్కువగా ఉన్నదని అంకెలు చెప్పుచున్నవి ఏది ఏమైనప్పటికి ఈ సంవత్సరము ముఖ్యంగా నల్గొండ, మొక్కజొన్న, పేరుకనగ పరి అక్కడక్కడ వేయబడిన వరి పైరులు దాదాపు ఎండిపోతున్నవి. ఇది రెండు, మూడు సంవత్సరములనుంచి వస్తున్నటువంటి వర్షాభావ పరిస్థితి. ఈ సంవత్సరము తొలకరిపోయి ఇప్పటివరకు వర్షాలు లేనందున ఏర్పడినటువంటి దుస్థితి. ఏది ఏమైనప్పటికి, ఈ కరువునుంచి మనము ఎలా బయటపడగలము, దీనికి కావలసిన సహాయ చర్యలు ఎలా ఉండాలి అనే విషయంలో ప్రభుత్వము వైఫల్యము చెందింది అనుటకు సందేహములేదు, తాత్కాలికంగా మనము కొన్ని సహాయ కార్యక్రమాలు ఏర్పాటుచేసినప్పటికి అది నామ మాత్రమేగాని అది ప్రజలకు ఏమాత్రము నివారణ కలిగజేయలేదని మేము గ్రామాలకు వెళ్లినప్పుడు తెలుస్తున్నది. ఏ గ్రామానికి వెళ్లినా, అనేకమంది వ్యవసాయ కార్మికులు వాళ్లకు పనులులేక ఎక్కడైనా నీటివనరులు ఉన్నటువంటి చోట, నాట్లు, ఊడ్పులు జరిగేటటువంటి ప్రాంతాలకు వలసపోయేటటువంటి పరిస్థితిని, ఈ వేళ ఆంధ్రరాష్ట్రములో చూస్తున్నారు. ఇటునుంచి అటు ప్రజలు వెళ్లేపరిస్థితి చూస్తున్నాము వాళ్లు అంటున్నారు, మాకు కనీసం ఛార్జీలు అయినా ఇస్తే, ఈవెళ్లా ప్రాంతాలకు వెళ్లి పొట్టగడుపుకొంటామని వారు చెప్పడం జరుగుతున్నది. నిజంగా ప్రభుత్వము చౌకడిపోలు పెట్టి తగినపద్ధతిలో ఆహారాన్నిఅందించి, కె.జి. 70 పైసలకో రూపాయకో అమ్మించేటటువంటి పరిస్థితికి ఎందుకు రావడంలేదు. మా జిల్లాలోకూడ 240 చౌకడిపోలు పెట్టారు. వాటికి ఆహార పదార్థాలను సక్రమంగా అందించడంలేదు. ఎన్ని మారులు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసినా, కలెక్టరుకు చెప్పినా, పైనుంచి స్టాకు రావడంలేదు, మేము సరఫరా చేయలేమని నిస్సహాయత ప్రకటించడం జరుగుతుంది తరువాత మంచినీటి ఎద్దడి గురించి చెప్పడానికి వీలులేనంతటి పరిస్థితులు ఏర్పడినాయి. కుంటలు, చెరువులు, ఇతర ఏ పెద్దజలాశయాలు చూచినాగాని బీటలు పారిపోయినవి. పాలేరుకు కాస్తా సాగరుడాము నీటిని నష్టయిచేసినా, చాలా అనవసరంగా చేసినందు వలన, ఆ లోపల పైర్లు అన్నీ ఎండిపోయినాయి ఆ పాలేరులో దాని క్రింద 15, 20 వేల ఎకరాలు సాగవుతుంది. కాని ఈవేళ దానికి కాసిసినారు మాత్రము అక్కడ కన్పించడంలేదు. ఈ నారు ఇప్పుడు పోసుకొని ఈవేళ అప్పుడే 16 వ తేది, దాని పంట వచ్చేటప్పటికి నెల్లైంబరు ఆఖరు అవుతుంది ఆ 20 వేల ఎకరాలుకూడ పంట రానటువంటి దుస్థితిలో రైతాంగము ఉంటున్నారు వీరు వదలిపెట్టినారుగాని దానివల్ల ఎంతమంది ఎంత బెనిఫిట్ అవుతారని చూచినప్పుడు ఇది నానాటికి ఆలస్యం అవడం వలన ఆ 2.1 వేల ఎకరాలు సాగుచేస్తున్న రైతులు చాలా విచారపడుతున్నారు. ముఖ్యంగా ఇలాంటి లంక ప్రదేశాలలో జలాశయాలులేని కారణమున అక్కడ రైతాంగానికి చాలా ఆందోళనకరంగాఉన్నది, ఎక్కడ చూచినా పనులు సాగేటట్లులేదు వారికి కావలసిన ప్రతిపత్తి దొరకకుండా చాలా బాధపడుతున్నారు ప్రభుత్వముద్వారా వచ్చేటటువంటి రుణాలు విషయంలో కో-ఆపరేటివ్ సొసైటీసుకువస్తే, ఆక్కడ ఎకరాకు 300 రూపాయలు లభించేటటువంటి ఒక ప్రొపోజిషన్ ఉన్నది ఆ 300 లో 20 రూపాయలు షేర్ క్యాపిటల్ క్రింద 80 నగదు రూపములోను పోగా మిగతా 200 రూపాయలకు ఫర్టిలైజర్సు ఇవ్వడం అనేదిఉన్నది. ఇది అనాలోచితమైనటువంటి

ఆలోచన కాకపోతే మరేమిటి ? నీళ్లు లేకుండా, ఫర్టిలైజర్సు తీసుకొని ఎక్కడ వేసుకొంటారో తెలియకుండా ఈ విధంగా చేస్తే ఏమి ప్రయోజనము. ఈ విధమైన అప్పులు సప్లయిచేసి ఆ భూములలో హైయిల్డింగ్ తేపడానికి ఏవిధంగా అది ఉపకరిస్తుందో ఆలోచించడంలేదు. కోఆపరేటివ్ మినిష్టరుగారు ఏమి ఆలోచిస్తున్నారో తెలియదు నీళ్లు లభించే ప్రాంతములో ఫర్టిలైజర్సు ఇస్తే లాభముగాని లేకపోతే ప్రయోజనములేదు. దాని బదులు నగదు రూపములో ఇవ్వండి రైతులకు. వారికి ఏది అవసరమో దానికి ఆ డబ్బు వాడుకోడానికి అది చాలికే వదిలివేయడం మంచిదిగాని ఈవిధంగా కంపల్సరీగా ఈ ఫర్టిలైజర్సునే తీసుకొమ్మని చెప్పడంవలన లాభముతేదు. ఆఖరువాత పశుగ్రాసముకొరకు ఈఫౌడర్‌లోన్సు డిస్ట్రిబ్యూట్ చేసేందుకుకమ్మం జిల్లాలో రెండు లక్షలపైగా ఉన్నటువంటి ప్రాంతములో మీదు ఇచ్చినటువంటిది 30 వేల రూపాయలు 11 వ లేదిన పంచాయితీమాత్రమే. 9 వేల దరఖాస్తులు తాలూకాఫీసులో ఉన్నాయి దానిలో సెలెక్షన్‌చూస్తే 163 గ్రామాలలో. గ్రామానికి మూడుచొప్పున 13 గ్రామాలకు ఇవ్వడం జరిగింది. 120 గ్రామాలు అట్లాగే మిగిలిఉన్నాయి

ఇది ఫాడర్ లోన్స్ యొక్క డిస్ట్రిబ్యూషన్ యొక్క వ్యవహారం భద్రాచలం ప్రాంతంలో నాలుగునేల కూపలు చచ్చిపోయినాయి మధిర తాలూకాలో రెండు వేల పశువులు చచ్చిపోయినాయి. ఖమ్మం తాలూకాలో పశువులు చచ్చిపోయినాయి అనేక ఏజెన్సీ ప్రాంతాలైనా బూర్గంపాడు. భద్రాచలం ప్రాంతంలో వాటి లెక్కలు చూచిన పాపాన పోలేదు. ఇంత ఘోరమైన పరిస్థితిని ఎదుర్కొంటూ ఉంటే ఫాడర్‌లోన్స్ విషయంలో కొద్ది అమౌంట్ యిచ్చి దానిని ఏంచాము అని ప్రభుత్వం సంతృప్తి పడుతున్నది. శ్రీకృష్ణగారు చెప్పినట్లు ఆకలికి అగ్రహానికి ఎంతో దూరం లేదు. ఇవ్వాళ గ్రామాలలో ఎక్కడా నిలవలు లేవు. అన్నార్తులైనవారు దోచుకోడానికైనా చూస్తూంటే ఎక్కడా దొరకడం లేదు. గవర్నమెంట్ గిడ్డంగుల లేదా రవాణా ద్వారా పోయే రైల్వే వాగన్స్ ఉన్నాయి. నా కాన్‌స్టిట్యుయన్సీలో పాలేరు అనే రైల్వేస్టేషన్‌లో 170 మందిని బియ్యం లూటీ చేయబడిన అన్నార్తులు అమాయకులైన ప్రజలను తీసుకు వెళ్ళి ప్రాసిక్యూట్ చేసి కోర్టుపాలు చేశారు. ఇవ్వాళ తిండిగింజల సమస్య ఎంత క్లయిమాక్స్‌కు పోయినదో గమనించకపోయినట్లయితే ప్రభుత్వం ఈ అగ్రహానికి గురి కావలసిన పరిస్థితులు ఏర్పాడుతున్నాయని మనవి చేస్తున్నాను. జిల్లాల వారీగా, మేము ఇచ్చిన సలహాలు, తమతమ జిల్లాలకు పశుగ్రాసం కోసమని, ఆహారసమస్య కోసమని, పరుపతుల కోసమని, అప్పులు కోసమని మేము కోరిన కోర్కెలను యింతవరకు ఆలనాపాలనా లేదు. క్షామ నివారణ కార్యక్రమాలకు తలపెట్టిన ఆ రిపోర్టు ఆస్సీ కలెక్టరు దగ్గర నుంచి కలెక్టు చేసి ఈ నోట్‌లో జిల్లాల వారీగా యింత అడిగారు, యింత చేశారు అని చెపితే మన జిల్లాలలో ఎట్లా నివారణ కార్యక్రమాలు చేపట్టారు అనేదానికి మార్గదర్శకంగా ఉండేది. కాని అలాంటిది ఏమి చేయలేదని మనవి చేస్తున్నాను. రెండవది దారుణమైనటువంటిది. హీనాతిహీనమైనటువంటిది క్షామానికి గురి అయిన రైతుల దగ్గర కోఆపరేటివ్ లోన్స్ లాండ్ రెవెన్యూ కలెక్షన్స్‌కు పూనుకున్నారు, సిగ్గుచేటు. ప్రభుత్వం అసలు రిజెక్ట్ చేయాలి. నైజామ్ నవాబు చాల విరంకుశ ప్రభువు అని తెలుసు. 1940 వ ఫసలీలో యిలాంటి క్షామమే ఏర్పడినప్పుడు రైతాంగానికి తక్షణమే శిస్తును ఎలాంటి

మినహాయింపులు లేకుండా బరాయంగా చేశారు. రెమిషన్ యిచ్చారు. ఆపు చేశారు. అలా మనము ఎందుకు చేయలేం ? ఈ డెమొక్రాటిక్ సెటప్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం అని బ్రోద్దాకాబాకాలు ఊదుకొని, నిన్న చేసిన సెలిబ్రేషన్‌లో మనకు విముక్తి వచ్చిందని, బ్రహ్మాండమైన ప్రగతిని సాధించాము అని ఒక వైపున చెపుతూ చేసేదేమిటి మనం గ్రామాలకు పెడితే మనకు ఆదరణ ఉన్నదా, మనలను వాళ్ళు మందలించే స్థితిలో ఉన్నారా, మనం అంతా ప్రజలముందు పరీక్షకు నిలబడగలిగిన స్థితిలో ఉన్నామా ? ఈ సత్యాన్ని ప్రభుత్వం మరిచిపోయినట్టయితే ఏమి లాభం లేదు. బెంగాల్‌లాంటి కరువును మనం యివ్వాళ ఫేస్ చేయబోతున్నాము. మన రాష్ట్రంలో దీనిని ఎట్లా నివారణ చేయాలనేదానికోసం సెంటర్ మీద కాన్‌సెన్‌ట్రేట్ చేయాలి. పార్టీ తారతమ్యాలు లేకుండా, అన్ని పార్టీలకు చెందిన ప్రజలు క్షేమానికి గురి అవుతున్నారు అందరిని సమీకరించి యాజిటేట్ చేసి సెంటర్‌మీద ఒత్తిడి చేసి డబ్బు తీసుకొని వచ్చి యిక్కడ క్షామ నివారణకోసం కార్యక్రమాలు అమలు జరపాలి. శాశ్వత నివారణకు ఉపయోగపడే పద్ధతిలో ఖర్చు పెట్టాలి. ఏదో వచ్చినది ఒడిలో వేసుకుందాము అని కాకుండా బ్లాక్‌మార్కెటర్స్‌ను పెంచకుండా, ధరలు పెంచేవారిని పెంచకుండా కంట్రాక్టరులను పెంచకుండా ప్రజలకు ఉపయోగపడేటట్లు శాశ్వరమైన జలాధారాలమీద వెచ్చించాలని కోరుతున్నాను. చౌకడిపో తక్షణం పెట్టాలి. ఏజెన్సీ ప్రాంతాలలో గంజికేంద్రాలు పెట్టాలి. గంజికేంద్రాలు పెట్టమంటే, మేము ఫామిన్ ప్రకటించలేదని సాధిస్తే ఆగ్రహానికి గురి కాకతప్పదు. గంజికేంద్రాలు పెట్టమంటే నవ్వుతున్నారు. ఎందుకు నవ్వాలి ? ఫామిన్ రిలీఫ్ యాక్టును యిక్కడ యింపోజ్ చేయలేని దుస్థితి యున్నది. మా ప్రాంతానికి వెళ్ళి చూడండి. 5 పస్తులు గడుపుతున్నారు. 6 పస్తులు గడుపుతున్నారు ఆకలి చావులు జర్గుతున్నవి పుధిరలో ముగ్గురు చనిపోయారు, ఖమ్మంలో ముగ్గురు చనిపోయారు. భద్రాచలంలో ఆరుగురు చచ్చిపోయారు. పేపర్‌లో యిలాంటివి సి. ఐ డి. వారు చూడలేదో చూసి నిరాకరిస్తున్నారో అర్థం కావడం లేదు. ఎక్కడా మంచి నీళ్లు లేవు. ఎండాకాలంలో మామిరిగా ప్రయాణాలలో పోయేటప్పుడు బుర్రలలో నీళ్ళు తీసుకొని వెడుతున్నారు; గండిపేట నీళ్ళు త్రాగేవారికి అర్థం కాకపోతే చెప్పలేను. కాని యిట్లాంటి దుస్థితి యున్నది. (యింటరప్షన్) నేను చాల పరిమితంగా మాట్లాడుతున్నాను. నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు చెపుతూ మరొక సందర్భంలో మిగతా విషయాలు చెప్పడానికి ప్రయత్నిస్తాను.

శ్రీ ఎమ్. సుబ్బారెడ్డి : --అధ్యక్ష, కరువు విషయాన్ని గురించి అందరు మాట్లాడుతూనే యున్నారు. ఇది రాష్ట్రం అంతా ఆవరించియున్నది. రాయలసీమ అంటే పరిపాటిగా ఉండేది. ఆ ప్రజలు కూడ అలవాటు పడిపోయి ఉన్నారు. అది కాకుండా రాష్ట్రం అంతా ప్రభుత్వానికి ఒకవిధమైన యిబ్బంది కలుగజేసినదేమోనని చెప్పడంలో అభ్యంతరం లేదు. ముఖ్యమంత్రిగారు మొన్ననే ఢిల్లీ ప్రభుత్వంనుంచి మనకు సాయం చేస్తారనే స్టేట్‌మెంటు చూచి చాల సంతోషించాము. అయినప్పటికి 21 జిల్లాలు ఉన్నటువంటి మన రాష్ట్రానికి రెండున్నరకోట్ల రూపాయలతో ఈ ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుందనేది చింతించాల్సిన విషయమే. బెంగాల్‌లాంటి చిన్న స్టేట్‌కే 10 కోట్లపైన కేంద్రప్రభుత్వం యిచ్చినప్పుడు మన ప్రభుత్వంకూడ కొంత

ప్రెజర్ తెచ్చి ఇంకా కొంత ద్రవ్యాన్ని ఢిల్లీనుంచి సంపాదించుకోవడంఅత్యవసర మైన విషయం. డిశంబరు నవంబరు నెలలలో షార్టేజి వస్తే గడ్డి యిచ్చి పశువులను బ్రతికించేది. ఫెయిర్ ప్రయిస్ షాప్పుపెట్టి కొంతవరకు రెండు మూడు నెలలు ప్రభుత్వం వీలైన సౌకర్యాలు కలిగించే స్థితిలో వుండేది. ఇప్పుడుమాత్రం అట్లా కాకుండాయున్నది. నాగల ప డగ వచ్చేటప్పటికి అన్ని రివర్స్‌లో ఫుల్‌గా నీళ్లు వుండే పరిస్థితి చూసే వెనకటి కాలాలు వెళ్ళిపోయినాయి ఈ సంవత్సరం ప్రత్యేకంగా తుంగభద్రలాంటి పెరిన్నియల్ రివర్‌లో నీళ్లు లేకుండా ఎట్టి యిసుక కానవస్తున్నది. అంటే ప్రత్యేకమైన పరిస్థితి చూస్తున్నాము. పెద్దలు ఎవరైనా ఎరుగుదురేమో యిటువంటి కరువు మన హయాములోమాత్రం యింత చెడ్డ పరిస్థితి రాలేదు. దీనిని ఎదుర్కోటం చిన్న విషయం కాదు. బావులుగాని, రిగ్స్‌గాని ఎన్ని వేసినప్పటికీ నీళ్లు పైన పారేటప్పుడే రిగ్స్ పనిచేస్తున్నాయికాని నీళ్లు లోపలికి పోయేటప్పటికి పంప్ చేయడంలో పంపులు విరిగిపోతున్నాయి. ప్రత్యేకించి ప్రతి గ్రామంలో వారు ఫిర్యాదు చేసి పంప్ రిపేరు చేసుకొనే పరిస్థితి లేకుండా పోయింది పంచాయితీరాజ్ సిబ్బంది ఖచ్చితంగా గ్రామాలలో కరువుకాలం అంతా తిరిగి పంపులు రిపేర్ చేసే పరిస్థితి కల్పించమని పంచాయితిరాజ్ మంత్రిగారిని కోరుతున్నాను ఎలక్ట్రిసిటికి సంబంధించిన మంత్రిగారు ఇక్కడే వున్నారు. రాయలసీమలో బావులలో పుష్కలంగా నీరు ఉండి, బోలాలకు సరిపోయినంత పరిస్థితి ఏ 10 ఏళ్ళవాడు జరిగిందోగాని అప్పటినుంచి యిప్పటివరకు నీళ్లులేకుండానే జరిగిపోతున్నాయి. మినిమమ్ చార్జెస్‌మాత్రం పర్టిక్యులర్‌గా వసూలుచేస్తున్నారు కనీసం యిది వర్షం పడేవరకు అయినా వాయిదా వేసే ప్రయత్నం చేస్తే సంతోషించేవారు బావులలో ఎలక్ట్రిసిటీ సహాయంతో నీరు తీసుకొనేవారు మోటార్స్‌తో సహా సరెండర్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. మినిమమ్ చార్జెస్ అంటే వైట్ ఏలిఫేంట్ అయిపోంది. ఇది చిన్న విషయం కాదు. ఒక బావి పెట్టుకొన్నాడు అంటే నెలకు 50 రూపాయలపైన వసూలుచేసే పరిస్థితిలో ఉన్నారు. కనుక వెంటనే ప్రత్యేకించి ఈ ఉత్తరువు జారీ చేయిస్తారని వారిని ఈ సందర్భంగా కోరుతున్నాను. త్రాగేనీటి విషయం చాలా కష్టంగా యున్నది. ప్రత్యేకించి కర్నూలు జిల్లాలో మోటార్స్‌పెట్టి పప్లయిచేసే ఆలూరు తాలూకా ఉన్నది. పత్తికొండ తాలూకా యున్నది. నీళ్లు లేకుండా పోయినాయి నందికొట్కూరు, కర్నూలు తాలూకాలలోకూడ చాల యిబ్బందిగా యున్నది త్రాగే నీటివిషయంలో, చాల లోపలికి పోయినాయి. చేద బావులలో త్రాడు అందకుండా పోయింది. దిగే బావులలో దిగి నీరు తెచ్చుకోవడం చాల కష్టంగా యున్నది. ఆడవాళ్ళు దిగాలంటే అసలు దిగనిచ్చే పరిస్థితిలో లేరు. కరువు ఈ సంవత్సరమే కాకుండా వరసన రావడంవల్ల చాల యిబ్బంది కలిగింది. కరువుపనులు పంచాయితీరాజ్‌కు అప్పజెప్పారు. బి. డి. ఓ. లు ఇంజనీర్స్‌వారు ఏజన్సీలు పెట్టుకొని కూలిజనానికి నాలుగు అణాలు పోకుండా జరిగిపోతున్నాయి. కాంట్రాక్టరు వచ్చి ఎవరు పని చేయడంలేదు. కాని ఆ కాంటాక్టరుతో కలిసి 50 పర్సంటు కన్న ఎక్కువే దుర్వినియోగం జరుగుతున్నది. నేను ఎంక్వయిరీ చేసినాను. నేను స్వంతంగా పోయి చూసివచ్చినాను. మా కాన్‌స్టిట్యుయన్సీలో సంగమేశ్వరం అనియున్నది. కంప్లయింట్ కూడ చేశాము. పనులు యిచ్చేటప్పుడు ఏ పార్టివారు ఆయినాసరే

ఆ లోకల్ ఎమ్. ఎల్. ఏ. ను కన్సల్టు చేయడం అత్యవసరం అనే అభిప్రాయం నాకు తోస్తున్నది. లక్షమంది తో ఎన్నుకు అయి వచ్చిన ఎమ్. ఎల్. ఏ. ను గాలికి వదులుతున్నారు. నలుగురితో ఎలక్టు అయిన సమితి ప్రెసిడెంటుకు ప్రాముఖ్యం ఆయిపోయింది సమితి ప్రసిడెంటు ప్రాబల్యం ఎంతవరకు పెచ్చినది అంటే వారికి ఓటు యిచ్చిన గ్రామాలకు మాత్రం ఈ పనులు యివ్వడం, వారికి ఓటు ఇవ్వకపోతే ఈ పనులు సంగతే అనుకోకుండా పోవడం, ఇలాగ జరిగిపోతున్నాయి. అందుచేత ప్రత్యేకించి ఎమ్. ఎల్. ఎస్ కు కూడ కొంత సంబంధం కలుగజేయడం మంచిదని అని నాకు తోస్తున్నది. పంచాయితీరాజ్ మంత్రిగారికి మనవి చేస్తున్నాను- ఈ కరువు ఉన్నంతకాలం బి. డి. ఓ. తో పాటు ఎమ్ ఎల్. ఏ, కూడ ఆ జీప్‌లో ట్రావెల్ చేసి ఆ గ్రామాలు విజిట్ చేసి అక్కడి పరిస్థితులను జాయింట్‌గా కలెక్టరుకు రిపోర్టు పంపించడం ప్రతి వారంలో ఒకసారి జరిగితే బాగా ఉంటుందని అనుకుంటున్నాను. అది వీలుకాకపోతే నెలలో రెండుసార్లు అయినా గ్రామాల పరిస్థితి కలెక్టర్ నోటీసుకు తీసుకురావడం అత్యవసరమైన విషయం. ఈనాడు కలెక్టరుకు చాల పనులు ప్రతిదీ కలెక్టరుపైన వదలడంతో ఆయన యివన్నీ చూసుకోవడం కష్టంగా యున్నది. ఇది జాయింట్ రెస్పాన్సిబిలిటీ అంటే బాగా ఉంటుంది. పంచాయితీరాజ్‌పైన వదలిపెడుతున్నారు గాని పంచాయితీరాజ్‌వారికి, వారికి సంబంధించినవరకే కరువు కాచేవస్తున్నది గాని ఇతరుల పరిస్థితులు వారు కనిపెట్టని పరిస్థితులలో ఉన్నారు. ఇది సర్వదా లేకపోయినా కరువు తీరేవరకు అయినా ఎమ్. ఎల్ ఏ. కు. బి. డి. ఓ కు జాయింట్ రెస్పాన్సిబిలిటి కల్పించడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం యున్నది. ఫేయిర్ ప్రియిస్ షాప్స్ టౌన్సులో ఉన్నాయి ఇవి పల్లెటూళ్లకు పోవలసిన పరిస్థితియున్నది. ఫెయిర్‌ప్రియిస్ షాప్స్ అలాట్‌మెంట్‌లో వీరికి కూడ కొంత అవకాశం కలుగజేసి కేవలం వీరు డైరెక్టు చేసి చేయవలసిన పరిస్థితి లేకపోయినా అడ్వయిజ్ అయినా తీసుకోవలసిన అవసరం యున్నది. ఇందులో బ్లాక్‌మార్కెట్ లేదని భావించడం లేదు. దండిగానే యున్నది. అయితే ఈ రిపోర్టులు, యిన్వెస్టిగేషన్ చాల కష్టమైన పని. కె. సి. కెనాల్ విషయంలో నారుమళ్లకుకూడ నీరు వదలకుండా కంప్లీట్‌గా పోలీస్ బందోబస్తు పెట్టి యింజనీర్స్ అంతా మూసివేసినారు. కె. సి. కెనాల్ తూములలో నీరు పోతూ ఉంటేగాని దగ్గరలో వుండే బావులకు అయినా, ఆ సర్క్యులేషన్‌లో త్రాగేనీరు వచ్చేదానికి వీలు అవుతుంది. అవన్నీ కట్టిపెట్టినారు. కేవలం కడపజిల్లాకు పంపిస్తారా? ఇక్కడకూడ నీళ్ళు యిచ్చేదానికి వీలు అవుతుంది. ఈ సందర్భంలో నేను ఒక సజిషన్ చేస్తున్నాను. రూ. 30 లక్షలవరకు కె. సి. కెనాల్ రిపేర్‌కు డబ్బు ఉన్నది అన్నారు. బాలెన్సింగ్ రిజర్వాయర్ కడితేనే ఈ ప్రాబ్లమ్ తీరుతుందని సూపరింటెండింగ్ యింజనీర్ యిన్వెస్టిగేట్ చేసి యిరిగేషన్ మంత్రిగారికి పంపినారు. ఆ 30 లక్షల రూపాయలు కె. సి. కెనాల్ రిపేర్ చేసేబదులు ఈ పని ప్రారంభించినట్లయితే నీళ్ల కొరత తీరిపోతుంది. కూలీలకుకూడ పని కల్పించినట్లు అవుతుంది. కె. సి. కెనాలులో 11 నెలలు నీళ్ళు ఉండేటప్పుడు రిపేరు చేయడానికి వీలు వుండదు. దానికిబదులు దీనికి డైవర్టు చేయడం మంచిదేమోనని మీద్వారా యిరిగేషన్ మంత్రిగారికి సజస్టు చేస్తున్నాను. అది అత్యవసరమైన విషయం. ఎరువుల విషయంలో చాలా బ్లాక్‌మార్కెట్ జరుగుతున్నది. యూరియా

సంచి కంట్రోల్ 50 రూపాయలకు దొరికేది 60 రూపాయలకు పెంచినారు. డైరెక్టర్ గారితో చెప్పి సరైన నిర్ణయంతో యిన్స్పెక్షన్ ఆర్గనైజ్ చేయండి అని చెప్పినాను. ఇక్కడ నుంచి మంత్రిగారు ఉత్తరప్రదేశ్ పంపి వారి సిబ్బందికి ఎక్కడెక్కడ ఎరువులు ఉన్నా ఎంత లాభం రావాలో అంత రేట్ ప్రకారమే ఆర్గనైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తారని మీద్వారా కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందనలు తెలుపుతూ కాలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రాఘవాచారి (ముషీరాబాద్) :— అధ్యక్షా ఈ రోజున మన రాష్ట్రంలో ఉన్నటువంటి వర్షాభావ పరిస్థితి చాలా విచారకరంగా ఎప్పుడూ కనీవినీ ఎరుగనటువంటిది. వర్షాకాలంలో టార్గెట్ లక్ష్యం పూర్తిగా లేదు. డెల్టా ఏరియాలో కూడ అన్నిటికి నీరురాక సుమారు నూటికి 50 వంతులు సాగు కాకుండా మిగిలిపోయింది. చెరువులక్రింద కూడ 20 వంతులు వరంచె కూడ సాగుకాలేదు అనే విషయం ప్రభుత్వ అంచనాలవల్ల తెలుస్తూ ఉంటే, మెట్ట పైరులు పూర్తిగా లేనేలేదు అనే విషయం ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో తిరిగి ఒకవేళ యిప్పుడు వర్షాలు వచ్చినప్పటికి కూడ వాటివల్ల ప్రయోజనం ఉండదని, పంటలు పండే అవకాశం లేదనే విషయం అందరికి తెలిసినటువంటిదే. ఈ పరిస్థితులు ఎట్లా చక్కదిద్దాలి అనేది ఆలోచించినప్పుడు అత్యవసర పరిస్థితిగా పరిగణించి ఇంపుమెంచుగా యుద్ధంచేస్తున్న పరిస్థితులలో దీనిని ఎదుర్కోవాలి అని చెప్పడం జరుగుతున్నది. ప్రతిసారి చెప్పడం జరుగుతున్నది గాని ఆ విషయంగా ముందుకువచ్చి జరిగినట్లుగా కనిపించడం లేదు. ఈ రోజున డెల్టా ప్రాంతాలలో చూచినప్పటికి అక్కడ వర్షాభావంవల్ల కాలవలో నీరు చాలక ఇచ్చినదానికి కూడ నీరు పూర్తిగా లేకుండా ఉండి, క్రొత్తగా దున్నవలసిన భూములు దున్నే అవకాశం కనిపించడంలేదు. దున్నినంతవరకు వాటికి నత్రమంగా నీరు సప్లయి జరుగుతున్నదా అంటే డిపార్టుమెంటువారిని అనవలసిన పనిలేదు. నీరు వదలుతున్నారు గాని ఆది చాలవరకు గండ్లు కట్టుకొని కావలసిన వాపు తెచ్చుకోవడం జరుగుతున్నది లేకపోతే ఉన్నచేలకే తిరిగిపెట్టుకోవడం మరల వాటిని వదలి వేయడం జరుగుతున్నది. క్రొత్త భూములకు నీరువచ్చి తడిచే అవకాశం కనిపించడం లేదు. దానికి కావలసిన శ్రద్ధ డిపార్టుమెంటువారు తీసుకొనేందుకు వారి అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి అవసరం అయితే ఎక్కువమంది మనుష్యులను పెట్టి నీరు అన్ని చేలకు అందుబాటులోకి వచ్చేటట్లుగా చేయవలసిన అవసరం వున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తగిన చర్య తీసుకొని చేయాలి. అప్లాండ్సులో గాని చెరువులక్రింద గాని ఈ రోజు ఉన్నటువంటి పరిస్థితిని ఎదుర్కోడానికి ప్రభుత్వం కొన్ని విధానాలను పేర్కొనడం జరిగింది. ఆ విషయంలో ఆలోచించినట్లయితే ప్రభుత్వం ఉద్యోగులలో మాత్రమే ఆ శ్రద్ధ లేనట్లుగా కనిపిస్తున్నది. ఈ రోజున ప్రభుత్వం కావలసిన చిత్తనాలను సరఫరా చేస్తున్నది. ఎరువులను ఎక్కడ పడితే అక్కడ దొరికే ఏర్పాట్లు చేసినది, ఆ విధంగా ఎపగికి ఏ మాత్రం లోటు లేదని చెప్పడం జరుగుతున్నది. ఈ రోజున డిపార్టుమెంటుకు ఎళ్ళి ఎరువులు కావాలని అడిగితే, వారు హై యీల్డింగ్ వెరైటీస్‌కు మాత్రమే సరిఫికెట్సు యిస్తామని, లోన్సు యిస్తామని చెబుతున్నారేగాని సాహూహ్యంగా చేసుకునే అక్కడ్లు యితర వెరైటీస్‌కు వారు ఎరువులు ఇచ్చే బాధ్యత తీసుకోవడం లేదు. ఈ రోజు వున్న కరువు పరిస్థితుల దృష్ట్యా హై యీల్డింగ్ వెరైటీస్‌కు మాత్రమే ఇస్తాము. తక్కిన

వాటిని యివ్వమని చెప్పడం అన్యాయం. లేకపోతే అందరికీ ఎరువులు సప్లయి చేయలి అంతేగాక, ఇంతకు ముందు చెప్పినట్లు, యీ ఎరువులు బ్లాక్‌మార్కెట్లో దొరకుతున్నవిగాని డిపార్టుమెంటువారు సరిగా చెట్టు ఇచ్చిన ప్పటికి, రావలసిన వారికి సక్రమమైన పద్ధతిలో దొరకిడంలేదు డీలర్స్‌కు యివ్వడం, ఆ డీలర్స్ యీ ఎరువులతోపాటు పనికిరాని ఎరువులను కూడా కలిపి, వీటిని కూడా తీసుకుంటే తప్ప ఆ ఎరువులు ఇవ్వము అని చెప్పడం, యీ విధంగా రైతాంగాన్ని కోరుకోవడం జరుగుతున్నది ఈ విధంగా అమోనియా బస్తాకు ఇరవై రూపాయలు, యూరియా బస్తాకు ఇరవై రూపాయలు అదనంగా పెట్టుకొని కొనుక్కోవలసి వస్తున్నది. మీరు ఎక్కడయినా ఎక్కువకు అమ్ముతుంటే పట్టించి ఇప్పమని, చెప్పమని అంటున్నారు తప్ప, డిపార్టుమెంటు వారే తగిన శ్రద్ధ తీసుకుని, వారంటవారుగా చెక్ చేసి, కావలసిన చర్యలు తీసుకునే పద్ధతి మాత్రం ప్రభుత్వం ఆలోచించడం లేదు. అది ఆలోచించనంతవరకు రైతులకు యీ ఎరువులు దొరకవు. ఎరువులు లేనప్పుడు, సరియైన వ్యవసాయోత్పత్తి లేక మరే పంటకూడా పండక నిరువు వచ్చే పరిస్థితి వుంది. ఈ కోణం చూస్తే కృష్ణా జిల్లాలో కూడా యింకా మూడున్నర లక్షల హెక్టార్స్ సాగు కాలేదనే విషయం కొద్దిరోజుల క్రిందటనే జిల్లాపరిషత్తు మీటింగులో చెప్పడం జరిగింది గోదావరి డెల్టాగాని, యితరచోట్ల గాని, ఎక్కడయితే కాల్వలు పున్నాయో, నీరు వున్నదని అనుకుంటున్నామో అక్కడకూడా భూమి అంతా సాగు కాలేదంటే, యింత మనకు వచ్చే ఉత్పత్తిలో ఎంత తగ్గుతుందో, దాని పరిణామాలు ముందుముందు ఏ విధంగా వుంటాయో ఆలోచించవలసివుంది. ఉత్పత్తి పెంచడానికి ఎరువులు యిస్తామని, విత్తనాలు యిస్తామని చెప్పడమేగాని, రైతుకు ఖరీదులో మాత్రం విత్తనాలు, ఎరువులు అందుబాటులోకి రాకుండా చేస్తున్నాం. సప్లయర్ విత్తనాలు ఉన్నాయని, రైతుకు ఉచితంగా యిస్తామని, వచ్చి తీసుకోమని చెబుతున్నారేగాని వెళ్ళిన రైతుల ఆలనా పాలనా చూసే అధికారులు లేక, వచ్చినవారు మెనక్కి పోతున్నారు. ఎరువులు పూర్తిగా బ్లాకుమార్కెట్లో తప్ప ఓపెన్ మార్కెట్లో దొరకకుండా వున్నప్పుడు దానిని ప్రభుత్వం ఆరిస్టలేకపోతే యింక ప్రభుత్వం చెప్పే మాటలకు ఏమి విలువ, ఉపయోగం వుంటుందని రైతులు మమ్మల్ని ప్రశ్నించడం జరుగుతున్నది. రైతులకు ఎరువులు సకాలములో, సరియైన పద్ధతిలో అందుబాటు అయ్యేట్లుగా చేయడానికి కావలసిన శ్రద్ధ తీసుకోవలసినదిగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను

ఇంక, యీరోజున మనకుయిచ్చిన నోట్ చూస్తే, యీవర్షపాతం పరిస్థితిపైనారు ఆంచనా కడుతూ, యీవరేజెస్ యిచ్చిన విషయం చూసినప్పుడు మాత్రం చాలా ఆశాజనకంగా ఉంటుంది. రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకు ఎంతవరకు ఒక యావరేజ్ యివ్వడం జరిగింది రాయలసీమ చూస్తే అక్కడ నూటికి పదివంతులు. వర్షం లేదు అని, తెలంగాణా చూస్తే అక్కడ నూటికి ఇరవై వంతులు లేదని అనడం, మొత్తం అంతటికి నూటికి 10, 30 వంతులు పున్నదని చెప్పే వర్షపాతం చూసినప్పుడు యిది ఎట్లా వుంటుందంటే—గోదావరి గురించి చాటడానికి కోడగడ చెప్పుతున్నట్లుగా, యావరేజ్ దృష్టిలో పెట్టుకుని నదిని దాటడానికి ప్రయత్నిస్తే మునగడం జరుగుతుంది తప్ప గోదావరి దాటడం జరగదు. అదేవిధంగా, యీవిధంగా యావరేజెస్ తీసుకుని చెప్పడం యిది

మనలను మనం మోసం చేసుకోవడం తప్ప మరొకటి కాదనిమనవిజేస్తున్నాను. కావలసిన నెలలలో వర్షం పూర్తిగాలేదని, మొత్తంగా యీ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, యితోధికంగా అక్కడనుండి సహాయం తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయాలిగాని, ఏదో ఆవసరం లేనప్పుడు ఎక్కువ పడిందని, అవసరం వున్నప్పుడు పడలేదని యావరేజెస్ తీసుకుని సరిపెట్టుకోవడానికి ప్రయత్నించడం మనల్ని మనమే మభ్యపరచుకోవడమవుతుందని, అందువలన చర్యలన్నీ తీసుకుని కేంద్రప్రభుత్వానికి యీ రోజువున్న పరిస్థితిని నచ్చజెప్పి, అవసరమైన సహాయాన్ని యింకా ఎక్కువగా తీసుకొచ్చి యీసమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తారని ఆదేవిధంగా, మన రాష్ట్రంలో యీరోజువున్న ఫెయిర్ ప్రైస్ షాప్స్ చాలవు, ఎన్నో ఫెయిర్ ప్రైస్‌యిషాప్స్ పెడితేనేగాని అందరికీ యీ ఆహారధాన్యాలు అందుబాటులోకి తీసుకురాలేమనే విషయం గమనించాలి. ఏ పాశ్చాత్యదేశాలోకి మనం వెళ్ళి కూలిలేదు; ధరలుచూస్తే చుక్కలనందేట్లుగా ఉన్నాయి. కొనుక్కుందామనుకుంటే దొరకవు; కటకటలాడిపోతున్నారు; యీ విషయం ప్రభుత్వం గమనించాలి. ఫెయిర్ ప్రైయిస్‌షాప్స్ రాష్ట్రం మొత్తంమీద వున్నాయా, చాలాభాగం ఆఫీసులో వున్నాయి అని చెప్పుకున్నందువలన ప్రయోజనం లేదు. ఇందుమిందు ప్రతి ఊరిలోనూ యీనాడు చౌకధరల దుకాణాలను ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకువచ్చి, మనకు అధికంగా దిగుమతి చేసుకోవడానికి అవసరమైతే పరాయి రాష్ట్రాలనుంచి కూడా తెప్పించడంలో మనకు ఆందరికీ ఆహారధాన్యాలు అందుబాటులోకి వచ్చేట్లుగా చూడవలసిన అవసరమున్నది. ప్రతి ఒక్కరికీ పని కల్పించవలసిన అవసరం వుంది. కాబట్టి, అందరికీ కొనగలిగే శక్తి వుండి కూడా ధాన్యాన్ని అందుబాటులోకి తీసుకురాలేకపోతే ప్రభుత్వం మంచి తీసుకువచ్చి అందరికీ ఆహారధాన్యాలు వక్రమమైన పద్ధతిలో అందించవలసిన అవసరమున్నది. అలాగే, కరువు మండలాలు ప్రకటించడంలో పాశ్చాత్యదేశాలు అనే విషయం మనం గమనించాలి

ముఖ్యంగా, ఎచ్చర్లిపుట్ ఎర్రిచ్చర్, [illegible] సంబంధించిన వసూళ్లు 1976 [illegible] ప్రవేశపెట్టిన [illegible] ప్రతిపాదిస్తున్నాను.

[illegible] వాయిదా వేయించాలని [illegible] చాలా నిరాశగా వెలిబుచ్చడం [illegible] ఉండడం [illegible] ముఖ్యంగా ఎమర్జెన్సీ [illegible] చేయడానికి [illegible] చేపట్టిన [illegible] తిరువారి, కేంద్ర ప్రభుత్వం [illegible] హామీ [illegible] ఏ హామీలనైతే [illegible] స్థలాలలో పున్నామని [illegible]

[illegible] విషయాలలో [illegible] ఎక్కువ [illegible] హామీ [illegible] హామీలు [illegible] ఎలాంటి [illegible] హామీలు [illegible] ఇదే [illegible] కొనసాగించడం [illegible] రావడం లేదు కాబట్టి, [illegible] అర్థం చేసుకోవడానికి [illegible] కృషి చేయవలసిందిగా [illegible]

[illegible] ఎన్ [illegible] పెట్టింది; మనం ఎంతో [illegible] రాష్ట్రంలోని [illegible] ఆదుకోవలసిన [illegible] [illegible] కారణం [illegible] ఉంది. [illegible] అంటారు. [illegible] పాలకులు [illegible] కలిగిన [illegible]

కార్యక్రమాలు ఆపేశాను. ప్రభుత్వానికి డబ్బు యివ్వడానికి చాలాకాలం పట్టుతుంది కాని ఆపేయడం మాత్రం చాలా తొందరలో ఆపేస్తారు. చాలా కార్యక్రమాలు మధ్యలో నే నిలిచిపోయాయి. రాయలసీమ వర్షపాతంలో 3 వ వంతు వర్షపాతమే ఉందని లెక్కలు చెబుతున్నారు. వ్యవసాయానికి, త్రాగేనీటికి కూడా నీరు లేకుండా పోయింది. పిల్లలు లేనందువల్ల అసలు పైపులే పడకపోవచ్చు, పడిన పైపుల్లుకూడా ఎండిపోవడం జరిగింది. కొందరికో నీడలేదు. నీరు వచ్చినా సద్వినియోగం కాకపోవడంలేదు—ఇరిగేషన్ డిపార్టుమెంటువారి ఓవర్సీర్ల వల్ల నీరు అందినవారికే అందుబాటులో ఉన్నది కాని తక్కిన వారికి అందడంలేదు. పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. గుంటూరు జిల్లాలో గుంటూరు, బాపట్ల, ప్రత్తిపాడు తాలూకాలలో రెండుమూడు మైళ్ళు నడిచి వెళ్ళి మంచినీరు తెచ్చుకునే పరిస్థితి ఉన్నది. ఇది పదేపదే ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము కాని కార్యక్రమాలేమీ చేపట్టినట్లు కనిపించడం లేదు. రిగ్స్ తెచ్చాము. మంచినీరు ఇస్తున్నాము అంటున్నారు. 22 రిగ్సు కొన్నారు. ఉన్న ఎలాబుమెంటు అంతా పెట్టి రిగ్సు కొనిన తరువాత — అవి పనిచేసే పరిస్థితి లేదు. దీనివల్ల ఏం ప్రయోజనం? ఈ రిపోర్టు అంతా చూస్తే ముమ్మముంచుచేయబోయే కార్యక్రమాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే ఇప్పుడు నీరులేని జనానికి నీరు ఎట్లా యివ్వాలనేది మనం గమనించాలి. ఈ రిగ్సు కొన్ని ప్రాంతాలకు పనికివస్తాయి కొన్ని ప్రాంతాలలో పనిరావు. ఇవి పనికిరానిచోట్ల చెరువుల మరమ్మత్తులు, బావులలో పూడికలు తీయించడం ముమ్మరంగా కార్యక్రమాలు చేయాలి ముఖ్యమంత్రిగారు ఢిల్లీనుంచి ఒకటిన్నరకోట్ల రూపాయలు తెచ్చామని చెబుతున్నారు. జిల్లాకు ఐదున్నర లక్షలంటే ఎక్కువరాదు. ఇది చాలా ఎక్కువ మొత్తమని మనవిచేస్తున్నాను. మంచినీటిసప్లయి అత్యవసరంగా చేయిపలసిన కార్యక్రమం. మంత్రి సుబ్బారాయుడు గారు బియ్యం కె. జి ఒక రూపాయికి అమ్ముతోందన్నారు. అట్లా ఎక్కడ అమ్ముతున్నారో నాకు తెలియదు. ఆహారధాన్యం ధర అధికమైందని ఒప్పుకున్నారు. అంత ధరలు సంతోషించవలసిందే. 8,009 ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఉన్నాయి, వాటిలో రూరల్ ఏరియాస్‌లో 70 శాతం ఉన్నాయని తెలియజేశారు. అయితేమరి అర్బన్ ఏరియాస్ సంగతి ఏమిటని ప్రశ్నిస్తున్నాను. పేదరికం అనుభవిస్తున్న జనం అర్బన్ ఏరియాల్లోనే ఎక్కువగా ఉన్నారు. అర్బన్ ఏరియాస్‌లో కూడా చౌక డిపోలు పెట్టాలని మనవి చేస్తున్నాను. మంచినీటి సప్లయి విషయంలో ప్రభుత్వం అలసత్వం చూపిస్తున్నది. గుంటూరు ఛానెలు అంతా త్రవ్వారు. ఒక్క రెండు మైళ్ళు మాత్రం త్రవ్వితే గుంటూరు తాలూకాలోని ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని, మంచినీటికి సమస్య ఉండదని మనవి చేస్తున్నాను. ఆ విషయం మూడు సంవత్సరాల నుంచి ఒక డిపార్టుమెంటు నుంచి యింకొక డిపార్టుమెంటుకు, ఒక గుమాస్తానుంచి యింకొక గుమాస్తాకా తిరుగుతున్నది. ఆ విషయంలో ప్రభుత్వం అలసభావం వహిస్తున్నది.

ఫెయిర్ ప్రైస్ షాపులో ధాన్యం లేదు, అలాటుమెంటు కొద్దిగామాత్రమే చేశారు. ఆ చేసింది కూడా తగిన పేద జనానికి అందడం లేదు. ఇది చాలా లీప్రమైన విషయమని మనవి చేస్తున్నాను. మనం సుభిక్షమైన మూడు నాలుగు జిల్లాలలోనే యిప్పుడు కరువు తాండవిస్తున్నది. బఫర్ స్టాక్సు పొజిషను సరిగా లేదు.

మనం ధాన్యం సేకరించి సెంట్రలు గవర్నమెంటు చేతిలోపెట్టే వారి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడటం కంటే మన స్టేటులోనే స్టాక్సు యింక్రీజ్ చేసుకోవడం చాలా అవసరం. అత్యవసర పరిస్థితులో మనం సెంట్రలు గవర్నమెంటు దగ్గరకు వెళ్ళ నక్కర లేకుండా, మన స్టాక్సు నుంచి మనం వినియోగించుకొనేందుకు వీలుగా మనం ఒక యంత్రాంగాన్ని కనిపెట్టాలని కోరుతూ, యీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి వీరారెడ్డి :—అధ్యక్షా, రాష్ట్రమంతటా కరువు వచ్చి దారుణమైన పరిస్థితి ఉన్నది. గౌరవసభ్యులందరూ దీనిని గురించిన ఆందోళనను వెలియజేశారు. కడపజిల్లా ప్రతి సంవత్సరం కూడా కరువుతో ఉంటున్నది. కడప జిల్లాలో నాలుగైదు తాలూకాలు సంపూర్ణంగా కరువుతో ఉన్నాయి. రాయచోటి, పులివెందల, బద్వేలు, రాజంపేట, సిద్ధవటం తాలూకాలలో మూడినాలుగు సంవత్సరాల నుంచి వరుసగా కరువు ఉన్నది. గ్రామాలలో త్రాగడానికి మంచినీరు లేదు. రిగ్సు పంపించారు కానీ నీరు అందించడానికి సాధ్యపడటం లేదు. బద్వేలు తాలూకాలో కరువు రాక్షసి దారుణంగా తాండవమాడుతున్నది క్రిందటి సంవత్సరం పంటలు బొత్తిగా పండలేదు. ఈ సంవత్సరం యింతవరకూ పదును వర్షం కూడా పడలేదు. మంచినీటి చుక్క కూడా లేదు. బద్వేలు తాలూకాలో మార్చి, ఏప్రిలు నెలలోనే బి. డి. ఓ. జిల్లా పంచాయితి ఆఫీసువారు కలిసి అన్ని గ్రామాలూ తిరిగి నీటి కొరత వున్న గ్రామాల లిస్టు యిచ్చారు. మే నెలలో రెండు రిగ్సు ఇచ్చారు. మే, జూన్ నెలలలో బావులలో నీరు అందదు పోయిన గ్రామాల లిస్టు ఒకటి నేనూ, సమితి ప్రసిడెంటూ కలిసి తయారుచేసి రాజంపేట సబ్ కలెక్టరుగారికి యిచ్చాము. ఇంతవరకూ ఆ గ్రామాలలో నీరు ఉన్నదా లేదా అని ఎవ్వరూ చూచినపాపాన పోలేదు. ఈ నెల పదవ తేదీన నేను స్వయంగా కలుసుకొని రెండు మూడ్రోజులు మేము లిస్టు యిచ్చామనీ, యీ గ్రామాలలో మంచినీరు లేదు. ఉన్న రిగ్సును ఇరిగి తాలూకాలకు పంపించారు అని చెబితే మీ తాలూకాలో ఎక్కువ బోర్సు రిగ్సులో వేశాము. ఇతర తాలూకాలలో అవసరం కోసం పంపించాము అన్నారు. ఇతర తాలూకాలకు ఎందుకు తరలించారంటే యూనిసెఫ్ కార్యక్రమం క్రింద వున్న గ్రామాలలోనే బోర్సు వేయడానికి ఆ రిగ్సు ఉపయోగించాలని సబ్ కలెక్టరుగారన్నారు. యూనిసెఫ్ పాలపొడి యిచ్చే గ్రామాలలోనే ఆ రిగ్సుతో బోరు వేయడం, మిగతా గ్రామాలను వదిలివేయడం ఏమిటో అర్థం కావడం లేదు. అసలు అక్కడ పాలపొడి పంపకం కూడా లేదు. యిది ఘోరమైన అన్యాయం. పాలపొడి పంచే గ్రామాలలోనే నీటికొరత తీరుస్తాము. మిగతా గ్రామాలలో లేదు అనడం ఆశ్చర్యకరంగా ఉన్నది. రాజంపేట డివిజనులో ఆ అధికారులకు బద్వేలు, సిద్ధవటం, రాజంపేట తాలూకాలలో చీమకుట్టినట్లు కూడా కనిపించడం లేదు. వారికి క్లబ్బులు, వినోదాలు తప్ప వీమీ కనిపించడం లేదు. మంచినీరులేని గ్రామాల లిస్టు పంపించినా తనిఖీచేసిన పాపాన కూడా పోలేదు.

తరువాత చౌక డిపోలద్వారా ధాన్యం పంపకం చేయడంలో అన్యాయాలు జరుగుతున్నాయి. టీలర్సుకు యిచ్చిన కోటా పూర్తిగా వారికి చేరడం లేదు. డీలర్సుకు చేరినట్లు సర్టిఫికేటు యిచ్చేది రెవిన్యూ యిన్స్పెక్టరు. ఆ రెవిన్యూ ఇన్స్పెక్టరూ, డీలరూ కలిసి పంపకం చేశామని చెప్పి — అమ్ముకొంటున్నారు.

ఈ విషయం ఏడేపదే ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చినా ఎవరూ పట్టించుకోవడం లేదు.ఈ విదంగా చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. సబ్ కలెక్టరు గారికి ధాన్యం సక్రమంగా పంపకం జరగడం లేదని చెబితే బాగానే జరుగుతోందని తహసిల్దారుగారు వారికి తర్జుమా చేసి చెబుతారు. కలెక్టరుగారికి తెలుగురాదు. ప్రజలకు ఇంగ్లీషు రాదు, తహసిల్దారు గారు తర్జుమా చేసి చెప్పింది వేద వాక్యం. ఈ విధంగా ఉంది దుస్థితి. బద్వేలు తాలూకాలో లోయర్ సగిలేరుకు రెండు ఆనకట్టలు ఉన్నాయి. ఒకటి బద్వేలు చెరువుకు వచ్చే ఆనకట్ట, రెండవది పొరుమామిళ్ళ చెరువుకు నీరు ఇచ్చే ఆనకట్ట. అక్కడ 1400 ఎకరాల పొలం పాగు అవుతుంది, పోయిన సంవత్సరం 460 ఎకరాలలో పంటలేదు. ఈ సంవత్సరం మొత్తం అంతా బంజరు అయిపోయింది. అక్కడక్కడ రాగి, కొర్ర, సజ్జ పైరులు పెట్టారు. పొలాలలో నీళ్ళు లేక ఎండి పోయాయి. 10 ఎకరాల పొలం ఉన్న రైతుతో సహా కూలి చేసుకోవలసివస్తున్నది. కూలికి పనులు లేవు. త్రాగడానికి నీరులేదు. పశువులకు మేత లేదు. పశువులతో వలస పోవడానికి వీలులేదు. 10 ఎకరాల రైతు కూడా ఈ విధంగా కష్టపడుతున్నాడు. చౌక డిపోల ద్వారా ప్రజలను ఆదుకుంటామని కేంద్ర ఆహార శాఖా మంత్రి గారు చెబుతున్నారు. మన రాష్ట్రంలో చౌక డిపోలను ఎందుకు ఎక్కువ చేయడం లేదు? ప్రభుత్వం వెంటనే ప్రతి పంచాయతీలోను కరువు డిపోలను ఏర్పాటు చేసి ప్రజలను కరువులో ఆదుకోడానికి సదుపాయం కలుగచేయాలి ప్రతి చోట కరువు పనులు ప్రారంభించాలి. గంజి కేంద్రాలు ప్రారంభించాలి. కరువు పనులు ఏర్పాటు చేసే టప్పుడు మైనరు ఇరిగేషన్ పనులకు ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చినట్లయితే చెరువులు బాగు పడతాయి కూలీలకు పని కూడా దొరుకుతుంది తక్కువ రుణాలను ఎక్కువగా ఇప్పించాలని పశువులకు ప్రత్యేకం రు. 200 లు సబ్సిడీ ఇప్పించాలని కోరుతూ వీటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి నాగేశ్వరరావు (నందిగామ):--అధ్యక్ష, ఈ నాడు ఆంధ్ర ప్రదేశ్‌లో చాలా తీవ్రమైన దోళనకరమైన పరిస్థితులలో ఉన్నాము మొన్న ఈ మధ్యనే షిండే గారు హైదరాబాదు వచ్చినప్పుడు పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణా జిల్లా తప్ప మిగిలిన జిల్లాలు తృప్తికరంగా ఉన్నాయని అన్నారు తెలంగాణా కంటె రాయలసీమ కంటె వెనుకబడిన తాలూకాలైన నందిగామ, లిరువూరు, నూజివీడు తాలూకాలు కృష్ణా జిల్లాలో ఉన్నాయని షిండే గారికి తెలిసినట్లులేదు ఆ తాలూకాల ప్రజలు షిండే గారి ప్రకటన చూసి ఆశ్చర్యపడవలసి వచ్చింది. ఇటువంటి రిపోర్టు ఎవరు ఇచ్చారు? కలెక్టరు గారు ఇచ్చారా? రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందా? ఇదేమీ అర్థం కాక జిల్లా పరిషత్తు సమావేశంలో ఉన్న హయగీవాచారి గారిని అడిగితే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతాను అన్నారు. ఏమైనదో తెలియదు. తెలంగాణా కంటె రాయలసీమ కంటె వెనుకబడిన ప్రాంతంగా నందిగామ తాలూకా ఉంది. ఇటువంటి పరిస్థితులలో తిన డానికి తిండి లేక త్రాగడానికి నీళ్ళు లేక పులమల మాడిపోయే పరిస్థితి ఉంది. నేను ఈ మధ్యనే ఒక చోటికి వెడితే 30-35 సంవత్సరాల యువకుడు కళ్ళ వెంబడి నీళ్ళు పెట్టుకుని ఏడుస్తున్నాడు. గత మూడు రోజులుగా పస్తు పడుకోవడమే కాకుండా 9 సంవత్సరాలున్న బిడ్డలకు గంజి పోయడానికి తాహతు లేదని గ్రామమంతా తిరిగినా సోలెడు గింజలు కూడా ఇచ్చిన దాతలు లేరని ఏడ్చినాడు. ఇటువంటి పరిస్థితులలో

కృష్ణా జిల్లా అంటే సంపన్నమైన జిల్లా, ఎక్కడా లోటు లేదని కాంగ్రెసు వాళ్ళు చెబుతుంటే ఆశ్చర్యంగా ఉంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి కాలేదు లేనందువల్ల ఎక్కడైనా జీవకళ కనబడుతోందంటే కృష్ణా డెల్టా మాత్రమే చూపెడతారు, ఏమి చేస్తారని ప్రశ్నిస్తుంటే ఎవడు చచ్చినా నీలో ఉన్నాడు నందిగామలో లూటీలు ప్రారంభమైనట్లు నిన్న మొన్న పేపర్లలో వచ్చింది మీరు చూసే ఉంటారు. ఇదే పరిస్థితి ఉంటే అతుపుండి ఉన్న ఘటనలు ఇంకా ఎక్కువ అవుతాయని అందోళనగా ఉంది. పేద ప్రజానీకాన్ని రక్షించడానికి ని లేదు. రైతులను కూడా అట్లాగే ఉంది. వెంటనే చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. లేదా కొద్ది రోజులలో అనేకమైన దుర్ఘటనలను వినవలసి వస్తుంది. నాలుగైదు రోజులుగా పస్తులు పడుకుని పీక్కుతింటూ కళ్ళలో ప్రాణాలు పెట్టుకున్న ప్రజానీకం ఈ పరిస్థితే కొనసాగితే ఆరో చావులను చంపే మేం గుండెలో దిగబడలనివస్తుందనే భయం, ఆందోళన కలుగుతోంది. ప్రభుత్వం వెంటనే అంతరాంతరంగా సహాయక చర్యలను మొదలుపెట్టకపోతే మేం ప్రతిపక్షం పస్తులు పడుకోవలసివస్తుందని మనవి చేస్తున్నాను. గ్రామాలలో మంచినీళ్లు దొరక్క రెండు మూడు మైళ్ళనుంచి తెచ్చుకోవలసివస్తున్నది. ఈ విధంగా తినడానికి లేక త్రాగడానికి లేక అని వినే ఎరుగని కరువు రాష్ట్రంలో ఏర్పడింది. 1966 కరువుకన్న ఇటువంటి కరువు రాలేదని గ్రామాలలో తిరిగితే పెద్దలు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. వెంటనే వారికి పనులు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వంతో సరైన పద్ధతులలో చెప్పి ఎక్కువ కోటా తెచ్చి దుర్భిక్షాన్ని కరువుకాటకాలను నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోకపోతే ప్రమాదకరమైన పరిస్థితి యేర్పడుతుందని చెబుతున్నాను. ఎట్లాగో రూపాయి సంపాదించినా తినడానికి తిండి లేదు. రైతువద్ద ధాన్యం లేదు ఆ కారణంవల్ల కూలి సంచామనిలోనూ చాలా వెనకబడిపోవలసిన పరిస్థితి ఉంది. రైతులు తమ పశువులకు మేతలేక యింట్లముందు కట్టుకుని బావురుమని కంటనీళ్ళు పెట్టుకుంటున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలని సభకు సంబంధించి కరువు సమయంలో చేయవలసిన తక్షణ శాశ్వత పరిష్కార మార్గంగా నాగార్జునసాగరు కాలువలను మొదలుపెడితే బాగుంటుందని తెలియజేస్తూ వెలుపు తీసుకుంటున్నాను

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్ష, ఈనాటి పరిస్థితులు బాగా లేవని అందరూ చెబుతున్నారు. కేంద్రంనుంచి నిధులు మొదలుకు 16 కోట్లు వచ్చినట్లు పత్రికలలో వచింది. బీహారుకు 14 కోట్లు ఇచ్చినట్లుకూడా వచింది. ముఖ్యమంత్రిగారు ఈ విషయమై శ్రద్ధ తీసుకుని మనకుకూడా 16 కోట్లు వచ్చేట్లు శ్రద్ధ వహించాలి. 1969 లో తెలంగాణా అగిటేషన్ సందర్భంలో ప్రతి జిల్లాకు ఒక కోటి చొప్పున ఇచ్చారు అవిధంగా ఇప్పుడికూడా చేయాలసి ఉంది. ఏదో కొంత కేంద్రంనుంచి తెస్తామంటే కుదరని పని. లాకలలో పని అయ్యేటట్లులేదు. ప్రతి జిల్లాకు కోటి రూపాయల చొప్పున యిస్తే కొంత పని జరుగుతుంది. మూడు సంవత్సరాల నుండి రంటిన్యువస్ గా వర్షాలు లేవు. ఒక సంవత్సరము వర్షం ఎక్కువయి బాధపడ్డాము. రెండు సంవత్సరాలు వర్షం లేకుండా వుంది. ఇప్పుడు వితనాలు మాడిపోయినవి. పశువులకు మేతలేదు. డ్రిల్లింగువాటరు కడవ రూపాయి. ఎక్కడనుంచి తీసుకువస్తారు బియ్యంగాని ధాన్యంగాని దొరకడం

లేదు. ఈ విధముగా ప్రజలు ఇబ్బందుల పాడిపోతున్నారు. పశువు కు మేత లేక 500 రూపాయలు ఖరీదుచేసే పశువును 100 రూపాయలకు అమ్మకుంటున్నాము. వందరూపాయలైనా వస్తే బ్రతుకుతామని అమ్ముకుంటున్నారు. వలస పోతున్నారు. ఎక్కడైనా పనులు దొరుకుతాయని వెళుతున్నారు వారికి పట్టాపాట్లు లేవు బ్యాంకులలో కూడా ఒక యకరం వుంటే 300 రూపాయలు అప్పు యిస్తాము కాని అవి దొరకడానికి లేనిపోని బాధలు పడవలసి వస్తున్నది. ఇనాం లాంటివి ఉన్నయి వారికి పై కూడా దొరకదు. వారు ఏమి చేయాలి. పనులు లేవు అన్నటువంటి లాండ్సు మీద బ్యాంక్సు డబ్బు యివ్వవు. వారికి ప్రభుత్వం ఏమి చూపించాలి అక్కడ చెరువులపైన బావులపైన ఆధారపడి ఉంటారు. ఇరిగేషన్ వాటర్ దొరకదు చెరువులు గండ్లు పడినవి. బావులు పాడుపడినవి. వాటిని డీపెనింగ్ చేయాలి చెరువులు మరమ్మత్తులు చేయాలి. ఆనకట్టలున్నాయి మొత్తడులున్నాయి ఎల్లారెడ్డి తీసుకుంటే అది చాలా వెనుకబడిన ఏరియా రిజర్వు సీటు ఉన్న ఏరియా. అక్కడ చాలవరకు షెడ్యూల్ కాస్టు, షెడ్యూలు ట్రైబ్సు ఉన్నారు అటువంటప్పుడు అటువంటి ఏరియాలకు డిస్ట్రిక్టుకు ఒక కోటి రూపాయలు యిస్తేనే పనులు అవుతాయి లేకుంటే కావు పశువులు నీరు గడ్డి లేకుండా చచ్చిపోతున్నాయి ప్రజలు అన్నం లేకుండా చావడానికి సిద్ధముగా ఉన్నారు. వారి స్థితి చెప్పలేకుండా ఉన్నాను మన స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలైంది నిన్ననే సిల్వరు జూబిలీ చేసుకున్నాం. ఈ 25సంవత్సరాలలో బీదవారికి తినానికి అన్నం, కట్టుకోడానికి బట్ట, ఉండడానికి ఇల్లు యిస్తే చాలుకదా. కాని యిప్పటివరకు బీదప్రజలకు తినడానికి తిండిలేదు. కట్టుకోడానికి బట్టలేదు, ఉండడానికి చోటులేదు. ఈ విధముగా ప్రజలు అనగా మోరాపచంద్రా అని అల్లాడిపోతున్నారు కూలీలు రైతులు కష్టపడి చెమటోడ్చి పంటల్ని నీరుచేసి భూములలో వజ్రాలు పండిస్తున్నారు. కాని తినేవారు వేరు. కష్టపడి పండించేవారికి తిండిలేదు. కూడు, గుడ్డ లేదు. వాడు చస్తే మూడు అడుగుల జాగా లేదు. పేద రైతు ఎంతో బాధపడుతున్నాడు అది చెప్పడానికి వీలులేకుండా ఉన్నది. ఫెయిర్ ప్రైయిస్ షాప్స్ అంటున్నారు వాటిని వీలయినంత త్వరగా తెరవాలి. వాటికి రూపాయి కిలో బియ్యం దొరికితే బాగుంటుంది అదేకాకుండా వారు 4 మైళ్ళు 5 మైళ్ళు పోయి తెచ్చుకోవాలంటే కష్టం అవుతుంది. వారికి బియ్యం దొరకడం లేదు, చక్కెర దొరకడం లేదు. కిరసనాయిలు దొరకడం లేదు ఎన్నో బాధలు పడుతున్నారు వారు ఏవిధముగా భరిస్తారని గ్రహించాలి ముఖ్యమంత్రిగారు దాని విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. సెంటరు పైన ఒత్తిడి చేయాలి బీహారు రాష్ట్రానికి 16 కోట్లు యిచ్చినట్లుంది, పేపరులో వచ్చింది కరక్టుకు 16 కోట్లు యిచ్చినట్లుంది. మనకు 16 కోట్లు యిచ్చినట్లయితే ప్రతి జిల్లాకు ఒక కోటి రూపాయలు యిచ్చినట్లయితే కనీసం ప్రజలకు మేలు చేసినట్లవుతుంది వారం రోజులు ఎలక్ట్రిసిటీ విషయంలో అసలు దొరకడం లేదు. లేడీస్ దయాదాక్షిణ్యాలు ప్రేమ చూపిస్తారని లేడీ మంత్రిగా వచ్చారని సంతోషించాము. వారి హయాంలోనే అసలు యిచ్చుకోలేని 12 పైసల రేటును 16 పైసలు పెంచడం అన్యాయం.

మిస్టర్ స్పీకర్ :—12 పైసలు చేసి దయా దాక్షిణ్యం చూపించారు.

శ్రీ వి సత్యనారాయణ :—ఆ విషయం వారిని చెప్పమనండి. ఇది రైతులను ఆందోళన పరుస్తున్న విషయం.

Smt B. Jayaprada (Minister for Power):—While replying, the Chief Minister will perhaps announce.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఆకలితో ఉన్న ప్రజలు దొంగతనాలు దోపిడీలు మొదలుపెట్టారు. తిండికి లేనప్పుడు వ్యాగనులు లారీలు దోచుకుంటారు. అవసరం అయిలే చంపుతారు. ఏమి చేస్తారు? బ్రతకాలంటే అన్నీ చేయాలి. అటువంటిది కాకుండా ప్రభుత్వం తొందరలో అరికట్టాలి మిల్లర్లు ఉన్నారు. వారిదగ్గర బియ్యం ఉన్నాయి, నూకలున్నాయి. వాటిని బయటకు పోకుండా కాపాడాలి. మరాసుకుగాని మహారాష్ట్రికుగాని దొంగ రవాణా కాకుండా ఆపాలి. కంట్రోలు అంటే బ్లాకుమార్కెటు అవుతుంది. అప్పుడే బియ్యం బ్లాకులోకి పోయింది. షాప్‌లో ఏమీ దొరకడంలేదు ప్రజలు బాధపడుతున్నారు. షెడ్యూల్డు కాస్టు విషయంలో చెబుతున్నాను, వారిని బ్రిటిషు జమానాలోమా నైజాం జమానాలోనూ అణగదొక్కారు ఇప్పుడు కాంగ్రెసువారు వచ్చి ఏమి ఆదుకున్నారు? వాని భార్యకు మూడు గజాల చీరకూడా కొనే అదృష్టం లేదు. వారి బిడలకు చదువులేదు. వారికి తిండి లేదు. దానికి ఈ ప్రభుత్వం సిగ్గుపడాలి. వీకర్ సెక్షన్సుకు సహాయం చేస్తున్నాం అని స్లోగన్సు చెప్పి ప్రయోజనం లేదు. చేసే పని ఏదో చెప్పి మాట్లాడాలి. కాని వట్టి మాటలతో ప్రయోజనం లేదు. మాకూడా కష్టంగా ఉంది. షెడ్యూలుకాస్టులకు భూములులేవు. అప్పు తెచ్చుకొనడానికి ఏమీ లేదు. పాపం షెడ్యూల్డుకాస్టు అని కార్చే కన్నీళ్ళు తుడిచేటట్లు మాట్లాడుతారు. గరీబీ హటావో అంటారుగాని గరీబ్‌కో హటావో అని ఆచరణలో చేస్తున్నారు అమీర్‌కో హటావ్ అని ఎందుకు స్లోగన్ పెట్టి ఆచరణలో పెట్టకూడదు? పైము లేదుకనుక లాండ్ రివిన్యూ కలెక్షన్సు గురించి చెప్పకుండా ముగిస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :—అధ్యక్ష, కరువు పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో మాట్లాడిన గౌరవసభ్యులందరూకూడా చాలా చక్కగా వివరించారు. కనుక వివరాలలోకి నేను పోవలసిన అవసరం లేదు. ఒటిమాత్రం స్పష్టం. ఎండకాలంలో ఏ రకంగా మంచినీటి కొరత ఉందో యిప్పుడు అంతకంటె ఎక్కువగా పరిస్థితి అధ్వాన్నంగాఉంది. కొత్త జలరానందున నీరులేదు. కలరావచ్చినది. పశువులు నీరు లేక మేత లేక జబ్బులకు గురిఅయి చస్తున్నవి. చావులను ఆరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు అత్యల్పం. వేయికి ఒక వంతుకూడా చేయడంలేదు. మాటలు చెప్పడంలో మాత్రం కుందేలు పరుగుతీసి ఆచరణలోకి పెట్టడంలో తాబేలు నడకకూడా లేదు. ధరలు చూడపోతే చాలా విపరీతంగా పెంచుతున్నారు ; వర్తకులు కనీసం మన రాష్ట్రంలో ఉన్న వనరులను ఒక దగ్గరకు జమచేసుకోవాలి. కేంద్రం నుంచికూడా బాగా ఎక్కువగా సహాయం తెచ్చుకోవలసిన అవసరం ఉంటుంది. రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు రావాలనే విషయంలో కొట్లాడడానికి ప్రభుత్వము సిద్ధ పడకపోయినా ఈ విషయముపైన అయినా కొట్లాడిఎక్కువ రాబట్టడానికి ప్రయత్నముచేస్తే బాగుంటుంది. ప్రతి గ్రామపంచాయతీలోను

చౌక డిపోను ఏర్పాటుచేయాలి తాలూకాకు 7, 8 తప్ప ఎక్కువ వుండడములేదు. ఒక లక్ష జనాభా వుండేచోట 10 డిపోలుకూడ వుండడములేదు. ఇక ఆ చౌక డిపోలలో నెలకు తలకు ఒక కిలో బియ్యముకూడ ఇవ్వడములేదు. అవి ఏమూలకూ సరిపోవడములేదు. గోధుమలుగాని, జొన్నలుగాని, నూకలుగాని రోజుకు తలకు అర కిలోవచ్చేటట్లు చూడాలి. ఇక ధరచూస్తే చాల ఎక్కువగావుంది. ప్రజలచేతుల్లోడబ్బు లేదు. గవర్నమెంటు సబ్సిడీ యిచ్చి కిలో 75 పైసలకు సప్లయిచేసే ప్రయత్నము చూడాలని కోరుతున్నాను. చౌక డిపోలను నడిపే భారము అవకాశమువున్నచోట వ్యక్తులకు యివ్వడముతో పాటు గ్రామ పంచాయితీలు తపదగ్గర వున్న డబ్బుతో నడిపే అధికారమును యిస్తే త్వరతగతిన ఆహారధాన్యాలు పేదప్రజానీకానికి అందుతాయని మనవిచేస్తున్నాను. అటవీ ప్రాంతాలలో కొండజాతి ప్రజలకు వెంటనే గంజి కేంద్రాలను ప్రారంభించవలసిన అవసరము వుంది. ఆతరువాత హరిజన వాడలలో నడుపుకొనవలసిన పరిస్థితివుంది. బ్యాంక్స్‌గాని, సొసైటీలుగాని వెనుక యిస్తున్నట్లుగా అప్పులు యివ్వడములేదు అంటున్నారు. దాని క్రింద ఒక ఎకరము సాగు అవుతూవుంటే దానినిచూసి అప్పు ఇవ్వడానికి సిద్ధముగాలేరు అందువల్ల సొసైటీలు రైతులకు ఉదారముగా అప్పుయిచ్చే విధంగా చూచాని కోరుతున్నాను. డిస్ట్రెస్డ్ తక్కావీ గురించి ముఖ్యమంత్రిగారు మనకు యిచ్చిన నివేదికలో అవకాశము కలుగచేస్తామన్నారు. డిస్ట్రెస్డ్ తక్కావీ చాల ఎక్కువగా యివ్వవలసివుంటుంది. నిరుడు యిచ్చినవారికి ఇవ్వకూడదనే షరతు పెట్టకూడదు. సుమారు 6, 7 మాసాలు త్రిప్పించుకొని 30, 40 రూపాయలు వారిజేబు ఖర్చు క్రింద యివ్వడముజరిగింది. అందువల్ల తక్కావీలోన్సు యివ్వాలని, కరువు పనులు పెట్టి ఎత్తున ప్రారంభించాలని, మైనర్ ఇరిగేషను పనులు, లిఫ్ట్ ఇరిగేషను, వెల్స్ ఉన్నతికి ఉపయోగించేవాటికి ప్రాధాన్యత యివ్వాలని, రోడ్స్‌కి తక్కువ ప్రాధాన్యత యివ్వవచ్చునని మనవి చేస్తున్నాను. గ్రామాలలోవుండే ధాన్యాన్ని తరలించకుండా జాగ్రత్త తీసుకోవాలి. వెంటనే ప్రభుత్వ సిబ్బందిద్వారా సర్వే చేయించాలి. కుటుంబ సభ్యులకు కావలసిన ధాన్యాన్నివుంచి మిగతా ధాన్యాన్ని ప్రభుత్వము స్వాధీనము చేసుకోవాలి. లేకపోతే గ్రామాలలో చాల అలజడి బయలుదేరే అవకాశంవుంటుంది. వర్షాలు కనుక పడితే తిరిగి పనులు చేసుకొనడానికి విత్తనాలు, డబ్బు సరఫరాచేయాలని కోరుతున్నాను.

ANNOUNCEMENT

re: BUSINESS OF THE HOUSE

Mr. Speaker :—Before I call another speaker, I would like to announce to the House that the House will sit to-day from 5 p. m. onwards. We can sit for as long a time as we want and every member will get a chance. I will have to announce when I actually adjourn the House, but for the sake of facility I am informing the House will adjourn to-day and meet again only on the 28th. The time and other things I will announce in the evening.

Discussion on drought conditions and scarcity of drinking water

శ్రీమతి జి. కమలాదేవి (పామర్రు) :— అధ్యక్ష, వర్షాభావముచేత గ్రానరీ ఆఫ్ ఇండియా అని పేరుగాంచిన మా ఈస్టు గోదావరి డిస్ట్రిక్ట్ దుర్భిక్షానికి

గురిఅయివుంది. వారమురోజులపాటు ఇదేవిధంగా వర్షాలులేకపోతే పాడిపంటలకు చాల నష్టము కలుగుతుంది. మంచినీటి ఎద్దడి ఎక్కువ అవుతుంది. నా నియోజకవర్గములో పంటకు ఆధారభూతమైన ఈస్టరన్ డివిజనులో బ్యాంక్ కెనాల్ డీసిల్ట్ చేయకపోవడము వల్ల మెరకవేసి మొదటి ఏంటకుకూడ పంపులద్వారా నీటిని తీసుకుపోయే అవసరము ఏర్పడివుంది. రిలీఫ్‌ఫండ్ నుంచి కొంతడబ్బును యివ్వాలనికోరగా ముందువున్న కలెక్టరు చాల తక్కువ అలాట్ చేశారు అది సరిపోదని మరల కోరగా దానిని ఇవ్వడానికి వీలులేదని నిరాకరించడమువల్ల అదేవిధంగా ఆ పని ఆగిపోయివుంది. వారు 75 పెర్సంటు వరకు అర్బన్ ఏరియాస్‌లో రోడ్స్ పనులకు వినియోగించడమువల్ల పంటకు అవసరమైన కాలువలలో డీసిల్ట్ చేసే అవకాశము కలుగలేదు. తిరిగి వచ్చిన కలెక్టరును అడుగగా వారు యిచ్చారు కాని డిపార్టుమెంటు వారు సైములేదని 15 రోజులలో కాలువలను విడిచిపెట్టుటవల్ల డీసిల్ట్ చేయుట కుదరదని మానివేశారు. ఏదో ఆటంకాలతో ఈస్టరన్ డివిజనులోని కెనాల్సును డీసిల్ట్ చేయకపోవడమువల్ల అది పెనుకిపడి వుంది. ప్రభుత్వము డ్రెడ్జర్స్ సహాయముతో డీసిల్ట్ చేయించాలని కోరుతున్నాను. కోటిపల్లిలోవున్న రెండు మంచినీటి చెరువులను పంచాయతీనుంచి రెలిజియస్ ఎండోమెంటువారు తీసుకొనడము, వారిదగ్గర డబ్బు లేదనేకారణముతో వాటిని బాగుచేయించడం జరుగలేదు. వాటిల్లో నాచుపెట్టి, దోమలు మొదలైన అనేక రకాలైన జరమ్స్‌పుట్టి త్రాగడానికి మంచినీరులేక అక్కడి ప్రజలు ఎంతో బాధ పడుతున్నారు దానిని ఎండోమెంటునుంచి పంచాయితీ వారికియిచ్చి గట్లు పోయించి, వాటిని శుభ్రపరిచే ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. కోట శివారునవున్న హరిజన చెరువును కొందరు స్వార్థపరులు మాయించి దానిమీద పంటలు పండించు కొంటున్నారు. ఆటువంటివారిని శిక్షించి ఆ చెరువులను త్రవ్వించవలసినదిగా కోరు తున్నాను. ఇటువంటి అప్లికేషన్సు వచ్చినవెంటనే డ్రాట్ రిలీఫ్ ఫండ్ నుంచి అలాట్ మెంట్సు కలెక్టరు యిచ్చే ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. కాకినాడలో 18 లక్షల గాలన్ల నీరు ప్రతిరోజు అందుబాటులోవుంది. అక్కడున్న జనాభాకు 30 లక్షల గాలన్ల నీరు కావలసివుంటుంది. సామర్లకోటవద్దవున్న సాంబమూర్తి రిజర్వాయరు పరిశీలనచేసి గట్లు ఎత్తు చేయించి నీరు స్టోర్ చేయడానికి అవకాశము వుంటే వేరే రిజర్వాయర్ కట్టే అవసరము కాని, లాండ్ ఎక్విజిషన్‌కి అవసరములేకుండా వెంటనే నీటిని స్టోర్‌చేసే అవకాశము కలుగుతుంది. తక్కువ ఖర్చుతో ఆ పని చేయడమువల్ల కాకినాడ ప్రజలకు నీటి సౌకర్యము కలుగుతుంది. ఈ దుర్భిక్ష సమయములో ప్రతి గ్రామ ప్రాంతములోను ఫెయిర్ ప్రైసెస్ షాపులను ఓపెన్ చేయించాలని కోరుతున్నాను. పశుగ్రాసములేక చాలపశువులు చనిపోతున్నాయి. పశుగ్రాసమునకు కూడ ఏర్పాటు చేయడము అవసరమని మనవిచేస్తూ ఈ అవకాశమును యిచ్చినందుకు అధ్యక్షులవారికి నా ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

(The House then adjourned till Five of the Clock)

(The House re-assembled at Five of the Clock)

(Mr. Speaker in the Chair)

ANNOUNCEMENT

re : Change in party position.

Mr. Speaker :—I have to announce to the House that the following legislators have resigned from the Socialist Democratic Front.

1. Sri T. Narasimha Reddy.
2. ,, S. V. Subbareddy.
3. ,, M Audinarayana Reddy.
4. ,, G. Venkata Reddy.
5. ,, C. Narayanareddy.

DISCUSSION ON DRUGHT CONDITIONS AND SCARCITY OF DRINKING WATER.

శ్రీ పి. వి. నరసింహారావు :— అధ్యక్ష, చర్చ సాగించే ముందు ఒకటి మనవి చేస్తాను. ఈ మధ్యన ఎలక్ట్రిసిటి టారీఫ్ రేట్సును పెంచడం జరిగింది దాని గురించి సభ్యులు తమ అందోళనను వ్యక్త పరిచారు. గత సంవత్సరము ఆగష్టు నెలలో యీ పెంచడం జరిగింది. మరి అప్పుడు కరువు పరిస్థితులు రావడము మూలంగా, ముఖ్యంగా కరువు పరిస్థితులదృష్ట్యా అది వాయిదావేయడింది. అప్పటికి దానిని ఆపివేశారు యీ సంవత్సరము జూన్ నెలలో వర్షాలు పడినట్లుగా కన్పించిన సందర్భములో గత సంవత్సరము ఆపినదానిని — యిదివరకు ప్లానింగ్ కమీషన్‌కు, కేంద్ర ప్రభుత్వానికి యిచ్చినటువంటి వాగ్దానాల ప్రకారము, మనము దానిని పెంచి వసరులు పెంచుకుంటామని, మన లెక్కలలో మనము చూపి, యింత ఆదాయము వస్తుందని వివరించిన సందర్భంగా — యీ సంవత్సరము పెంచడానికి పుత్తర్వులు యివ్వబడినాయి. కాని దురదృష్టవశాత్తు మళ్ళి గత సంవత్సరమువలెనే కరువుకాటకాలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది అందుకని, ఒకటి ఆగష్టు నుండి యీ పెరిగిన రేట్సును అమలు చేసామని వీడెతే అనుకున్నామో దానిని కూడా మళ్ళీ వాయిదా వేయమని ఎలక్ట్రిసిటి బోర్డు చైర్మన్‌కు చెప్పాను. ఏ సందర్భములో అయితే గత సంవత్సరము ఆపడం జరిగిందో, అవే పరిస్థితులు యీనాడు ప్రత్యక్షము అయినావి గాబట్టి యీ సంవత్సరం ఆపడం సమంజసము అనుకున్నాము. ఈ లోపల ఒకటి రెండు నెలట్లో తిరిగి పరిస్థితిని చూసి తుది నిర్ణయము తీసుకుంటాము, ఫస్టు ఆగస్టు నుండి మాత్రము ఆపుమని చెప్పాము, దానికి సంబంధించిన స్టేటుమెంటు వీలు అయితే రేపు కౌన్సిల్‌లో చెప్తాను, అందుకని చర్చల్లో దాని గురించి చెప్పకుండా యితర పాయింట్సు వుంటే చెప్పండి.

శ్రీ పి. జనార్థన్ రెడ్డి :— కలక్షన్ ఆఫ్ ఎరియర్స్ ఆపుమని చెప్పారా ?

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్ష, యీ డ్యూటీస్ కండిషన్స్ దృష్ట్యా ఎట్‌లీస్టు మినిమం గ్యారంటీని వేవ్ చేయడానికి ఆలోచిస్తారా ?

Sri P. V. Narasimha Rao :—The status quo as it was before 1st August has been restored. ఇంతవరకు నిర్ణయము తీసుకోవడం జరిగింది, అది చెప్పడం జరిగింది. వారు పుత్తర్వులు యిచ్చారో లేదో తెలియదు, ఆ సంగతి

కనుగొని యింకా వివరణయుక్తంగా ఒకప్రకటన చేయడానికి వీలు వుంది. ఆ వివరాలు రేపు అందకపోతే పత్రికా ప్రకటన చేస్తాను, కాని నిర్ణయము తీసుకోవడం జరిగింది, వారికి కూడా చెప్పడం జరిగింది, అందుకని పదే పదే ఆ విషయము చర్చల్లో రానవసరము లేదు.

శ్రీ బి. ఎల్లారెడ్డి (ఇందుర్తి) :—చర్చల్లో రానవసరములేదు అంటున్నారు, కాని ఒకటిరెండు మాసాలు చూచి మళ్ళీ రెవ్యూ చేస్తామంటున్నారు. యిది తాత్కాలికంగా వాయిదావేయడం తప్ప సమస్య వున్నట్లేగదా, మళ్ళీ రైతుల నెత్తిమీద కొరడా వుండనే వుందిగదా, సంవత్సరానికి వాయిదా చేస్తే చెప్పాలి. ఒకటి రెండు నెలల తరువాత మళ్ళీ చూద్దామంటే సమంజసమా ? సంవత్సరానికి వాయిదా వేసి ఆ తరువాత అసలు సమస్యను పరిష్కారము చేయడానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇంకా దాని గురించి చెప్పేది ఏమి లేదు, చర్చల్లో సౌలభ్యం ఏర్పడుతుందని చెప్పాను, ఒకటో ఆరో పాయింటు తగ్గుతుందను కుంటే దానికి బదులు యింకొక పాయింటు వస్తుంది .....

శ్రీ బి. ఎల్లారెడ్డి :—ఒకటి రెండు మాసాల కొరకు తగ్గించామంటే చర్చల్లో రాకతప్పదు.

శ్రీ వి. సత్యనారాయణ :—ముఖ్యమంత్రిగారు చార్జీ కండిషన్స్ దృష్ట్యా తాత్కాలికంగా వాయిదా వేశారు అన్నారు. దీని గురించి ముఖ్యమంత్రిగారు ఏ ప్రిన్సిపుల్ ప్రకారము ప్రకటన చేశారో అవే కండిషన్స్‌లో మినిమం చార్జెస్ వసూలు చేస్తున్నారు. అవి కూడా దీనితోపాటు రెవ్యూ చేసేవరకు వాయిదా వేయమని కోరుతున్నాను. దాని గురించి ఆలోచిస్తే బాగుంటుంది...

శ్రీ పి. వి. నరసింహారావు :—అది వుపన్యాసములో చెప్పండి....

శ్రీ వి. సత్యనారాయణ :—ఆ రిలీఫ్ కూడా కావాలని కోరుతున్నాము.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇంతవరకు తీసుకున్న నిర్ణయము చెప్పాను. దాని గురించి నిర్ణయము తీసుకోలేదు. దానిని పరిశీలన చేయవలసి వుంటుంది. So I cannot commit here that this is going to be done. I have not considered it. I have not consulted the Electricity Board. మీరు వుపన్యాసాలలో చెప్పండి, పరిశీలన జరుపుతామని చెబుతున్నాను. ఇంతవరకు తీసుకున్న నిర్ణయము గురించి చెప్పడం జరిగింది.

శ్రీ డి. వెంకటరెడ్డి :—అధ్యక్ష, రాయలసీమ ప్రాంతము చాలా వెనుకబడిన ప్రాంతము అనేది తమకు తెలుసు, ముఖ్యంగా అనంతపురము జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతము, ఆ ప్రాంతములో బీద కూలీలకు బొత్తిగా పనులు లేక చాలా అవస్థలు పడుతున్నారు, అక్కడ ప్రజలు ఆకులలములు తిని బ్రతుకుతున్నారు, ఒక్కొక్క ప్రాంతములో అవి కూడా దొరకక యీతకట్టెలతో బ్రతుకుతున్నారు, కూలియిచ్చే దాతలే లేరు, నేను కలక్టరు గారికి రెండు మూడు సార్లు రిప్రజంటు చేశాను, ఫ్యామిన్ వర్క్స్ స్టార్టుచేయాలి అని, కాని యింతవరకు అవి చేపట్టబడ లేదు, అందుకని ఫ్యామిన్ వర్క్స్ మొదలుపెట్టి ప్రజలకు పనులు కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి

చేస్తున్నాను. అనంతపురము జిల్లాలో ముఖ్యంగా త్రాగడానికి నీరు కూడా దొరకడం లేదు. లక్షణమే రిగ్స్‌ను పంపించి నీటి సమస్యను తీర్చాలని కోరుతున్నాను, బావుల్లో నీరులేక చీనీ పంటలు ఎండిపోయి రైతులు బాధపడుతున్నారు, అందుకని రిగ్స్‌ను పంపించి నీటి సమస్యను తీర్చాలని మరొకసారి కోరుతున్నాను. అనంతపురం జిల్లాకు గంజికేంద్రాలు అవసరంగా కావాలి. బీదలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి పంచాయితికి ఒక చౌక డిపో తెరవాలని కోరుతున్నాను. ధాన్యం అసలు దొరకడం లేదు. కూలీలకు పనులు లేవు, గుంతకల్లులో 30 వేల జనాభా ఉంది. అక్కడ ఫెయిర్ ప్రయిస్ షాప్సులేవు. ధాన్యం దొరకడం లేదు. అటువంటి పట్టణాలలో ధాన్యం సప్లయి చేయాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. పీటర్ పాల్ (ప్రతిపాడు) :—అధ్యక్ష, యీ రోజు మన రాష్ట్రం మొత్తంలో దుర్భిక్షం తాండవిస్తున్నది. వర్షాలు అసలులేవు. ఇక్కడమాకు ఇచ్చిన చార్టు చూస్తే గుంటూరు డిస్ట్రిక్టులో కోస్తా జిల్లాలలో ఎంత శాతం వర్షం కురిసిందో గుంటూరులోనూ అంతశాతమే కురిసింది. మన రాష్ట్రంలో ఉన్న మచ్చుతునక లాంటి పట్టణాలను చూసినప్పుడు గుంటూరు మన రాష్ట్రానికి గుండె లాంటిది. పడమర ప్రాంతాలలో వర్షాలు అసలులేవు. తూర్పుప్రాంతాలలో సరయిన నీటిసరఫరాలేదు. మంచినీరు ఆసలేలేదు ప్రతిపాడు ప్రాంతములో చెరువులు హెచ్చుగా ఉన్నందువలన అక్కడ బావులకు అవకాశం లేదు, ఆ చెరువులలో నీరు ఎండిపోయి పంటలు మాడి పోతున్నాయి. వర్షాలు లేనందువలన నువ్వులు మొదలయిన పంటలు పూర్తిగా మాడి పోయినాయి. యీ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఇతరప్రాంతాలకు జీవనోపాధి నిమిత్తము తరలివెళ్ళిపోతున్నారు. యీ కరువు పరిస్థితిలో డబ్బులేదనకుండా సహాయకార్య క్రమాలు వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. ప్రజలకు జీవనోపాధి కల్పించడానికి కో-ఆపరేటివ్ సొసైటీస్ ద్వారాకాని, బ్యాంక్సు ద్వారాకాని వెంటనే ధన సహాయంచేసి పనులు ప్రారంభించాలని కోరుతున్నాను. అంతేకాకుండా గుంటూరు చానల్‌కు వర్షాలు ఎక్కువయినట్లయితే వంగపురం ప్రాంతంలో అధికంగా నష్టం కలుగుతుంది. కాబట్టి ప్రభుత్వం తగిన సహాయంచేసి వెంటనే ప్రజలకు జీవనోపాధి కల్పించాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ జె. ముత్యాలు (సాలూరు) :—అధ్యక్ష, యీ అవకాశం నాకు ఇచ్చి నందులకు తమకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను ఆగస్టు 15 స్వతంత్ర్య రజోత్సవ సందర్భంలో ప్రజలు అంతా సంతోషంగా ఉన్న తరుణంలో ప్రకృతి శాపంవలన ప్రజలు కరువు బాధలకు లోనయి అల్లకల్లోల పరిస్థితులు ఏర్పడి ఆహో రాత్రాలు బాధలతో సతమతమవుతున్నారు. కాబట్టి మన ప్రభుత్వం వారిని ఆదుకోవాలి. ఎవరయితే కష్ట సమయంలో ఆదుకుంటారో వారికి అజన్మాంతము కృతజ్ఞులయి ఉంటారు ప్రజలు. యీ సంవత్సరం ప్రభుత్వం ప్రజలను ఆదుకొని కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు కోట్ల రూపాయలు తెచ్చారు. ఆ రెండున్నరకోట్ల రూపాయలు చాలదు కనీసం పది కోట్ల రూపాయలయినా కావాలి. అన్ని జిల్లాలలోకి మా శ్రీకాకుళం జిల్లా మొదటినుంచి వెనుకబడి ఉన్నది. మాకు ఎనిమిది సంవత్సరాల నుంచి వర్షాలు లేవు. దుర్భిక్షం తాండవిస్తున్నది. గత ఆయిదు మాసాల నుంచి అసలు వర్షాలే లేవు. రయితులకు ఇప్పుడు నారు లేసుకుని పంటలు

పండించగలమనే ఆశ కూడా లేదు. త్రాగునీరు ప్రతి పల్లెలోనూ రిగ్సు ద్వారా ప్రభుత్వం సప్లయి చేయించాలని కోరుతున్నాను. ట్రైబల్ ఏరియాస్ అయిన ప్రతి ప్రాంతంలోనూ కరువు పనులు ఏర్పాటు చేసి హరిజనులకు, గిరిజనులకు పనులు కల్పించి వారి కూలీరేటు సక్రమంగా వారికి ఇచ్చేట్లుగా చూడాలి. వారి కూలి రేటుకు సరిపడ తిండిగింజలు వారికి చౌక డిపోల ద్వారా వారికి డిస్ట్రిబ్యూట్ చేయాలని కోరుతున్నాను. యీ అలాట్‌మెంట్సు బొక్కకుగాని ఇచ్చినట్లయితే ఆ డబ్బు బ్లాక్ ప్రసిడెంటులు వారి ఇంటి ముందుస్థి కుంటలు పూడ్చుకోవడానికి ఉపయోగించుకుంటారు. వారికి అందదు కాబట్టి ప్రభుత్వం డిస్ట్రిబ్యూషను సక్రమంగా జరగడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. హరిజనులు, గిరిజనులు ఆకులు కూడా తినడానికి దొరకక బాధపడుతున్నారు. కాబట్టి గంజి కేంద్రాలు తెరిపించాలని ప్రభుత్వ అలాట్‌మెంట్సు సక్రమంగా ఖర్చుపెట్టుగా చూడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ మొగల్తైవుల్లాబేగ్ :—అధ్యక్షా, కరువు పరిస్థితి గురించి చాలా మంది చెప్పారు. మన రాష్ట్రమంతా కరువు పరిస్థితి ఉంది. అందులో రాయలసీమ విషయం చెప్పనక్కరలేదు. కరువు పనులు కల్పించే భారం ప్రభుత్వంపయిన ఉంది. ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎలక్ట్రిసిటీ విషయంపయిన. ఎలక్ట్రిసిటీ గురించి ప్రజలు ఆందోళన చేశారు. ముఖ్యమంత్రిగారి ప్రకటన విని చాలా సంతోషించాము. ప్రభుత్వం ఇప్పుడు యీ పరిస్థితిలో చేయవలసిన పనులు గురించి చెబుతాను ముఖ్యంగా శిస్తుమదరా ఇప్పించాలి. యీ విషయంలో శాసనసభ్యులమయిన మేము ఇంటికి వెళ్ళేముందు ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరుతున్నాను. బాకాయిల వసూలు నిలపాలి. ఇప్పుడు అందరకూ లోన్సు ఇవ్వాలి. అన్ని ప్రాంతాలలోనూ రేషను షాపులు కావాలి. రాయలసీమ ప్రాంతములో ఇంతకుముందు 170 షాపులు ఉంటె ఇప్పుడు 33 షాపులు మాత్రమే ఉన్నాయి. అందులో షాపుకు ఒక్కొక్కరు మూట ఇస్తారు. అది చాలదము లేదు. కాబట్టి ప్రతి గ్రామములోను ఒక రేషను షాపు ఓపెనుచేసి కార్డు సిద్ధముచయిన పంపిణీ చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు కూలీలకు పనులు లేవు. వారికి పనులు కల్పించడానికి మైనరు ఇరిగేషను పనులు ప్రారంభించాలి గంజి కేంద్రాలు అవసరమని నేను చెప్పను. కాని గంజి కేంద్రాలకంటె ప్రజలకు పనులు కల్పించాలని త్రాగడానికి నీరు రిగ్సు ద్వారా సప్లయి చేయాలి. రిగ్సు ఒకటి సీలేరు పంపించారు 200 అడుగులు త్రవ్వినప్పటికి నీరు అచట పడలేదు. సీలేరు రెంటి కల్లలో కలరా వ్యాధి ప్రస్తుతం ఉంది. హెల్త్ డిపార్టుమెంటువారిని ఆ త్రాగునీరు సప్లయి చేసేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ఆర్. డీన్ (విశాఖపట్నం-2) :—అధ్యక్షా ఇంతవరకు కరువు కాటకాలను గురించి మిత్రులు చెప్పారు విశాఖపట్టణం ఒక మహానగరం అక్కడ మంచినీళ్లకు ఎద్దడిగా ఉన్నది. అక్కడ 4 వాటర్ వర్క్సు ఉన్నాయి మేఘాద్రి గడ్డ, ముర్సుల్లోవా, పాడివూడి, భయంకరం గడ్డ అనేవి ఉన్నాయి ఇందులో రెండు పాతవి, రెండు కొత్తవి. ఇప్పుడున్న తాడివూడి స్కీము 4 కోట్ల రూపాయలతో కట్టి ఉన్నారు. కాని అది 40 మైళ్ల దూరంలో ఉంది. ఈ 40 మైళ్ల దూరం ఎక్స్‌పరమెంటుగా సిమెంటు పైపులు పెట్టారు. ఇప్పుడు అది ఫెయిల్ అయింది.

ప్రతి 4, 5 మైళ్లకు రైతులు రంధ్రాలు చేసి నీళ్ళు వ్యవసాయానికి ఉపయోగించుకొంటున్నారు. ప్రభుత్వం అప్పుడప్పుడు చర్య తీసుకున్నది. కాని ఫలితం లేదు. ఈ నీళ్లు విశాఖపట్టణం టౌనుకు రాకపోవడంవల్ల విశాఖపట్టణంలో నీటి కొరత రోజు రోజుకు ఎక్కువ అవుతున్నది. అదిగాక విశాఖపట్టణం ఒక లెవెల్‌లో లేదు. ఎత్తు పల్లాలలో ఉంది. కొన్ని చోట్ల కొండలు, కొన్ని చోట్ల పల్లాలు ఉన్నాయి. కొండలలో కేవలం జాలర్లు, హరిజనులు ఇటువంటి బీద జనం ఉంటున్నారు, వాళ్లకు నీళ్ళు సప్లయి కావడం లేదు. అక్కడికి నీళ్ళు పోవడం కష్టంగా ఉంటున్నది. అందు కోసం రిజర్వాయర్సు హెచ్చించి వాటి కెపాసిటీ ఎక్కువ చేయమని అనేకసార్లు మునిసిపాలిటీవారు ప్రభుత్వాన్ని కోరారు. కాని ఇంతవరకు అది చేయలేదు. ఆ కొండలమీద ఉన్న ప్రజలు అప్పుడప్పుడు నీళ్ళు లేకపోవడంవల్ల పల్లాలకు పోయి నీళ్ళ బిందెలు ఎత్తుకొని ఎంతో కష్టం మీద తెచ్చుకొంటున్నారు. వారు పడుతున్న కష్టాలు దేవుడికే తెలుసు. కొన్ని పేటలలో గంట, రెండు గంటలు మాత్రమే నీళ్లు సప్లయి అవుతున్నాయి. అటువంటివి జరుగకుండా ఇకముందు అరికట్టాలని దానికి ఏదో ఒక కొత్త పద్ధతి పెట్టాలని నేను అనుకొంటున్నాను. గోదావరి నది జలాలు వస్తాయని అనేకసార్లు ప్రభుత్వంవారు చెల్లడి చేశారు. అది అనౌన్సుమెంటు చేసినప్పటికిని ఇంతవరకు ఆ గోదావరి నదీ జలాలు రాలేదు. కాబట్టి ఈ గోదావరి నదీ జలాలను తొందరగా వచ్చేటట్లు చేస్తే విశాఖపట్టణం టౌనులోని పరిస్థితులు కొంచెము మెరుగు అవుతాయని మేము అనుకొంటున్నాము. ఇది విశాఖపట్టణం పురజనులకే కాకుండా హార్బరుకు వచ్చిన స్టీమర్సుకు, ఫారిన్ షిప్పుల్సుకు కూడా ఈ నీళ్ళు ఇవ్వవలసి ఉంటుంది. వాటికి ఇవ్వగా మనకు మిగిలే నీళ్ళు చాలా తక్కువ. అందులో పెద్ద పెద్ద ఇండస్ట్రీసు వచ్చినాయి. వాటికి కూడా నీళ్ళు సరిపోలేదు. మేఘాద్రిగడ్డకు 60 లక్షల రూపాయలు పెట్టి ఒక ఆయకట్టు కడుతూ కడుతూ స్టాప్ చేశారు. అది ఏ కారణంవల్ల ఆపి వేశారో తెలియదు. విశాఖపట్టణంలో మంచి నీళ్ల కొరతే కాదు గృహాల కొరత, ఆహార దినుసుల కొరత కూడా ఉన్నాయి. విశాఖపట్టణం కాలేజీలలో సీట్ల కొరత కూడా ఉన్నాయి. రోజు రోజుకు ఇటువంటి బాధలు మేము పడవలసి వస్తున్నది. కనుక ఇవి నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇవి ఆస్నీ ఇంప్రూవ్ చేస్తారని ఆశిస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు అభినందనలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శంకరయ్య (కొండపి) :—అధ్యక్ష, ఇప్పుడు మనం 25 వ సంవత్సరపు స్వాతంత్ర్య ఉత్సవాలను జరుపుకొంటున్నాము అయితే రాష్ట్రం నలుమూలలకూడా కరువు రాక్షసి వికటాట్టహాసం చేసి ప్రజలను పీడిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసు ముఖ్యంగా మెట్టప్రాంతాలైన ప్రకాశం జిల్లాలాంటివి ప్రతి సంవత్సరం కరువుకాటకాలకు గురి అవుతున్నాయి ఈ సంవత్సరం వర్షాభావంవల్ల అక్కడ మంచినీటికొరత, పశువులకు మేత కొరత, ఆహార దినుసుల కొరత ఉన్నాయి. ముఖ్యంగా వ్యవసాయ కూలీలు పస్తులు పడుకునే పరిస్థితికూడా ఉన్నది నేను ఇటీవల కొన్ని గ్రామాలకు వెళ్లాను. అప్పుడు బీదప్రజలు, వ్యవసాయ కూలీలు ఇక్కడ జీవించే పరిస్థితి లేదు, ఏ డెల్టా ప్రాంతానికైనా వలసపోతే అక్కడ సుఖంగా జీవించేదానికి అవకాశం ఉంటుంది, అక్కడికి వెళ్లడానికి ఛార్జీలు కావాలని అన్నారు.

ఇది చూస్తే అక్కడ కరువు పరిస్థితి చాలా ఎక్కువగా ఉందని అర్థం అవుతున్నది. నేను ఇటీవల కలెక్టరుగారి దగ్గరకు పోయాను అప్పుడు ఇంకా మాకు అలాట్ కాలేదని అన్నారు. గత అసెంబ్లీలో చీఫ్‌మినిస్టరుగారు ఒక కోటి రూపాయలు కేటాయించామని చెప్పారు. కలెక్టరుగారు డబ్బు రాలేదని అంటున్నారు కరువు వచ్చి ప్రజానీకం ఇబ్బందులు పడుతూవుంటే ప్రభుత్వంవారు జాప్యం చేస్తున్నారని మనకు స్పష్టంగా కనిపిస్తున్నది అందుచేత ప్రభుత్వంవారు యిక నైనా తగు చర్యలు తీసుకోకపోతే ప్రజలు ఈ ప్రభుత్వాన్ని క్షమించరనేది కూడా వారు గుర్తించాలి. మంచినీటికొరత మా నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్నది. కొండపిలో హరిజన వాడలో మంచినీటి బావులుకూడా లేవు. ఉన్న బావులను రిగ్గులద్వారా నీరు పైకితీసి తద్వారా మంచినీటి కొరతనుంచి కాపాడాలని కోరుతున్నాను. అలాగే చౌక డిపోలద్వారా ఆహార కొరతను పరిష్కరించాలనికూడా కోరుతున్నాను పశువుల మేత కొరతకూడా చాలా ఎక్కువగా ఉంది. అక్కడ ఆ ప్రజానీకానికి ఉచితంగా పశువుల మేతను కల్పించగలిగే యాలి. లేకపోతే కనీసం అప్పులైనా ఇవ్వాలి కరువుపనులు వస్తే ఈ డబ్బు అంతా బ్లాకులకు అలాట్ చేస్తున్నారు అక్కడ వారు వారి తాబేదార్లకు వారి అనుకూలమైనవారికి ఆ పనుల్ను కేటాయిస్తున్నారు. అట్లాకాకుండా ప్రజాకమిటీల ద్వారా ప్రజలందరికి అందుబాటులో ఉండేట్లు కరువుపనులు సృష్టించాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఒక కోటి రూపాయలు కేటాయించామని చీఫ్‌మినిస్టరుగారు అన్నారు. ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించి ఈ కరువు రాక్షసినుంచి కాపాడాలని విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. జితేందర్‌రెడ్డి (హుజూర్‌నగర్) :—అధ్యక్ష, గత రెండు సంవత్సరాల నుంచి వర్షాలు లేక ముఖ్యంగా మా నల్గొండ జిల్లాలో గ్రామజీవితమే స్తంభించిపోయే పరిస్థితులు ఏర్పడినాయి. రైతులు వారియొక్క పశువులను పోషించుకోలేక సంతకు తోలుకొనివెళ్ళి కటికవాళ్ళకు అమ్మేపరిస్థితి ఏర్పడింది. గ్రామాలలో వ్యవసాయకూలీలు వారి జీవనోపాధికి సంపాదించుకొనడానికి ఏమీ అవకాశాలు లేక తుదకు ఉపవాసాలు ఉంటున్నారు. సూర్యాపేట తాలూకాలో కొన్ని గ్రామాలలో ఆకలిబాధతో కొంతమంది చనిపోయారని నిన్ననే తెలిసింది. బావులలో మంచినీటి కొరతవల్ల కొన్ని మైళ్ళ దూరం వెళ్ళి నీళ్ళు తీసుకొని రావలసిన పరిస్థితి యేర్పడింది. రైతాంగము రెండు సంవత్సరాలనుంచి వర్షాలులేక బాధపడుతున్నారు. ఇటువంటి సమయంలో ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటువారు యూనిటురేటు ఎక్కువచేసినారు. గత అసెంబ్లీ సమావేశంలో మినిమం గ్యారంటీని వైవ్ ఆఫ్ చేయమని కోరినాము. కాని ఎలక్ట్రిసిటి మంత్రిగారు దయాదాక్షిణ్యం లేకుండా యూనిటుకు 4 పైసలు ఎక్కువ చేసారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఈ మినిమం గ్యారంటీని వైవ్ ఆఫ్ చేయాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. మా హుజూర్‌నగర్ కాన్‌స్టిట్యుయన్సీలో మునగాల పరగణ గ్రామాలు 24 ఉన్నాయి. అనంతగిరి పరగణాలు 6 గ్రామాలు ఉన్నాయి. చివరకు త్రాగడానికి మంచినీళ్ళు కూడా లేకుండా అక్కడి ప్రజలు బాధలు పడుతున్నారు. మా హుజూర్‌నగర్ తాలూకాకు స్పెషల్‌గా రెండు రిగ్గులైనా సప్లయి చేయించి మంచినీళ్ళు దొరికేటట్లు చేయాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్):—అధ్యక్ష, రాయలసీమ జిల్లాలలో అనంతపూర్ జిల్లా చాలా వెనుకబడినప్రాంతం నిరంతరం కరువుతో, క్షామంతో పీడింపబడేప్రాంతం సుమారు 10 సంవత్సరాలనుంచి ప్రతి సంవత్సరం అనంతపూర్ జిల్లాలో ఏదోప్రాంతం కరువుకాటకాలతో గురి అవుతున్నది, పోయిన సంవత్సరం కరువు వచ్చింది. ఈ సంవత్సరంకూడా కరువుభయోదం ఉంది. జూన్ నెలలో మడకసిర, హిందూపురంలో కొంతవర్షం రావడం జరిగింది. ప్రభుత్వ నివేదికనుబట్టి చూసినట్లయితే భారీవర్షాలు కురిసినాయని తెలుస్తున్నది. ఇదిచాలా విచారకరమైన విషయం. ఏదో కొంత ప్రాంతంలో వర్షం కురిస్తే భారీవర్షం కురిసిందని చాలా బాగుందని ప్రభుత్వం చెబుతున్నది. ఇది సరియైన నివేదిక కాదని మనవిచేస్తున్నాను. నీటి సమస్య చాలా తీవ్రరూపం దాల్చింది. యీగ్రామానికి పోయినా త్రాగడానికి నీళ్ళు లేవు. మనకు స్వాతంత్ర్యంవచ్చి 25 సంవత్సరాలు అయినాకూడా మనము త్రాగు నీటి సమస్య తీర్చలేకపోయినామని చాలా బాధ కల్గుతున్నది. మా జిల్లాలో ఒక రిగ్ పనిచేస్తున్నది ఆ రిగును ప్రభుత్వంవారు మరలించడం జరిగింది. ఆ రిగ్ వస్తేతప్ప వేరే గత్యంతరం లేదు. లేకపోతే తీవ్ర పరిణామానికి గురి అవుతుందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మా జిల్లాలో 80 పాళ్ళు వ్యవసాయంమీదనే ఆధారపడి ఉన్నారు. ఈ కూలీలు సన్నకారు రైతులు పనులులేక వేరే రాష్ట్రానికి అంటే మైసూరు, మద్రాసు రాష్ట్రాలకు వలసపోయే భయోదం ఉంది. వలస పోతున్నారు కూడాను. వాళ్ళకు ఉపాధి కల్పించడానికి రిలీఫ్ వర్క్స్ స్టార్టు చేయకపోతే ఆకలి చావులకు కూడా గురి అయ్యే ప్రమాదం ఉంది. అనంతపురం పట్టణంలో జనాభా ఒక లక్ష జనాభా వుంటే అక్కడ ఉన్న వాటర్ సప్లై సిస్టమ్ 50 వేలమందికిమాత్రమే సరిపోతుంది. మిగిలిన 50 వేలమందికి సరిపోదు. బావులలో నీరు బొత్తిగా లేక ఎండిపోయినాయి. రోజూ కళాయిలదగర పెద్ద రగడ జరుగుతూ తీవ్ర పరిణామాలు యేర్పడుతూ ఉన్నాయి. మునిసిపాలిటీ సుమారు 6, 7 నెలల క్రితం 15 లక్షల రూ. తో ఒక ప్రణాళికను తయారుచేసి ప్రభుత్వానికి పంపించింది. ప్రభుత్వం యింతవరకు దానిమీద యేమాత్రం శ్రద్ధ తీసుకోలేదు. పోయిన సంవత్సరంకూడా డ్రాట్ కండిషన్‌పైన చర్చ జరిగింది ప్రభుత్వం ఆ యేరియాలో లోన్స్ నిర్దాక్షిణ్యంగా వసూలుచేస్తున్నారు. ఈ లోన్స్ విషయంలో పోస్టుపోన్‌మెంట్‌గాని మారిటోరియం అయినా ప్రకటిస్తే బాగుంటుంది. రిలీఫ్ షాప్స్, రిలీఫ్ వర్క్స్ వెంటనే స్టార్టుచేసి లోన్స్ వసూలు చేయడం పోస్టుపోన్ చేస్తే బాగుంటుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ కె. వి. ఎన్. ఎన్. రాజు :—అధ్యక్ష, ప్రభుత్వం సప్లయి చేస్తున్న డాటా ప్రకారం రాష్ట్రం అంతటా కరువు పరిస్థితి ఉంది. విశాఖపట్టణం జిల్లా నుంచి యీ రైన్‌ఫాల్‌లో కొన్ని అంకెలు యిచ్చారు. ఈ 7 వ నెలలో 79 మిల్లీ మీటర్లు, 8 వ నెలలో 29 మిల్లీమీటర్లు రైన్‌ఫాల్ ఉన్నట్లుగా చూపించారు. ఇవి వాస్తవమైన అంకెలు కావు. విశాఖపట్టణం టౌన్‌లో కొద్దిగా వర్షం పడింది. అక్కడ తీసినటువంటి రీడింగ్ యిక్కడకు పంపితే యీ ఫిగర్స్ యిచ్చారు యేమో కాని జిల్లా మొత్తంమీద యెక్కడా కూడా వర్షం లేదు. ఏదో ఒక జిల్లా హెడ్‌క్వార్టర్‌లో విశాఖపట్టణం టౌన్‌లో వర్షం పడినంతమాత్రంచేత జిల్లా అంతా కూడా యీ

రెయిన్‌ఫాల్ ఉందని అనుకోవడం చాలా పొరబాటు ఈ ఫిగర్స్‌మీద బేస్ అయిఉంటే నిజమైనటువంటి పరిస్థితులు ఎట్లా ఉన్నాయి ? యిక్కడ మంచినీటి సమస్య యెట్లా ఉందనే విషయం ప్రభుత్వ దృష్టిలోనికి రాదు. అందుచేత ప్రతి తాలూకాలో రీడింగ్ తీసుకొని, యే ప్రదేశంలో యెంతెంత వర్షపాతం మనకు యీ సంవత్సరం కురిసిందనే విషయాన్ని ముఖ్యంగా గమనించాలి. ఎలగుంచిలి తాలూకా చరిత్ర చూస్తే గత 10 సంవత్సరముల లెక్కలు చూసినట్లయితే రెండు సంవత్సరములు వరద, 7 సంవత్సరములు డ్రాట్ యిచ్చిపోతే ఒక సంవత్సరం పండించవలసిన అవసరం కనిపిస్తున్నది ఇటువంటి తాలూకాలో యీ సంవత్సరం యింత దుర్భిక్ష పరిస్థితి ఉన్నప్పటికీ ఒక ఫెయిర్ ప్రైస్ షాప్ రూరల్ ఏరియాలో యిప్పటికి స్థాపింపబడ లేదు. ఎలమంచిలి టౌన్ మేజర్ పంచాయితీలో 8 కేంద్రాలు పెట్టి నామమాత్రంగా రేషనింగ్ నడ్పుతున్నారు కాని తాలూకా మొత్తంమీద రూరల్ ఏరియాస్‌లో ఒక్క షాప్ కూడా యిప్పటికి స్థాపించలేదు. ఈ ఆగస్టు నెలలో వాడపల్లిలకు కోస్టల్ ఏరియాలో మూడు గ్రామాలలో 3 షాప్స్ ఓపెన్ చేశారు. అది కూడా యెంత శోచనీయమైన డిస్ట్రిబ్యూషనో మీ దృష్టికి తీసుకువస్తున్నాను. విశాఖపట్టణంలో ఒక్కొక్క షాప్‌కు 10 బస్తాలు బియ్యం యిచ్చారు. ఆ పది బస్తాల బియ్యం 40 మైళ్ల దూరం లారీలమీద వేస్తే గిట్టుబాటు కాదు. ఆ రేటుకు బండివాడు తోలుకురాడు. అందుచేత వారు ఆ బియ్యం ఆ డిపోకు తీసుకురాకుండా విశాఖపట్టణంలోనే అమ్ముకొని వచ్చారు. 30 మైళ్ల దూరంలో 10 బస్తాలు బియ్యం ఒక్ డీలర్‌కు యిచ్చి అది పల్లెటూర్లలో డిపోలలో అమ్మమంటే అది నిజంగా అమ్మగలడా ? లేదా అనేది చెక్ చేసి ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో కూడా ఒక్ డీలర్‌ను అప్పాయింట్‌చేసి మీరిచ్చే స్టాక్‌ను అక్కడ ఉంచి తద్వారా డిస్ట్రిబ్యూషన్ జరుగుతుందని ఆశిస్తున్నాను. మా జిల్లాలో మంచినీటి సమస్య చాలా యెక్కువగా ఉంది. వర్షాలు లేవు. ఒకవేళ కురిసినా రైతు కూలి పని కూడా చేసుకొనడానికి లేని పరిస్థితి ఉంది నారుమళ్ళు చచ్చిపోయినాయి. ఈ జిల్లాలో యే ఆగ్రికల్చర్ డిపోలలో ఒక బస్తా ధాన్యం విత్తనాలు కూడా లేవు. తమరు యిప్పటికైనా ఎంక్వయిరీ చేయించి ఒకవేళ ఆలస్యంగా వర్షాలు కురిసినట్లయితే మరల విత్తనాలు కొనుక్కొని చేసుకొనడానికి అవకాశం కలుగజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకట్రావు :—అన్నదాత అనిపించుకునే మన ఆంధ్రప్రదేశ్‌లో నేడు అన్నమే కరువాయనా అనేవిధంగా కనిపిస్తున్నది. గత రెండు సంవత్సరముల నుంచి మెట్ట ప్రాంతాలు అయిన రాయలసీమ, తెలంగాణాలో వర్షాలు లేకపోవడంవల్ల చాలావరకు యిబ్బంది వచ్చింది. కాని యీ సంవత్సరం ఉన్నంత కరువు నాకు ఉన్నటువంటి 50 సంవత్సరముల వయస్సులో యెప్పుడు యిటువంటి సమస్య చూడ లేదు. నేను గోదావరి డెల్టాలో నది ఒడ్డున ఉన్నాము. వీటి బాధ మాకు యింత వరకు తెలియదు. కాని యీ సంవత్సరం పరిస్థితి చూసినట్లయితే నిజంగా మాకు యింతవరకు కొన్నిప్రాంతాలలో ఊహ్వుల్లే కాలేదు. ఎప్పుడూ యిటువంటి పరిస్థితి డెల్టా ప్రాంతాలలో కాలేదు. గోదావరిలో యీ రోజులలో యింత తక్కువగా ఉన్న వీరు గత 40 సంవత్సరములలో కూడా లేదని పెద్దలు చెబుతున్నారు దానినిబట్టి చూసినట్లయితే మనం ధాన్యాగారాన్ని నింపుకోవడానికి గాని, యితర ప్రాంతాలకు

ఎగుమతి చేసుకోవడానికి సప్లయి చేయలేమనే పరిస్థితి చాలా యెక్కువగా కనిపిస్తున్నది. మొత్తంమీద యెప్పుడూ కూడా కరువు ఎరుగనటువంటి మా ప్రాంతంలో కూడా ప్రస్తుత పరిస్థితిలో కరువుగా ఉంది. ఇది అతిశయోక్తిగా కనిపించవచ్చు. ఎప్పుడూ కూడా యీ పాటికి అప్పుడే మెట్ట ధాన్యాలు, బుడమో, సజ్జో పండి కొంతవరకు పాటకజనానికి, కూలివారికి కూడా తినడానికి పనికివచ్చే పరిస్థితిలో ఉండేది. అంతే కాకుండా యిప్పటికప్పుడే కూలిపనులకు ఊడ్పులు అయిపోవడం, రెండవది కలుపులు తీసే రోజులు వచ్చి కూలివాళ్ళకు పనులు దొరకడానికి యే విధమైనటువంటి యిబ్బంది లేకుండా ఉండేది. అటువంటిది యిప్పుడు ఊడ్పులే కాలేదు. కూలిపనులు లేక వాళ్ళు చాలా బాధపడుతున్నారు. ఆ ప్రాంతంలో యెప్పుడూ ఎరుగనటువంటి చౌక డిపోలు పెట్టవలసిన అవసరం యెక్కువగా ఉంది. ఈనాడే మా ప్రాంతం నుంచి రైతు టెలిగ్రాం యిచ్చాడు. ఇప్పటికి రమారమి 2 వేల ఎకరాలు పైలాండ్ ఉండి పోయినాయి, నీరు లేదని నీరు సప్లయిగురించి చూడవలసిందని టెలిగ్రాము ఇచ్చినాడు. వాళ్లకు యిక్కడ గోదావరి పరిస్థితి ఏమిటో, కాలవల పరిస్థితి ఏమిటో తెలియదు. మేము మొన్న పోచంపాడు ప్రాజక్టుకు పోయి చూచినప్పుడు అక్కడి ఇంజనీర్‌ను అడిగితే గత 20 సంవత్సరములుగా యిటువంటి పరిస్థితి యేర్పడలేదని చెబుతున్నారు. కాబట్టి యీ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని యే యే ప్రాంతాలలో ఉన్నప్పటికి కూడా మా ప్రాంతాలు నిజంగా చెప్పుకుంటే వినరు, మా ప్రాంతాలలో కూడా చౌకడిపోలు యేర్పాటు చేయవలసిన అవసరం యెంతో ఉందని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను.

శ్రీ కె. అప్పడుదొర (భోగాపురం) :—అధ్యక్ష, మా జిల్లా ఈ సంవత్సరం వర్షం లేక ఇదివరకు సంవత్సరం కన్నా గడ్డు పరిస్థితి ఏర్పడింది. ఇదివరకు ఊడ్పులు లేవు నాట్లు పూర్తిగా పోయినవి. గంటి, చోడి, శనగ వగైరా పంటలు కూడ పూర్తిగా పోయినవి. వర్షము పడనిదో మెట్ట పంటలకు నీరు అవసరం అయి ఉన్నది. దాన్నిగురించి తగిన ప్రయత్నం చేయాలి. మంచినీళ్లకు జిల్లా యావత్తూ కూడా చాలా దుర్భర పరిస్థితిలో ఉన్నది కనుక పాత నూతులు లోతు చేయుటకు రిగ్స్ సప్లయి చేస్తూ కొత్త బావులకు ఇతోధికంగా తవ్వు ఏర్పాటు చేయాలి. విశాఖ జిల్లా పూర్తిగా పంట పండేప్పుడు సంవత్సరంలో మూడవ భాగము ప్రజలకు ఆహార సమస్య తీర్చగలదు. ఇట్టి పరిస్థితిలో ఈ సంవత్సరం నాల్గవ వంతు పంట పండలేదు. గత పది సంవత్సరాలనుంచీ గూడ ఏదో ఒక సంవత్సరం కొంత పోర్షన్ పండినప్పటికీ జిల్లా యావత్తూ గూడా ప్రతి సంవత్సరం పంటలు పోవుచున్న సంగతి ప్రభుత్వం రెమిషన్ ఇచ్చిన దాన్నిబట్టి ప్రభుత్వం లెక్కలను బట్టి తెలుస్తున్నది. విశాఖ సిటీ, రూరల్ ఏరియా గూడా 26 లక్షల జనాభా — సిటీలు అన్నీ ఆరు లక్షలు, రూరల్ ఏరియా 20 లక్షలు — ఈ ప్రజానీకం నూటికి 50 పాళ్లు లేబర్ కుటుంబాలు. వీళ్లు చాల ఇబ్బందులకు లోను అవుతున్నారు. లేబరుకి కావలసిన పనులు కలగజేస్తే గాని వారు గ్రామాలలో నివశించడం దుర్లభం అవుతుంది. వారు వలస పోవలసి వస్తుంది. ప్రభుత్వం కొంత డబ్బు కేటాయించి ఇండస్ట్రీస్ గాని రోడ్స్ అండ్ బిల్డింగ్స్ గాని జిల్లా పరిషత్తు ద్వారా గాని, సమితి ద్వారా గాని డైరెక్టుగా ప్రభుత్వం, కంట్రాక్టర్లను తగ్గించి నేరుగా డిపార్టుమెంటు ద్వారా చేపట్టినట్లయితే ఇటు ప్రభుత్వానికి

అటు లేబరుకి కూడ చాల లాభకరంగా ఉంటుంది. లోన్స్ ఏసూలు ఆపుచేయించాలి. రైతులకు బ్యాంకుల ద్వారా పరపతి సౌకర్యాలు కల్పించాలి. లేకపోతే గ్రామస్థులు వ్యవసాయం చేసి జీవించడం చాల దుర్లభం. రెండోది చెరువులు గాని చిన్న చిన్న గట్టు కాలువలు గాని పూర్తిగా అవి అన్నీ మేటలు వేసి ఎన్నో సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఇచ్చే ధనం చాల తక్కువ అవుటచే సక్రమంగా ఉపయోగపడడం లేదు. మాది వెనుకబడిన జిల్లా. అందులో భీమునిపట్నం తాలూకా చాల వెనుకబడింది. సముద్ర ప్రాంతంతో కూడుకున్నది. సంవత్సరానికి ఏ నాలుగైదు వర్షాలో పడితే భూములు కాని ఈ పరిస్థితులలో పంటలు పండవని ప్రభుత్వానికి తెలుసు. ఈ పరిస్థితిలో వాటికి సక్రమమైన ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాను.

Sri E. Ayyapu Reddi(Panyam) :—Mr. Speaker, Sir, I am speaking on the Budget proposals. I had the occasion to observe that the proposals lacked finality. I am only sorry it has come true. Man proposes, God disposes. The monsoon has mocked on our Budget proposals. We took 7 to 8 days to discuss in detail our Budget proposals.

As you know, there is a view in India that the Financial year must be not from 31st March to 31st March. But, it must be from 31st August to 31st August. Monsoon is the greatest authority. If we don't reckon with that factor, the budget proposals will go out of gear as this has done this year. It is once again reiterated the theory of our financial year must be from 1st October. Now if our Finance Minister had presented in October, he would have certainly given a different factor altogether for the years 1970-71 and 1971-72. Therefore I again request the Government to consider changing the present type of system of Budget Proposals. Because it is only in October we can present somewhat realistic budget proposals.

Sir, there is absolute necessity to create a Central Fund to meet national calamities as demonstrated by the present drought situation. It is essential that the 6th Financial Commission should think of setting apart or making proposals for the establishment of a Corporation which has got a Revolving Fund to the tune of Rs. 10,000 crores to meet such national calamities. If there is no such thing like the Central authority which give in a big way to meet such calamities, the States would not be in a position to meet and fight such calamities like drought and floods. Therefore I once again reiterate the fact that the Sixth Finance Commission must think of and must provide some huge amount for meeting national calamities like drought and floods immediately.

Sir, I once again reiterate that we must goin for National Water Grid. We are seeing to-day that some state is suffering from flood and some other state is suffering from drought. We have been dreaming about the National Water Grid. That has no concrete shape or no concrete proposals have been yet given those dreams. It is high time that the Central as well as the States should think of giving some concrete shape to this National Water Grid proposal.

These are the three concrete suggestions. I like to give with regard to the drought situation as a whole.

Then, I may state with regard to the present conditions of our State. All our hon. Members have stated the absolute conditions, proverty stricken conditions; in every district and in every portion of our Andhra State. But what is that Government has to do? They have given certain proposals of their own. I am giving the following suggestion which the Government may consider.

As we know, in condition like the present conditions, the absorption capacity is double or treble, when compared to the ordinary quantity of water each an acre would take in normal conditions. Therefore the present quantity of water which is available in the canals, is not sufficient to irrigate the entire ayacut. The K C. Canal in these drought conditions, certainly will not be able to cater to the needs of entire ayacut, because the absorbing capacity goes to twice or thrice. So, it is essential to convene a meeting of the experts, on this important point, with the Collectors of Kurnool and Cuddapah along with the Chief Engineers to supply the water that is available adequately and see that the crop is harvested What happens is that everybody is clamouring for water and the level of water has got to be maintained But that is not possible. In the ordinary course the water that can irrigate 10 acres will not be sufficient to irrigate 1 acre in drought conditions. The stock of situation must be taken and drastic action must be taken. of course, it is unpleasant to deny water tocerta in areas altogether. But they must take a decision, however hard and unpleasant it may be. They should chalk out plans that we will get even second crop water. If they don't take drastic action and drive to make the maximum use of available water, it is a national loss. None of the fields will be able to get water fully., which is a crucial one. Therefore, this is one of the suggestions I am giving.

With regard to Minor Irrigation Projects, I like to ask the State Government to consider these i.e., repairs to minor irrigation tanks and deepening of the wells. All these things must be seriously thought of and taken up a few projects to complete them successfully. The third Sir, are the road works. Rural link roads are essential and some of them can be taken up and completed. Let there be no half-hearted application of these famine works or famine funds utilisation. We know from our experience that these famine works are really famine works in the true sense of the term They are not of much use to the State and the Public; subsequently they are merely undertaken in a half hearted way and are executed in a half-hearted way, and they benefit a few contractors Instead of that they must revise their policy. Thank you.

శ్రీ ఆర్. నరసింహా రామయ్య (హనమకొండ):- అధ్యక్షా, మనమంతా ఈ కరువు పరిస్థితిని గురించి చర్చిస్తున్నాము. ఈ కరువు పరిస్థితి చూస్తే చాలా భయంకరంగా ఉంది. పల్లెసీమలలో పెళ్ళినప్పుడు కూలీలు, నన్నకొరు రైతులయొక్క గోడు చూస్తూ ఉంటే చాలా బాధ అవుతుంది ఇప్పుడు మా వరంగల్ పట్టణంలో ధర్మసాగరము నుంచి వచ్చే నీరు ఒక రెండు వారాలకు మాత్రము సరిపోతుందని ఇంజనీరు చెప్పుతున్నారు. అటువంటప్పుడు చాలా ఎక్కువ జనసంఖ్య ఉన్నటువంటి వరంగల్ పట్టణంలో ఉన్న ప్రజలు కనీసం మంచినీటి కొరత గురించి ఎక్కడికి

వలసపోవలెనోనని చాలా బాధ పడుతున్నారు. అందువలన వెంటనే ఈ వరంగల్ పట్టణానికి కనీసం ఈ నీటికొరత తీర్చాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. తరువాత, ఈ చౌక దుకాణాలు ఏదో నామ మాత్రంగా పల్లెసీమలలో పెట్టినారు గాని అక్కడ గోధుమలు గాని, బియ్యము గాని, జొన్నలు మొదలైనవి గాని సప్లయి చేయలేకపోతున్నారు. దీనిబట్టి, ఈ సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు కేవలం పట్టణాలకొరకే నియమించినారా అని ఆలోచించవలసి యుంటుంది. వారు పల్లెటూళ్ళ వైపే చూడడం లేదు. అది మాత్రము చాలా అన్యాయము. ఈ చౌక దుకాణాలకు ఏదైనా సరుకు సప్లయి చేస్తే, తాలూకా కేంద్రమునుంచి 20 మైళ్ళు ఒక పల్లె కోసం పోవాలంటే ఆ దుకాణం దారునికి ఏలాటి బాడుగ ఇవ్వడం లేదు. కాని ఎక్కడైనా ఒకే ధరకు అమ్మాలని ప్రభుత్వముయొక్క ఆదేశము ఉన్నది. అటువంటప్పుడు దీనిలో అనేకమైన సాధకబాధకాలు ఉన్నాయి. 20 మైళ్ళ 30 మైళ్ళదూరము బియ్యము బస్తాలు గాని గోధుమలు గాని తీసుకొని పోవలసివస్తే ఈ చౌక దుకాణాలకు గాని, అటువంటి దుకాణం దారులకు బాడుగ రూపములో ఏదైనా ఇవ్వవలెనని మనవి చేస్తున్నాను. ఇప్పుడు పరిస్థితి ఏ విధంగా ఉన్నదంటే, పశువులకు మేత లేదు, కూలీలకు పనులు లేవు, ప్రభుత్వము ఒక వైపు కరువు అని చెప్పుతూ, మరొక వైపు చూస్తే ఈ లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకు అప్పుల గురించి రైతులను వొత్తిడి చేసి, వారి పశువులను, ఇతర వస్తువులను హరాజ్ చేస్తున్నారు. కనుక ప్రస్తుత కరువు పరిస్థితుల దృష్ట్యా, ఒక సంవత్సరము ఈ అప్పులు ఆడగకుండా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి మనవిచేసుకొంటున్నాను. భూమి శిస్తు, ఇతర ప్రభుత్వ అప్పులు గురించి ఎక్కువగా తాశీలు అధికారులు లేక బ్లాక్ అధికారులు వొత్తిడి చేస్తున్నారు. ఇవన్నీ రైతులకు, కూలీలకు మోయలేని భారము. కరువు ఉన్న సమయంలో ఈ అప్పుల గురించి ఒక వైపు బాధిస్తూ ఉంటే, వారికి చాలా బాధాకరంగా ఉన్నది. ఈ విషయంలో ప్రభుత్వము సంవత్సరమువరకు ఈ ప్రభుత్వ అప్పులు వసూళ్లను వాయిదా వేసి, వాటిని అడగకుండా ఉత్తరువులు పంపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా ఈ కరువు గురించి, పల్లెసీమలలో గంజి కేంద్రాలు స్థాపించి, ప్రజలకు పనులు కల్పించాలని, రోడ్లు, చెరువులు మరమ్మతు చేయించి ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించాలని మనవిచేస్తున్నాను. పల్లెటూళ్లలో తిండి లేక, ఆ ప్రజలు బస్తీలకు వలసిపోయే పరిస్థితి ఉన్నది. బస్తీ ప్రజలకు చూస్తే, వారికి నీళ్ళు లేకుండా ఉన్నది. కనుక ఈ రెండింటిని గుర్తించి ప్రభుత్వము వెంటనే పట్టణాలకు నీరు సప్లయి చేయవలెనని, ముఖ్యంగా మా వరంగల్ పట్టణములో నీటికొరతఉన్నటువంటి విషయం ముఖ్యమంత్రిగారికికూడ బాగాతెలుసు. కనుక వెంటనే అక్కడ నీటికొరత తీర్చాలని, పల్లెసీమలలో రైతాంగానికి, కూలీలకు పనులు కల్పించాలని, ప్రభుత్వ అప్పులు వసూళ్ల వాయిదా వేయాలని ప్రభుత్వానికి మనవి చేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి రాజగోపాలరెడ్డి (దర్శి) :—అధ్యక్ష, దర్శి తాలూకాలో ఏ ఒక్క గ్రామంలో కూడ త్రాగడానికి ఒక్క గుటుకు నీళ్ళుకూడా లేకుండా ఉన్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. వర్షాలులేక వేసినటువంటి సజ్జ, జొన్న మొదలైనటువంటి పునాసా పైరులు ఎండలకు మలమల మాడిపోతున్నాయి, పశువులకు బొత్తిగా మేత

లేక బిక్కచిక్కి మేతలకు ఎసురుచూస్తున్నాయి. రైతుకూలీలు పనులు లేక ఆకలి మంటలకు గురిఅవుతున్నారు ఆ తాలూకాలో చెరువుల క్రింద పోసినటువంటి వరినారు కూడ ఎండిపోతున్నది. దర్శి తాలూకా ప్రజలు ఇప్పటికి నాలుగు సంవత్సరాలనుంచి వరుసగా కరువుతో బాధపడుతున్నారు. కనుక ప్రభుత్వము వెంటనే ఆ తాలూకాలో కరువు పనులు ఎక్కువగా కల్పించి రైతుకూలీలయొక్క ఆకలి బాధను తీర్చడం చాలా ముఖ్యమని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. అంతేకాకుండా పశువులకు మేతను ఉచితంగా సప్లయి చేయడం ఎంతైనా అవసరము. త్రాగడానికి నీళ్ళు లేనటువంటి చోట రిగ్గు పాయింట్లు కాని, ట్యాంకర్లు ద్వారా కాని నీళ్ళను అందించాలని అన్ని తాలూకాలలో కూడ గంజి కేంద్రాలు ఏర్పాటు చేయాలని, దర్శి తాలూకాలో శిస్తు రెమిషన్ ఇప్పించి రైతులను రెవెన్యూ అధికారులు బాధపెట్టకుండా కలెక్టర్లకు ఆదేశాలను ఇప్పించవలెనని, తాలూకాలో చౌక దుకాణాలు ఎక్కువగాచేసి ఎక్కువగా కోటాలు ఏర్పాటువేసి బీదలను ఆదుకోవలసిన అగత్యము ఎంతయినా ఉన్నదని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా రైతులకు ప్రభుత్వము రుణాలు ఇచ్చి వారి బాధలను తీర్చవలసిందిగా ప్రభుత్వాన్ని ఆర్థిస్తున్నాను నీరు లేనటువంటి మోట బావులను లోతుచేయించేందుకుగాను ప్రభుత్వము లోన్సు ఇప్పించాలని కోరుతున్నాను. అంతేకాకుండా ఈ మోట బావులలో రాక్ బ్లాస్టర్ చేయవలసియుంటుంది. దానికి ఆగ్రో ఇండస్ట్రీస్ వారిని అడిగితే ప్రభుత్వము ఉత్తరువు లేదని అంటారు వారు. కనుక దీనికి పర్మిషన్ ఇప్పించవలసిందిగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను తరువాత. మా వెనుకబడిన దర్శి, పొదిలి, కనిగిరి తాలూకాలు కరువు ప్రాంతాలుగా గుర్తించి వాటిని రాయలసీమ డెవలప్మెంట్ బోర్డులో చేర్పించాలని విన్నవించుకొంటూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :—అధ్యక్షా, కరువు అన్నది మనకు ప్రతి సంవత్సరం ఒక నార్మల్ ఫీచర్‌గా తయారయినది. కన్‌సిక్యుటివ్‌గా మనకు మూడవ సంవత్సరం కరువు అనుభవించటం అన్నది ఉంది. ఈ కరువు సమస్యను ఎట్లా మనం శాశ్వతంగా పరిష్కారం చేయాలి అన్నది శాశ్వతమైన, దీర్ఘమైన ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. ఈ రోజు మనం మూడవధపా కన్‌సిక్యుటివ్‌గా కరువు ఎదుర్కొంటున్నాము. మొట్టమొదట సంవత్సరం కరువు వచ్చినపుడు దాని తీవ్రత మనలను అంత బాధపెట్టింది కాదు. అంతకుముందు సంవత్సరం పంటలు పండినవి. ధాన్యం రైతుల దగ్గర ఉన్నది. గ్రామాలలోనే కాకుండా టౌన్స్‌లోకూడ ఆహారధాన్యాలు ఉండినవి. టౌన్స్‌లోకూడ ప్రజలకు గ్రామాలనుంచి ఆహారధాన్యాలు సరఫరా జరిగింది. అందువల్ల ఆహార ధాన్యాల సమస్య అంత పెద్దగా పీడించింది కాదు. తర్వాత—రెండవ సంవత్సరం వచ్చేటప్పటికి—దానితీవ్రత ప్రజలు కొంతవరకు అనుభవించారు. నిరుటి సంవత్సరం ఉన్నటువంటి క్షామం. కరువు కారణంగా యీ సంవత్సరం ప్రత్యేకించి యీ రోజు గ్రామాలలో ఏ ప్రాంతంలో కూడ ధాన్యం అంటూ లేదు. గ్రామ ప్రాంతాలలోకూడ యీ రోజు ఫేయిర్ ప్రెయిస్ షాప్స్‌మీద ఆధారపడవలసిన గత్యంతరం ఏర్పడింది. టౌన్స్‌కుకూడ గ్రామాలనుంచి వచ్చే ధాన్యం సరఫరా ఆగిపోవటంవల్ల, గవర్నమెంట్ ఫెయిర్ ప్రెయిస్‌షాప్స్ మూలకంగా సరఫరా చేసిన ధాన్యం సరిపోకపోవటంవల్ల

ఈరోజు తీవ్రత ఏర్పడినదని మనవిచేస్తున్నాను. గత సంవత్సరంకంటె, అంతకు ముందు సంవత్సరంకంటె యీ సంవత్సరంకరువు తీవ్రతపట్ల ప్రజలు ఎంత బాధలకు లోనవుతున్నారో మనం హైదరాబాదులో కూర్చుని ఆలోచన చేస్తే లాభం లేదు. గ్రామాలకు, జిల్లా సెంటర్స్‌కు పోతే అక్కడ ఉన్న పరిస్థితి తెలుస్తుంది. నేను మూడు రోజులుగా మా జిల్లాకు పోవటం తటస్థించింది. బడ్జెట్ సమావేశం ఆఖరాంతంలో చీఫ్ మినిస్టరుగారు కోటి రూపాయలు శాంక్షన్‌చేసి రిలీజ్ చేస్తున్నామని స్టేట్‌మెంట్ ఇచ్చిన సందర్భంతో వారిని అడిగాను. ఈ కోటి రూపాయలు ఏ ఏ జిల్లాలకు, ఏ ఏ ప్రాంతాలలో కరువు ఎంత తీవ్రతగా ఉన్నది అన్నది అసెస్‌మెంట్ చేసి, వారి అవసరాలను బట్టి డిస్ట్రిబ్యూట్ చేస్తారా? లేక గుడ్డిగా ప్రతి జిల్లాకు– యీ 21 జిల్లాలకు సమానంగా పంచుతారా? అని అడిగాము. ఆ రోజు చెప్పారు "అట్లాకాదు, ఏ జిల్లాలో ఏ ప్రాంతంలో కరువు ఎంత తీవ్రత ఉన్నదో అక్కడ ఉన్న రిక్వయిర్‌మెంట్ ఎసెస్‌మెంట్‌చేసి వారికి కావలసినంతవరకు, సాధ్యమైనంత వరకు అక్కడ కేటాయిస్తాము" అని చెప్పారు. ఈ రోజు రాయలసీమ పరిస్థితి గురించి చీఫ్ మినిస్టరుగారు కూడ వారి స్టేట్‌మెంట్‌లో ఒప్పుకొన్నారు ఈ రోజు రెయిన్‌ఫాల్ డెఫిసిట్ 61 పర్సెంట్ రాయలసీమలో ఉన్నది అన్నారు. అందులోనే ఉన్న స్టేటసిక్స్‌లో వెనకాల యిచ్చిన కాగితంలో—రాయలసీమ జిల్లాలలోని అన్ని జిల్లాలలోకంటె కడప జిల్లాలో చాలా తక్కువ వర్షపాతం వచ్చినట్లు చూపించారు ఇవాళ ఆ జిల్లాలో చాలా అధ్వాన్న పరిస్థితి ఉంది. హారిబుల్ కండిషన్‌లో ఉంది. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఇచ్చిన కోటి రూపాయలలో రెండున్నర లక్షల రు. ఐ కడప జిల్లాకు ఇచ్చారు. ఆ డబ్బుతో ఏ పని చేయటానికి వీల్లేని పరిస్థితి ఉంది. మంచినీటి కొరత అన్ని ప్రాంతాలలో కంటె కడప జిల్లాలో చాలా ఘోరంగా ఉంది. అక్కడ కొన్ని తాలూకాలలో రిగ్స్ అనేవి సప్లయి కాకుండా ఉన్నవి. ఏ ఒక్క రిగ్‌యో, ఒక మూల పనిచేస్తున్నదిగాని, అవసరమైనచోట్ల రిగ్స్ సప్లయిచేసే పరిస్థితిలో జిల్లా అధికారులు లేరు. అక్కడ రిగ్స్ లేవు. సరఫరాకాలేదు. ఒకవేళ రిగ్స్ వచ్చినాగాని, మిగతా ఏర్పాట్లు చేయటానికి కావలసిన ధనం లేదు కనుక. మాకు రిగ్స్ ఇచ్చినా మేము సరైన కార్యక్రం నెరవేర్చలేనటువంటి అధోగతిలో ఉన్నామని జిల్లా అధికారులు చెబుతున్నారు. ఈ కరువుకు సంబంధించి భేధాభిప్రాయాలులేవు. పార్టీ విభేదాలులేవు. అందరు సమగ్రంగా యీ వచ్చిన సమస్యను ఎదుర్కొనవలసిన సమయం వచ్చింది. కేవలం విమర్శనాదృష్టితో చూడకుండా ప్రభుత్వానికి సలహాలివ్వటానికి మేము వూను కొంటున్నాము. ప్రభుత్వ యంత్రాంగం చురుకైనటువంటి పద్ధతులలో కదిలితే కాని ఇక్కడ ఎన్ని ఎలాట్‌మెంట్స్ చేసినా, ఎన్ని ఎలోకేషన్స్ చేసినా, ఎంత ధాన్యం సరఫరా చేసినా–అది అవసరమైన ప్రాంతాలకు సక్రమంగా సరఫరా కాదని మనవి చేస్తున్నాను, మొట్ట మొదట మనం ఎగ్రికల్చరల్ లేబరర్స్‌కు ఎంప్లాయిమెంటు కలుగజేయవలసి ఉంటుంది. ఈ రోజు కడప జిల్లాలో ఉన్నటువంటి పరిస్థితి ప్రత్యేకించి రాజంపేట తాలూకా, సిద్ధవటం తాలూకా, బద్వేల్ తాలూకా, రాయచోటి తాలూకాలలో—ఘోరమైన పరిస్థితులు ఉన్నవి. అక్కడ యీ మూడు, నాలుగు మాసాల నుండి ఒక్క చుక్క వర్షం రాలేదు. అందువల్ల రైతులు, రైతు కూలీలు వారి

గ్రామాల నుంచి ఇతర గ్రామాలకు మైగ్రేట్ కావటం జరుగుతున్నది. మైగ్రేట్ అయినప్పటికీ-ఆ జిల్లాలో అక్కడ ఉన్న గ్రామాలలో ఆహారధాన్యాలుగాని, మంచి నీరుగాని వారికి సరిగా సరఫరా అయ్యే పరిస్థితి లేనందువల్ల-వారి సమస్య పరిష్కరించలేని పరిస్థితి ఉంది. ఏ గ్రామం పోయినా, వారికి ఉద్యోగం దొరకదు; పని దొరకదు, వృత్తి దొరకదు ఆహారధాన్యాలు దొరకవు. మంచినీటి కొరత తీరదు. కాబట్టి యీ ఎంప్లాయిమెంట్ అన్నది ఒక ప్రత్యేకమైన వార్‌పుట్టింగ్‌లో తీసుకొని మనం దానిని పరిష్కారం చేయాలి. ఇరిగేషన్‌వర్క్స్‌కు యీ రోజు ప్రధానమైన స్థానం ఇచ్చి కరువు నివారణ పనులు క్రింద ఇరిగేషన్‌వర్క్స్ స్టార్ట్ చేయాలి. ఈ రోజు కడప జిల్లాలో ఇరిగేషన్‌వర్క్స్ 35 లక్షలు రు. లుకు ఎస్టిమేట్స్ తయారైనవి ఉన్నవి. అవన్నీ శాంక్షన్ అయినవి. అవన్నీ ఇంతవరకు ఎత్తుకొన్న పాపాన పోలేదు. సెక్రటేరియట్‌లో ఎవరైనా ఒక ఎల్ సి.సి కొర్రివేస్తే ఆ కొర్రీ పైన చీఫ్ఇంజనీర్ వేసిన ఎస్టిమేట్స్ డిఫర్‌చేసి, డిలే చేసి, అందుమూలకంగా కొన్ని సంవత్సరాలపాటు ఇరిగేషన్‌వర్క్స్ ఎస్టిమేట్స్‌అయి, చీఫ్‌ఇంజనీర్ ఆఫీసునుంచి క్లియర్ అయినటువంటి స్కీములు ఇంతవరకు అట్లాగే ఉన్నవి. ఎస్టిమేట్స్ ఏవో కష్టపడి ఇక్కడ శాంక్షన్ చేయించుకొని ఇక్కడ నుంచి పంపిస్తే అక్కడ ఎగ్జిక్యూషన్ స్టార్టు కాకుండా అట్లాగే చాలా ఉన్నవి. పంపింగ్ స్కీమ్సుకు టావ్‌మోస్టు ప్రియారిటీ ఇవ్వాలని మన స్టేట్‌మెంట్‌లో ఇచ్చారు. సెంట్రల్‌గవర్నమెంట్‌వారు పంపింగ్‌స్కీమ్సు అన్నవి-ఎస్యూర్డు సప్లయి ఆఫ్ ఇరిగేషన్ వాటర్ ఇస్తుంది కనుక వాటిని వెంటనే చేయమని చెప్పినట్లు తెలుస్తున్నది మా జిల్లాలో మూడు, నాలుగు స్కీములు శాంక్షన్‌అయి ఇక్కడ నుంచి వెళ్లిపోయాయి. అక్కడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసులో పడిఉన్నాయి. ఏమి కారణాలు లేకుండా, మూడు నాలుగు మాసాలనుంచి వాటి ఎగ్జిక్యూషన్ ప్రారంభించకుండా అట్లాగే పడి ఉన్నవి. పశువుల గ్రాసము అన్నది చాలా పెద్ద సమస్యగాఉంది. మనుషులకు తిండిఉన్నా లేకున్నా ఏదో అవస్థపడుతున్నారు. కాని పశువులకు యీ రోజు గ్రాసం లేక, గడ్డి లేక, అడవులకుపోయినా అక్కడ గడ్డి లేకుండా నానా బాధలకు ప్రజలు గురౌతున్నారు. ఎన్నో పశువులు చచ్చిపోయాయి. కేటల్ ఫాడర్ అన్నది ఒక బిగ్గెస్టు ప్రాబ్లమ్‌గా తయారైంది. నేను పైన చెప్పిన నాలుగు తాలూకాలలో ఇది ఒక పెద్ద సమస్యగా తయారైంది, కేటిల్ ఫాడర్ సప్లయి చేయవలసిన బాధ్యత మనపైనఉంది. రైతులకు ఇచ్చిన లోన్స్ ఇపుడీవసూలుచేస్తున్న కార్యక్రమం ఉన్నదని విన్నాను. ఎంతవరకు అది నిజమో తెలియదు రైతులకు ఇచ్చినటువంటి లోన్స్ యీ రోజు వసూలు చేయాలంటే వారిదగ్గరనుంచి ఒక దమ్మిడీకూడ వసూలు కానటువంటి పరిస్థితి ఉంది. వారి ఆస్తి పాస్తులను జప్తు చేయటం, కాన్‌ఫిస్‌కేట్ చేయటం, ఇటువంటి రిప్రసివ్ మెథడ్స్ తీసుకొంటే యీ కరువుకాటకాల పరిస్థితులలో అది చాలా ఘోరంగా ఉంటుంది. అది చాలా బాధలకు, హార్షుష్‌కు దారి తీస్తుంది. వాటన్నింటికి మారిటోరియమ్ ప్రకటించి వాటి వాసూలు రెండు, మూడు సంవత్సరాలు పొడిగించాలని కోరుతున్నాను. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ అన్నారు. దాని వివరం నాకు తెలియదుకాని-ఆది నేను ఫెయిర్ ప్రెయిస్ షాప్స్ అని అర్థం చేసుకొంటున్నాను. అన్ని గ్రామాలలో ఫెయిర్ ప్రెయిస్ షాప్స్‌లేవు. ఒక తాలూకాలో 10, 15 గ్రామాలకు ఆ గ్రామాలలో ఉన్నటువంటి

ప్రజలకు 10 రోజులకు, 15 రోజులకు ఒకసారి ఫుడ్ గ్రెయిన్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతున్నది. ప్రతి రోజుగాని వారానికి ఇన్నిసార్లు అనిగాని-సప్లయి చేయటం అన్నదిలేదు. ఆ ఇన్‌డిక్వేటివ్ సప్లయిని అక్కడ దగ్గర ఉన్న షాప్స్‌కు ఆ చుట్టు పక్కల ఉన్నవారికి డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. కాని అన్ని గ్రామాలలో యీ ఫెయిర్ ప్రెయిస్ షాప్స్‌లేవు. ప్రతి గ్రామంలో యీ రోజు ఫెయిర్ ప్రెయిస్ షాప్స్ యొక్క అవసరం ఉంది. ఈ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌తోబాటు ఎడిషనల్‌గా ఇంకో పని ప్రభుత్వం చేయవలసిఉంది. ఈ ఫుడ్ గ్రెయిన్స్‌కు సంబంధించి మన రాష్ట్రాన్ని నాలుగు బ్లాక్స్‌గా విభజించారు. ఒక బ్లాక్ నుంచి ఇంకొకబ్లాకుకు రవాణా చేయటం అన్న దానిని బేన్ చేస్తున్నారు. అందువల్ల యీ ఆహారధాన్యాల సమస్య అన్నది యీ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌వల్ల యీ రోజు ఎదుర్కోవలసిన అవసరం వచ్చింది. ఈ రోజు యీ సిస్టమ్ చాలా ఇన్‌ఎడిక్వేట్ సప్లయి పరిస్థితిలో ఉంది. దానికి కావలసిన ఆహారధాన్యాల సరఫరాలేదు అందువల్ల ప్రతి గ్రామానికి కావలసిన ఆహారధాన్యాలు సప్లయిచేయటానికి యీ సిస్టమ్ ఇన్‌ఎడిక్వేట్ అని చెబుతున్నాను. అందువల్ల యీ బ్లాక్స్ సిస్టమ్ ఎబాలిష్‌చేసి ఫ్రీమూవ్‌మెంటు ఎలోచేస్తూ ఇన్ ఎడిషన్ టు దిస్-పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పెడితే వ్యాపారస్థులు, వ్యాపారం చేసుకోనేవారు కూడ కొంతవరకు యీ సమస్య పరిష్కారం చేయటానికి అవకాశం ఉంటుందేమో అది కూడ ఆలోచించమని ప్రభుత్వానికి నేను మనవిచేస్తున్నాను. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ అవసరం. To keep the prices at a level అంతవరకు ఉపయోగపడుతుంది సంపూర్ణంగా ప్రజలకు ఈ రోజున ఆహారధాన్యాలు కావలసినన్ని సప్లయి చేయడానికి ఈ కెపాసిటి చాలదు సక్రమమైన పరిస్థితిలో లేదు. అందువల్ల కావలసిన ధాన్యాన్ని తీసుకురాగలిగింది వ్యాపారస్థులే ఆ వ్యాపారస్థులకు బ్లాక్ సిస్టమ్‌ను రద్దుచేసి ఫ్రీ మూవ్‌మెంట్ యిస్తే, ఆహారధాన్యాలు కావలసినంత మనరాష్ట్రంలో ఉన్నవి, భూస్వాముల దగ్గర, మిల్లర్స్ దగ్గర, హోర్డర్స్ దగ్గర ఉన్నవి యింకా ఎవరిదగ్గర ఉన్నాయో అవి బైటకు వచ్చి కొంతవరకు ఈ అవసరాలను, షార్టేజిని తగ్గించడానికి అవకాశం ఉంటుంది; అది ఆలోచన చేయవలసిందిగా గవర్నమెంట్‌ను కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) :—అధ్యక్ష, మన ప్రభుత్వంవారు యిచ్చిన నోట్‌ను బట్టి చూసినట్లయితే మనరాష్ట్రంలో కరువు పరిస్థితి గురించి తీవ్రంగా ఆలోచన చేస్తున్నట్లుగా స్పష్టంగా బోధపడుతున్నది ప్రభుత్వం అందులో ఉదహరించిన మేరకు చర్యలు సక్రమంగా జరిగేటట్లు చేయగలిగితే కొంతవరకు మనం కృతకృత్యులం అవుతామని చెప్పవలసి వుంటుంది. మనం ఆలోచించిన ఆలోచనలు కార్యరూపం దాల్చేసరికి మధ్య చాల అగాధం ఏర్పడుతున్నది. ఆ అగాధాన్ని పూడ్చుకొనేదానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని సక్రమమైన పద్ధతిలో కదిలించి చురుకుగా ఆలస్యం కాకుండ పనిచేసేదానికి మనం పురికొల్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఏమి ప్రారబ్ధమోగాని మనకు నాచురల్ కెలామిటీస్ వరుసగా వస్తూనే ఉన్నాయి. ఒకప్పుడు గోదావరి కృష్ణా నదులు పొంగి ఊళ్ళు. బీళ్లు ఏకంచేసి కోటానుకోట్ల రూపాయలు నష్టాన్ని కలిగించాయి తదుపరి వరుసగా కరువుకాటకాలకు క్షామదేవత విలయతాండవం చేస్తున్నది. ఇటువంటి ఈతి బాధలకు గురిఅవుతున్నాము. నాచురల్

కెలామిటీస్‌ను తప్పించుకొనేదానికి ఒక సుస్థిరమైన ప్రాతిపదికమీద ఆలోచన జరిపించాలని దానికి రివాల్వింగ్ ఫండ్‌లాగా ప్రతిసంవత్సరం బడ్జెట్‌లో కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ రకంగా చేసుకోకపోయినట్లయితే యిల్లు కాలుతూ ఉంటే బావి త్రవ్వుకొనేదానికి ముహూర్తంకోసం పరుగెత్తే వానివలె ఉంటుంది. ఇటువంటి పరిస్థితి దాపురించినప్పుడు అప్పటికప్పుడు డబ్బుకావాలి, అప్పుకావాలి, కేంద్రం యిస్తుందా, లేక ఏ దేశం యిస్తుంది అని ఎదురుచూసినట్లయితే ఈ లోపల ప్రజల దుర్భరం అయిపోతుంది. చాల అగచాట్లు కావలసిన పరిస్థితి దాపురిస్తుంది. కాబట్టి ఈ లోపునే ప్రభుత్వం సుదీర్ఘంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను. మనం ఎన్నో కార్యక్రమాలు తలపెడుతున్నాము. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు ప్రభుత్వం ప్రత్యేకంగా కొన్ని నిధులు కేటాయించి అత్యవసరం పరిస్థితిగా పరిగణించి కార్యక్రమాలు చేయాలి ఈ రకంగా యిచ్చిన ధనం సద్వినియోగం అవుతుందా, దుర్వినియోగం అవుతుందా అనే విషయంమీద ఒక కన్నువేసి ఉంచాలి. ఇందులో ఏమాత్రం అలక్ష్యం జరిగినా మనం ఆశించిన ఫలితంరాదు. ముఖ్యంగా మైనర్ టాంక్స్, మైనర్ యిరిగేషన్ వర్క్స్ తీసుకొన్నట్లయితే వాటివల్ల మనకు టు పర్పసెస్ సర్వ్ అవుతాయి. అని పూర్తిఅయి నీరు వచ్చినట్లయితే క్రిందఉన్న పొలాలకు ఉపయోగపడుతుంది. కాబట్టి చిన్నచిన్న చెరువుల మరమ్మతు ప్రత్యేకంగా మైనర్ వర్క్స్ తీసుకోవాలి. డబ్బు అలాట్ చేసేటప్పుడు పాత రేట్స్ దృష్టిలోపెట్టుకొని చేసినట్లయితే ఏమాత్రం కార్యం జరగదు. రేట్స్ రివైజ్ చేయాలి. ఎకరాకు యిప్పుడు యిస్తున్న రేట్స్ కంటె ఎక్కువగా పెంచితేగాని ఆ కార్యక్రమం సఫలంకాదు. కరువువల్ల నీళ్ళులేక భూములు గట్టిపడడంవల్ల పారవేయాలన్నా, గునపం వేయాలన్నా మహాకష్టమై పోతున్నది. చిన్న చెరువులు, మీడియమ్, మైనర్ యిరిగేషన్ వర్క్స్ చెకప్ చేసినప్పుడు ఈ రేట్స్‌ను దృష్టిలోపెట్టుకొని మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మంచినీళ్ల గురించి ప్రతిఒక్కరు చెపుతున్నారు చాల బాధగాయున్నది. మంచినీళ్ల కరువు తీరేదానికి మనం చేస్తున్న ప్రయత్నం చాలదని చెప్పగలను. ముఖ్యంగా విశాఖపట్టణం జిల్లాను మ్యాప్ నుంచి తుడిచివేశారా అనిపిస్తున్నది. రిగ్స్ విషయం వచ్చినప్పుడు ఈ జిల్లాకు ఇన్నింవిచ్చాము, ఈ జిల్లాకు ఇన్ని యిచ్చాము అని స్టేట్‌మెంట్ యిచ్చారు విశాఖపట్టణం జిల్లాకు నిల్ బాలెన్స్ కనిపిస్తున్నది. వెంటనే రిగ్స్ పంపించాలి. విశాఖపట్టణం జిల్లాలోని బావులు యింకిపోయినాయి. అటువంటి వాటిని లోతుచేసేదానికి, క్రొత్తవాటికి అవకాశం కల్పించాలి. వ్యవసాయ పరిస్థితులు చూసినట్లయితే నారుమళ్లు ఎండిపోయినాయి. చెరకుతోటలు ఎండిపోతున్నాయి. నానాభీభత్సంగా యున్నది మొలకనారులు వెర్రితలలు వేశాయి. ప్రజలందరు ఏమైన నీటి చుక్క రాలుతుందేమోనని ఆకాశంవంక మెడలు నిగిడ్చి చూస్తూ చూస్తూ ఉంటే మెడలు నొప్పిపుట్టి క్రిందికి వంచుకుంటే కళ్లతో కూడ నీరు రాల్చే అవకాశంలేకుండా కంటిలో నీరుకూడ ఇంకిపోయిందని మనవిచేస్తున్నాను. అంత దుర్భరమైన దారిద్యం మనరాష్ట్రంలో యున్నది. ముఖ్యంగా మా జిల్లాలో నెలకొనియున్నది. ఇటీవలనే నేను పర్యటనచేసి వచ్చాను. విత్తనాలు ఇచ్చేదానికి మనతాలూకు యంత్రాంగాన్ని కదలించాలి. ఎక్కడికక్కడ డిపోలు పెట్టి రైతులకు అవసరం కలిగిన వెంటనే విత్తనాలు సరఫరాచేయాల వ్యవసాయశాఖను ఈ సందర్భంలో కోరుతున్నాను.

ఫెయిర్ ప్రయిస్ షాప్స్ విషయం ఒక ఫార్స్‌గా తయారైంది. ప్రభుత్వం ప్రజలకు చౌకడిపోలలో బియ్యం సరఫరాచేయాలని ప్రయత్నం చేస్తున్నారు. అవి అందడంలేదు. పట్టణాలలో వున్నవారికి ఇస్తున్నారు. ప్రతి పల్లెటూళ్లోకూడ ఫెయిర్ ప్రయిసు షాప్స్ ఓపెన్ చేయాలని నేను రిక్వెస్టు చేస్తున్నాను. ఇది ఆలస్యం చేయడానికి వీలులేదు. ఇప్పటికే ఆలస్యంచేశాము. మనం ఎంతఆలస్యంచేస్తే అంత ప్రజల కడుపులు మండిపోతాయి. ఒక రకమైన భరింపరానటువంటి, ఆపరానటువంటి ఉద్విగ్నత ప్రజలలో కలుగుతూ యున్నది. కాబట్టి యీ విషయంలో సత్వరమే ప్రభుత్వం ఆర్డర్స్ జారీ చేయాలని కోరుతున్నాను. మంచినీటి విషయంలో ప్రభుత్వంవారు స్కీమ్స్ తయారు చేస్తున్నారు. చోడవరంలో జూనియర్ కాలేజి పెట్టారు. 2, 3 కోర్టు ఉన్నాయి. అనేక విధాలుగా అభివృద్ధి యున్నది. అక్కడ ప్రొపొజెక్టెడ్ వాటర్ స్కీము అమలులో యున్నది. 2వ రిజర్వాయరు కావాలని గత 5, 6 సంవత్సరాలనుంచి ఎస్టీమేట్ చేశారు. అది అలా ఉండిపోయింది. ఇటువంటివి పేకప్ చేసినట్లయితే అక్కడ ప్రజలకు వర్క్ దొరుకుతుంది. అది పూర్తి అవగానే మంచినీరు దొరుకుతాయి. తొగురువాడ గ్రామంలో ప్రొపొజెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్కు ఎస్టిమేషన్ తయారై యున్నది. అదికూడ పెండింగ్‌లో ఉంచేశారు. 5, 6 సంవత్సరాలనుంచి ఈ వ్యవహారం నడుస్తూనే యున్నది. ఈ విధంగా పెండింగులోవున్న విషయాలు తీసుకొని, వాటిని శాంక్షన్‌చేసి ప్రజలకు ముఖ్యంగా అగ్రికల్చర్ లేబరర్స్‌కు పని కల్పించేటట్లుగాను, మనం ఇచ్చే ప్రతి నయాపైస ఎవరికి ముట్టాలి అనుకుంటున్నామో వారికి ముట్టేదానికి ఒక విధానాన్ని రూపొందించి ఉద్ధృతమైన కృషిచేస్తేనేగాని ఈ సమస్యను ఎదుర్కోలేము. ప్రభుత్వం ఈ విషయంలో తగిన ప్రయత్నంచేస్తారని ఆశిస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞత తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీమతి బి. కళావతి (మాడుగుల) :—అధ్యక్ష, మనకు స్వతంత్రంవచ్చి 25 సంవత్సరాలు అయింది. ఆ స్వతంత్ర డినోత్సవము నిన్ననే శోభాయమానంగా మనం చేసుకొన్నాము. ఇటువంటి ఈ తరుణంలో ప్రత్యేకం డ్రౌట్ కండిషన్స్ గురించి యిక్కడ చర్చించవలసిరావడం చాలా చింతించదగిన విషయంగా భావిస్తున్నాను, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్రౌట్ కండిషన్ను గురించి ముఖ్యమంత్రిగారు తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను. ఈ డ్రౌట్ కండిషన్స్ ముఖ్యంగా ఈ వర్షాభావ ప్రభావాలు ఆస్ని విశాఖపట్నం జిల్లాపైన ఎంతైనా పని చేశాయి అని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు, అక్కడ సుమారు నాలుగు లక్షల ఎకరాల వెట్‌లాండ్ యున్నది. వర్షాభావంవల్ల ఈ వెట్‌లాండ్‌లో 8 ఎకరాలుమాత్రమే ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగింది. ఇక వర్షాలు పడతాయన్న ఆశ యే కోశాన అయినా ఉన్నా తిరిగి మొలకలు వేయడానికి నారు విశాఖపట్టణం జిల్లా మొత్తంలో వెదికినా లేదు. అందుచేత ఈసారి పంట పండదని భావించవచ్చు. ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో ఎంతయినా బాధలకు గురి అయినారు. ఉదాహరణకు నా నియోజకవర్గం తీసుకోండి. ఎటువంటి జీవనది లేదు అక్కడ నీటి సదుపాయాలు ఏవి లేవు. ఏదో వర్షాలు పడడం, ఏరులు రావడం. త్రాగడానికి కూడా నీరు లేదు. కనీసమైన బావులు, ఊరికి ఒక బావికూడ లేదని చెప్పడానికి నేను ఎంతో చింతిస్తున్నాను. మన ఆంధ్రరాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. విరుద్యోగ సమస్య, ఆహార సమస్య,

ఈ సమస్యకుతోడు నీటి సమస్య. నీటి సమస్య చాల ముఖ్యమైనది. త్రాగే నీరు లేకపోతే ఏ మానవుడు జీవించలేడు త్రాగే నీటిని గురించి ఎంతయినా కృషి చేయవలసిన అవసరం యున్నది ప్రత్యేకించి మాడుగుల నియోజకవర్గంలో రిగ్స్ వేసే విషయమై ప్రభుత్వం యింతవరకు ఎందుకో నిర్లక్ష్యం చేసినది. అక్కడ వున్న బావులు లోతు చేయటగాని లేక కొత్తగా రిగ్స్ వేయటగాని చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పంటల విషయం వచ్చేటప్పటికి మెట్ట ప్రాంతాలలో పండే అవకాశం లేదు. అందుచేత ఉన్న చెరువులు బాగుచేయండి, కొత్త చెరువులు తవ్వడానికి చాల ఆలస్యం అయింది కనుక ఉన్న చెరువులనే బాగు చేయించాలని కోరుతున్నాను మాడుగుల నియోజకవర్గంలో ఏ ప్రదేశమునకోను ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ లేదని చెప్పడానికి నాకు చాలా బాధగా వుంది. మాడుగుల ఊరిలో 62 వ సంవత్సరంనుంచీ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమునకు సంబంధించి ఎస్టిమేట్సు వేస్తూనే వున్నారు. ఈసారైనా ఈ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమును శాంక్షన్ అయ్యేట్లుగా చేయమని నేను కోరుతున్నాను.

ఇంక, పంటలు లేవు; వర్షాలు లేవు; జనాభా పెరిగిపోతున్నది. ప్రజలకు కూలి లేదు. ధరలు పెరిగిపోతున్నవి, భవిష్యత్తులో ప్రజలు ఏవిధంగా జీవించాలో నాకు అర్థం కావడంలేదు. అందుచేత, యీ సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఆధారం కల్పించే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎప్పుడూకూడా విశాఖపట్నం జిల్లాను డెఫిసిట్ డిస్ట్రిక్టుక్రింద లెక్కవేసుకోవాలి. ఎందుకంటే—అక్కడ పెరిగే జనాభా ఎక్కువ; పండే పంట తక్కువ. అందుచేత, అక్కడ ఆహార సమస్య ఎప్పుడూ సమస్యగా వుండిపోతున్నది ఇంక ఫెయిర్ ప్రైస్‌షాప్స్ విషయం చూసినా, మా నియోజకవర్గంలో 120 గ్రామాలున్నాయి. ఈ గ్రామాలలో మూడు గ్రామాలలోమాత్రం ఫెయిర్ ప్రైస్‌షాప్స్ వున్నాయి. అక్కడ ప్రజలకు నెలకు 30 రోజులూ ఆహారం సప్లయిచేసే పరిస్థితి లేదు. నెలకు మూడు నాలుగు రోజులకు సప్లయి చేయగలుగుతున్నారేమోగాని, నెలరోజులకూ సరిపడా సప్లయి చేస్తున్న పరిస్థితి లేదు. అందుచేత, ఈసారి యీ 120 గ్రామాలలో కనీసం నాలుగవపంతు గ్రామాలలోనైనా యీ ఫెయిర్ ప్రైస్‌షాప్సు పెట్టమని కోరుతున్నాను. ఈ ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టడమంటే—గవర్నమెంటువారు శాంక్షన్ చేస్తున్నారు, పెట్టేస్తున్నారుతప్ప యిది అసలు పద్ధతి కాదు; ముందు అక్కడ వుండే జనాభా ఎంతో లెక్కవేసుకోవాలి; వారికి కావలసిన ఆహారధాన్యాల అవసరం ఎంతో లెక్కవేసుకుని దానికి తగినరీతిగా ఆహారసమస్య తీరేవిధంగా యీ షాప్స్ ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకా యీడెర్టిట్ కండిషన్సును దృష్టిలో పెట్టుకుని ఇమీడియేట్ వర్క్సు చేకప్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

श्री गडकरी (मधोल) : अध्यक्षजी। १५ अगस्ट का २५ साल का जश्न मनाने बाद हम पहली बार यहा असेम्बली मे बैठे है। यह नया साल हमारी प्रजा के लिए अच्छा साबितहो मै ईश्वर से यह प्रार्थना करता हू।

ड्राट का मसला हम् से कोई छुपा हुआ नही। हम सब ही जानते है कि हमारी प्रजा की क्या दुर्गति है। लोग खाने के लिए अन्न और पीन के लिए पानी के लिए तडप रहे है। आज आजादी के २५ साल गुजरजान के बाद भी अगर हम प्रजा को पीन के लिए पानी नही दे सकते तो यह बड अफसोस की बात है। उन्हें अपना शरीर साफ करने के लिए तक पानी नही मिलता तो यह बडे दुर्भाग्य की बात है। इस लिए उन्हे पानी सपलाई करने के काम को हम जल्द अपने हाथ में लेना चाहिए। वैसे तो हम यह काम कर रहे है लेकिन जिस तेजी से यह काम चलाना चाहिए नही चला रहे है।

फेर प्राइस शाप्स के द्वारा जिस तरह चावल का बटवाडा किया जारहा है अगर मै उस के डिटेल मे जाऊ तो मुझ बुरा लगता है। पचायतो को दो चार थैले चावल एलाट किया जाता है। वहा डढ ता दो हजार लोगो की आबादी होती है। इतन लोगो के लिए महीने भर मे यह तीन चार थैले क्या काफी हो सकते है। यह एक दिन या आध दिन की खूराक मे एक महीना कैसे गुजारा जा सकता है। अगर हम उन को पूरे महीन की खराक दे सकते है तो दे। नही तो यह एलान करदे कि हमारे पास गल्ला नही है आप लोग जिस तरह चाहे इन्तेजाम करलो। मजदूरी पेशा लोगो को १०-१५ कोस चलकर मारकेट प्लेस मे आना पडता है। वहा उन को महीन भर का कोटा एक दो कीलो चावल दिया जाता है। इस से बढकर हमारे अवाम की और क्या बदनसीबी होगी। हम एक तरफ तो समाजवाद का दावा करतेहै दूसरी तरफ गरीबी हटाओ का प्रोग्राम लेकर बैठ है। क्या यही हमारा समाजवाद और गरीबी हटाओ है कि हम एक महीन मे एक खानदान को एक दो कीलो चावल दे सकते है। इस तरह से समाजवाद कैसे आएगा और गरीबी कैसे हटगी। हमारे समाज मे एक तरफ तो अैसे कई लोग है जिन्हें इतना खाना मिलता है कि वह उस को हजम नही कर सकते उनको हजम करन के लिए गोलिया खानी पडती है। दूसरी तरफ लोग खाने के दाने दाने के लिए तरस रहे है मर रहे है। जब तक यह बाकी रहे हम कैसे समाजवाद ला सकेगे। हम लोगो को आश्वासन तो देते है कि अैसा करेग वैसा करेग। लेकिन इस को अगर हम पूरा न करे तो उन में अविश्वास पैदा होना जरूरी है हम उनकी सेवा करन मे असफल रहेंग। यहा मुख्य मत्री और हाई आफीशल्स बैठ है जिनके हाथो मे इस की बागडोर है। उन सब को इन बातों पर ध्यान देना चाहिए। लोगो को अपने घर मे दीप जलान के लिए तेल नही मिल रहा है। जानवरो को चारा नही है। लोग परेशान है। काश्तकारो के लिए देन का तुरन्त इन्तेजाम किया जाय तो अच्छा रहेगा। एक मजदूर पेशा सवेरे उठता है तो उस को रोजाना यह चिन्ता रहती है कि आज उस को मजदूरी मिलेगी या नही। उस के लिए काम फराहम करके उसकी यह चिन्ता को दूर करना चाहिए और जो काम होते है उन का जिस रोज का उसी रोज पेमेंट होना जरूरी है। अगर अैसा हो तो हमारी जनता सरकार को धन्यवाद देगी। मै जानता हूं कि हमारे मुख्य मत्री रातदिन इसी काममे लग हुअ है लेकिन मै कहूगा काम अैसा होना चाहिए जैसे जग मे काम किया जाता है जैसे एक जवान बारडर पर काम करता है। हर एक आफीसर ऑर हर एक कार्यकर्ता इस समय फील्ड मे आकर समय का मुकाबला न करे तो हम हालात पर काबू पाने मे असफल रहेंग। इसी के साथ साथ हमारी प्लेनिंग भी अच्छी होनी चाहिए। प्लेनिंग ठीक ढग से नही हो रही है। असलेशिया आ चुकी है लेकिन अब तक भी हमारे देहातों मे फरटिलाईजर की सपलाई बराबर नही है। आप कहेग कि एक तरफ तो बारिश न होने की बात कही जाती है और दूसरी तरफ फरटिलाइजर की माग की जा रही है। लेकिन मै कहूगा कि बारिश जरूर आएगी। हम पर नही तो कम से कम इन बेजाबान जानवरो पर तो भगवान को दया आएगी। और बारिश होगी।

శ్రీ జి. కోటయ్య (చీరాల) :—అధ్యక్ష, భారతదేశానికి ధాన్యాగారమని పేరు పొందిన ఆంధ్రదేశం నేడు కరువు కాటకాలకు ఆలవాలమైనది భారతప్రజలకు అన్నదాతలని పేరుపొందిన రైతాంగం తమ భూములకు నీళ్లులేక సస్యాలు ఎండిపోతుంటే నిరాశ నిస్పృహలతో చూస్తున్నారు. కారణమేమిటి ? ఈ కరువు కాటకాలకు రెండు ప్రధానమైన కారణాలున్నాయి. ప్రకృతిసిద్ధంగా వచ్చేవి కొన్ని; తరువాత అధికారులు సృష్టించే కరువు కాటకాలు కొన్ని.

ఇరిగేషను అధికారులు సకాలంలో కాలవలోవున్న నీటిని సప్లయి చేయక—వారి నిర్లక్ష్యం, ఆశ్రద్ధ, అలసత్వం వల్ల కొన్ని భూములు నీరు ఉండి కూడా ఎండిపోవడం జరుగుతున్నది. నా చీరాల నియోజకవర్గంలో తోటవారిపాలెం పంపింగు స్కీము ఉన్నది. దాని క్రింద 5 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నది. అక్కడ నాలుగు పంప్స్ ఏర్పాటు చేశారు. 45 హార్స్ పవర్‌వి 2, 70 హార్స్ పవరువి 2 ఉన్నాయి. వ్యవసాయపు పనులు ప్రారంభించగానే యీ పంప్ అవసరమైతే మరమ్మత్తుచేసి నీరివ్వడానికి సిద్ధంగా ఉండవలసిన బాధ్యత ఆ యిరిగేషను అధికారులమీద ఉన్నది. కాని వారు యీ సంవత్సరం ఆ పని చేయలేదు. నాట్లు సమయంలోగానీ, నారు పోసే సమయంలోగానీ ఆ నాలుగు పంప్‌సెట్సులోనూ మూడు పనిచేయలేదు. ఒక్కటి మాత్రమే పని చేసింది. మేము వెళ్ళి గొడవ పెట్టితే ఇంకొక పంపు మరమ్మతు చేశారు. ఆ కాలవ హెడ్ దగ్గర నంబర్ 2 ఛానల్ ఉన్నది. ఆ హెడ్ దగ్గరవున్న ధనవంతులు, బలవంతులు అయిన రైతాంగం కాలవకు గట్లుకొట్టి నీరు తీసుకొని పెయిలెండులో వున్న సన్నకారు రైతులకు నీరు అందకుండా చేస్తున్నారు. ఆయకట్టులో లేని ధనవంతులు, బలవంతులుకూడా నీరు గండ్లుకొట్టి మళ్ళించుకొనిసన్నకారు రైతులకు నీరు అందకుండా చేస్తున్నారు. ఆ కాలవ మీద ఎన్నిగండ్లు కొట్టినవి నేను ఫోటోలు తీయించి నీటిపారుదల శాఖామాత్యులకు యిచ్చాను. వారు వాటిని డిపార్టుమెంటుకు పంపించారు. కాని ఇంతవరకూ ఏమి చర్యా తీసుకున్నట్లు లేదు. నం. 2 ఛానలు క్రింద తోటవారి పంపింగ్ స్కీము పెయిలెండులోవున్న బుర్లవారిపాలెం. వాకావారి పాలెం, కొత్తపేట, వడ్డిను మొదలైన గ్రామాలలో రెండువేల ఎకరాల ఆయకట్టు ఉన్నది. వారికి నీరు అందడం లేదు. ప్రభుత్వంవారు యిరిగేషను అధికారులకు వెంటనే ఉత్తరువులు పంపించి యీ పెయిలెండులో వున్న రెండు వేల ఎకరాలకూ నీరు అందే ఏర్పాటు వేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను ప్రకాశం జిల్లా కరువుకు ఆలవాలమై ఉన్నది. అక్కడ తిండి గింజలు దొరకడం కష్టంగా ఉన్నది. ప్రకాశం జిల్లాకు వేయి టన్నుల బియ్యం కేటాయించారు, కాని పంపిణీ మాత్రం 500 టన్నులే జరుగుతోంది. 390 టన్నుల ముతక బియ్యం, 200 టన్నుల సన్న బియ్యం యివ్వడం జరుగుతోంది. పేద ప్రజలెక్కువగా వుండి కరువుకు ఆలవాలమైన ప్రకాశం జిల్లాలో పూర్తి కోటా యిప్పించి పేద ప్రజలకు ఆకలి తీర్చవలసినదిగా కోరుతున్నాను. ఈ జిల్లాకు కేటాయించిన వేయి టన్నులు యివ్వడమే కాకుండా యీ ధాన్యం ఫుడ్ కార్పొరేషను నుంచి సరాసరి ఫెయిర్ ప్రైస్ షాపులకు వచ్చేటట్లు చూడవలసినదిగా మనవి చేస్తున్నాను. పంపిణీలో మధ్యవున్నవారిని తీసేయాలి. ప్రకాశం జిల్లాలో ప్రతి మునిసిపాలిటీలోనూ, గ్రామ పంచాయతీలోనూ—

గ్రామ గ్రామానికి చొక డిపోలు పెట్టి బియ్యం కె జి. ఒక రూపాయకు ప్రజలకు అంద జేయవలసిందిగా కోరుతూ నేను శలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాదు) :—అధ్యక్ష. మన రాష్ట్రంలో వర్షాలులేవు, కరువు వచ్చింది, కానీ యీ ఫామిన్ సిటీలలోనూ, టౌన్సులో మాత్రం కనిపించడం లేదు. ఇక్కడ సరిగా రేషన్ దుకాణాలున్నాయి, ధరలు పెరగలేదు కె జి. రు. 1-60 లకు చక్కని బియ్యం తూడా దొరకేవారికి దొరుకుతున్నాయి. కాని ఫ్యామిస్ నిజంగా గ్రామాలలో వచ్చింది. నిజాం ప్రభుత్వం కాలంలో గ్రామాలుకూడా ఉన్నా యనే విషయం గుర్తు కూడా లేని పరిస్థితి ఉండె. మన ప్రభుత్వంలో మాత్రం గ్రామాలున్నాయనే విషయం గుర్తించబడింది కానీ యీనాడుకూడా గ్రామాలలో ఉండే ప్రజలను సెకండ్ గ్రేడ్ సిటిజన్సుగానే మనం ట్రీట్ చేస్తున్నాము. గ్రామాలలో రూ. లు. 1-50, 2-00 రూ. లు పెట్టినా బియ్యం దొరకని పరిస్థితి ఉన్నది. గ్రామా లలో మూడు రూపాయలకుకూడా చెక్కెర దొరకదు యిక్కడ మాత్రం దొరుకుతుంది. It is the Government of the towns people, by the towns people, for the towns people. కరువువ స్తే పట్టణాలలోవున్నవారికి సౌకర్యాలు కలుగజేయడం గ్రామాలవారి సమస్యలు పట్టించుకోవడం జరుగుతున్నది. మెదక్ జిల్లాలో ఘనపూర్ ఆనకట్ట క్రింద 20 వేల ఎకరాలు సాగుచేసే పొలం ఉన్నది మంజీరా బాదేజి వచ్చిన తరువాత వీరు యిస్తామని యిరిగేషను డిపార్టుమెంటువారు, మునిసిపల్ డిపార్టు మెంటువారు కూడా వీగ్రి అయినారు. మొత్తం యింతవరకూ వేసిన నాలుగైదు వేల ఎకరాలలోని నాట్లుకూడా ఎండిపోయే పరిస్థితిలో ఉన్నది. కాని బారీజిలో సిటీకి నీరు సప్లయిచేయడానికి—ఆరు నెలలకు సరిపడామాత్రమే ఉన్నది—ఆరు నెలలవరకూ వర్షాలు పడకపోతే ఆ పంటలు ఎండిపోతాయి—పంటలు ఎండినా సరే సిటీవారికి ఆరు నెలల తరువాత నీరివ్వడానికి చూస్తున్నారు, అక్కడ భూములకు నీరివ్వడం లేదు. గ్రామాలకు నీరు లేని పరిస్థితులలో కూడా సిటీవారికి, టౌన్సువారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసిన ధర్మం, కర్తవ్యం ప్రభుత్వంమీద ఉన్నదన్నమాట గ్రామ సమస్యలనూ, గ్రామస్థుల సమస్యనూ పెనుకకుపెట్టి పట్టణవాసుల సమస్యలను సాల్వ్ చేయడానికి టూప్రయారిటీ యిచ్చే ప్రతిపాదన ఉన్నది. దీనికి కారణం—పట్టణంలో ప్రెస్ ఉన్నది, పేపర్సు ఉన్నాయి, యాజిటేట్ చేయడానికి ఆర్గనైజ్డు సొసైటీస్ ఉన్నాయి కాబట్టి యీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి, ప్రభుత్వాన్ని కంపెల్ చేసి పరిష్క రించుకోగలుగుతున్నారు. గ్రామాలలో ప్రెస్ లేదు, ప్రెస్ రిపోర్టర్సు లేరు, గవర్న మెంటు దగ్గరకువచ్చి అడిగేవారు కూడాలేరు. కాబట్టే మన ప్రభుత్వం కూడా వారి సమస్యలను పెనుకకు పెట్టుతున్నారని తెలుస్తోంది. ప్రతి జిల్లాకూ రిగ్సు యిచ్చారని చెప్పారు. కలెక్టరును అడిగితే మెదక్ జిల్లాకు ఎగ్రో ఇండస్ట్రీస్ వారి రిగ్సు ఎలాటు చేశారని చెప్పారు. ఎగ్రో ఇండస్ట్రీస్ వారి రిగ్సు మెదక్ జిల్లాకు యిచ్చారంటే అవి అసలు పనిచేయవు అన్ని రిగ్స్ యిచ్చారు కాని అక్కడ బావులలో నీరులేదు. ఇప్పుడు ఆరిగ్సు హాస్పిటల్సుకు రిపేర్సుకు పోయాయి, అని తిరిగి అక్టోబరులోనో, నవంబరులోనో వస్తాయని చెప్పారు. కాబట్టి క్రొత్త రిగ్సును మెదక్ జిల్లాకు ఎలాటు చేయాలని కోరుకున్నాను. బార్డరు స్టేటులోవున్న బీదరు వంటి ప్రాంతాలను చూస్తే— నాలుగు తాలూకాలు గలది బీదరు జిల్లా. అక్కడ మైసూరు గవర్నమెంటు ఫామిన్ రిలీఫ్ కోసం 27 లక్షల రూపాలు ఎలాటు చేసిందని తెలిసింది. సరిహద్దులో వున్న

యీ జిల్లాలో కూడా కంపేరిటీవ్ స్టడీచేసి లేబరుకు పని కల్పించడానికి రోడ్ వర్క్స్ కానీ, మైనరు యిరిగేషను వర్క్స్ కానీ ఎక్కువగా తీసుకోవాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో చూస్తున్నాను. ప్రతి దినం 10-15 రోజులు పగలు రాత్రి భేదం లేకుండా దొంగలనాలు జరుగున్నాయి. ఎవరి భయం లేనట్లు బోర్డరు వైపు నుంచి వచ్చి దోచుకుపోతున్నాడు. శాంతి భద్రతల పరిస్థితులు చెడిపోతున్నాయి. శ్రీమంతుల ఇండ్లు దోపిడీ జరిగితే ఆశ్చర్యం లేదు. సామాన్యుల ఇండ్లు కూడా దోచుకుపోతున్నారంటే, ఏది పడితే అదే పట్టుకుపోతున్నారంటే, 100-150 మంది వచ్చి ఈ రకంగా పట్టుకుపోతున్నారంటే నిజంగా ఆలోచించవలసిన విషయం. శాంతి భద్రతలు కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. గ్రామాలలో ఎవరి వద్దనైనా ఒకటి రెండు రూపాయిలున్నా ధాన్యం దొరకిడం లేదు. మన ప్రభుత్వం ప్రయత్నం చేసి జొన్నలు, మొక్కజొన్నలు, సజ్జలు, నూకలు ఎక్కడ దొరికినా తెప్పించి గ్రామాలకు పంపిణీ చేయడానికి పంపవలసి ఉంటుంది. గ్రామాలలో రూ. 1-25 లు పెట్టినా జొన్నలు దొరకడం లేదు. వేరే రాష్ట్రాల నుంచి ఐనా ప్రయత్నం చేసి జొన్నలు, చౌకగా వచ్చే గోధుమలు తెప్పించడం అవసరం. వీటిపై తక్షణ చర్య అవసరం అని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Morris :--Mr Speaker Sir as drinking water is an absolute necessity to the public I feel that every effort be made by the municipalities to conserve what meagre supply is now available for distribution I am sure in the twin cities and elsewhere much drinking water is wasted; there are several bungalows having various kinds of plants and some of these plants require watering daily; some sturdier ones need not be watered daily. This can be controlled by consumers. These bungalows do not have water maters and therefore without the slightest consideration of the present acute shortage of water they use as much water as they require on all their plants and lawns including a considerable amount of waste. There are of course bungalows having wells with or without pumps fitted to them but this is a rarity. Also many of the municipal water pipe lines are dug up and they are not properly attended by the municipality. Here again a good quantity of wasted water can be saved. I would suggest that water supply for bungalows having water meters be rationed and heavy charge be levied on these exceeding the rationed amount. In this connection all hotels and schools in the twin cities and elsewhere should also have ration for drinking water; also every building to be constructed should have meters fitted to the pipe line till the completion of the building and the quantity of water be rationed. I understand that not even 25% of these constructions have water meters. Well, the hon. Minister for Municipalities may chek on my statement.

శ్రీ జి. భూపతి (నేరెల్ల) :—అధ్యక్ష, మన రాష్ట్రి ప్రజలందరూ మూడు సంవత్సరాలుగా వర్షాలు లేక సతమతమవుతూంటే ప్రభుత్వం మాత్రం లాండ్ సీలింగ్స్‌లో లీనమైపోయి ఉంది. బహుశః అన్ని రాష్ట్రాల కంటె ముందుగానే ఈ భూసంస్కరణలను ఇంప్లిమెంట్ చేసి సువర్ణ పతకం తీసుకోవాలనే అభిప్రాయం ఉందేమో అని నేను భావిస్తున్నాను. నేను భూసంస్కరణలకు వ్యతిరేకిని కాదు.

శ్రీ సి. వి. కె. రావు :—సువర్ణ పతకాన్నే ముఖ్యమంత్రిగారు తగిలించుకున్నారు. పళ్లాలు కూడా కనపడుతున్నాయి.

శ్రీ జి. భూపతి :—భూసంస్కరణలకు నేను వ్యతిరేకిని కాదు. ప్రజలు కరువుతో బాధ పడుతున్నారు కాబట్టి దానిపై శ్రద్ధ తీసుకుని కరువు నివారణ జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామాలలో హరిజనులకు రూ 500 లు గ్రాంటు గాను రూ. 500 లు అప్పు గాను ఇస్తామని అగ్రికల్చర్ లోన్స్ పేరుతో వి.ఎల్ డబ్ల్యు లు గ్రామాలకు వెళ్ళి అప్లికేషన్స్ కలెక్ట్ చేసి తీసుకువెళ్ళినారు. వాటిని పెండింగ్‌గా పెట్టారు. బి డి వో. లను అడిగితే ఫండ్స్ రాలేదు అంటారు. కలెక్టరుగారిని అడిగితే డబ్బు రాలేదు అంటారు. ఇటువంటి పధకాలను తీసుకువచ్చి పేద ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించడం, వారికి నానా ఇబ్బందులు కలిగించడం కంటే ఇటువంటి పధకాలు వేయకపోవడమే మంచిదని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. బి.డి వో లు గ్రామాల వెంబడి పోయి హరిజనులకు మీరు స్వయంగా బావులు త్రవ్వుకోండి, రూ. 150 లు గ్రాంటు ఇస్తామని చెప్పి పెద్ద మనుష్యులను పిలిచి చెబితే వారు బావి త్రవ్వుకుని వచ్చి బి.డి.వో. గారిని అడిగితే నాకు సంబంధం లేదు, తహసిల్దారును పోయి అడగండి అంటారు. తహసిల్దారు వద్దకు పోతే ఆర్.డి.వో. అప్రువల్ కావాలి అంటారు. ఇటువంటి అవస్థలు వారికి కలిగించడం కంటే అసలు లేకుండా ఉండడం నయం కాదా అని అడుగుతున్నాను సిరిసిల్ల తాలూకాలో గత 25 సంవత్సరాలుగా ఒక బ్రిడ్జి కట్టాలని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నాము. కరువు కాలంలో ఈ పని ప్రారంభిస్తే తాలూకాలోని ప్రజలు కూలి నాలి చేసుకునే వారికి జీవనోపాధి కలుగుతుందని మనవిచేస్తూ ఆ బ్రిడ్జిని వెంటనే ప్రారంభించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :— అధ్యక్ష, ప్రకృతి ప్రజలకు అన్యాయం చేసింది. ఈ అన్యాయం కారణంగా ప్రజలు ఎంతో కష్టానికి గురియై రైతులు, కూలీలు, పడరానిపాట్లు పడడం-వీటిని మంత్రిగారు వినడంకంటె స్వయంగా పర్యటనకువెళ్ళి చూడాలని విన్నవిస్తున్నాను. జిల్లాలలో ఉండే కలెక్టర్లు, తహసిల్దారులు రెవెన్యూబోర్డు మెంబర్లు ఒకసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనచేసివస్తే పేదవారి ఆకలి చల్లారినా చల్లారకపోయినా కొంత సంతోషమైనా కలుగుతుంది. శాసన సభ్యులు ఉపన్యాసాలు, ఉద్యోగుల వ్రాతలు మాత్రమే ఆధారంగా చేసుకోడం ప్రజాస్వామ్యంలో పాడి కాదేమో అని విన్నవిస్తున్నాను. ప్రజల కష్టాలను పరిశీలించినప్పుడే ప్రజాస్వామ్యం ఈ కష్టాలు ప్రకృతి తెచ్చింది. ప్రభుత్వాన్ని అనుకుని లాభంలేదు, ప్రకృతి తెచ్చిన ఈ కష్టాన్ని ప్రభుత్వం ఏ విధంగా తీరుస్తుందో అని ఆకలి కడుపులతో బిక్కమొగాలతో సన్న్ర రైతాంగం మొచలుకుని కూలీలవరకు ఎంతో ఆశ పెట్టుకుని ఉన్నారు. ఏమి చేయడానికి ఉపక్రమించారో అని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వంచేసే న్యాయం ప్రతి పౌరునికి అందాలి, ఎవరు గట్టిగా మాట్లాడగలరో, ఎవరు బుకాయించగలరో, ఎవరు మొండితనం ఆవలంబించగలరో వారి మాటే వినడం సాధారణంగా జరుగుతూంటుంది, కడుపుకాలి ఆకలితోఉన్న వారిబాధను అర్థం చేసుకుని వారికి న్యాయం కలుగచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులకు నీళ్లలేవు త్రాగడానికికూడా. పశువులకు మనుష్యులకు గ్రాసంలేదు. ముందు

ఇంకా ఏరూపం దాలుస్తుందో తెలియదు. ప్రాథమికదశలో ఏమి చేయబోతున్నాము ? ముఖ్యంగా బియ్యం డిపోలు ఎక్కడచూసినాలేవు ఒక ప్రక్కన కరువు. పిఠాపురం సుబ్బమ్మ పేటలలో మహాకలరావచ్చి 25-30 మంది జనం చనిపోయారు. ఆర్, డి ఓ పరిశీలన చేసినమీదటచూస్తే మందులులేవు. పిఠాపురం జనరల్ హాస్పిటలులో గవర్నమెంటు ఆసుపత్రిలో సాయంత్రం 6 గంటలకు మందులులేవు. ఆ కార్యక్రమానికి ఖర్చు పెట్టడానికి డబ్బులులేవు. తహసిల్దారువద్ద వేరే డబ్బుఉంటే దానిలోనుంచి 300 రూపాయలు తీసి మందులుకొని యివ్వడం జరిగింది. అప్పటి పరిస్థితి అది. ఇంకా కలరా ఏరూపం ధరిస్తుందో అర్థంకాదు. గవర్నమెంటు ఆసుపత్రిలో కలరా మందులు లేని పరిస్థితి ఉంది. రైతుల కష్టాలు చెప్పాను. ఒక రైతు కొడుకు విద్యార్థియొక్క సైకిలును రివిన్యూ బకాయిల క్రింద జప్తుచేసి పట్టుకుని పోయినారు. నేను చెప్పాను. కాని యింతవరకు తహసీల్దారు దానిని అందజేయలేదు. ఒక ప్రక్కన రైతులు కష్టాలలో ఉంటే పిల్లల సైకిళ్లు పట్టుకునిపోతే ఏ విధముగా ఓర్చుకోగలరో అర్థం కావడంలేదు. జనవరి 1973 వరకు వాయిదా వేస్తే నేతప్ప రైతులకు సహాయం చేసినట్లుకాదు, రైతులు అప్పులపాలయినారు. కల్టివేషనుకు ఉపయోగించితే కల్టివేషను పోయింది. విత్తనాలు వేస్తే అవి మొలవలేదు. ఏ కార్యక్రమం చేపట్టినా కలిసిరావడం లేదు. వారు వారి కష్టాలను ఎం. ఎల్. ఏలకు చెబితే ఎం. ఎల్. ఏలు ఏమి చేస్తారు ? ఇక్కడకువచ్చి శాసనసభలో ప్రభుత్వానికి చెప్పుకుంటారు. కలెక్టర్సుకు చెబుతావంటే వారి కార్యకలాపాలు ఎక్కువయినని. కాగితం పని ఎక్కువ కావడం ప్రజాస్వామ్య విరుద్ధమనుకుంటాను. కలెక్టరు ప్రజల కష్టాలను చూడాలి. పల్లెలకుపోయిచూడాలి. ఆఫీసులో కూర్చున్నంతమాత్రంచేత ప్రజల కష్టాలు తీరవు. కలెక్టరు ప్రజలలోకి చొచ్చుకుని పోవాలి. ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలు యదార్థం అవునా కాదా అనే మాట పరిశీలన చేయాలి. తగిన చికిత్స చేయాలి. ఈ కార్యక్రమం లోపించినప్పుడు ఎన్ని స్టేటుమెంట్సు యిచ్చినా కష్టాలుతీరవు. మాకు ఏలేరు ఉంది. అది జీవనదికాదు. భగవంతుడు వర్షంయిస్తేనే నారు దొరుకుతుంది. ఆ నది మీద జరిగే అన్యాక్రాంతాలు పి. డబ్ల్యు డి. కి రివిన్యూ డిపార్టుమెంటు దృష్టికి తేవడం జరిగింది. నీరు పైనుంచి వచ్చేటప్పుడు నోరున్న వారికి నీరువస్తుంది. క్రింద ఉన్న పిఠాపురం తాలూకా అంతా దిబ్బ అయిపోయింది. దానిగురించి ఒక స్కీము ఎస్టిమేటు 20 వేల రూపాయలది కలెక్టరు రిప్రజెంటుచేస్తే పి డబ్ల్యూ. డి. వారికి 20 వేలరూపాయలు ఖర్చు పెట్టడానికి ఆకాశం కలుగలేదు. మొన్న పెద్దాపురంకు అతివృష్టి అయినది. మెట్ట తాలూకాలకు అనావృష్టి అయినది. అందుచేత శాశ్వత కార్యక్రమానికి ప్రభుత్వం ఖర్చుపెట్టే డబ్బును వినియోగించాలి. అంతేకాని అశాశ్వతమైన వాటికి ఖర్చుపెట్టడం వృధా అవుతుంది. రోడ్డుమీద మట్టి వేసినందువల్ల ఏమి లాభము ? నీళ్లు వుస్తే పంటలు పండి అన్నం వస్తుంది. అటువంటి పనులకు, యిరిగేషనుకు అగ్రికల్చరుకు ఖర్చు పెట్టాలి. దాని గురించి విశాలభావంతో ఆలోచించి చేయాలి. ఎప్పుడూ కష్టపడేవారు రైతులు కనుక రైతులకు అప్పు యివ్వాలి. ఏ రేషియోలో యిస్తారో కాని సన్నకారు రైతులకు ముందుగా యివ్వాలి. వారి భార్యాభర్తలు సుఖముగా ఉండడానికి పశువులకు, భోజన సదుపాయాలకు ఏ విధమైన లాభం చేకూరదు, వారి కష్టాలకు మేర ఉండదనే భావంతో విజ్ఞప్తి చేస్తున్నాను. అప్పుల ఎసూలును జనవరి, 1973 వరకు వాయిదా వేయాలి. ఎలక్ట్రిసిటీ సైసలు తగ్గించారని

ముఖ్యమంత్రిగారు చెప్పినందుకు సంతోషం. మినిమం చార్జి ప్రమాదకరంగా ఉంది. బావులలో నీరు లేకపోయినా 10 హార్సు పవరు పంపు పెట్టినారు కనుక మినిమం చార్జి కట్టాలంటే అన్యాయం. దానిని రద్దు చేయాలి వీటిని గురించి స్పెసిఫిక్‌గా చెప్పాలని తమద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. వి యస్. పద్మనాభరాజు :—అధ్యక్షా, ఈనాడు కరువు పరిస్థితి ఒక ప్రాంతానికి సంబంధించినది కాదు. ఆంధ్రప్రదేశ్ అంతటా సంభవించింది. ఇంత కరువు గత 10-15 సంవత్సరాల నుంచి చూడలేదు. గ్రామాల పరిస్థితి పట్టణాల పరిస్థితి కూడా చాలా ప్రమాదకరంగా ఉన్నవి. ప్రజలు భయాందోళనతో ఉన్నారు. ముఖ్యమంత్రిగారి నోట్ చూస్తే శ్రద్ధ తీసుకొని చాలా ఆందోళన చెందుతున్నారని అర్థం అవుతోంది. ఎంతో కృషి చేస్తున్నారు రూ. 2,50,00,000 లు సెంట్రల్ గ్రాంటు వచ్చింది ఈ ప్రమాదకరమైన పరిస్థితుల నుంచి లప్పించాలంటే ఈ గ్రాంట్సు ఏ మాత్రం సంతృప్తికరంగా లేవు. ముఖ్యమంత్రిగారు ఎన్నో పనులున్నప్పటికి ఢిల్లీ వెళ్ళి ల్లీ ప్రభుత్వానికి నచ్చచెప్పి యింకా కొంత గ్రాంటు తీసుకువచ్చి ఉన్నటు వంటి ప్రమాదకర పరిస్థితిని నివారించడానికి శ్రద్ధ తీసుకుంటారనే ఆశ నాకుంది. వారు సాధించగలరనే నమక్కం నాకుంది. కరువును శాశ్వతంగా నివారణ చేయవలసిన పథకం మన దగ్గర లేదు అది తరువాత ఆలోచించవలసిన విషయం, ఈనాడు ప్రధానంగా రెండు సమస్యలున్నాయి. రైతులు యిక్కట్లకు లోనై ఉన్నారు. విత్తనాలు వేశారు, ఆకులు ఎండిపోయినవి, చచ్చిపోయిన పరిస్థితి ఉంది. తాత్కాలికంగా ఒక రకమైన సదుపాయం చేయాలంటే అప్‌గ్రేడ్ వెరైటీ విత్తనాలు వారం రోజులలో మొలచే విత్తనాలు అందచేసినప్పుడే రేపు కాకపోతే ఎల్లుండి వర్షం పడితే ఉపయోగకరంగా ఉంటుంది. లేకపోతే ప్రమాదకరమైన పరిస్థితికి దారి తీస్తుందని ముఖ్యమంత్రిగారికి తమద్వారా మనవి చేస్తున్నాను. రేషను డిపోలు ప్రతి గ్రామానికి పెట్టాలి. దీని గురించి చెప్పాను. ఈ మధ్య రేషను నుంచి గ్రామాలకు వెళ్ళి నప్పుడు కేజీ బియ్యం 175 పైసలు 180 పైసలు పెట్టి కొంటున్నాం చౌకగా రేషను యిప్పించండి అని ప్రతి గ్రామంలో వ్యవసాయ కూలీలు బీదవారు కోరడం యదార్థమైన విషయం అందరికి తెలిసిన విషయం. ఈనాడు ప్రజలు పళ్లెం ముంత ఒక రూపాయికి అమ్ముకుని అది పెట్టి ఫెయిర్ ప్రయిస్ షాప్‌ల్సోలో కె జి. బియ్యం తెచ్చుకున్న పరిస్థితి ఉంది. అందుచేత ప్రతి గ్రామంలో ఫెయిర్ ప్రయిస్ షాప్స్ పెట్టించకపోతే ప్రమాదకరమైన పరిస్థితికి దారి తీస్తుంది. అప్-గ్రేడ్ వైరీటీస్ సీడ్స్ సప్లయి చేయాలి. చేసిన తరువాత అవి కూడా సక్రమమైన పద్ధతులలో బ్లాకు మార్కెటులోకి పోకుండా సరసమైన ధరకు అందేటట్లు చేస్తే బాగుంటుంది. ఈ రెండు సమస్యలను పరిష్కరించాలి ఈ రెండు అంశాలను చూడాలని ఆ విధముగా చేస్తే తాత్కాలికంగా కరువును ఎదుర్కొనడానికి అవకాశం కలుగుతుంది. కరువు పనులు ప్రారంభిస్తాము. ఇప్పటికి కరువు పనులు ఎక్కడా ప్రారంభము కాలేదు. ఈ నెలలోనే వారికి పని యిస్తే రూపాయి దొరికేది. ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఓపెన్ చేస్తే చౌక ధరకు బియ్యాన్ని కొనుక్కొంటారు. కరువు పనులకు కేటాయించిన రెండున్నర కోట్ల రూపాయలు వెనుకపడిన ప్రాంతాలు కరువుకు గురి అయిన ప్రాంతాలకు కాంక్షను చేస్తారు. దానిని తీసుకువెళ్ళి

కంట్రాక్టర్లకు అప్పగిస్తే వీరికి, ఇంజనీరింగ్ డిపార్టమెంటుకు మధ్య ఎంతవరకు పోతుందో ఆలోచించండి. సామాన్య కూలివానికి ఏమీలేని పరిస్థితి వుంటుంది. ఇవన్నీ ముఖ్యమంత్రిగారికి తెలియని విషయాలు కావు ఈ విషయాల్లో ముఖ్య మంత్రిగారు కలుగచేసుకొని సరియైన పద్ధతిలో జరిగే విధంగా చూస్తారని ఆశిస్తున్నాను. శాసన సభ్యులము మేము ఇక్కడ మా అభిప్రాయాలను చెబుతున్నాము. గత సమావేశము పూర్తి అయిన తరువాత ముఖ్యమంత్రిగారి డైరెక్షను ప్రకారము విశాఖ పట్టణానికి బోర్డు మెంబరు వచ్చారు కొన్ని ప్రాంతాలు చూశారు తిరిగి వచ్చారు. బోర్డు మెంబర్లు వచ్చినపుడు స్థానికి శాసన సభ్యులకు తెలియచేసిన యెడల అక్కడున్న కష్ట సుఖాలను తెలియచేయడానికి వీలుపడుతుంది. కాని బోర్డు మెంబరు అక్కడకు వచ్చినప్పుడు కలెక్టరు మమ్మలను పిలిచిన పాపాన పోలేదు. ఆడ్మినిస్ట్రేషనులో ఈ లోపాలు జరుగుతున్నవి. అందువల్ల ఇటువంటి విషయాలలో ముఖ్యమంత్రిగారు కలుగచేసుకొని బోర్డు మెంబర్సు వచ్చినప్పుడు స్థానిక శాసన సభ్యులకు కాస్త ఇంటి మేషను యివ్వవలసిన అవసరము వుంటుందని. ఆ విధంగా వున్న లోపాలను సరిదిద్దుతారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

Sri H. Satyanarayana (Adoni):—Mr. Deputy Speaker, Sir, the very fact that the Chief Minister was kind enough to prepare a note on the Drought and also so many any Members have spoken shows that the entire State is aware of the coming peril. It is no doubt an Act of God which has caused this measure. Even though it is an Act of God, we are here to see that something is done to tide over this crisis. Of course, there are grandiose plans like National Water Grid and all these things. And just it is not possible to do all those things now. The only thing that we can do is with the available resources how best we can tackle this problem. To tackle this, I would only suggest one or two factors and also draw the attention of our difficulties in the two taluks of Adoni and Aluru. The other day, the Hon. Minister for Marketing and I went to Aluru. Those people were telling that inspite of the best efforts of the Government, there is acute scarcity of even drinking water. There are some places were famine works are taken up under the High Level Scheme. But, in those parts they said that Cholera has broken out. Cholera in such circumstances is a corollary of acute scarcity of water. So, I do not know whether the Government is seized of this situation. If Cholera has broken out in one spot, I am afraid it will break out in all the areas where there is scarcity of water. I hope the Government will take immediate steps to stop this.

The next thing that I would urge is whatever resources that are now available, we will have to conserve. So far as the area which is served by the Thungabhadra Level Canal is concerned, no doubt some acres are under irrigation. But, unfortunately, the water is not equitably distributed. For that, the Government must take some steps to see that the water is equitably distributed and even the tail-enders also get water. It has almost become a fashion that whoever wields the big stick will get the water and the lowly placed will not get the water to his fields. That also must be stopped.

The other thing that I would urge is, if we do not take adequate steps now, I am afraid a thing like the Bengal famine may repeat here

in Andhra Pradesh. Actually the signs are there. All of us thought that we would get rains and the crops will be saved. But, unfortunately till yesterday we got reports from our places that the crops are almost withering. The people have already ploughed and they are prepared to wait for the rain God to give rains so that they can sow the next crop. So, that is the situation. If we are not going to tackle this on a war-footing and make the entire governmental machinery gear up to that position so that everybody feels, and everybody acts in a hurry to do something to stop this monster, I am afraid the Bengal Famine will repeat itself and there shall be so many hungers and we may not stop it.

The next thing that I would urge is that where there is scarcity of food-stuffs—especially in a city like Adoni which has got large industrial undertakings and working class people of about 10 to 15 thousand people. I would like to urge the Government to open more fair-price shops at Adoni and if possible give the Co-operative Stores which are run by the local mills there adequate food-stuffs.

(Bell)

One more point, and I am done, Sir. The Food Corporation of India, I am very happy to know that they want to release about 29 million tons of food-stuffs. Of course, this to some extent will decrease the prospect of hoarding and black-marketing. That is not enough. The State Government also must take steps to see that the entire stock that is released reaches the man for whom it is intended.

Thank you very much, Sir.

శ్రీ జె నరసింగరావు :—అధ్యక్షా, కరువు పరిస్థితులను గురించి చాలమంది సభ్యులు చెప్పారు ఈ కరువు గత సంవత్సరం కూడ వుంది కాబట్టి ఈ సంవత్సరము దాని ఎఫెక్టు ఆలోంచలేనంత ఎక్కువగా వుటుందని మనవి చేస్తున్నాను. కంటిన్యుయస్‌గా డ్రాట్ వుంది కాబట్టి వార్ పుటింగు పైన ఎదుర్కొంటే తప్ప సాల్వ్ చేయలేము. ధాన్యము ఏదో విధంగా ఇంకొక చోట నుంచి తెప్పించి అయినా సరఫరా చేయవచ్చును. పశువులకు ఫాడర్ లేక చనిపోతున్నవి. చచ్చిపోతాయి. ఫాడర్ కి ఫస్టు ప్రిఫరెన్సు యివ్వాలని కోరుతున్నాను. ఆంధ్రప్రాంతంలో వుండే ఫాడర్‌ని తెలంగాణా ప్రాంతానికి తెప్పించి సప్లయి చేయించాలని కోరుతున్నాను. ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెద్ద పెద్ద పంచాయతీలలోను, సిటీలలోను వున్నవి చిన్న పంచాయతీలలో లేవు. అందువల్ల ప్రతి పల్లెకు ఫెయిర్ ప్రైస్ షాపు యివ్వాలి. పల్లెలోనివారు తీసుకువచ్చి అమ్మేవారికి ఏజన్సీ యివ్వాలి. ఎక్కడో తాలూకా బయట వున్నవాళికి ఏజన్సీ యివ్వడము వల్ల పల్లెకు తీసుకురాకుండా అక్కడే అమ్మి వేస్తారు. చేరవలసిన వారికి చేరదు. అడ్మినిస్ట్రేషనుకు సంబంధించినంతవరకు కమిటెడ్ ఆఫీసర్సుగా పోకపోతే ఎన్ని ప్లాన్సు వేసినా, ఎన్ని నచ్చచెప్పినా, ఇక్కడ చెప్పినా, పబ్లిక్ స్పీచెస్‌లో చెప్పినా అది కాదు. అడ్మినిస్ట్రేషను సరియైన పద్ధతిలో లేదనే అభిప్రాయము ప్రజలలో వుంది కాబట్టి దానికి ముందు ప్రాముఖ్యత యివ్వాలని మనవిచేస్తున్నాను. వారు ఇన్ ఎఫిషియెంట్ అని కాదు. వారిని సరియైన పద్ధతిలో పెట్టకపోతే అంతా వేస్టు అవుతుంది. సిరిసిల్ల తాలూకాలో మూలవాగు ప్రాజెక్టు 62 లో శాంక్షను అయినది అది అట్లాగే పెండింగ్‌గా వస్తున్నది. ఇప్పటికి 15

లక్షలకు పైన పోయింది. స్టేటుకు అధికారము లేదు. కేంద్ర ప్రభుత్వం పెర్మిషన్ యివ్వాలని అంటారు. కాస్టు పెరిగిపోతూ వుంటే కంట్రాక్టర్సుచేయరు. అందువల్ల డ్రౌట్ ప్రాన్ ఏరియాస్ కి ప్రాముఖ్యత యిచ్చి వర్క్సుని పూర్తిచేయాలి. కరువు ప్రాంతాలకు కొంత డబ్బు యిచ్చినపుడు అది ఎంతవరకు పని చేసినది అనేది చూడాలి. అటువంటి పనులను విచక్షణ లేకుండా చేస్తే ప్రజలకు జరుగవలసిన లాభము జరుగకుండా పోతుంది. కాబట్టి బాగా ఆలోచించి సరైన విధంగా చేయవలసి వుంటుంది. ఉదాహరణకు సిరిసిల్లా తాలూకా వుంది అక్కడ ఎప్పుడు డ్రౌటు వుండే ప్రదేశాలు కొన్ని వున్నాయి. పోచంపాడు కెనాల్ దాని ప్రక్క నుండే పోతుంది, ఆ తాలూకాకు రాదు. లిప్టు యిరిగేషన్ క్రింద అయినా దానిని బాగు చేయడానికి పూనుకోవాలి, డ్రౌటు ప్రోన్ ఏరియాస్‌లో పనులు చేసేప్పుడు, ప్రభుత్వము ఒక కమిటీని వేసి పల్లెటూళ్లకు వెళ్లితే అక్కడి పరిస్థితులు అర్థము అవుతాయి గాని యిక్కడ కూర్చుని ఏదో ఆ విధంగా చేయాలి యీ విధంగా చేయాలి అని అంటే అవి యింప్లిమెంటు కావడము లేదు, మనము ఎన్ని ప్రణాళికలు వేసుకున్నా ప్రజలకు మనము జవాబు దారీగా వుంటాము. అన్ని విషయాలు ముఖ్యమంత్రిగారికి తెలుసు, అందుకని అన్ని కార్యక్రమాలను సరైన పంథాలో ఆలోచించి చేయాలని మనవి చేస్తూ పెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి (నాగరికటకం) :—అధ్యక్ష, రాష్ట్రములో గత పది మాసాలనుండి వర్షాలు లేనందువల్ల ప్రజానీకము విపరీతమైన కరువుకు గురిఅయివారని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో 5 ఏండ్లుగా 11 తాలూకాలలో సుమారు 7, 8 తాలూకాలు ప్రతి సంవత్సరము కరువుకు గురి కావడం జరుగుతోంది. మొత్తము జిల్లా అంతా కూడా లిప్టు యిరిగేషన్ స్కీమ్సుగాని మైనర్ యిరిగేషన్ టాంక్సుకు రిపేర్సు చేయడము గాని యీ రోజువరకు జరగడములేదు. మా జిల్లాలో 15 వేల మైనర్ యిరిగేషన్ ట్యాంక్సు ఉన్నప్పటికి. వాటి యిన్వెస్టిగేషన్ కొరకు స్పెషల్ డివిజను ఏర్పాటు చేయబడ లేదు, ఏవో సమితుల్లో చిన్న చిన్న ఎస్టిమేట్స్ వేసి కార్యక్రమాలు చేస్తున్నారు గాబట్టి శ్రీకాకుళం జిల్లాలో స్పెషల్ డివిజన్ పెట్టాలని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో 510 ఫేర్ ప్రైస్ షాప్స్ ఓపెన్ చేశామని సివిల్ సప్లయిస్ మినిస్టరుగారు చెప్పారు. యీ విషయములో కలక్టరుగారితో ప్రస్తావించినప్పుడు, 1500 టన్నులు సప్లయి చేసే రోజుల్లో 500 షాప్స్ పెట్టడంజరిగింది యిప్పుడు 400 టన్నులు సప్లయి చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో యిస్తున్నారు. మిగతా ప్రాంతాలలో ఏ పంచాయతీలో చౌక డిపోలులేవు. కలక్టరు గారిని అడిగితే ప్రభుత్వాన్ని అడుగుమని చెప్పారు. మినిస్టరుగారిని అడిగితే 500 షాప్స్ పెట్టామన్నారు కాని అవి పేపర్ మీదనే వున్నాయి. ఆచరణలో లేవు. ధాన్యము లేక చిన్న చిన్న దొంగతనాలు చేసి, జైలుకు పోతే సుఖంగా వుంటుంది అక్కడ అయినా ఆహారము దొరుకుతుందని చెప్పి అట్లా దొంగతనాలు చేసి జైల్సుకు పోతున్నారు. ప్రభుత్వము తిండి గింజలు సప్లయి చేయకపోతే కనీసము జైల్సును అయినా పెంచవలసిన అవసరము ఏర్పడుతుంది. పోతే రిగ్సును సప్లయి చేశామని చెప్పారు, అగ్రో యిండస్ట్రీస్ డిపార్టుమెంటు బినెఫిషియల్ వ్యవహారము చేస్తూ, పాయింట్సు వేశాము. నీరు వచ్చినా రాకపోయినా మాకు సంబంధము లేదు

అని డబ్బులు వసూలు చేసుకుంటున్నారు, ప్రజలకు వుపయోగపడే విధంగా సహకరించడములేదు. రెండు రిగ్స్ సప్లయిచేస్తే, ఏదో పాయింటు వేసి, 97 అడుగుల లోతుకు పోయి రాక్ పడిపోయింది యింకొకసారి వచ్చి చేస్తామని చెబుతున్నారు. సఫిషియంట్ వాటర్ వచ్చే పరిస్థితిని వారు చూడడములేదు, డ్రింకింగ్‌వాటర్ వెల్స్‌కు గాని బోర్ వెల్స్‌కుగాని పాయింట్సువేసి సఫిషియంట్ వాటర్ ప్రజలకు అందజేసేట్లు చూడాలి. రిగ్స్‌ను తీసుకువచ్చి అగ్రికల్చరల్ పర్పస్ గురించి వుపయోగిస్తున్నారు, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ పంప్సుకు కనక్షన్ యివ్వమంటే, మొత్తము ఆంధ్రరాష్ట్రానికి యీ సంవత్సరము ఒక రూపాయకూడా గ్రాంటు యివ్వలేదు, మరి అలాంటప్పుడు వాటర్‌ను బయటకు తీసుకురావడానికి ఎట్లా అవకాశము వుంటుందో ప్రభుత్వము ఆలోచించాలి అని కోరుతున్నాను. క్రాష్ ప్రోగ్రాం క్రింద డ్రౌటు రిలీఫ్ వర్క్స్ కొరకు ఫండ్సును శాంక్షన్ చేయడం జరుగుతోంది. దానిక్రింద వర్మనెంట్ రిలీఫ్ కొరకు, మైనర్ యిరిగేషన్ ట్యాంక్స్‌ను ఓవర్ హెడ్ కెనాల్స్‌ను రిపేరు చేయించి, దానివల్ల లేబరుకు ఫెసిలిటీస్ కలుగజేసేట్లు కలక్టరుగారికి డైరక్షన్ యివ్వాలని కోరుతున్నాను. 20 వేల రూపాయలు చెఱువుల గురించి ఖర్చు చేసి త్రవ్వించడం జరుగుతోంది. తీరా ఆ చెరువుల క్రింద 30, 40 వేల ఎకరాలు వున్న భూస్వాములు వుంటున్నారు, వారికి అవి వుపయోగపడుతున్నాయి గాని సన్నకారు రైతులకు వుపయోగపడడము లేదు, కలక్టరుగారు స్థానికి ఎం.ఎల్ ఏ తో డిస్కస్ చేసి ఎక్కడ ఎక్కువ రైతులకు అవకాశముంటుందో అక్కడ అటువంటి ట్యాంక్స్, వెల్స్‌ను త్రవ్వించడం మంచిదని మనవిచేస్తూ యీ అవకాశము యిచ్చినందులకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ కె. నరసయ్య (పాలకొండ) :—ఆధ్యక్ష, నిన్నటిదినము మనము 72-73 సమావేశములో ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర పురుషులు గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి, మధ్య తరగతి పేదప్రజల జీవితాలను సరిదిద్దడానికి చరిత్రాత్మక మైనటువంటి కార్యక్రమాలను అనేకము యిక్కడ అంగీకరించుకొని సమావేశము ముగించుకొన్నాము. కాని నేటి సమావేశము ఆంధ్ర ప్రజల దుస్థితిని చర్చించడానికి ఏర్పడింది. శ్రీకాకుళం జిల్లా విషయము, యిచ్చటి నుండి వెళ్ళిన తరువాత అక్కడ పరిస్థితులు చూచినప్పుడు—అక్కడ ఏర్పడిన దుర్భిక్ష క్షామం గురించి ప్రజలు అతి భీతిల్లుతూ ఏమి చేయాలో తెలియకుండా వున్న పరిస్థితులలో—ప్రతి శాసనసభ్యుడికి కూడా అగమ్యగోచరంగా వుంటుంది అటు ఇచ్ఛాపురము నుండి యిటు సాలూరు వరకు ఏ చెరువులోగాని ఏ కుంటలో గాని నీటి చుక్క లేదు, త్రాగే నీరు కూడా లేక అడుగున వుండే నీరు త్రాగడంవల్ల యిచ్ఛాపురం, సోంపేట, ఆముదాలవలస, రాజాం సబ్ తాలూకాలలో కలరా ఏర్పడింది. అక్కడ ప్రజలు ఆహారధాన్యాలు కూడా లేక, అనేక రకాల ఆందోళన పడుతున్నారు, అక్కడ వున్నటువంటి వరి నారులు అన్నీ పూర్తిగా ఎండిపోయాయి, అటువంటి పరిస్థితుల్లో శ్రీకాకుళం జిల్లా వుంది. నేటి పరిస్థితులు చూస్తే, 1947 నాటి శ్రీకాకుళం జిల్లా కరువు పరిస్థితులు అక్కడే గాకుండా మిగతా 15 జిల్లాలలో ఏర్పడుతాయెమోననే భయకంపితంగా వుంది శ్రీకాకుళం జిల్లాలో 3 లక్షల గిరిజనులు, 6 లక్షల హరిజనులు, మూడు లక్షల కోస్టల్ పీపుల్, 14 లక్షలు తక్కిన పేద వర్గాలు వున్నారు, ఇచ్ఛాపురము నుండి కాశీబుగ్గ, శ్రీకాకుళం వరకు పది వేల కోస్టల్ పీపుల్ — బర్మా కాందిశీకులు,

1942లో బొంబార్డుమెంటు సమయములో వచ్చినవారు, తరువాత కొంతమంది వచ్చిన వారు వున్నారు, నాగావళి, వంశధార, పుహేంద్రతనయ బరూదలి, నదులలో ఒక నీటి చుక్క కూడా లేదు, అందుకని శ్రీకాకుళం జిల్లా విషయంలో ప్రభుత్వము ప్రత్యేక దృష్టిని సారిస్తే తప్ప యింకొక 10, 15 రోజులలో ఏమి అవుతుందో చెప్పడానికి కష్టంగా వుంది. అప్పుడే ప్రజలు కలకత్తా మొదలగు ప్రదేశాలకు వలస పోతున్నారు. యీ పరిస్థితులలో శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేక ఎకెషన్ పే చేస్తే తప్ప లేకపోతే 1942 పరిస్థితులు ఏర్పడుతాయి. ఆ రోజుల్లో, ఉకంపేట మొదలైన గ్రామాలలో కలరా, యాజీ అను జబ్బులు వచ్చి ప్రజలు ఎంతో బాధపడ్డారు. సర్వేంట్సు ఆఫ్ యిండియన్ సొసైటివారు వచ్చి సర్వేచేసి ఆప్పుడున్న అడ్వయిజరీ గవర్నమెంటుకు, అది ఫ్యామిన్ ఏరియాగా డిక్లేర్ చేయమని చెప్పారు.

ఈనాటి పరిస్థితి రేపు ఉండకపోవచ్చును. వర్షంకనుక పస్తే రైతులకు విత్తనాలు సప్లయిచేయాలి. సీడ్‌లింగ్సు పూర్తిగా బరన్ అయిపోయినాయి. మగ్గురు మంత్రులు మా ప్రాంతాలకు వచ్చారు. లక్ష్మణదాసుగారు మా సోంపేట ఇచ్ఛాపురం పరిస్థితి చూచి వారి హృదయం ద్రవించింది, పంచాయితీరాజ్ మంత్రిగారయిన హయగ్రీవాచారిగారు హోం మంత్రిగారు కూడా మా ప్రాంతాలు చూచారు. జిల్లా పరిషత్తువారు అచ్చటి హృదయవిదారకమయిన పరిస్థితి మంత్రులకు విజ్ఞప్తి చేశారు. యీ రోజు కాశిబుగ్గ ప్రాంతం చూస్తే అచట చాలా ఇబ్బందిగా ఉంది. వారికి భయం లేకుండా ఫ్రెయిర్ ప్రయిస్ షాపు ఓపెన్ చేయాలి. అంతేకాకుండా వారికి జీవనోపాధి కల్పించడానికి ఇచ్ఛాపురం నుంచి కాశిబుగ్గ వరకూ ఫామిన్ రోడ్సు తీసుకోవాలని కోరుతున్నాను. యీ రోడ్డు వేసినట్లయితె ప్రజలకు జీవనోపాధి కలుగుతుంది. ఇచ్ఛాపురం నుంచి మాణిక్యపురం వరకూ రోడ్డువేశారు. ఇప్పుడు కాశిబుగ్గ వరకూ రోడ్డు వేస్తే ప్రజలకు జీవనోపాధి కలుగుతుంది. పాలకొండ పొందూరు యీ ప్రాంతాలు డ్రయి ఏరియాస్. ఆ ప్రాంతాలలో నాలుగు సంవత్సరాలనుంచి వర్షాలు లేవు. పంటలు లేవు. అచ్చటి పరిస్థితులను బట్టి ప్రజలు ఆజిటేట్ చేసినందువలన సంకెలి బ్రిడ్జి ప్రభుత్వం ప్రారంభించారు. యీ బ్రిడ్జి ప్రారంభించి పూర్తిచేస్తే ప్రజలకు జీవనోపాధికి అవకాశం ఉంటుంది. తప్పకుండా ప్రభుత్వం యీ విషయం గుర్తించాలని కోరుతున్నాను. 52 వేల ఎకరాలవరకూ డ్రయిగా ఉన్న యీ ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం కలుగచేయాలని కోరుతున్నాను. మట్టువలస రిజర్వాయరు పనికూడా చేపట్టి పూర్తిచేయాలని కోరుతున్నాను. ఫామిన్ రోడ్సు కార్యక్రమం చేపట్టాలని కోరుతూ యీ పనులు తొందరగా పూర్తి చేయాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను

శ్రీ సి. హెచ్. వెంకట్రావు (మైలవరం):—అధ్యక్షా, గత నాలుగయిదు సంవత్సరాలనుంచి ప్రకృతి వైపరీత్యాల వలన మన రాష్ట్రం నష్టపడుతున్నది. ఒక రాష్ట్రమేకాకుండా రయితులు అందరూ కూడా నష్టపడుతున్నారు. యీ సంవత్సరం జూలైలో కొంచెం వర్షాలు పడినందువలన మెట్టప్రాంతాలలో నారు వేశారు. కొంత డబ్బు పెట్టుబడి పెట్టి నారువేశారు. ఒక నెల నుంచి వర్షాలు లేనందువలన పెట్టిన పెట్టుబడికి నష్టం కలిగింది. పంటలు ఎండిపోయినాయి. పశువులకుమేత లేదు. ప్రజలకు తిండిలేదు. ప్రభుత్వ దృష్టిలో కృష్ణా జిల్లా అభివృద్ధిచెందిన జిల్లా అనేది అభిప్రాయం ఉంది. కృష్ణా జిల్లాలో ఆరు తాలూకాలు ఆఫ్ లాండ్సులో ఉన్నవి.

నాలుగు తాలూకాలు డెల్టాగా ఉన్నాయి. నాలుగయిదు సంవత్సరాలనుంచి కరువు ఉంది. రాష్ట్రంమొత్తం పయిన 74 తాలూకాలు డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌గా నోటిఫై చేశారు. కాని కృష్ణా సర్కారు జిల్లాలు కరువు ప్రాంతాలుగా గుర్తింప బడలేదు. కాని మిగతా తాలూకాలతోపోల్చి చూస్తే యీ ప్రాంతాలు వాటితో సమానంగానే ఉన్నాయి. యీ పరిస్థితులలో ప్రభుత్వం మెట్ట తాలూకాలకు సహాయంచేసి తక్షణం కరువు పనులు ప్రారంభించాలని కోరుతున్నాను. కృష్ణా డిస్ట్రిక్టు, యీస్టు గోదావరి డిస్ట్రిక్టు సర్‌ప్లస్ డిస్ట్రిక్టుగా ఒక జోనుగా చేశారు అక్కడకూడా తిండి గింజలు లేవు. మెట్ట ప్రాంతాలలో పంటలులేవు. రెండుమూడు సంవత్సరాలనుంచి తుఫానువలన దెబ్బతిన్నాయి. మాగాణి పంటలుకూడా లేవు. ఫెయిర్ ప్రయిస్ షాప్సు పెట్టాలంటె డబ్బులేదంటారు. గత సంవత్సరం పంటలేదు. యీ సంవత్సరం తొలకరిపంటలేదు. భవిష్యత్తులోకూడా పండుతాయనే ఆశలేదు. ప్రతి గ్రామంలోను కరువు ఉంది. కాబట్టి తక్షణం ప్రతి గ్రామంలోనూ ఫెయిర్ ప్రయిస్ షాప్సు పెట్టాలి. డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లము విషయం ఉంది. డిపెనింగు ఆఫ్ వెల్స్ అంటె ఉప యోగంగాలేదు. రిగ్సుకు 20 కోట్ల రూ లు ఖర్చు చేస్తున్నారు. కృష్ణా డిస్ట్రిక్టుకు రిగ్సు లేవు. ఇక్కడ రాక్ బ్లాస్టింగ్సు వున్నది. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి నా కాన్‌స్టిట్యుయన్సిలో డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లము ఉంది. Comprehensive protected వాటర్ స్కీము వలన 16 జిల్లాలకు సప్లయి చేస్తామని యునిసియఫ్ వారికి అండర్ టేకింగ్ ఇచ్చారు. మూడు సంవత్సరాలయినప్పటికి పూర్తికాలేదు. డబ్బు లేదన్నారు. త్వరలో పూర్తిచేసి మంచినీరు సప్లయిచేయాలి, రయితు ఆశాజీవి. ఇన్ని సంవత్సరాలూ దెబ్బతిని యీ సంవత్సరం పంటపడుతుందని పెట్టుబడి పెట్టి వచ్చిన లాభంతో చేసిన అప్పులు తీర్చుకోవచ్చుననుకున్నాడు. ఇప్పుడు రయితు పూర్తిగా నష్టపడినాడు. ప్రభుత్వం రయితులకు సహాయం చేయాలి. సీడ్సు కూడా షార్టటరము క్రాప్ నిమిత్తము ప్రభుత్వంవారు సప్లయిచేయాలి. మనం ఎన్ని కార్యక్రమాలు చేయాలన్నప్పటికి ప్రకృతి కనికరించాలి. అది భర్తీ చేయడానికి ఏమి చేయాలనేది ప్రభుత్వ మెషనరి బాగా ఆలోచించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె రావు :—ఆధ్యక్ష, యీ రోజు రాత్రి తొమ్మిది గంటలవరకు దుర్భిక్షం గురించి చర్చిస్తాము. మా కడుపులు మాడుతూ ఉన్నాయి, కాస్త అల్పాహారమైనా ఇప్పిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—తమరు అన్నింటికి సిద్ధమయి రావాలి.

శ్రీమతి బి. సరోజనమ్మ (నరసన్నపేట) :—ఆధ్యక్ష. యీ సంవత్సరం కొత్తగా రాష్ట్రానికి మెండర్సుగా వచ్చిన వెంటనే మేము కరువు గురించి దుర్భిక్షం గురించి మాట్లాడాలంటె చాలా విచారంగా ఉంది. భగవంతుడు కూడా రైతులను ద్వేషించాడు. రాష్ట్రం అంతా వర్షాలు లేవు. ఇక్కడ పడ్డాయి అక్కడ లేదు అనేది లేకుండా మొత్తం రాష్ట్రమంతా వర్షాలు లేవు. మా శ్రీకాకుళం జిల్లాకు మగ్గురు మంత్రులూ పంచాయితీరాజ్ చీఫ్ ఇంజనీరుగారు వచ్చి చూచారు. ఎక్కడ చూచినా చెరువులు ఎండిపోయి ఉన్నాయి ఎక్కడా నీరు లేదు. ఇక ఎలక్ట్రిక్ మోటార్సుపైన ఆధారపడినవి ఉన్నాయి వాటికి విద్యుచ్ఛక్తి కొరత లేకుండా చూడాలి. ముఖ్యంగా ఆహారధాన్యాలను అందించే రైతుకు విద్యుచ్ఛక్తి లోటు

లేకుండా చేయమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా జిల్లాలో సన్నకారు రైతుల స్కీము అని పెట్టారు. అది 5 తాలూకాలలో మాత్రమే పెట్టారు. మిగిలిన తాలూకాలకు సన్నకారు రైతుల పథకం లేదు. మేము కో-ఆపరేటివ్ వాళ్ళను అడిగితే కలెక్టరుగారిని అడగండని అంటున్నారు మేము జిల్లాలో వున్నంతకాలం వాళ్ళ దగ్గరకు వీళ్ళ దగ్గరకు వెళ్లడమే జరుగుతున్నది. వర్షాలు లేనప్పుడు మాన్యూరు బస్తాలు ఇస్తామంటే అవి రైతులు ఏమి చేసుకుంటారు. సన్నకారు రైతుల విషయంలో అలా జరుగుతున్నది. సన్నకారు రైతులు కానివారు మహా పాపాత్ములు అయిపోయారు. 5 ఎకరాలకంటె ఎక్కువ ఉన్న రైతులకు బ్యాంకులు అప్పు ఇవ్వడం లేదు. గవర్నమెంటువారు ఐ. ఎమ్. ఎన్ లోన్లు ఇస్తున్నారు. అది ఇవ్వడంలేదు. ఎక్కడికి వెళ్ళినా ఎవ్వరూ అప్పులు ఇవ్వడంలేదు. అందుచేత రైతులు చాలా బాధపడుతున్నారు. తరువాత బోసిన విత్తనాలు, నార్లు అన్నీ మాడిపోయాయి. రేపు ఏమైనా భగవంతుడు దయదలిస్తే రైతులకు విత్తనాలు ఇవ్వడానికి ప్రభుత్వం రెడీగా ఉంచాలి. వర్షం ఎప్పుడు పడితె అప్పుడు విత్తనాలు రైతులకు సప్లయి చేయాలి ఏ బావుల క్రిందో రాత్రింబవళ్ళు కష్టపడి వ్యవసాయం చేసుకున్నవారు మాన్యూర్ను కోరినట్లయితే వెంటనే వారికి సప్లయి చేయించాలని తమద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. మా నియోజకవర్గాలలో లల్లిదండ్రి లేని శిశువులలాంటి కొన్ని ఏరియాలు ఉన్నాయి. మేము కొన్ని ముఖ్యమైన విషయాలు అడుగుతూ ఉంటాము ఒక చానల్ విషయంలో 10 గ్రామాలనుంచి రైతులు వెళ్ళి స్వయంగా బాగుచేసి వచ్చారు, కొంచెము నీళ్లు తెచ్చుకోవచ్చన్న ఆశతో. వాళ్ళు బాగు చేసిన వెంటనే పి. డబ్ల్యు. డి. వారు 7 వేల రూపాయలు శాంక్షను చేసామని అన్నారు. అది పూడిపించడానికో ఎందుకో మాకు తెలియదు. తరువాత క్రాష్ ప్రోగ్రామ్ పనులకు కలెక్టరుగారు మమ్ములను పిలిచి కొన్ని పనుల లిస్టు ఇమ్మని అన్నారు. లిస్టు ఇచ్చాము. మేము ఇచ్చిన లిస్టులోని ఒక్క పనికూడా కనిపించలేదు. కొంత మంది కాంట్రాక్టర్సు చెప్పిన పనులే అక్కడ కనిపిస్తున్నాయి. ఇవన్నీ తమద్వారా ప్రభుత్వానికి విన్నవించుకొంటున్నాను వ్యవసాయ కూలీలు పనులు లేక చాలా బాధపడుతున్నారు. కాబట్టి కరువు పనులను ఎక్కువగా ప్రారంభించాలని మనవి చేస్తున్నాను. ఇంటికి నిప్పు అంటుకున్న తరువాత నుయ్యి త్రవ్వినట్లుగా ఇప్పుడు శాంక్షను చేసి జనవరిలో ఇస్తామని కాకుండా రేపటినుంచే అర్జంటుగా డబ్బు పంపించి అది వ్యవసాయ కూలీలకు అందేట్లు చూడాలని మనవిచేస్తున్నాను. కూలీలకు కనీస కూలీ గిట్టుబాటు అయ్యేట్లు చేయాలని తమద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తూ నాకు ఈ అవకాశం యిచ్చినందుకు తమకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. నారాయణరెడ్డి (పెనుకొండ) :—అధ్యక్ష, కరువు విషయంగురించి చాలామంది సభ్యులు మాట్లాడారు, మన ప్రభుత్వం ఇచ్చిన స్టేటుమెంటులో రాయల సీమలో 61% వర్షపాతం ఉందని ఉంది. అయితే మే నెలలో వచ్చిన వర్షం ఏమో పేద్యం చేసుకొనడానికి రైతుకు ఒక పదును అయినా రెండు పదునులు అయినా వస్తే సరిపోతుంది. ఒకేసారి 4, 5 పదునులు రావడం తరువాత వర్షం రాకుండా పోవడంవల్ల రైతుకు లాభంలేదు. రైతులు డబ్బు వెచ్చించి విత్తనాలు వేసినారు. ఇప్పుడు అవి అన్నీ సర్వనాశనం అయినాయి. అక్కడ ఎలాంటి పంట పండే

అవకాశం లేదు ఇప్పుడు. కాబట్టి లెక్కలలో 61% వర్షపాతం ఉందనే దృష్టితో ఆ ప్రాంతాన్ని చూడకూడదు. రెండు నెలలనుంచి వర్షాలు లేకుండా ఉండడంవల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారనే విధంగా యోచన చేయాలని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ క్షామం అంటే తీవ్రమైనది. ఇది సాధారణమైన క్షామం కాదు. అదే విధంగా ఇంకోనెల, రెండునెలలు వర్షం లేకుండా ఉంటే ఆకలి చావులుకూడా సంభవించవచ్చునేమోననే పరిస్థితి ఉంది. ఇప్పుడు బాగా యోచనచేసి పెద్ద పెద్ద ప్రాజక్టులు, పెద్ద పెద్ద బ్రిడ్జెస్ ఇటువంటివన్నీ ఒక సంవత్సరంపాటు వాయిదా వేసి వాటికి ఒక సంవత్సరానికి ఖర్చుపెట్టదలచుకున్న డబ్బు అంతా కూడా ఇటు డైవర్టు చేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా ఇటువైపు డైవర్టు చేసి ప్రతి గ్రామంలో ఎక్కడెక్కడయితే మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉంటాయో ఆ చెరువులలో కమ్యూనిటీ ఇరిగేషను వెల్పు త్రవ్వించడం, చెరువులు లేనిచోట ప్రతి గ్రామానికి ఒక బావిని త్రవ్వించడం ఇటువంటివి చేస్తూ రైతులకు తోడ్పడవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. 10 సంవత్సరాలలో ఫలాన్ని యిచ్చేటటువంటి ప్రాజెక్టులను కాని, బ్రిడ్జిలను కాని వాయిదావేస్తే మునిగిపోయిందేమీ లేదు. ఇప్పుడు కరువుకాటకాలకు చాలా తీవ్రంగా గురిఅయినారు కాబట్టి వాటిని వాయిదా వేసుకొని ప్రతి చెరువు కూడా రిపేర్ చేయించి, ప్రతి చోటకూడా ఒక బావి త్రవ్వించాలి. ఒకవేళ తాత్కాలికంగా బావులలో నీళ్లు లేకుండా పోవచ్చు. 3, 4 సంవత్సరాలు సరిగ్గా వర్షాలు కురిస్తే ఆ భూమికి చదును ఏర్పడి బావులనిండా నీళ్లు ఉండి, చెరువుల నిండా నీళ్లు ఉండి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. కాబట్టి ప్రభుత్వం యోచించి ఆ పనులు చేయడానికి సిద్ధపడాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వంవారు కరువు పనులు ప్రారంభిస్తారు. అది మంచి యోచనే. పనులన్నీ సమితులకు, జిల్లా పరిషత్తులకు అలాట్ చేసారు. వారు ఏమో స్పాన్సార్ చేసి ఏర్పాటు చేయడం, ప్రతి సర్పించి ఏవో పనులు తీసుకొనడం ఈ డబ్బు అంతా సక్రమంగా వినియోగం కాకపోవడం జరుగుతున్నది కాబట్టి ఆ విషయాలను మాత్రం తీవ్రంగా యోచన చేయాలి 10, 15 వేల రూపాయలు ఒక పనిపైన కేటాయిస్తే 3, 4 వేల రూపాయల పని మాత్రం చేసి మొత్తం డబ్బు అంతాకూడా బిల్లు చేసి తీసుకొంటున్నారు. ప్రెసిడెంటు తన బంధువు అనో, బావమరది అనో ఇటువంటి ఉద్దేశాలతో 10 యూనిట్సు పని చేయడం 40, 50 యూనిట్సుకు బిల్లులు కావడం ఇటువంటి దుర్వారాలుగా పోయి కరువుకాటకాలకు ప్రజలకు ఉద్దేశించినటువంటి డబ్బు పూర్తిగా వినియోగం కాకుండా పోతున్నది. కాబట్టి సక్రమంగా అజమాయిషి చేయిస్తూ ప్రభుత్వమే ఆ పనులన్నీ చేపట్టి కూలీలకు కనీస కూలీని మగవాళ్ళకు రూ. 2 లు, ఆడవాళ్ళకు 1.50 పైసలు ఉండేట్లు చూడాలని కోరుతున్నాను. కరువుకాటకాలవల్ల ముసలివాళ్ళు, పిల్లలు చాలా బాధపడుతున్నారు. వారికి చాలా కష్టముగా ఉంటున్నది. కాబట్టి ప్రతి పల్లెకు ఒక గంజి కేంద్రం కనీసం ముసలివాళ్ళకు, పిల్లలకు అయినా ఏర్పాటు చేసి దానిద్వారా వారిని కూడా రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. సక్రమంగా ఈ పనులన్నీ నిర్వర్తించడం, ఈ గంజి కేంద్రాలను ఏర్పాటు చేయడం ఇటువంటివి చేసి బీద ప్రజానీకానికి తోడ్పడవలసిందిగా నేను మనవిచేసుకొంటూ విరమిస్తున్నాను.

శ్రీ వై. వెంకట్రావు (పేమూరు) —అధ్యక్షా, ఆంధ్రదేశం యే మూల చూసినా కరువు పరిస్థితులు యేర్పడినవి కొన్ని ప్రదేశాలలో తాగడానికి నీళ్ళు కూడా దొరకని విలయతాండవం చేస్తూ ఉంది. హృదయవిదారకమైన దృశ్యాలు కనబడుతూ ఉన్నాయి రోడ్డున పోతూ చూస్తూ ఉంటే వేసిన పైర్లు మాడిపోతున్నాయి, నారుగొడ్లు యెండిపోతున్నాయి, పొలాలు బీట్లవారి పోతున్నాయి మనుష్యులకు ఆహారం కొరత, పశుగ్రాసం కొరత యీ కొరతలతో చాలా బాధపడుతూ ఉన్నారు. ముఖ్యంగా యీ ఆంధ్రరాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో మరీ వెనుకబడిన ప్రాంతాలలో కేవలం వర్షంమీద ఆధారపడే ప్రాంతాలు యెక్కువగా ఉండవచ్చును కాని డెల్టా ప్రాంతం బాగా ఉందని అనుకోవడం చాలా పొరపాటు 1969 మేలో విపరీతమైన వర్షాలు వచ్చినవి. అక్టోబరులో వర్షాలు వచ్చినవి. అధిక వర్షాలవల్ల, వరదలవల్ల రైతాంగం యెంతో బుణపడి ఉన్నారు. గత సంవత్సరం కరువు పరిస్థితులు యేర్పడినవి. తిరిగి యీ సంవత్సరం కరువు పరిస్థితులు యేర్పడినవి ఇట్లా అతివృష్టివల్ల అనావృష్టి ప్రకృతి వైపరీత్యాలవల్ల రైతాంగం కృంగి కృశించి పోయారు. అంతేకాదు వ్యవసాయ కూలీల పరిస్థితి చూస్తే యివి లీన్‌మత్స్ అని చెప్పుకోవాలి ఇక రాబోయే కాలం మరీ గడ్డు రోజులు. ఈ పరిస్థితులు ఎదుర్కొనడం యెట్లాగ అని రైతాంగం ఆందోళన చెందుతున్నారు ఫెయిర్ పైసిస్ పాస్స్ ఓపెన్ చేస్తామని చెబుతూ ఉన్నారు. మిత్రులు భాగారెడ్డిగారు చెప్పినట్లు అవి బస్తీలకు దక్కుతాయి కాని పల్లె ప్రజలకు దక్కడంలేదు మాకు యిచ్చిన నోట్‌లో 70 పర్సెంటు గ్రామాలకు ఫెయిర్ పైసిస్ పాస్స్ యిచ్చామని చెప్పారు కాని యే గ్రామానికి పోయినా మాకు ఫెయిర్ పైసిస్ పాస్స్ యెక్కడా కనబడడంలేదు. ఒకవేళ కనబడినా ఫెయిర్ పైసిస్ పాస్స్ అని వ్రాసి ఉండేకాని అందులో సరుకులేదు, అమ్మేవారు అంత సన్నా లేరు గ్రామాలలో బియ్యంకాని పంచదారకాని అపూర్వం అయినాయని చెప్పవచ్చును. ఇటువంటి పరిస్థితులలో గ్రామాలను కూడా దృష్టిలో పెట్టుకొని అక్కడి వారికి బియ్యం పంచదార సబ్సిడైజ్డు రేటుకు సరఫరాచేసే ప్రయత్నం కూడా చేయాలని మనవిచేస్తున్నాను ఇక డిస్ట్రిక్టు తక్కావి లోన్స్ కూడా గ్రాంట్ చేయాలి ఇదివరకు యిచ్చిన డిస్ట్రిక్టు తక్కావి లోన్స్, ఐ ఎమ్ ఎస్. లోన్స్ అట్లాగే లాండ్ ఎరియర్స్ యివన్నీ కూడా వెంటనే వసూలు చేయడం ఆపివేయాలని కోరుతున్నాను. ఇక్కడ యేదో ఆదేశాలు యిచ్చాము అంటున్నారు అక్కడ కలక్టర్ వెంబడిపడుతూ ఉన్నారు అక్కడవారిని హెరాస్ చేస్తున్నారు పాయింట్ ఆఫ్ హెరాస్‌మెంట్ తక్కువ యేమీకాదు. బ్యాంకులు బాగా డబ్బులు యిస్తున్నాయి అన్నారు. బ్యాంకులకు వెడితే వాళ్లు ఒక పద్ధతి పెట్టాలి. విలేజ్ ఎడాప్షన్ స్కీము అని తాలూకాకు 3 గ్రామాలో, 4 గ్రామాలో తీసుకొని అనికూడా 10 మైళ్లు లోపల ఉన్నవే తీసుకొని, రోడ్డు ప్రక్కన గ్రామాలు తీసుకొని ఆ గ్రామాల వారికి యిస్తున్నారు. అది చాలా కష్టం. ఏవో కొద్ది గ్రామాలు తీసుకుంటే మిగిలిన గ్రామాలు యేమి కావాలి? అక్కడకు పోతే మీకు ఇ. సి. ఉందా అని అడుగుతున్నారు. ఈ విధంగా రైతాంగం అంతా యిబ్బందిపడుతూ ఉన్నారు, అధికోత్పత్తి సాధిస్తామనుకున్న

రోజులలో ఉత్పత్తి దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయి. ఎండిపోయిన నారుదొడ్లు ఉన్నాయి. రైతులకు ఫెర్టిలైజర్స్ యివ్వమనండి, మేలురకం విత్తనాలు యివ్వమనండి, సస్యరక్షణకోసం పెస్టిసైడ్స్ యివ్వమనండి ఇవన్నీ త్వరితగతిని లోన్స్ యిప్పించే యేర్పాటుచేస్తే కొంతవరకు అభివృద్ధికి అవకాశంఉంటుంది. మా డెల్టాప్రాంతాలకు పోయివచ్చినాను. లేవెండర్స్ అంతా బాధపడుతున్నారు. పైన పేసిన నార్లుకు కాసినీ కూసినీ నీళ్లు వస్తే పైచాళ్లు తీసుకుంటున్నారు దిగువ వారికి రావడంలేదు. ఈ పై పొలాలు బీట్లవారిపోతున్నాయి నీళ్లు చాలక దిగువ పొలాలలో యింతవరకు సాగే కాలేదు. నారుదొడ్లు అన్నీకూడా యెండి పోతున్నాయి. దీనికి రెండున్నర కోట్ల రూ లు యిచ్చారు అంటున్నారు. అది మీగర్ అలాట్‌మెంట్ మనరిక్లైమేషన్‌కు, అలాట్‌మెంటుకు చాలా గేప్ ఉన్నది. మినిస్టర్‌గారు చీఫ్ మినిస్టర్‌గారు సెంట్రల్ గవర్నమెంటును యింకా అసిస్టెన్స్ కావాలని వత్తిడిచేసి యెక్కువ డబ్బు తీసుకురావలసిన బాధ్యత ఉన్నదని మనవిచేస్తున్నాను. తర్వాత రిగ్స్ విషయం ఉంది. చాలా గ్రామాలలో త్రాగడానికి నీరులేదు ఆగ్రో యిండస్ట్రీస్ రిగ్స్ కొన్ని ఉన్నాయి అవి యే విధంగా పనిచేస్తున్నాయో మనకు యేమీ అర్థం కావడంలేదు మొత్తం 15 రిగ్స్ పనిచేస్తున్నాయని చెబుతున్నారు కొన్నిచోట్ల ఉన్న వెల్స్‌ను లోతు చేయడం అవసరం. అట్లాగే కొన్నిచోట్ల ఫిల్టర్ పాయింట్స్ వేయడం అవసరం. ఇవన్నికూడా వెంటనే కొద్ది డబ్బుతో సత్వలితాలు యెక్కువగా కలిగేచోట్ల యిటు వంటి పనులు చేపట్టాలని కోరుతున్నాను ఇంక ఎలక్ట్రిసిటీ విషయం ఉంది చాలాచోట్ల వర్షాలు లేనందువల్ల బావులలో నీళ్లు లేవు బావులలో నీళ్లు లేక పోవడం వల్ల ఎలక్ట్రిసిటీ కూడా వాడుకోవడంలేదు ఎలక్ట్రిసిటీ వాడుకోనిచోట కూడా ఎ ఎమ్. జి. కలక్టు చేస్తున్నారు. ఇటువంటిచోట రైతుతప్పు యేమియూ లేదు. కాబట్టి ఆ యాన్యువల్ మినిమమ్ గ్యారంటీ వేవ్ చేసి రైతుకు తోడ్పడాలని, సహాయ కార్యక్రమాలను వెనువెంటనే చేపట్టి త్వరితగతిని వార్ ఫుటింగ్ మీద పూర్తిచేసి ఆ విధంగా సహాయపడితే కొంత వారికి రక్షణ కల్గించినవారము అవుతాము కాని లేకపోతే లేదని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ ఎ అప్పనదొర :—ప్రభుత్వంవారు మనకు యిచ్చినటువంటి నివేదికను బట్టి చూస్తే రాష్ట్రంలో ఉన్నటువంటి కరువు పరిస్థితులను గురించి వేరే చెప్పవసరం లేదు ప్రభుత్వానికి కూడా ఒక విధమైన ఆమేవన ఉన్నదే కాని అ ఆవేదనకు సరిపడినటువంటి కృషికాని, వారు చేస్తున్నటువంటి కృషి చాలదని నేను మనవిచేస్తున్నాను ఇక్కడ ఇంతమంది చెప్పినప్పుడు కూడా మనకు గత మార్చి దగ్గర నుంచి ఈ తాగే నీటి కొరత అందరూ వింటూనే ఉన్నాము ఈ రిగ్స్ గురించి నాకు ఉన్నటువంటి అనుభవం చెబుతాను ఈ రిగ్స్ సక్రమంగా పని చేయడం లేదు 1970-71 సం లో కరువు పనులకు మాకు శాంక్షన్ చేసినటువంటి రిగ్స్ నేటి వరకు కూడా పని చేయడంలేదు. తర్వాత 1971-72 సం లో కరువు పనులకు మాకు రిగ్స్, రెండు బోర్ వెల్స్ శాంక్షన్ చేశారు. ఆ పనులు యిప్పటికి కూడా జరుగలేదు అప్పటికి కూడా కలక్టర్‌గారికి డి ఓ లెటర్ వ్రాస్తే ఆ రిగ్‌లు యింకా మరమ్మత్తులో ఉన్నాయని వాటి మైంటెనెన్స్ జాగాలేదని

అవి వచ్చిన తర్వాత పని చేయిస్తానని వారు నాకు రిప్లయి యిచ్చారు అందుచేత వాటికి ఎలాట్ చేసినటువంటి డబ్బు ఉన్నదో లేక లేప్స్ అయిపోయిందో నాకు తెలియలేదు ఈ మైంటెనెన్స్ అయితేనేమి యీ రిగ్స్ తాలూకు కార్యక్రమం సక్రమంగా ఉండేటట్లు చూడాలని తమ ద్వారా వారికి మనవిచేసుకుంటున్నాను, అంతేకాకుండా ఈ వాటర్ సప్లయి స్కీమ్స్, ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి గ్రామాలకు లేదు అనేటటువంటిది శాంక్షన్ అయినటువంటి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము తీసుకోవడం లేదనే ఒక విధమైన ఆపేక్షన మన సభ్యుల నుంచి కనబడుతున్నది కాబట్టి ప్రభుత్వం ఒక వాటర్ బోర్డును స్టార్టుచేసి దానిని ఎలక్ట్రిసిటీ బోర్డు క్రింద ఒక కార్యక్రమాన్ని యేర్పాటుచేసుకొని ప్రతి పల్లెకు కనీసం నీరు తాగేదానికి నీరు ఉండేటట్లుగా ఒక వాటర్ బోర్డు యేర్పాటుచేసి దానికి ఒక బిల్లు చేయాలని కోరుతున్నాను. ఇక వ్యవసాయానికి సంబంధించి విత్తనాలు లేవు. కాబట్టి విత్తనాలు యేర్పాటుచేసి వాటికి తగినటువంటి ఎరువులు సక్రమంగా యేర్పాటుచేసి దేవుడు అనుగ్రహించి వాతావరణంమారి వర్షాలు పడినట్లయితే రైతులు మరల విత్తనాలు వారికి యిచ్చే యేర్పాటు చేసే అవకాశం ఉండాలని చెబుతున్నాను, తర్వాత ఈ కరువు పనుల గురించి ఒక స్టేట్ మెంటు యిచ్చారు. జూన్ వరకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నడుపుతున్నదని—అది మా జిల్లాకు సంబంధించినంతవరకు కేవలం అబద్ధమని నేను ఘంటాపదంగా చెప్పగలను, ఎందుచేతనంటే అక్కడ ప్రభుత్వం ఎలాట్ మెంట్సు లేవని చెప్పి ఏప్రియల్ నెలలోనే ఆ కరువు పనులు ఆపివేయడం, 8 లక్షలు రూ లు తాలూకు బిల్లులు క్రిందటి సంవత్సరం పనిచేసినటువంటి బిల్లులు యింకా బకాయి పెట్టడం కూడా కలక్టర్ గారు మాకు చెప్పి ఉన్నారు. దానిని జూన్ దాకా కార్యక్రమం యేర్పాటు చేశామని చెబితే అది చాలా అన్యాయం మీరు యిచ్చినటువంటి ఒక కోటి రూ.లు జిల్లాలవారీగా పంచినట్లయితే ఈ కరువు పనుల క్రింద క్రిందటి సంవత్సరం యిచ్చినటువంటి బిల్లులకే సరిపోతుంది పైగా రెండున్నర కోట్ల రూ.లు సెంట్రల్ గవర్నమెంటు యిచ్చిందని దానిని బట్టి మనము కార్యక్రమం యేర్పాటు చేసుకుంటున్నామని, సెంట్రల్ గవర్నమెంటు టీమ్ ఒకటి వస్తుందని వారు చెబుతూ వచ్చారు అది సరియైన పద్ధతి కాదు ఎందుచేతనంటే ఈ రోజున రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితిని మీరు అంచనా వేసుకోలేదన్న మాట. అందుచేత మనకు యెన్ని కోట్లు కావాలో ఒక ఇదమిద్ధమైన కార్యక్రమం యేర్పాటు చేసుకొని దానికి సరియైనటువంటి వత్తిడిని సెంట్రల్ గవర్నమెంటు నుంచి తీసుకువచ్చి ఆ కార్యక్రమం సక్రమంగా క్రియారూపంలో పెట్టవలసిందిపోయి రెండున్నర కోట్ల రూపాయలు యిచ్చారు. ఇంకా ఆ సెంట్రల్ గవర్నమెంటు నుంచి తగినటువంటి దానికి ప్రయత్నం చేస్తున్నామంటే అది చాలా విచారించవలసిన విషయం అని మనవిచేస్తున్నాను ఇకపోతే ఈ ఫెయిర్ ప్రైస్ గురించి ఇప్పుడే మన సోదరుడు చెప్పినట్లుగా పది బస్తాలు బియ్యం విశాఖపట్టణంలో విడిపించికొని యెలమంచిలి ఫెయిర్ ప్రైస్ షాప్‌లో అమ్మమంటే దానికన్నా తెలివితక్కువ తనం మరొకటి ఉన్నదా అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఈ ఫెయిర్ ప్రైస్ షాప్స్‌లో కూడా ఈ గవర్నమెంటు తాలూకు ప్రొక్యూర్‌మెంటు

డిపార్టుమెంటులో ఒకటి ఉన్నది వారు యేమి చేస్తారంటే ఈ ధాన్యంతో పాటు చోళ్లు కూడా అమ్మమనడం ఒక్కొక్కప్పుడు కలదు అది సరియైన పద్ధతి కాదు మనకు నెలకు 28 టన్నుల చొప్పున నాలుగు మాసములకు యివ్వడానికి యేర్పాటు చేశామని ఈ నివేదికలో ఉన్నది. కలక్టర్లు వారిసిన దానికై నా ఫేయిర్ ప్రైస్ షాప్స్‌కు ఆ క్వాంటిటీని, క్వాలిటీని అందచేయాలని కోరుతున్నాను. ఇటువంటి కార్యక్రమాలు చేస్తేనే కరువు పరిస్థితిని ఎదుర్కొనడానికి సాధ్యం అవుతుంది కాని, ఫార్ వాంట్ ఆఫ్ క్వాంటిటీ అవైలబిల్టీ ఆఫ్ క్వాంటిటీ వరకే మేము పంచుతామంటే అది కళ్లు తుడవడమే తప్ప ఈ కరువు పరిస్థితిని మనము ఎదుర్కొనడం లేదని మన నిస్సహాయత రుజువు అవుతుందని మనవిచేస్తున్నాను పరిస్థితిని దృష్టిలో పెట్టుకోవాలి తప్ప దీనిని ఒక వ్యాపారం లాగా నా దగ్గర ఉన్నదే యిస్తానంటే ఆది చాలా విచారించ వలసిన విషయం. ఈ అకేషన్‌కు ప్రభుత్వం, ప్రభుత్వం తాలూకు యంత్రాంగం రైజ్ కావాలని ప్రజల యొక్క కాన్ఫిడెన్స్‌ను గెయిన్ చేయాలని తగిన కృషి చేయాలని తమ ద్వారా హృదయపూర్వకంగా ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి రామశర్మ (దేవరకొండ).— అధ్యక్షా! ఈనాడు మనం స్వతంత్ర దిన రజతోత్సవాలు పట్టణాలలో వైభవంగా జరిగినా గ్రామాలలో చూస్తే ప్రజల యొక్క కడుపు మంటలతో కంటినీటితో ఇవి జరుగుతున్నాయిగాని సంతోష పూర్వకంగా జరగడంలేదు నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ నీరు పారేటటు వంటి మిరియాలగూడ, హుజూర్ నగర్ ప్రాంతం తప్ప మిగతా మెట్టప్రాంతము అంతా కూడా కరువుకు గురిఅయింది. ఎక్కడచూసినా వర్షాలులేవు వేసిన పైరులు అన్ని కూడ నష్టం అయ్యాయి ఆముదపు పైరులు బొంత పురుగు తిని పోయింది. దేవరకొండ తాలూకాలోని ప్రాజెక్టుక్రింద 12 వేల ఎకరాలకు జులై 15 వ తేదీ నీరు ఇచ్చారు ఆగస్టు 15 వ తేదీనాటికి ఈ చెరువులో ఉన్న నీరు అయిపోయింది. 12 వేల ఎకరాలకు అవసరమని పోసిన నారులు అన్నీ కూడా ఎండిపోతూఉన్నాయి. పరిస్థితి తీవ్రమైన దశకు చేరుకున్నది. గత 2, 3 సంవత్సరాలుగా కరువు బాధ తిరిగి మళ్ళీ ఈ సంవత్సరం కూడా వర్షాభావంతో ఏర్పడిన కరువు పరిస్థితి చూస్తే అసలు ఈ గ్రామాలలో అనేక ఇళ్లు తాళాలు వేసి జనం అంతా వలసవెళ్ళే పరిస్థితి ఏర్పడింది అందువల్ల ఇంత తీవ్రమైనటువంటి పరిస్థితులు ఉన్న సందర్భములో జిల్లా కలెక్టరుగారు 12వ తేదీన దేవరకొండ వచ్చి ఈ డెండే ప్రాంతం గ్రామాలు టూరు చేశారుగాని, ఉదాహరణకు కందుకూరు అనే గ్రామానికి వెళ్ళి అక్కడ కమ్యూనిటి వెల్స్ చూసి అక్కడ ఉన్న రైతులు అక్కడ ఉన్న గ్రామాధికారి చెరువు క్రింద ఉండే పైరులు అన్నీ ఎండిపోయినాయని చెప్పుకుందామని నిలబడినా కూడా జీపును ఆపకుండా వెళ్ళిపోయారు. ఇంత తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్న తరుణంలో కలెక్టరుగారు ఆ గ్రామం వెళ్ళినప్పుడు ఆ రైతులు అక్కడ ఆయనతో చెప్పుకోవాలని నిలబడిఉంటే కనీసం వారి మాటలు వినేస్థితిలో అధికారులు లేరు మరి ఇలాంటి స్థితిలో అధికారులు ఉంటే మనం ఇక్కడ చర్చించుకునే చర్చలకుగాని మనం తీసుకునే నిర్ణయాలుగాని అమలుజరుగుతాయా అనే అనుమానం ఈనాడు స్పష్టంగా కనబడుతోంది. ఇప్పటికి మూడుసార్లు ఈ కరువు సమస్యపైన

చర్చించాము పోయినసారి అసెంబ్లీ ఆఖరురోజున కోటి రూపాయలు విడుదల చేస్తున్నామని మినిస్టర్ గారు స్టేట్ మెంటు ఇచ్చారు కాని ఈనాడు కలెక్టర్లను అడిగితే ఇంతవరకూ మాకు డబ్బు రాలేదని అంటున్నారు ఇప్పటివరకు ఏ కరువు పనీ కూడా ప్రారంభించలేదు. అక్కడ ఉన్న జనం ఏమి తినాలి? ఏమి పని చేయాలి? వారు బ్రతకాలా వద్దా అనే విషయం మనముందు ఉంది. పశువులకు మేతలేదు. భూమి మీద గడ్డి దొరకడంలేదు వేలాది పశువులు చనిపోతూ ఉన్నాయి. జిల్లా కలెక్టర్లు ఈ కరువు పరిస్థితి ప్రభుత్వం దృష్టికి తెచ్చి ప్రభుత్వం వెంటనే కదిలి యుద్ధరంగంలోని సైనికుడిలా పనిచేయాలి. మనం అసెంబ్లీలో కూర్చొని నెలలతరబడి చర్చలు సాగిస్తే ఒకవైపు అక్కడ గ్రామాలకు గ్రామాలు సర్వనాశనం అయి వేలాది పశువులు చనిపోతూ ఉంటే రేపు వారు వ్యవసాయము ఎట్లా జరుపుకోవాలి? పెద రైతాంగానికి మళ్ళీ పశువులు కొనుక్కోవాలంటే చాలా కష్టం ఈ సందర్భంలో మనం తగిన శ్రద్ధ తీసుకోకపోతే మనం ప్రజలకు ఉమాపణ చెప్పుకోవలసిన పరిస్థితి కూడా ఏర్పడుతుందని నేను హెచ్చరిస్తున్నాను. దేవరకొండ ప్రాంతం కరువు ప్రాంతంగా సెంట్రల్ గవర్నమెంటు ఒక 82 లక్షలు రూపాయలు కేటాయించినట్లు ఇంతకుపూర్వం బడ్జెటులో చెప్పారు కాని ఈ 81 లక్షల రూపాయలు ఇంతవరకు విడుదలకాలేదు. అధికారులు ప్రభుత్వం దగ్గరకు ప్రతిపాదనలు పంపారు వెంటనే డబ్బు విడుదల చేస్తే కనీసం ఆ పనులకు అయినా ప్రారంభం అయి అక్కడ ఉన్న జనానికి కూడు దొరికేది ఆహార ధాన్యాల సరఫరా పరిస్థితి చూస్తే దుకాణాలు పెట్టామని ఇక్కడ నుంచి తాలూకాల మీద రిపోర్టులు ఇస్తారు. గ్రామాలకు పోతే దుకాణాలు లేవు దుకాణాలలో బియ్యం లేవు. తహశీల్ దారులు మిల్లర్లకు ఉత్తరాలు వ్రాస్తారు ఆ మిల్లర్లు మా దగ్గర బియ్యం లేవని చెబుతారు మొన్ననే సివిల్ సప్లయిస్ తహశీల్ దారు దేవరకొండకు వచ్చారు. ఆయన మిల్లు దగ్గరకు వెళ్ళగానే మిల్లు ఓనర్ తలుపు తాళం వేసుకొని పరారి అయినాడు. తహశీల్ దారు నిస్సహాయస్థితిలో ఉన్నారు గాని పోలీసులను పిలిపించి అతనిని అరెస్టు చేసి లేకపోతే ఆ మిల్లు తాళాలు పగలగొట్టి అయినా స్టాకు ఎంత ఉంది అని చూసిన పాపాన పోలేదు ఇంత నిస్సహాయస్థితిలో ప్రభుత్వ అధికారులు ఉంటే రేపు కరువును ఎల్లా ఎదుర్కొంటారు మొత్తం జిల్లా అంతా కరువుకు గురిఅయింది కాబట్టి పునాస శిస్తులు, ఖరీఫ్ శిస్తులు రద్దు చేయడం తక్కావి బకాయిలను, సహకార సంఘాల అప్పులను వసూళ్లను వాయిదా వేయాలి. మేకలను మేపుకునేదానికి వసూలుచేసే పుల్లరి కూడా ఆపుచేయించాలి. బావులలో నీరులేక పొలాలు అన్నీ ఎండిపోతున్నాయి. విద్యుచ్ఛక్తి మినిమమ్ చార్జెస్‌ను కూడా ఆపుచేసి ఎంత కాలుతుందో అంతే తీసుకోవాలి. మా తాలూకాలో 64 రిగ్గులు వేశారు. 40 చెడిపోయాయి. 24 మాత్రమే పని చేస్తున్నాయి. అందువల్ల రిగ్గులను అదనంగా పంపించాలి చెడిపోయిన రిగ్గులను బాగుచేయించాలి. మంచినీటి కరువును త్వరగా నివారించాలి.

(శ్రీ బి పుల్లారెడ్డి :—అధ్యక్షా! నల్గొండ జిల్లాలో భువనగిరి తాలూకాలో మా ప్రాంతం వరుసగా ౬ సంవత్సరాల నుంచి కరువుతో బాధపడుతూ చాలమంది ప్రజలు తండోపతండాలుగా వలసపోతున్నారు. అది ఇంతకు ముందు మేము

మీద్వారా ప్రభుత్వానికి చెప్పాము అదేవిధంగా ఇప్పటికీ శిస్తుబకాయిలు వసూలు చేస్తూ ఇంటిముందర కూర్చొని ఒక మనిషిని పెట్టి ఒకటే డప్పు ఒక గంటసేపు కొట్టి తరువాత ఇంటికి తాళాలు వేసి ఎన్నో బ్యాంకులు వసూలుచేస్తూఉన్నాయి. మేము ఈమధ్యన మా ప్రాంతానికి పోయినప్పుడు అయ్యా మీరు శాసన సభ్యులు అయ్యారు. పోయి పంకాల క్రింది కూర్చుంటారు, మా కష్టాలు ఇలా ఉన్నాయి, మీరు ప్రభుత్వం దృష్టికి తేవడంలేదా అని జనం పదేపదే అంటూ మా మాటలు విని, మా కష్టాలు తీర్చలేనప్పుడు మీరు ఈ ప్రాంతం తిరగవలసిన అవసరంలేదు అన్నారు ఆ జనానికి మేము ఏమి చెప్పాలి? అధికార పక్షంలో ఉండి మేము ఏమీచేయలేని పరిస్థితిలో ఉన్నాము ఒకవైపు హరిజనులకు కమ్యూనిటీ వెల్స్ ఇస్తారు. అవి తీయమంటే తీసిన తరువాత సూపర్ వైజర్ తనకు కట్నం ఇవ్వ మంటాడు. ఎక్కడ నుంచి తెచ్చి ఇచ్చేది? ఇంతకుముందు జిల్లాపరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల దృష్టికి మేము తెచ్చినప్పటికీ ఆ సూపర్ వైజర్ల మీద చర్య తీసుకోవడం లేదు. సన్నకారు రైతులకు సహాయం చేస్తామంటున్నాము దున్నేవాడిదే భూమి అంటున్నాము. ఆచరణలోకి వచ్చేప్పటికి సాధ్యం అవడం లేదు అదే విధంగా ఫామిన్ వర్కుస్ ఇస్తాము అది గుత్తదార్లు, ఎగ్జిక్యూటివ్ ఇష్టప్రకారం ఎవరైతే ఇస్తారో వారికే మంజూరుచేస్తూ ఉంటారు అదేవిధంగా 10 వేలజనంఉన్న గ్రామానికి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయిలేదు మిర్యాలగ్రామం ప్రజలుఎన్నోసార్లు ఆ జిల్లా పరిషత్తుకి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు కలెక్టరుకు రిప్రజెంటు చేశారు అయినప్పటికీ 2000 జనాభాయే ఉన్న గ్రామానికి ప్రొటెక్టెడ్ వాటర్ ఇచ్చారు తరువాత అదేవిధంగా కలెక్టరు రెప్రజెంట్ చేశారు, రెండు వేల జనాభా ఉన్నటు వంటి గ్రామాలకు వాటర్ సప్లయి ఇవ్వాలని ఎందుకంటే ఆ ప్రాంతములో పదివేల జనాభా ఉన్నటువంటిచోట నీళ్లులేకుండా బాధపడుతున్నారు ఒక ఎకరా, రెండు ఎకరాలు పొలము చేసుకొని బ్రతికేవారు. వారు ఈ విధంగా పంటలేక బాధపడుతూ ఉంటే, కనీసం వాళ్లకు త్రాగేనీళ్లయినా ఇవ్వకపోతే మన ప్రభుత్వము ఇక ఏమి చేస్తుందని, కనుక వారికి ఆ సదుపాయము కలుగజేయవలెనని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. పి నాగిరెడ్డి (మైదుకూరు):—అధ్యక్షా, మన రాష్ట్రములో కరువుకాటకాలు గురించి అనేకమంది సభ్యులు చాలా విచారకరంగా, బాధాకరంగా ఆందోళనతో మాట్లాడినారు అది సమంజసమైనటువంటిది ఏదో తరుచుగా రాయలసీమకు, తెలంగాణాకు కరువు వచ్చేటటువంటిది, ఈనాడు రాష్ట్రము అంతటా వచ్చింది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడం గురించి ప్రభుత్వము ఆలోచించడం చాలా మంచిది ముఖ్యంగా నూటికి 80 మంది ప్రజానీకము గ్రామాలలో ఉన్నది. ఈ నాడు గ్రామాలమీద ఆధారపడుతున్న మనము వారికి ఒక సేరు గింజలు ఇచ్చిన పాపాన పోలేదు పంటలు లేక, ధాన్యములేక ఈనాడు రైతుల యొక్క పరిస్థితి చాలా హీనంగా ఉన్నది. మామూలుగా గ్రామాలలో ఏమంటే కలిగినటువంటివారికి 10 సేర్లు ఉంటే అందులో ఒక సేరు అయినా బీదలకు ఇస్తారు ఈరోజు రైతు పరిస్థితి చాలా ఆందోళనకరంగా చాలా విచారకరంగా ఉన్నది ఎక్కడ పోయినాకూడా వారి పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. రైతులు

పండించేటటువంటి ధాన్యము కోటానుకోట్లు అదంతా ఎక్కడపోతున్నదో గాని అది ఏమాత్రం ఈనాడు బీదలకు అందడం లేదు. మా రాయలసీమలో ప్రతి సంవత్సరము ఈ కెసి కెనాల్ క్రింద అంతో ఇంతో పండిస్తున్నాము. కరువు రోజులలో కూడ వర్షము పదిరోజులు అటో ఇటో వచ్చినప్పటికి అడ్జస్ట్ చేసుకొనే అవకాశము ఉన్నది కాని ఈనాడు నీరు చాలా పడిపోయింది గనుక చాలా బాధపడుతున్నారు ఏమైనా ప్రభుత్వము బీదవారివల్ల ప్రత్యేక తీసుకొని కొంతభాగానికి అన్యాయము జరుగకుండా, నీరు దుబారాగా పోకుండా సక్రమంగా సప్లయి చేసేటట్లు చేస్తే, కొంతవరకైనా పండుతుంది ఈనాడు రైతు దేశానికి వెన్నెముక అని చెప్పుకొంటున్నప్పుడు, అటువంటి రైతువిషయంలో న్యాయం జరగడంలేదు. వారికి అప్పులు ఇచ్చేవారు లేరు. గ్రామాలలో బీద ప్రజలను రైతు ఆదరించాలి గాని ఈ ప్రభుత్వము ఏమీ చేయలేదు. ఇంతవరకు వారికి ఒక సేరు బియ్యము గాని, ఒక సేరు చక్కెరగాని ఇవ్వడం జరగలేదు రైతులు కోటానుకోట్లు బస్తాలు ధాన్యము పండిస్తున్నప్పటికి అదంతా టవున్సుకే పోతున్నది గాని గ్రామాలలో ఉండేవారికి, బీదప్రజలకు మాత్రము ఏమీ అందించడంలేదు. పట్టణాలలో ఉన్నవారు ఆనందంగానే ఉన్నారు వారికి ఏమీ లోటులేదు మరి గ్రామాలలో ఉన్నటువంటి 80 పర్సెంటు ప్రజలు పరిస్థితి ఏమిటి ? ఈనాడు రైతు లేకపోతె దేశము ఏమవుతుంది ? ఎక్కడ కూడ వారికి వంద రూపాయలు కూడ అప్పు పుట్టడంలేదు బ్యాంకులు అప్పు ఇవ్వడంలేదు. ఏదో కరువు పనులు అంటున్నారు గాని, ఈ పనులవలన కరువు తీరేది కాదు. వారికి నిజంగా ఉపయోగపడేటటువంటి పనులు చేయాలి. మా ఏరియాలో కొన్ని బావులు త్రవ్వుకొనేదానికి, బీదలకు, సన్నకారు రైతులకు గవర్నమెంటు డబ్బు ఇచ్చింది. ఆరు, ఎనిమిదివేలు లేక పదివేలు లోపల సాధారణంగా ఒక బావి అవుతుంది. కాని 25 వేలు, 30 వేల వరకు ఈ బావులకొరకు ఖర్చుపెడుతున్నారు అదే 25 వేలు, 30 వేలు పెడితే ఒక చిన్న ప్రాజెక్టు అవుతుంది మరి ఇంత దుబారా అవుతూఉంటే ఎట్లా రైతు బాగుపడతాడు ? కనుక గవర్నమెంటు చేసేటటువంటి సహాయము సక్రమంగా న్యాయంగా అందుతుందా, వాళ్ళకు ఉపయోగపడుతుందా అనేదికూడ చూడాలి రైతుకు 500 రూపాయలు అప్పుఇస్తే అందులో నూరు, ఇన్నూరు రూపాయలు వాళ్ళు ఖర్చుపెట్టుకొంటేగాని వారికి ఆ అప్పు దొరకదు. ఆ విధంగా ప్రభుత్వము 10 కోట్లు ఖర్చుపెట్టినా రైతుకు అందేదిమాత్రము చాలా తక్కువ. కనుక వెంటనే ఈ తక్కావి లోన్సుగాని, బాంకులోన్సుగాని రైతులకు ఇచ్చి సహాయముచేయకపోతె, నిజంగా రైతు ఏమిచేయలేడు. రైతు ఏమీ చేయకపోతె దేశము ఏమవుతుంది ? కాబట్టి రైతును ఎప్పుడుకూడ గమనించి, వారికి రుణ కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రభుత్వానికి మనవిచేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ పి. చెంచురామయ్య :—అధ్యక్షా, రాష్ట్రంలో కరువు రాక్షసి తాండవ మాడుతున్నది. ముఖ్యంగా మాగాణి ప్రాంతము, డెల్టా భూమి అయినటువంటి నెల్లూరు జిల్లా అయితేనేమి, ఉభయగోదావరి అయితేనేమి నీరులేక నార్లు ఎండిపోతున్నాయంటే, ఇక రాయలసీమ పాంతము, మెట్టపాంతాలు, మా ఉదయగిరి

ప్రాంతముయొక్క పరిస్థితి చెప్పనక్కరలేదు. మొత్తముమీద రాయలసీమలో ఇటువైపు కనిగిరిగాని, మరి కడపగాని ఇవి శాశ్వత కరువునివారణ పథకము కింద చేర్చబడినాయి గాని మా ఉదయగిరి తాలూకా ఈ శాశ్వత కరువునివారణ పథకము క్రింద చేర్చబడలేదు అది శాశ్వత కరువు క్రింద పరికటించి ఉండలేదు. మా ఉదయగిరి ప్రాంతమునుకూడ శాశ్వత కరువు ప్రాంతముగా పరికటించాలని మనవిచేస్తున్నాను ఎందుకంటే అక్కడకూడ ఎప్పుడూ కరువుకు గురి అవుతున్నారు పరిజలు. మా మెట్ట ప్రాంతాలలో ఎక్కువగా అబాండన్డ్ టాంక్సు ఉన్నాయి. చిన్న చిన్న నీటివనరులుకూడ లేవు. అటువంటి చెరువులను మరమ్మత్తు చేసినట్లయితే వాటి కింద 25, 30 వేలు ఎకరాల భూమి సాగులోకి రావడానికి అవకాశము ఉన్నది; తొందరగా సత్ఫలితాలు చేకూరే అవకాశము ఉన్నది అంతేకాకుండా మాతాలూకాలో 66 వ సంవత్సరంనుంచి కొన్ని చిన్న చిన్న నీటివనరులు చేపట్టినారు అవి ఈనాటికీకూడ అసంపూర్తిగా నిలిచిపోయి ఉన్నవి. అవి చేపట్టినట్లయితే పరిజానీకానికి జీవనభృతి ఏర్పడడానికి అవకాశము కలుగుతుంది తరువాత మా తాలూకాలో లక్ష జనాభా ఉంటే, 15 రేషన్ షాపు మాత్రమే ఉన్నాయి అవి ఏ మాత్రము చాలవు పరితి రెండు వేల జనాభాకు ఒక రేషన్ షాపు ఏర్పాటుచేయవలెనని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా మా ప్రాంతములో పశుగాసము చాలా తక్కువగా ఉన్నది ఇంకొక 10, 15 రోజులు ఇదే పరిస్థితి ఉంటే, ఆ తాలూకాలో పరిస్థితి తారుమారవుతుంది. ముఖ్యంగా గొర్రెలకు, మేకలకు మేత లేకుండా ఉన్నది. ఇవి అడవులలో మేయకూడదంటారు కాని ఇటువంటి అత్యవసర పరిస్థితులలో అవి అడవులలో మేయడానికి అవకాశము కల్పించవలసిన అవసరం ఉన్నది. ఆ విధంగా అవకాశము కల్పించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ వీరప్ప.—అధ్యక్షా, ఇపుడు కరువుపచ్చింది ఈపరిస్థితులలో యీకరువు నివారణకు ఏవిధంగా, ఏవిధమైన కల్పధంతో చూడాలి అనే ది ముఖ్యం గా గమనించాలి. ఎప్పుడూవచ్చే కరువుకంటె ఇపుడువచ్చినకరువు చాలాప్రమాదకరంగా చాలా పెద్దస్థాయిలో ఏర్పడింది. ఈకరువునివారణకు ప్రభుత్వంవెంటనే చాలా సీరియస్‌నెస్‌తో ప్రత్యేకంగా కృషి చేయాలని కోరుతున్నాను గత సమావేశంలో రాష్ట్రంలో నీటిఎద్దడిగురించి చర్చించుకొన్నాము. ఎండాకాలంలో నీటిఎద్దడి ఏర్పడింది అని అనుకొని అపుడు రిగ్స్‌సప్లయిచేసి వాటర్ అందిస్తే వర్షాకాలంలో వర్షాలుకురిసి ఆనీటిఎద్దడి పోతుందని రిగ్స్ అవసరం ఉండదని అనుకొన్నాము. కాని, యీ వర్షాకాలంలోకూడ ఎండాకాలంలోని పరిస్థితే అ నీటిఎద్దడియేఉంది. వర్షాలులేవు, వర్షాకాలంవచ్చినా, ఇంతవరకు ఒకచుక్క కూడ వర్షం పడలేదు. ప్రజలకు ఒక గుక్కెడు నీరుకూడ ఇవ్వలేని పరిస్థితిఏర్పడింది అన్నంలేక చనిపోయేపరిస్థితి అట్లాఉన్నప్పటికి కనీసం నీరు లేకుండా చనిపోయే దుర్గతి ఏర్పడకుండాచూడాలి ఇవాళ ప్రజలు నీరు లేక ప్రాణాలతో చెలగాటాలాడే పరిస్థితి ఉందికాబట్టి ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం నిలుపుదలచేసి, ముందు మంచినీటి సరఫరాకు తీవ్రచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మంచినీటి సదుపాయం కలుగజేయకపోతే పశువులు కసాయి మార్కెట్ కు వెళ్ళేపరిస్థితి దాపురిస్తుంది మనుషులు స్మశానవాటికకు పోయే పరిస్థితివస్తుంది. మనదగ్గరవున్న ఫండ్స్అన్నీ ఉపయోగించిగాని, లేదా అప్పులు తీసుకువచ్చిఅయినా యీ కరువునివారణకు కృషిచేయాలి ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టులో రాయలసీమలో మొత్తం 60, 70 పర్సెంట్ వర్షం తక్కువపడిందని ప్రకాశారు. వర్షం తక్కువపడిందని ప్రకాసేబదులు ఎంతవర్షం పడినదో తెలిపితే బాగుండేది. ఇంతవర్షంపడిందని చెబితే ఇంతపంటపండిందని అనుకోవచ్చును అయితే 20, 30 పర్సంటు వర్షంపడితే ఆంతపంట పండుతుందనికాదు కొన్ని అంగుళాల వర్షంపడితే మనం పంటపెట్టటానికి అవకాశంఉంటుందిగాని, ఏదో అర్థఅంగుళం వర్షంపడితే పంట పెట్టుకొనే అవకాశంఉండదు అనంతపూర్ జిల్లాలో ఒక్కచిమకు పడలేదు. పంటలు పెట్టలేదు, అక్కడ మొత్తంమన్ను చూడవలసివుంది. మొన్నమంత్రి శ్రీరామమూర్తిగారు మాప్రాంతంవచ్చారు ఆ ప్రాంతం పరిస్థితి అంతా చూపించాము మా అనంతపురంజిల్లా చివరకు ఎడారిఅయ్యే పరిస్థితిలో ఉన్నాము. శాశ్వతంగా మాకు కరువురాకుండా చేసేమార్గం ఏమి ఇంతవరకు చేయలేదు ఈపరిస్థితులు మీరైనా ముఖ్యమంత్రిగారికి మనవిచేయండి అని అక్కడ ప్రజానాయకులం అందరం వారికి మనవిచేసుకున్నాము మేము ఇచ్చిన మహజరులు వారు ముఖ్యమంత్రిగారికి చెప్పారో లేదో తెలియదు. కదిరి శాలూకాను ముఖ్యమంత్రిగారు పర్యించారు అక్కడ కుంటలుగాని చెరువులుగాని లేనిపరిస్థితివుంది. అది కేవలం వర్షాలమీద ఆధారపడినప్రదేశం. అక్కడిప్రజలు బావులమీద ఆధారపడినవారు ఆబావులు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ఆబావులక్రింద పంటలుపెట్టుకొనే పరిస్థితులు లేవు అందువల్ల రైతులకు పనిపాటలులేవు. కూలీలకు పనులులేవు అసలు మాప్రాంతంలో మామూలు పరిస్థితులలోనే సంవత్సరంలో 4 నెలలుమాత్రమే పనిఉండి, మిగతా 8 నెలలలో పనిలేనిపరిస్థితిఉన్నది ఇపుడు 12 నెలలూ పనిలేదు ఇపుడు వర్షించినా పంట పెట్టుకొనే పరిస్థితిలేదు. ఆగస్టునెలలో మెట్టపైరులు వేసుకొన్నా పండవు, బావులలోకి నీరువస్తే కొంతపంటవెడితే పెట్టుకోవాలితప్ప వెంటనే వర్షించినా లాభంలేదు. ప్రభుత్వం వెంటనే అక్కడ మంచినీటి ఎద్దడి తీర్చాలి. బావులక్రింద విత్తనాలు ఇవ్వటానికి చర్యలు తీసుకోవాలి. వెంటనే కరువుపనులుతీసుకోవాలి. కరువుపనులంటే రోడ్లుతీసుకోవటం కనబడుతున్నది. కరువుపనులక్రింద ఇరిగేషనువర్క్సుకు పెచ్చుప్రాధాన్యంఇచ్చి, చెరువులు, కుంటలు, బావులు, కమ్యూనిటీవెల్స్ ప్రత్వించి ఇరిగేషన్ సోర్సెస్ ఎక్కువచేయాలని మనవిచేస్తున్నాను. కరువు ఉన్నప్పుడు పరపతిలేనప్పుడు మనిషి బ్రతకలేడు. ఇపుడు రైతులకు పరపతి సౌకర్యంలోటు అయినందువల్ల అగ్నిలో పెట్రోలు వేసినట్లు అయింది. ఈ లాండ్‌రిఫారమ్స్, అర్బన్ సీలింగ్సువల్ల ఏమనిషికి ఏపేదరైతుకు అప్పుఇచ్చేదాత కనపడటంలేదు. మనబ్యాంకులనుంచి వారికి ఏవిధమైనఅప్పులు దొరకటంలేదు. వారికి పరపతి సౌకర్యాలు కల్పించాలని నేను పదేపదే మనవిచేసుకొంటున్నాను.

శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్షా, ప్రభుత్వం ఇప్పటికైనా యీ ఆగస్టు మాసానికైనా యీ కరువుకాటకాలగురించి ఒకరిపోర్టు తయారుచేసి మన

ఇచ్చినందుకు సంతోషపడుతున్నాను. సంవత్సరంనుంచి కరువుపరిస్థితులు ఉన్నవని రిప్రజెంట్‌చేస్తే లెక్కలుఇస్తే మేము కలెక్టర్స్‌కు ఆదేశాలిచ్చామని చెప్పుకొంటూ వచ్చారు ఇప్పటికైనా రాష్ట్రంలో కరువుఉన్నదని ప్రభుత్వం గమనించినందుకు సంతోషం వెలిబుచ్చకతప్పదు. ఈకరువు మనకు ప్రతిసంవత్సరం పరిపాటిగా వస్తున్నది. మనకు ఇండిపెండెన్సు వచ్చినతర్వాత, ప్రతి రెండుసంవత్సరాలకు ఒకసంవత్సరం కరువువస్తున్నది. దీనికికారణం మనప్లానింగువిధానంలో లోపమా? ఈ ఎరాడికేషన్ ఆఫ్ ఫేమిన్‌కు ఏమైనా ప్రాస్పెక్టివ్ ప్లాన్ అనేదిఉన్నదా? మనప్రభుత్వం ఎరాడికేషన్ ఆఫ్ ఫేమిన్‌కు శ్రద్ధవహించకపోయినందుకు విచారిస్తున్నాను. ఇవాళ ప్రతిగ్రామంలో ప్రజలు నీరుకావాలని కోరుతున్నారు. అక్కడిప్రజలు కంఠశోషపెట్టుకొని నీరుకావాలని కోరుతుంటే వారికి ఏమిచెప్పాలో మాకు తెలియటంలేదు వారికిఉన్న బాధ తీర్చలేకుండా మనంఉన్నాము. వారికి నీరుకావాలంటే రిగ్స్‌పంపిస్తామని చెబుతూ కళ్లనీళ్లు తుడుస్తున్నారు రోజురోజుకు వారిపరిస్థితి దారుణంగాఉంది. లోన్స్ కలెక్షన్స్ పోస్టుపోన్ చేయమనిచెప్పినా అదిచేయటానికి వీలులేదని కఠినంగా వసూలుచేస్తున్నారు. ఈరోజు రాయలసీమ జిల్లాలలో మిడిల్‌క్లాస్, ఆర్డినరీక్లాస్ ప్రజలు ఫైనాన్స్ కార్పొరేషన్‌కు దాస్తులెక్కిరి పర్సెంట్ వడ్డీతో అప్పులుతెచ్చుకొంటే ఇపుడు ఆఫైనాన్స్ కార్పొరేషన్ వారినుంచి బాకీలు వసూలుచేస్తున్నారు. వారు ఇవ్వకపోతే అరెస్ట్‌చేయిస్తామని చెప్పి వత్తిడిచేసి వసూలుచేస్తున్నందువల్ల అనేకకుటుంబాలు పాడైపోయాయి ఇపుడు లాండ్‌సీలింగు బిల్లువచ్చినతర్వాత ఆఫైనాన్స్ కార్పొరేషన్‌వారు లోన్స్ వసూలుచేయటానికి అరెస్టువారెంటుపెట్టి వత్తిడిచేస్తున్నారు. రైతులు తమభూమి అమ్ముకొందామంటే లాండ్‌సీలింగ్సువల్ల అమ్ముకొనే అవకాశంలేదు. పశువులను అమ్ముకొందామంటే కొనేవారులేరు. రైతులు రూయిన్ అయినారు. ఈ కార్పొరేషనుద్వారా యీబాకీలు వసూలుచేయటాన్ని పోస్టుపోనుచేయించకపోతే అనేకకుటుంబాలు దెబ్బతింటాయి. కాబట్టి ఈకలెక్షన్స్ పోస్టుపోన్‌చేయటానికి, యీకార్పొరేషనుయొక్క బాకీలు అపుచేయటానికి ప్రయత్నం వెంటనే ఒక జి.ఓ. ఇస్యూచేయాలని కోరుతున్నాను జియొలాజికల్ సర్వేవారు చిత్తూరుజిల్లాలో బావులుపడవని, భూగర్భజలాలు లేవని, ఆజిల్లా డ్రయిజిల్లాఅని రిపోర్టుఇచ్చారు. ఆజిల్లా డెవలప్‌మెంట్‌కు ఏమిచేయాలనేదానికి ప్లానులేవు ఫామిన్‌వస్తే చాలునని ఫామినుకోసం ఎదురుచూసేవారు ఉన్నారు. కంట్రాక్టర్స్, ఇంజనీరింగ్ డిపార్టుమెంటు, సమితి ప్రసిడెంట్సు ఫామినువస్తే సంతోషపడతారు. ఎరాడికేషన్ ఆఫ్ ఫేమిన్‌కు ఒక ప్లాన్ అన్నది లేకుండా కొద్దిగా డబ్బుఖర్చుపెట్టితే ఫేమిన్ పోతుందని అనుకోవటం పొరపాటు. దీనిలో ఒక టి చెప్పారు. Regarding providing facilities for re-sowing crops wherever late rains occur అన్నారు. ఇపుడు లేట్ రేయిన్సువచ్చినా, మనం సోయింగు పొజిషనులోలేము. మనం పంటపెట్టేపరిస్థితిలోలేము దానికికావలసిన విత్తనాలు ప్రభుత్వమే సేకరించి స్టోర్ చేసిపెట్టవలసిన అవసరంఉంది అదిగమనించి ప్రభుత్వం వెంటనే స్టోర్ చేయాలని కోరుతున్నాను. "Undertaking of relief works to provide employment to agricultural labourers and providing loans to marginal and small farmers."

"Undertaking of relief works to provide employment to agricultural labourers and providing loans to marginal and small farmers.." అన్నారు దీనిని మీరు కాంప్రహెన్సివ్‌గా యిచ్చేదానికంటె కైండ్‌గా యిచ్చేదానికి ఏర్పాటు చేస్తే బాగా ఉంటుంది కాష్‌అన్నప్పుడు లంచాల క్రింద పోయి ఎక్కువ మందికి పచ్చే అవకాశం లేదు కాబట్టి దానిని కైండ్‌గా యిచ్చేటట్లు చూడాలి ఫుడ్ ఫర్ వర్క్స్‌లో స్ట్రెంథనింగ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ అన్నారు ఇది ఎంత మాత్రం సాధ్యం అవుతుందో నాకు అర్థం కాలేదు బూటకం అని చెపుతున్నాను. డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీస్ కోసం మేము రిగ్స్ యిస్తున్నాము, బావులు త్రవ్వ వద్దు అన్నారు. దానివల్ల ఏ బావులు లోతు చేయడం లేదు కాని 65 రిగ్స్ 7 వేల బోరులు వేసుకొనేదానికోసమని మనం ప్రణాళిక వేసుకొన్నాము ఈ సంవత్సరం. Each rig can make 116 bores per year but the cost of each bore is Rs. 9,000 ఓపెన్ వెల్ త్రవ్వాలంటే ఎంత ఖర్చు అవుతుంది, రు. 9,428 లు ఒక బోర్ వేయడానికి అయితే చార్జెస్ ఎంత కావాలి, ఆ ఫిట్టింగ్‌కు ఎంత కావాలి. అని అన్నిటిని యోచించే అవసరం యున్నది ఈ రిగ్స్ ఆన్నీ పాడై పోతున్నాయి. ఓపెన్ వెల్ బెటరు అని నేను అంటున్నాను కాస్ట్ కూడ తగ్గుతాయి దానిని గమనించాలని కోరుతున్నాను 10 కోట్ల రూపాయలు లోన్ యివ్వాలని అనుకుంటున్నారు ఫర్టిలైజర్స్‌గాని, సీడ్స్ గాని వీటన్నిటిని కైండ్ రూపంగా యిస్తే బాగా ఉంటుంది. కాష్ రూపంగా యివ్వవద్దు అని మనవిచేస్తున్నాను లిఫ్ట్ యిరిగేషన్‌కు టాప్ ప్రయారిటి యిచ్చి పాజిబుల్ అయినచోట చేయవలసిన అవసరం యున్నది. రాయలసీమ ఏరియాలో ఎంత డబ్బు ఖర్చు అయినా నేను చాయ కూడదు We must try to see that whatever water is available is utilized properly so that it may not go waste—అని మీ ద్వారా వారికి మరణిచేస్తున్నాను ఎంప్లాయిమెంట్ వర్క్స్ అండ్ డీస్‌టెస్డ్ తక్కావి లోన్స్ అన్నారు. దానిలో కాష్ ప్రోగ్రామ్ అని, ఆర్డినరి ప్రోగ్రామ్ అని యున్నది ఇది చాల పేస్ట్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్ అని చెప్తున్నాను డిపార్టుమెంట్ ద్వారా ఎగ్జిక్యూట్ చేయిస్తున్నారు ప్రాపర్ సూపర్‌విజన్ లేదు. What is the value of the work done అని ఎవల్యూషన్ చేసేవారు ఎవరూ లేరు. ఎదో వస్తుందని పెట్టాము అని, ఆ డబ్బు ఖర్చు పెడుతున్నామని లెక్కలు చూపిస్తున్నారు What is the value of work done for the amount spent by us? ఎవల్యుషన్ చేయడం మాత్రం జరగడంలేదు అన్నీ బోగస్ జరుగుతున్నాయి. ఇవన్నీ ప్రాపర్ చెక్ చేయాలని మనవిచేస్తున్నాను. పశువులు త్రాగడానికి నీళ్లు లేవు అటుపంటప్పుడు కమ్యూనిటి వెల్స్ గాని, ఓపెన్ వెల్స్ గాని టాంక్స్‌లో త్రవ్వితే తప్ప కాటిల్ త్రాగడానికి నీళ్లు లేవు టాప్ ప్రయారిటి యిచ్చి అది చేయాలని కోరుతున్నాను ఫాడర్‌కు కావలసినటువంటి యలొకేషన్ చేసి ఆ ఫాడర్ వారికి అందేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను తక్కావి లోన్స్ గురించి తాసిల్దారుకు యిస్తారు దానిలో పర్సంటేజ్ తీసుకొని రెండు గంటలలో కావాలంటే 10 లక్షల రూపాయలు డిస్ట్రిబ్యూషన్ అయిపోతాయి. కాని న్యాయమైన వ్యక్తికి చేరినదా లేదాని గమనించే వారు లేరు దానిమీద ప్రాపర్ చెక్ పెట్టి ఎంత వరకు ప్రజానీకానికి అందిందో గమనించాలని కోరుతున్నాను సెంట్రల్ అసిస్టెన్స్ కోరినామని చెప్పారు కరువు వచ్చినదని అందరు చెపితే—సెంట్రల్ స్టడీ టీమ్

రావడం, వారు స్టడి చేయడం, తరువాత అసిస్టెన్స్ అందజేయడం అంటే యిది చాల శోచనీయమైన విషయం మద్రాసు గవర్నమెంట్ వారు దీనికి టాప్ ప్రయారిటి యిచ్చి సెంట్రల్ గవర్నమెంట్ మీద ఒత్తిడి చేసి ఎక్కువ మొత్తం తెచ్చారు. ఆ విధంగా మనం కూడ పని చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను విజిలెన్స్ సెల్ అని పెడుతున్నాము. ప్రాపర్ డిస్ట్రిబ్యుషన్ జరగడం లేదు 'measures to be adopted for effectively combating hoarding and black-markrting and tightening of vigilance system at the State borders and enlisting the co-operation of the people at large in this all important programmes.. " అన్నారు మేము తయారుగా ఉన్నాము ఈ నోట్ ప్రకారంగా స్మగ్లింగ్ ఎక్కువగా జరుగుతున్నది తాలూకా, డిస్టిక్ట్ లెవెల్‌లో కమిటీస్ పెడుతున్నాము అన్నారు కమిటీస్‌లో విజిలెన్స్ వారు కూడ పచ్చేటట్లు ఏర్పాటు చేసి అక్కడ ఉండే లూప్‌హోల్స్ తెలుసుకొని దానిని కంప్లీట్‌గా అరెస్ట్ చేస్తే తప్ప లేకపోతే ధాన్య రవాణా యితర రాష్ట్రాలకు ఎక్కువ పోయే అవకాశం యున్నది ప్రారంభించి ఎంత స్ట్రిక్ట్ చేస్తే అంత బాగా ఉంటుందని మనవిచేస్తూ దీనిని వెంటనే అమలు జరపాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె రావు:— అధ్యక్షా! 46 రోజులు శాసన సభలో పాల్గొని నా కాన్‌స్టిట్యుయన్సీకి వెళ్ళాను. ఇక్కడ యింతకుముందు క్షామ పరిస్థితుల గురించి, ఆహార ధరల పెరుగుదల గురించి, ఆహార లోటు గురించి అంతా చర్చించాము ప్రభుత్వంవారు కూడ వాగ్దానాలు చేశారు. నేను వెళ్ళాను అన్ని మూలలు చూచాను నా కాన్‌స్టిట్యుయన్సీలో ఎక్కడ చూచినప్పటికి చాల తుద్బాధకు గురిఅయినటువంటి బహుజనం అలమటిస్తూ ఉన్నారు కలెక్టరును కలుసుకోవాలని ప్రయత్నించానుగాని కలెక్టరుగారు అందుబాటులో లేరు ఆర్ డి ఒ ను కలుసుకొన్నాను డి ఆర్ ఒ ను కలుసుకొన్నాను తాసిల్దారును కలుసుకొన్నాను. చివరకు ట్రైయిన్ పర్ చేజింగ్ ఆఫీసర్‌ను కలుసుకొన్నాను వీరందరిని కలుసుకొన్నతరువాత 10వ తారీఖుకు డిపోలు పెడ్తాము అన్నారు 10వ తారీఖున 8 డిపోలు పెట్టారు ఈ 8 డిపోలలో బియ్యం ఎక్కడ అమ్ముతున్నారో చూద్దాము అని వెళ్ళి నేను చూసినటువంటివి— యివి తమకు చూపిస్తాను— ఇవి ఆ ఊరిలో ఎవరూ తిననటువంటి బియ్యం ఈ పనికిరాకుండిన బియ్యం ఇవి డిపోలలో కిలో రూ 1-08 పైసలకు అమ్ముతున్నారు మా మూలు కొట్లోకి వెళ్ళలేదు కె సి. పి స్టోర్స్, సూపర్ బజార్స్ చూశాను. దీనికి సాక్ష్యం ప్రభుత్వోద్యోగులు కూడ ఉన్నారు ఇక్కడ మనముందు యిచ్చిన ఈ నోట్ ప్రకారం ముఖ్యమంత్రి గారే అబద్దాలాడి నరైనటువంటిది యివ్వనప్పుడు దేశం ఏమి అవుతుందోనని భావిస్తున్నాను. "Coarse rice is being issued at a subsidised rate of Re. 1 per Kilo." అని చెపుతున్నారు. ఈ కోర్స్ రైస్‌కూడ అతి తక్కువరకం. ఆ ప్రజలు తిననటువంటివి. ఇవి బ్లాక్‌మార్కెట్‌కో అమ్మడానికి, యితర రైస్‌తో కలిసి అమ్మడానికి యిస్తున్నటువంటివి ఈనాడు మన ప్రజాస్వామ్యంలో సామాన్య ప్రజలు బ్రతకడం ఎట్లా అని ప్రశ్నిస్తున్నాను షాప్‌లో అదే కోర్స్ రైస్ అక్కుళ్లు అనేవి రూ. 1-33 పైసలకు అమ్ముతున్నాము అని చెపుతున్నారు.

ఈ బియ్యం అక్కడ ప్రజలులినేది ఈ షాపులు పెట్టాము అని యిక్కడ అబద్దాలు చెప్పి మోసగించి, నామమాత్రం పెట్టి ఈ పద్ధతిలో ఏడిపిస్తున్నటువంటి ప్రభుత్వమును ఏమిఅనాలి? చేతకాని ప్రభుత్వం అనాలా లేక బుద్ధిపూర్వకంగా ప్రజలను ఏడిపిస్తున్నదా అని అడగవలసిఉంటుంది వర్షాలు లేవు; విత్తనాలు వేయడానికి వీలులేకుండా వుంది నూతులన్నీ కూడా ఎండిపోయాయి ఈ పరిస్థితులు వున్నాయి కాబట్టి ప్రభుత్వం సరిగా పనిచేయవలసివుంటుంది మంత్రులు వచ్చి అక్కడ వుండే శాసన సభ్యులను కలుసుకుని యీ పరిస్థితులలో ఏమిటి చేద్దామని ఆలోచించడం లేదు దురదృష్టవశాత్తూ ఒక మంత్రి వచ్చి ఒక డిన్నర్ పార్టీలో పాల్గొనడం, ఇంకో మంత్రి వచ్చి పళ్ళ దుకాణం తెరవడం జరిగిందిగాని, యింత దుర్భిక్ష పరిస్థితులువచ్చాయి, యిటువంటి ప్రత్యేక పరిస్థితులలో ఏమిటి చేయాలనేది ఆలోచించకుండా ప్రజలను ఏడిపిస్తున్నారు; ప్రజలకు తిండి లేకుండా చేస్తున్నారు. ఇది పరిష్కారం చేయాలంటే ముందు యీ ప్రభుత్వం ఆత్మపరిశోధన చేసుకోవాలి నేను బహుకొద్ది మాటలలో చెప్పాలంటే— ఆత్మపరిశోధన చేసుకోని పరిస్థితిలో యీ ప్రభుత్వం అట్టేకాలం మన్నదు; ఏ ప్రభుత్వము కూడ ప్రజలకు తిండి పెట్టలేకపోయినప్పుడు, ఏ ప్రభుత్వము యిచ్చిన వాగ్దానాన్ని అమలుజరుపనప్పుడు, ఆ ప్రభుత్వము అట్టే కాలము మన్నదు ఒకవేళ మన్నితే ప్రజల యొక్క కన్నీరుకు కారణమయ్యే మన్నుతుంది. కుటుంబాలు అలమటిస్తున్నవి అందువలన ఆత్మపరిశోధన చేసుకోవలసినదిగా యీ పాలకవర్గాన్ని కోరుతూ యీ సమయం వచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపుతూ కూర్చుంటున్నాను.

శ్రీ బి బసప్ప (ఉరవకొండ) — అధ్యక్షా! నేడు యీ కరువు కాటకాల గురించి చెప్పాలంటే— యిది చాలా పెద్ద సమస్య రాయలసీమ ప్రాంతంలో వచ్చింది కరువు; వచ్చి వుండిపోయిందిగాని యింతవరకూ పోవడంలేదు. అది ఎప్పుడు పోతుందో, అర్థం కావడంలేదు తినడానికి తిండిలేదు; కట్టుకోవడానికి బట్టలేదు; చేయడానికి పనిలేదు; చిన్న పిల్లలకు పాలు కూడా లేని కరువు పరిస్థితి వున్నది. ఈ దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రభుత్వం చిన్న ఎత్తులో సహాయం చేస్తే లాభంలేదు. దీని పరిష్కారానికి, ప్రభుత్వము ఎక్కువ డబ్బు సెంట్రల్ గవర్నమెంటు నుంచి తీసుకొచ్చి ఆదుకుంటే తప్ప ఒకటి రెండు కోట్లతో యిది సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. నేడు వున్న యీ పరిస్థితులకు తాత్కాలికంగా ఎదుర్కొనాలని మట్టి పనులు, రోడ్డు పనులు వీటితో తృప్తిపడితే లాభం లేదు; దీనినుంచి సామాన్యప్రజలు ఏమైనా కొంత లాభపడాలంటే సామాన్య ప్రజలకు పనులు కల్పించాలంటే చెరువులు, కుంటలు యిటువంటివి చేస్తే కొంతవరకు పనులుగలిగి దీనిని నివారించడానికి అవకాశం కలుగుతుందని, కాబట్టి వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి, కరువును నివారించడానికి పెద్ద ఎత్తున కరువుపనులు ఏర్పాటుచేసి తినడానికి తిండి కల్పించవలసినదిగా కోరుతున్నాను. చాలావరకు అక్కడ పిల్లలు వృద్ధులు వున్నారు; వారికి గంజి కేంద్రాలు పెట్టి గంజి పోయడం అత్యవసరంగా భావించడానికి గూడా పూనుకోవాలి త్రాగడానికి పుటికెడు నీళ్ళు కూడా లేవు ప్రతి గ్రామంలో నీటి వసతి కల్పించాలి. రిగ్స్ అంటున్నారు, రిగ్స్ ఎక్కడా పనిపించడంలేదు, వెంటనే త్రాగడానికి నీటి సౌకర్యం కల్పించాలి.

ఉరవకొండలో ప్రొజెక్టెడ్ వాటర్ సప్లయ్ స్కీమ్ అన్నారు-మూడు నాలుగు సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారుగాని నేటికి పూర్తిచేయకుండా కాలయాపన చేస్తున్నారు. కాబట్టి, వెంటనే అక్కడ యీ సదుపాయం కల్పించాలి అక్కడ చౌకధాన్యం డిపోలు మచ్చుకు కూడా లేవు ఉరవకొండలో 25 వేల జనాభా వుంది అక్కడ అవసరమైనన్ని చౌకధాన్యం డిపోలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—అధ్యక్షా, ఈనాడు చాలా దుర్భర మైన పరిస్థితి వున్నదని అందరం అంగీకరిస్తున్నాం ఇది దేశంయొక్క సమస్య. ఇది ఒక్క మన రాష్ట్రంయొక్క సమస్యకాదు, ముఖ్యమంత్రిగారు సమర్పించిన స్టేట్ మెంట్‌లో సమగ్రంగా అన్ని విషయాలూ ఆలోచనలోకి తీసుకుని వారు మనకు స్టేట్ మెంట్ సమర్పించినట్లుగా కనిపిస్తున్నది అయితే, నేను రెండు మూడు విషయాలు మాత్రం మనవిచేయదలచుకున్నాను వారు — సెంట్రల్ టీమ్ వస్తుంది ; పొటెన్‌ను వారు ఎసెస్ చేస్తారు, డబ్బు మనకు యిస్తారు, ఖర్చు పెడతాం అని చెబుతున్నారు కాని, ప్రతిదినమూ కూడా పరిస్థితి చాలా ప్రమాదకరంగా పరిణమిస్తున్నది; లేబర్ పల్లెటూళ్లనుంచి పట్టణాలకు కారులుమాదిరిగా పెచ్చి పడుతున్నారు తిండిలేదు పనిలేదు. ఎలరా వస్తున్నది నీరు లేదు సెంట్రల్ యిస్తారని చెబుతున్నారు కాబట్టి, తక్షణమే డబ్బు రిలీజ్ చేయవలసిన అగత్యమున్నది 6 కోట్ల 30 లక్షలు పెల్స్ కొరకు అన్నారు; రిగ్స్‌కు కూడా సరే, సెంట్రల్ గవర్నమెంటు యిస్తుందనే నమ్మకంతో డాపాన్ చేయవలసిన సమయమిది. అదేవిధంగా బదికోట్ల రూ యి పార్టర్మ్ లోన్స్‌ను అన్నారు వారి రిపోర్టులో చెప్పిన మేరకైనా తక్షణమే అమలుజరిగేట్లుగా వ్యవహరిస్తే కొంతవరకయినా రిలీఫ్ కలుగుతుంది; అంతేగాని, యింకో పదిరోజులు, యింకా కొన్ని రోజులు అనేవిధంగా చేస్తామంటే మాత్రం సమయం చాటిపోతుంది, పరిస్థితి మరింత ప్రమాదకరంగా పరిణమిస్తాయని మనవిచేస్తున్నాను ఇంక యీ కరువు అనేది—వేసవి, మహా విపరీతమైన, ఎన్నడూలేని వేసవివలన వస్తున్నది పంటలు విపరీతముగా పోయినవి ఆను పంటలుకూడా పోయినవి మా జిల్లాకు సంబంధించి నంకవరకు మాకు వర్షం పడుతున్నది ; తక్షణమే అక్కడ విత్తనం సప్లయ్ చేస్తే వ్యవసాయం చేయడానికి, ఆకుపంటలు వేసుకుని రగిన పంటను పండించడానికి అవకాశం ఉంటుంది అందువలన వెంటనే విత్తనాలు సప్లయ్ చేయవలసినదిగా కోరుతున్నాను. ముఖ్యంగా మూడు కరువులు వచ్చాయి; 70, 71, 72 లలో వచ్చాయి. 72 కరువువలన వాటర్ టేబుల్ క్రిందకు పోయిందని చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో, డ్రాట్ కండిషన్స్ మీట్ కావాలంటే, అనుమయంలో యింత డబ్బు యిచ్చినా వర్షాలు పడ్డప్పటికి అంతా కొట్టుకుపోయి, ఆ డబ్బు అంతా అందులో మునిగిపోవడం జరుగుతుంది కాబట్టి, లిఫ్టు ఇరిగేషన్ అన్నారు. రిగ్స్ అన్నారు. 6 కోట్ల 80 లక్షలు ఖర్చు పెడుతున్నామన్నారు ఇది చాలదు; పదికోట్లయినా వెంటనే ఖర్చు పెట్టాలి. జయోలాజిల్ సర్వే ప్రకారంగా, అండర్ గ్రౌండ్ వాటర్‌ను కంప్లీట్‌గా ఎక్స్‌ప్లాయిట్ చేయాలి చిన్న చిన్న కట్టలు, చెరువులు వున్నాయి; ఈ ప్రదేశాలలో లిఫ్ట్ ఇరిగేషన్ కు అవకాశమున్నది

ఈ విషయాలన్నీ దృష్టిలో వుంచుకుని, కరువు నివారణను శాశ్వతంగా నివారించడానికి మెజర్స్ తీసుకోవాలిగాని అప్పటికప్పుడు ఏదో చేస్తూ వుండడంవలన యిది నివారణ కాదు ఈ విషయాలన్నీ దృష్టిలోకి తీసుకుని చర్యలు తీసుకోవలసినదిగా, లేదుగామే తీసుకోవలసినదిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ యం ఆదినారాయణరెడ్డి :—అధ్యక్షా, ముఖ్యంగా యీ కరువు గురించి తోటి శాసనసభ్యులు చాలా విషయాలు చెప్పారు ఈ కరువు రాడుసి ఆంధ్రప్రదేశ్‌లో తరచుగా ప్రత్యక్షమవుడం జరుగుతున్నది మనకు ముఖ్యంగా వచ్చేవి నైరుతి, యీశాన్య రుతుపవనాలు ఈ సంవత్సరం భగవంతుని దయ వలన, నైరుతి ఋతుపవనాన్ని మెనక్కి పంపించాడు. ఈ రెండు పవనాలూ అందుబాటులోలేని ప్రదేశం కొంత ఉన్నది ప్రకాశం జిల్లాలో కందుకూరు డివిజను—కావలి తాలూకా, ఉదయగిరి తాలూకా రెయిన్ షాడో ఏరియాస్. అక్కడ వర్షపాతం అతి తక్కువ కానీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రారంభించినప్పుడు ఆ ప్రాంతాలకు ఎక్కువ లాభం చేకూరుతుందని, శాశ్వత కరువు నివారణ అవుతుందని మేము చాలా ఆశించాము, కానీ అది మూసీవరకు నిలిచిపోతుందనడంవల్ల మేము కేవలం దుఃఖంలో మునిగివున్నాము రాష్ట్రం మొత్తంమీద యీ సంవత్సరం కరువు వచ్చినందుకు మేము సంతోషపడుతున్నామనుకోండి మేము ఎప్పుడూ కరువుతో ప్రమగ్గేవారమే—మాతోపాటు సోషలిస్టిక్ పార్టీ ప్రకారం తెలంగాణా రాష్ట్రమంతా కూడా కలిసినందుకు మేము సంతోషపడుతున్నాము రెయిన్ షాడో ఏరియాస్‌మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొనడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను డ్రింకింగ్ వాటరు గురించిన కష్టాలు తెలుసుకోవాలంటే పట్టణాలలో వుండేవారికి సాధ్యంకాదు. కందుకూరు పట్టణంలో నిత్యలేవంగానే మా ఇంటికి యీనాడు ఎవ్వరూ బంధువులు రాకూడదు దేవుడా అని దణ్ణం పెట్టుకుంటారు ఎందుకంటే వారు వస్తే మంచినీళ్లు—స్నానానికి నీళ్ళు యివ్వవలసివుంటుందని. ఇంత ఘోరమైన పరిస్థితితో మేము బాధపడుతున్నాము దయచేసి యీ విషయంలో ముఖ్యమంత్రిగారు మాకు సత్వరమైన న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను ఈ అవకాశమిచ్చినందులకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలర్పిస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ జి సోమశేఖర్ (హిందూపురం) —అధ్యక్షా, కరువుగూర్చి గత సంవత్సరం 12 కోట్ల రూపాయలు ఖర్చుచేశాము, కాని శాశ్వత కరువు నివారణకు సత్రమమైన పథకం ఏమీ లేకుండాపోయింది రోడ్లు వేయడంలో — మట్టి వేయడం, కాంట్రాక్టర్లు, సమితి ప్రసిడెంట్లు, బి. డి ఓ. లు తినేయడం అయింది తప్ప కార్యక్రమాలు సక్రమంగా జరగలేదు ఇప్పుడు కూడా ఆ పిధంగానే కరువు పనులు జరుగుతాయి రిగ్గు విషయంలో 5 నెలలనుంచీ చెబుతున్నాము, యింతవరకూ వంపడంలేదు. అక్కడ వుండే రిగ్గునుకూడా అనంతపురం జిల్లానుంచి తెలంగాణా ప్రాంతానికి తెచ్చారు. రిపేర్లు అంటారు నేను అనంతపురం పోయినప్పుడు రీజినలు ఆఫీసర్సు 8 వ తేదీన మీటింగు ఉన్నది, 11 వ తేదీకి రిగ్గు వేస్తామన్నారు. 11 వ తేదీ తరువాత కలిస్తే యింకా ఫైనలైజు కాలేదు, తరువాత వేస్తాము అన్నారు. అనంతపురం జిల్లాలో 27 వేల బావులు ఉన్నాయి.

ిగ్సు వేస్తే బాగుంటుంది 11 వ తేదీన మీటింగు పూర్తిచేసుకొనివచ్చి యిరిగేషను పర్వసుకు వేస్తాము, డ్రింకింగు వాటరుకు వేయాలంటే వేస్తాము అన్నారు, కానీ ఏమీచేయలేదు వారు క్విక్ గా డెసిసిన్ తీసుకొని పనిచేయకపోతే పశువులు, మనుషులు కూడా చచ్చిపోయే ప్రమాదమున్నది అనంతపురంజిల్లాలో 2,500 చెరువులున్నాయి. రోడ్డులో మట్టివేసే అశాశ్వతమైన పనులు చేయడంకంటే పూర్వంనుంచి వున్న నీటివనరులను బాగుచేసి నీరువచ్చేటట్లు చేస్తే బాగుంటుంది హిందూపురం తాలూకాలోని 60–70 చెరువులు మైసూరు స్టేటులో వర్షం పడితే అకస్మాత్తుగా నిండుతాయి, వాటివల్ల రెండు ఫిర్కాలలో పంటలు పండుతాయి. మనకు ఓవర్ డ్రాఫ్టు జాస్తి అయింది. మనకు కమర్షియల్ బ్యాంక్స్ ఉన్నాయి. మన స్టేటులో వాటిద్వారా లాంగ్ టరం లోన్సు, షార్టటరం లోన్సు 27 కోట్లు అన్నారు ఇతర స్టేట్సులో కమర్షియల్ బాంకులద్వారా 70 కోట్లు యిచ్చారు. ముఖ్యమంత్రిగారు అన్ని కమర్షియల్ బ్యాంకులవారిని వెంటవే పిలిపించి వారితో అప్పులు యిప్పించి బావులు త్రవ్వుకోడానికి అవకాశం కలుగజేయాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ ఎస్ నరసప్ప (జడ్చెర్ల) :—అధ్యక్షా, కరువుగురించి చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడారు నేను రెండు మూడు విషయాలు మాత్రం మనవిచేస్తాను. ఒకటి, కరువు వచ్చినప్పుడే లోన్సు యిచ్చి ఖర్చుచేసే పద్ధతిలో మార్పు చేస్తే బాగుంటుంది. ఈ మధ్య ఒక కోటి రూపాయలు విడుదల చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తులో యీ రూపాయలు ఎట్లా ఖర్చు పెట్టాలనే పరిస్థితి వచ్చింది. నేను అక్కడ కూడా చెప్పాను. కరువు వచ్చినప్పుడు తాత్కాలికంగా ఆ కరువును తట్టుకోడానికి ఏ పనులు చేయాలి, ఏమి చేస్తే ఉపయోగపడుతుంది అనేది ఆలోచన చేయాలి. కరువు పనులంటే రోడ్లు మున్నగు పనులు కాకుండా ఆహారధాన్యాలు, పశువులకు గడ్డి ఎట్లా సప్లయి చేయాలనేది ఆలోచించాలి. గ్రామాలలోని ప్రజలకు అందేటట్లు సప్లయిచేయాలి. సెంట్రలు గవర్నమెంటు నుంచి గాని, స్టేటు గవర్నమెంటు నుంచి గాని ప్రభుత్వం ఎంత ప్రయత్నం చేసినప్పటికి కూడా గ్రామాలలో ఎంత అవసరం ఉందో అంతా అందడం లేదని మనవిచేస్తున్నాను ఎన్ని ఫెయిర్ ప్రైస్ షాపులు పెట్టి సప్లయికి కూడా పది ఇరవై సంచులు యిస్తాము కాని వారికి సరిపోయేటంత సప్లయి చేయగలుగుతామనే ఆశలేదు. రెండు, మూడు వెలలలోనే పంటలు పండేవి కొన్ని రకాలున్నాయి, లిప్టు ఇరిగేషను ద్వారా బావుల క్రింద రెండు నెలల్లో కూడా పంటలు పండే అవకాశమున్నది కొన్ని చోట్ల అందువల్ల అట్టి బావులకు యెక్కువగా లోన్సు యిస్తే బాగుంటుంది అట్టి బావులకు రైతులకు అప్పులు యిస్తే ఆరు నెలల తరువాత అది తిరిగి వస్తుంది కాని రోడ్సు వేయించడం, యితర పెద్ద పెద్ద పనులు చేయించడం జరుగుతోంది. వ్యవసాయం పేరు మీద జిల్లా పరిషత్తులలో చెరువుల పైన మన్ను వేయించడానికి ప్రయత్నం చేస్తున్నారు. బావులను లోతు చేయించడానికి మొబైల్ ప్రయారిటీ యిస్తే రెండు మూడు సమస్యలు తీరుతాయి. వ్యవసాయానికి పనికివచ్చే బావులకే ప్రయారిటీ యివ్వాలని మనవి చేస్తున్నాను కరువు కాటకాలు వచ్చినప్పుడు కరువు పనులు

కాంట్రాక్టర్లకు యిష్టమొచ్చినట్లు గవర్నమెంటే డైరెక్టుగా చేపట్టి చేయిస్తే బాగుంటుంది నైజాములు కాలంలో కూడా కరువు పనులను గవర్నమెంటే డైరెక్టుగా చేయించేది ఈ పనులు చేయడంలో రోడ్సు లేవని, లేకుండానే బిల్లులు తీసుకొంటున్నారని కూడా యిదే సభలో ఆరోపణలు చేయడం వింటున్నాము గవర్నమెంటుకు సిబ్బంది ఉన్నది కాబట్టి వారి ద్వారానే ఈ పనులు చేయిస్తే సబబుగా వుంటుందని మనవి చేస్తున్నాను మేకలను మేపుకోడానికి ఫారెస్టు డిపార్టుమెంటు వారు పుల్లరికోసం నానా యిబ్బంది పెట్టుతున్నారు మేకలను పదిలితే పుల్లరి లేకుండా ఎగ్జంప్టు చేయించాలని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను ఆంధ్రతో నేను విరమిస్తున్నాను

శ్రీ పి. రాజరత్నంరావు —అధ్యక్షా, మన దేశానికి కరువుకాటకాలు క్రొత్తవి కాదు భారతదేశ చరిత్ర చూస్తే ఏన్నోసార్లు మన దేశం కరువుకాటకాలకు గురి అనట్లు తెలుస్తుంది బ్రిటిషువారు సరిగా పట్టించుకొనలేదని ఆ నెపం వారి మీద వేసాము కరువు వచ్చినప్పుడు కొంత సహాయం చేయడం, తరువాత అలక్ష్యం చేయడం పరిపాటి అయిపోయినది కరువు నివారణకు శాశ్వత పథకాలు చేపట్టక పోవడంవల్ల ఈనాడు దుస్థితి కలిగింది ఈ ప్రభుత్వంకూడా బ్రిటిషువారి పాలసీనే ఫాలో అవుతున్నది కరువు వస్తే తాత్కాలికంగా సహాయం చేయడం, తరువాత నిర్లక్ష్యం చేయడం పరిపాటి అయిపోవడంవల్ల కరువు కాటకాలను పారద్రోలలేక పోతున్నాము. రాయలసీమ ప్రాంతం ఎప్పుడూ కరువు కాటకాలకు గురి అవుతూనే ఉంది శాశ్వత పథకాలను చేపట్టలేదు. కరువు వచ్చినప్పుడు రిగ్గులు పంపడం, గ్రామాల మధ్య చిన్న రోడ్లు వేయడం, తాత్కాలికంగా సహాయం చేయడం, తరువాత పదిలివేయడం జరుగుతోంది ఆలూరు ప్రాంతం ఎల్లప్పుడూ కరువుకాటకాలకు గురి అవుతూనే ఉంది. మంచినీటి ఇబ్బంది చాలా ఉంది ఇబ్బంది వచ్చినప్పుడు లారీలద్వారా నీళ్లుతోలడం, తరువాత శాశ్వతమైన పథకాలు చేపట్టకపోవడంవల్ల నేటికి చాలా ఇబ్బందులు పడుతున్నారు రిగ్స్ ప్రయోజనం ఏమీలేదు. చాలా చోట్ల వేసారు. కొన్నిచోట్ల హాండిల్స్ ఊడిపోవడంవల్ల ప్రజలు ఆ నీటిని తీసుకోలేకపోతున్నారు ఎక్కడ నీరు పడుతుందో మనకు తెలిసినదే. ఆ ప్రాంతంలో బావులు త్రవ్వించడంవల్ల అక్కడి ప్రజల కళ్ళ నీళ్లు తుడిచినట్లు అవుతుంది శాశ్వతమైన నీటి పథకం చేపట్టినట్లు అవుతుంది. నేను ఎరుగుదును హరిజనవాడలలో బావులు లేవు అక్కడ బావులు త్రవ్విస్తే వారి నీటిసమస్య తీర్చినట్లు అవుతుంది ప్రభుత్వం ఎందుకు వారిని రెండవ తరగతి పౌరులుగా చూస్తున్నదో తెలియడం లేదు పదే పదే చెప్పుకోడం మాకూ సిగ్గుగా ఉంది ప్రజలు మా వైపు చూస్తున్నారు మీరు ప్రాంతీయ విచక్షణ పెట్టకుండా ఏ ప్రాంతం కరువుకాటకాలకు గురి అవుతున్నదో ఆ ప్రాంతాన్ని తీసుకోవాలి. ఒక జిల్లాలో నాలుగు తాలూకాలుంటే ఆ నాలుగు తాలూకాలు ఒకే రకంగా కరువుకు గురి అవుతున్నప్పటికి రెండు తాలూకాలను ప్రత్యేక శ్రద్ధగా తీసుకోడం, రెండు తాలూకాలను నెగ్లక్ట్ చేయడం చూస్తూనే ఉన్నాము ఎందుకు ఈ రకమైన ప్రాంతీయ అసమానత అని అడుగుతున్నాను వీకర్ సెక్షన్స్ పదే పదే అడుగుతున్నారు కరువు కాటకాలలో తమ్ము ఆదుకోడానికి చౌక దుకాణాలు

పెట్టాలని శాశ్వతమైన పథకాలు చేపట్టకపోతే కరువు కాటకాలు తొలగవని ఆ పరిస్థితుల్ని చేయాలని కోరుతూ నెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగదాసు :— అధ్యక్షా, ఈ రోజు కార్యక్రమాలను సంబంధించి లీడర్సు చివరకు మాట్లాడాలని పెట్టి చక్కని పాఠం నేర్పించారు. మా గ్రూపులో ముగ్గురి పేర్లు ఇస్తే చివరకు నన్ను ఒక్కరిని పిలిచారు, చాలా సంతోషం నిజానికి కరువుకాటకాల పరిస్థితి గురించి కొత్తగా చెప్పుకోవలసింది ఏమీలేదు ప్రభుత్వం వారే కరువు ఉందనే సంగతి గుర్తించినప్పుడు, వారు గుర్తించకపోతే గుర్తించ లేదని చెప్పవలసి వచ్చేదేమో కాని వారే ఇప్పుడు గుర్తించారు : నుక నివారణ కొరకు తగిన అన్వేషణ చేయాలనే ఆదుర్దాకూడా ముఖ్యమంత్రిగారికి ఉన్నట్లు స్పష్టం అవుతోంది. వారే రేపు పార్టీనాయకులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా నీసుకోవలసిన చర్యలు ఏమిటో ఆలోచించాలని అంటు న్నారు. ఆ రకంగా నిర్ణయం తీసుకున్నందుకు అభినందిస్తున్నాను ఇప్పుడే కేంద్రప్రభుత్వం నుంచి మనకున్న స్టాక్స్ కాక నెలకు 28 వేల టన్నులు బియ్యం తెప్పించి సప్లయి చేసేవిషయం తెలియజేసినారు అందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన సంగతి రిపోర్టు ద్వారా మాకు తెలిసినది నిజానికి ఈ 22 వేల టన్నుల బియ్యం మనకు సరిపోవు ఈనాడు మన రాష్ట్రంలో మిల్లెట్స్ అనే శబ్దం లేదు జొన్నలు, రాగులు, ఇతర ధాన్యాలు మనవద్ద లేవు. సామాన్యుల నుంచి పై తరగతులవారి వరకు బియ్యంమీదనే ఆధారపడవలసి ఉంటున్నది. పంటలు ధ్వంసమైపోయాయి. పశువులకు మేత లేదు 20—30 వేల టన్నుల బియ్యంతోను మనం బాగుపడతామంటే సమ్మడానికి లేదు నెల ఒక్కంటికి 50 వేల టన్నులైనా సప్లయిచేస్తే కొంత ముద్దాధ తీర్చడానికి వీలు అవుతుంది 8099 చౌక దుకాణాలు ఉన్నాయని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 500 పైగా చౌకదుకాణాలుంటే 71 షాపులలో మాత్రమే ధాన్యం సప్లయి చేస్తున్నారు ఒక్కొక్క షాపుకు ఐదు సంచులు ఇస్తుంటే పరిజలకు ఏమీ దొరుకుతుందో సమరే గ్రహించండి ప్రాణాలు పోయిన తరువాత సంస్కరణలు తెస్తున్నాము, బియ్యం ఇస్తున్నాం అంటే ప్రయోజనం లేదు - సాధ్యమైనంత త్వరలో గ్రామ గ్రామాన చౌక దుకాణాలు పెట్టి ముద్దాధ తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఉత్తమం వేతి, మధ్యమం వ్యాపారం, అధమం ఉద్యోగం అనే వారు అప్పుడు అది మారి ఉత్తమం ఉద్యోగం, మధ్యమం, వ్యాపారం అధమం వేతి అని చెప్పవలసి ఉంది కృషితో నాస్తి దుర్భిక్షం అన్నది మారి కృషితో నాస్తి సుభిక్షం ఐనది. ఈ వాతావరణంలో ప్రభుత్వం ప్రజలయొక్క ముద్దాధ నివారణకు పూను కోవాలి మంచి నీటి కరువును తీర్చడానికి రిగ్స్‌ను పంపుతున్నారు. ఒకటి రెండు బోర్స్ వేస్తారు నీళ్ళు వచ్చినా రాకపోయినా వారు చెప్పిన ప్రకారం బోర్స్ వేస్తున్నాము, రిగ్స్ తీసుకుపోతున్నాము అంటున్నారు. వచ్చింది నీళ్ల కొరకు కదా అంటే ఫలానా చోటికి ప్రదర్శనకు పోవాలి అంటారు ఈ రకంగా కోట్లు ఖర్చుతో తెప్పించిన రిగ్స్ మనకు ఉపయోగ పడకుండా ప్రద ర్శనకు పోతున్నామంటే ప్రజలకు ఎంత బాధగా ఉంటుందో ఆలోచించాలి.

రిగ్గు ఒక చోటికి పంపిన తరువాత ఆ ప్రాంతంలో మంచి నీళ్ళు పడిన తరువాత మరొక చోటికి పంపితే మంచిదని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ జె దామోదరరావు (బుగ్గారం):—అధ్యక్షా, ఈ కొరత దేశ వ్యాప్తంగా ఉంది. ఇది రెండు రూపాలలో ఉంది. అసలే వర్షం లేక నీళ్లు లేని పరిస్థితి కొన్ని ప్రాంతాలలో ఉంటే కొన్ని ప్రాంతాలలో వానదేవుడు మొదట పడినట్లే పడి తరువాత కరువు తీసుకువచ్చినాడు కరీంనగర్ జిల్లాలో కొంత భాగంలో చెరువులు నిండి కుంటలు నిండి మంచి వర్షం పడుతుందనే ఉద్దేశంతో మొదట నాట్లు జరిగాయి ప్రస్తుతం బీటలు వారిపోతోంది రైతు విత్తనాలు కూడా ఖర్చు చేసాడు ప్రస్తుతం ఆదుకోలేని పరిస్థితిలో ఉన్నాడు. ఆ రైతు కొరకు ఈ ప్రభుత్వం ఏమి చేస్తుంది? డిస్ట్రెస్ తక్కావి అనండి ఇంకా అనేక రూపాలలో రైతులకు సహాయం చేయవలసి ఉంది లేకపోతే రైతులు కోలుకునే స్థితిలో లేరు రైతుల ప్రాణాలు రైతు చేతులలో లేవు అబ్కారీకి సంబంధించి హాక్కే మ లిఖానా రూపంలో రైతుల పైసలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి వాటిని తొందరగా రిలీజ్ చేయవలసి ఉంది. వారి బాధ కొంతవరా తీరుతుంది కొన్ని చోట్ల గడ్డి లేక పశువులు చస్తున్నాయి వాటికి ఏ తీరుగా చేస్తారో తెలియడం లేదు. మిల్లర్ల వద్ద బియ్యం, నూకలు కాకుండా తవుడు కూడా ఉంది దానిని నూనె మెషిన్స్‌వారు కొంటున్నారు. సరైన ధరకు అందడం లేదు. దీనిపై నిఘా వేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ యస్. వెంకటయ్య (కొడంగల్):—అధ్యక్షా, ఇదివరకు అసెంబ్లీలో కొన్ని కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ లోన్సు షార్ట్ టర్మ్ తీసివేసి మీడియం టర్మ్ చేసినామన్నారు. అన్ని బ్యాంకుస్సుకు చేయలేదు. అన్ని బ్యాంక్సుకు మీడియం టర్మ్‌గా కన్‌వర్టు చేయాలి. లాండ్ మార్టుగేజి బ్యాంక్సు కలెక్షన్సు నిర్దాక్షిణ్యంగా చేసినప్పటికి ప్రజలు యిచ్చే పరిస్థితి లేదు. సెంట్రల్ గవర్నమెంటు లోన్సు వే-బాక్ ఎక్కడయితే అయినవో అక్కడ కనీసం అప్పులు యిచ్చే పరిస్థితి ఏర్పాటు చేస్తే బాగుంటుంది 10% లోపల యిస్తేనే కావి అప్పులు యివ్వము అని భీష్మించుకు కూర్చున్నాడు అది సరియైన పద్ధతి కాదు. పర్సెంటేజీ అనే సమస్యలోకి పోకుండా బాకిలు ఉన్నవి రీ-పే అయిపోయినవంటే అటువంటి బ్యాంక్సు యిచ్చేదానికి సౌకర్యం కలుగచేయాలని కోరుతున్నాను పశువుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది ప్రభుత్వం యిస్తున్న రూపాయలు జిల్లాకు యింతని కాకుండా జనాభా ప్రాతిపదికపైన ప్రతి జిల్లాకు యివ్వాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ వి బి తిరుమలయ్య (వికారాబాద్).—అధ్యక్షా, ఇప్పుడు అన్ని తాలూకాల గురించి చెప్పినారు మా తాలూకా సంగతి చెప్పబోతున్నాను. అది హైదరాబాదు జిల్లా లోపల కలిసి ఉంది. హైదరాబాదు చుట్టూ చాలా మంచిగా ఉందని పెద్దలు అనుకుంటారు. అక్కడ చేవెళ్ల, తాండూరు, వికారాబాదు చూసినట్లయితే చాలా అధ్వాన్నంగా ఉన్నవి. చెరువులు, కుంటలు బావులు సరిగా లేవు కోటి రూపాయలు జిల్లాకు యిచ్చినవి ఏమయినవి, ఎక్కడికి

పోయినవి తెలియడం లేదు. చాలా యిబ్బందిగా ఉంది రేషను చాలడం లేదు అక్కడ 82 గ్రామాలున్నాయి అక్కడ అన్ని తాలూకాలకు యిచ్చినట్లే యిస్తున్నారు. చాలడం లేదు తాండూరు తాలూకా చిన్నగయినా ఎక్కువ రేషను యిస్తున్నారు మాకు తక్కువ యిస్తున్నారు. రేషను పెంచాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) వి. పి. నరసింహారావు :—అధ్యక్షా, ఇంత వరకు కరువు గురించి రాష్ట్రం మొత్తం మీద మాట్లాడినారు నేను రెండు విషయాలు మనవిచేస్తున్నాను. (శ్రీ)కాకుళం జిల్లాలో, విశాఖపట్నం జిల్లాలో, మహబూబ్‌నగర్ జిల్లాలో గిరిజనులకు విపరీతమైన కరువు ఉన్న విషయం తెలిసినదే గిరిజన డెవలప్‌మెంటు గురించి ఏజెన్సీ (శ్రీ)కాకుళం జిల్లాలలో ప్రారంభించారు డెవలప్ చేసి రు. 2,00,000లు ఖర్చు చేసి విత్తనాలు ఎరువులు పంచడం జరిగింది విత్తనాలుపేసి ఎరువులు కూడా ఆకుమళ్లలో పోశారు పోయడంతో ఎండలకు మాడిపోయాయి అస్సు రూపంలో యివ్వడం జరిగింది కొంత వరకు ఫ్రీగా యిచ్చారు అప్పు ఎట్లా తీర్చడం అని గిరిజనులు సతమతం అవుతున్నారు కొండ ప్రాంతం పోడు వ్యవసాయం చేశారు విత్తనాలు పోయాయి తిరిగి విత్తనాలు పేసుకునే అవకాశం లేదు కొండప్రాంతంలో మంచినీటిగురించి యిబ్బంది పడుతున్నారు ముఖ్యమంత్రి గారు గిరిజన మంత్రిగారు ఉన్నారు కొండ ప్రాంతంలో లారీలతో మంచి నీరు సప్లయి చేస్తేనేగాని ప్రజలు పశువులు బ్రతకడానికి అవకాశంలేదు. ఈ సౌకర్యం కలుగచేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

(శ్రీ) యస్. పాపిరెడ్డి (కనిగిరి) :— అధ్యక్షా, కరువు యొక్క తీవ్రత గురించి గౌరవసభ్యులు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను కాని ఆ కరువుకు కారణం ఏమిటంటే ఊరు పేరు లేని దేవుని మీద పెడుతున్నారు దానికి ప్రధాన కారణం ఈ ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక విధానాలే కారణం అని మనవిచేస్తున్నాను ఆఫ్టరు సభ్యులు సూచన ప్రాయంగా ప్రభుత్వ డబ్బు ఏ రకంగా దుర్వినియోగం అయినదీ చెప్పారు వేస్టేజ్ ఆఫ్ ఫండ్స్ నాన్—ప్లాన్ ఎక్స్‌పెండిచరు, తరువాత నాన్—ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచరు, బ్లాకు మార్కెటింగ్ హోర్డింగ్ యివన్నీ కూడా ప్రభుత్వ డబ్బు దుర్వినియోగం చేస్తున్నవి మనం 25 సంవత్సరాల స్వతంత్ర సిల్వరు జూబిలీ చేసుకున్నప్పటికీ మనుష్యులకు తిండి, పశువులకు గ్రాసం, ప్రాణాడానికి నీరు లేకుండా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాం దానికి ఈ ప్రభుత్వ పాలసీలే కారణమని చరిత్ర రుజువు చేస్తుంది. కాబట్టి దేవుని నిందించడం మాని ఈ ప్రభుత్వాన్ని దించిన నాడే శాశ్వతంగా కరువు నివారణ అవుతుంది సభ్యులు చెప్పిన ప్రకారం మినిమం స్టాండర్డ్సు ఆంధ్రప్రదేశ్‌లో మెయిన్ టెయిన్ చేసి ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రభుత్వం ఉండనివ్వకూడదని మినిమం రిక్వయిర్మెంట్సు సూచనల ప్రకారం చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను

మిస్టర్ స్పీకర్ .— ఎట్లా ఈ ప్రభుత్వాన్ని దించడం ?

(నవ్వులు)

(శ్రీ) వి సత్యనారాయణ :— అధ్యక్షా మహాశయా. వెంకటేశ్వరస్వామి ప్రసాదంవలె మీరు కొంచెం కొంచెం పైము యిస్తున్నారు. దానిలో చెప్పడం

కష్టం అవుతోంది. మీరు అందరికీ అవకాశం యిచ్చినందుకు సంతోషం ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లా తూర్పు గోదావరి జిల్లా, కృష్ణా జిల్లా కరువు ప్రాంతాలు కావని పత్రికలో ప్రకటన వచ్చింది. అది వాస్తవం కాదు గోదావరి డెల్టా క్రింద 5,30,000 ఎకరాలు సాగు ఉంటే అందులో 80,000 ఎకరాలు సాగు లేకుండా పోయింది. వర్షాలు లేనందువల్ల ఉన్న వరి కూడా తక్కువ దిగుబడి వస్తుంది. 3 లక్షల ఎకరాలు సాగు అయి నాశనం అయినది 2 లక్షల ఎకరాలలో నాట్లు పడలేదు 7 తాలూకా లకు ఋణం వచ్చింది గోదావరి కృష్ణా జిల్లాలను ఋణ జిల్లాలనుంచి మినహాయించడంలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావడం లేదు. నేను మొన్న నా జిల్లాకు వెళితే 1200 మంది రైతాంగం ఎలక్ట్రిసిటీ తీసుకునే వారు సమావేశమై మినిమం చార్జెస్ కట్టలేమని నల్లజెర్ల సమావేశంలో తీర్మానం చేశారు ప్రభుత్వానికి పంపించారు ప్రభుత్వం వారి దృష్టికి సమస్యలన్నీ అందరు సభ్యులూ తీసుకు వచ్చారు ఏ స్టెప్స్ తీసుకుంటారో ప్రభుత్వం వారు చెప్పాలి మొన్న చవన్ గారు ఒక విషయం చెప్పారు వార్-ఫూటింగ్ మీద ఈ సమస్యను పరిష్కారం చేస్తామన్నారు వాగ్దానం బాగానే ఉంది గాని యింతవరకు వార్-ఫుటింగ్ మీద సమస్యలను సాల్వ్ చేయడానికి కార్యక్రమాలు ప్రారంభం కాలేదు ఇట్లా ఊరుకుంటే చాలా ఊహా తీతమైన పరిస్థితి రావచ్చును. మన దగ్గర ఉన్న ధాన్యం సరిపోవు ధాన్యం ఉంది దానిని బయటకు తీయాలి దానికి ప్రభుత్వం ఒక మార్గం అనుసరించాల్సి ఉంటుంది అసెంబ్లీ యివ్వాళ్లతో పూర్తి చేస్తున్నారు. కాబట్టి దీనిమీదనే ప్రభుత్వం ఏకాగ్రతతో వ్యవహరించాలి రైతుల దగ్గర ధాన్యం లేదు 70 రూపాయలకు 60 రూపాయలకు అమ్ముకోవడానికి మిల్లర్సు దాచారు. డెల్టా ఏరియాలో ప్రొక్యూరు చేయాల్సిన అవసరం ఉంది ఆర్డినెన్సు అయినా ప్రకటించి ధాన్యం సేకరించి చౌక డిపోలు పెట్టించండి. ప్రొక్యూరు చేయకపోతే మీరు యిచ్చే 4 ఔన్సులు సరిపోవు. ప్రతి గ్రామానికి ఒక డిపో పెట్టండి మేజరు పంచాయతీలలో ప్రతి వార్డుకు ఒక డిపో పెట్టండి 4 మాసాలు మన రాష్ట్రంలో ప్రజలందరికి కనీసం మనిషికి 10 ఔన్సులు చొప్పున ప్లాను వేసుకుని ప్రొక్యూరు చేయాలి కలెక్టరుతో డిస్కసు చేసినప్పుడు ఉన్న సిబ్బందితో డిపోస్ ఎలా మెయిన్ టెయిన్ చేయాలన్నారు. దాని గురించి సీరియస్‌గా ఆలోచించాలి ఈ 3 మాసాలు బి డి ఓలు, సమితులు పరిషత్తులు ఎక్కే ఒక కార్యక్రమం చేయవలసి ఉంటుంది. కరువు నివారణ సమస్య మీద సర్పంచ్, ఎం. ఎల్ ఏ కలెక్టరు అందరు ఉద్యోగులూ దృష్టిని కేంద్రీకరించి రాష్ట్రి ప్రజానికం కరువు బాధ పడకుండా తీవ్రమైన కార్యక్రమం తీసుకోకపోతే తీవ్రమయిన పరిస్థితి వచ్చేటట్లు కనిపిస్తున్నది. అందుకోసం ఓయ్యం ఆఫీసర్ ప్రొక్యూరుమెంటు, డిస్ట్రిబ్యూషను ప్రభుత్వం తీసుకుని అందరికీ అందేటట్లు స్టెప్స్ తీసుకోవాలని మనవిచేస్తున్నాను ఏదో 2 మాసాల్లో అయిపోతుందనుకొంటే ఈ నాటి పరిస్థితి అట్లా లేదు. మిల్లర్స్ దగ్గర ప్రభుత్వానికి యివ్వవలసిన కోటా వుంది. అది తీసుకోవాలి ఇనాం భూస్వాముల దగ్గర, వ్యాపారస్థుల దగ్గర వున్న ధాన్యము విషయములో ఒక ఆర్డినెన్సు ప్రకటించి ఆధాన్యాన్ని అంతా తీసుకొని కేంద్ర ప్రభుత్వ సహకారముతో మనము సప్లయి చేయగలుగుతాము. అందువల్ల దానినిగురించి సీరియస్‌గా

ఆలోచించాలని కోరుతున్నాను. ప్రతి మంత్రి రాళ్ళు పాతడానికి పూజలు చేయడానికి కాకుండా ఇదే కార్యక్రమం మీద తిరిగి కరువు వాత నుంచి బయటపడవేయడానికి చర్యలు తీసుకోవాలి. అవి అమలు జరుగుతున్నవా లేదా చూసినపుడే వార్ ఫుటింగ్ పైన ఎదుర్కొన్నవారమవుతాము కేవలము డబ్బు కేటాయించినందువల్ల సాధ్యమవదు అందువల్ల తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను Till this day the total releases are Rs. 3 crores and 25 lakhs.

(శ్రీ పి వి. నరసింహారావు :—అధ్యక్షా, 78 మంది గౌరవ సభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు ఇంకా చాలమంది వున్నారు బహుశా ఈ రోజు హైదరాబాదులో వున్న సభ్యులతో ఎవ్వరూ కూడ మాట్లాడను అనుకొన్నవారు లేరు. అందరూ మాట్లాడాలనే అవసరమును గుర్తించి కుతూహలముతో, ఆదుర్దాతో వున్నారనే మాట నిర్వివాదము. కాదనడము లేదు మీరు 2, 3 నిమిషాలు టైము యిచ్చినవారు మాత్రము చాల చక్కగా కట్ అండ్ డ్రైగా పాయింట్సు చెప్పినందుకు సంతోషిస్తూ వారికి కృతజ్ఞత తెల్పుతున్నాను ఇది ప్రభుత్వము గుర్తించిన విషయము ప్రభుత్వాన్ని గుర్తించేనే విషయమే లేదు రాష్ట్రీ వ్యాప్తముగా ఈ నాడు మా పరిస్థితులు ఏర్పడినవి అనే దానిని పదే పదే చెప్పవలసిన పని లేదు. కొన్ని ప్రాంతాలలో రెండవ కరువు, మరి కొన్ని ప్రాంతాలలో మూడవ సంవత్సరం వచ్చిన కరువని అంగీకరిస్తున్నాను మనకు గత 2 సంవత్సరముల అనుభవము వుంది ఒక సంవత్సరం కరువును భరించడము కష్టమైనపుడు 2 సంవత్సరముల కరువు అతరువాత 3 సం.ల కరువుభరించడమనేది దాదాపు అసాధ్యమైన పని. కొన్ని రైతులలో దేవుడు యిచ్చిన ఓపిక వుంది కాబట్టి వారు భరిస్తున్నారు కాని లేకపోతే చాల దుర్భరమైన విషయమని అంగీకరిస్తున్నాను. ఇప్పుడే వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు మన రాష్ట్రీములో కొంత ధాన్యపు నిల్వలు వున్నవి కొంత కేంద్ర ప్రభుత్వము నుంచి తెచ్చుకోబోతున్నాము ఇంతవరకు తెస్తున్నాము 20 వేల టన్నులు ఇప్పుడు యిస్తున్నారు ఇంకొక 8 వేల టన్నులు యివ్వడానికి సిద్ధపడ్డారు వారికి నచ్చచెప్పి ఇంకా పెంచుకొనడానికి అవకాశము వుంది మన దగ్గర వున్న నిల్వలు, బయటనుంచి తెచ్చుకొనేవి కలిస్తే ప్రజలను పోషించడానికి వీలవుతుంది లేకపోతే కాదు మన రాష్ట్రీములో వున్న నిల్వలు మనకు అందుబాటులో లేకపోతే కేంద్ర ప్రభుత్వము నుంచి వచ్చే ధాన్యమువల్లనే మనము అందరిని పోషించజాలుతామనేది సాధ్యము కాదనేది స్పష్టము మంచినీటి కొరత వుంది గత సంవత్సరములోనే 14, 15 రిగ్సు వార్ ఫుటింగుతో తెప్పించాము అవసరమైన చోట్లకు పంపించాము పాత రిగ్స్ పని చేయడము లేదు కొత్తవి కావాలనే డిమాండు ప్రతిచోట నుంచి వస్తున్నది రిగ్ కావాలని కోరిక ఎక్కడనుంచి తెలిపారో అక్కడకు పంపించడము జరిగినది 1,2 రిగ్స్ ఏమైనా వుంటే హైద్రాబాదు చుట్టుపట్ల పని చేస్తున్నవి వరంగల్లు గురించి ఎంతో ఆందోళన కరమైన విషయము వుంది ఆ పట్టణానికి సరఫరా చేస్తున్న ధర్మసాగరం చెరువు దాదాపు ఇప్పుడు ఎండిపోయే స్థితికి వచ్చినది వరంగల్లులో ఎన్ని బోర్స్ వేసినప్పటికి 5, 6 లతుల

గాలన్ల కన్న భూమిలోపలి నుంచి తీసే పరిస్థితి లేదు వారికి ప్రతి రోజు 30 లక్షల గాలన్ల నీరు అవసరము ఇవాళ ఉదయము వరంగల్లు కలెక్టరు వచ్చారు 3, 4 గంటల క్రితమే వారితో మాట్లాడి నాకు ఆ పట్టణము గురించి కొంత తెలుసు కాబట్టి కొంత ఇన్ఫర్మేషను వారికి ఇచ్చి కొన్ని మార్గాలు సూచించి పంపించాను మాణిక్ రావుగారు కూడ నాతో కూర్చొని చర్చించారు. కావలి, తిరుపతి మునిసిపాలిటీ లలో నీటి ఎద్దడితో చాల యిబ్బంది పడుతున్నారు. నీటి ఎద్దడి ఆ ప్రదేశాలలో ఎప్పుడూ వుంటున్నది క్రానిక్‌గా వుంటున్నది ఇప్పుడు దుర్భర పరిస్థితికి చేరుకొన్నది, ఈ నీటి ఎద్దడిని వార్ ఫుటింగ్ అన్నా అనకపోయినా అత్యవసర ముగా జరగవలసిన కార్యక్రమముగా చేయడానికి పూనుకొంటున్నాము అనే దానిలో ఎలాంటి సందేహములేదు. రిగ్స్ పంపిస్తున్నాము కాబట్టి బావులు త్రవ్వడము మానుకోవాలని ఆర్డర్సు వేశారా అని వెంకటేశంగారు ఒక మాట అన్నారు. కనుక్కొన్నాను. ఇప్పుడు అటువంటి ఆర్డరు లేదని మనవి చేస్తున్నాను కొన్ని ప్రాంతాలలో నీరు పడని చోట ఈ కరువు కాలములో బావి త్రవ్వడానికి ఖర్చు పెట్టడము కంటె రిగ్స్ ద్వారా వేయిస్తే మంచిది అని కొన్ని ప్రాంతాలకు ఉత్తర్వులు జారీ చేయడము బదిగింది. దానిని సవరించు కొనడము జరిగింది వీలైన చోట్ల ఈ కార్యక్రమాన్ని సాధించవలసినదని చెప్పాము నీరు పడని ప్రాంతాలకు రిగ్స్‌ని కేటాయించడము జరుగుతున్నది. 7 వేల బోర్స్ వేయాలని అనుకొన్నాము ఆ ప్రకారము కార్యక్రమము సాగు తోందని మనవిచేస్తున్నాను 1 ఆగస్టు నుంచి ఈ రోజు వరకు రిలీజ్ అయిన డబ్బు 3 కోట్ల 25 లక్షలు ఒకసారి 1 కోటి, ఒకసారి 1½ కోట్లు, ఒకసారి 75 లక్షలు. ఇందులో కేవలము మంచినీటికి కేటాయించాము 75 లక్షలు డిస్ట్రెస్ తక్కావీ కోసము కేటాయించడము జరిగింది. ఇప్పుడున్న పెద్ద బాకీలు చెల్లించడానికే కొంత డబ్బు పోతుందని గౌరవ సభ్యులు చెప్పిన మాట నిజము ఇదివరకటి బాకీ లను చెల్లించి మరికొన్ని బాకీలను పెట్టి కార్యక్రమాలు సాగించడానికి ఏమి అభ్యంతరము వుండదు వచ్చే 3, 4 రోజులలో సెంట్రల్ టీమ్ వస్తుందో ఆలస్యము అవుతుందో చెప్పలేను 3, 4 మంది రావాలి వారు రావడములో 4 రోజులు ఆలస్యమైనందువల్ల మన కార్యక్రమము ఆగిపోతుందనేది లేదు అలాంటి పరిస్థితి వుంటే టెలిగ్రామ్స్ పంపించి వున్నదానిలో డబ్బు కేటాయిస్తామని మనవి చేస్తున్నాను వారు వచ్చేవరకు వేచివుండడము జరుగదు. గత సంవత్సరం విషయము సభకు మనవిచేశాను. జూన్ ఆఖరువరకు ఈరాష్ట్రంలో ఈ కరువు కొరకు 27, 28 కోట్లు ఖర్చుపెట్టాము. మనం చేయగలిగినదానిలో లోపము చేశామని కాదు. 28 కోట్లు ఖర్చుపెట్టాము ఇప్పుడు కూడ మనము ఖర్చుపెట్టడములో గాని, డబ్బు తేవడములోగాని లోపము వుండదు. ఉన్నంతలో మానవ ప్రయత్నం ఎంతవరకు చేయడానికి అవకాశము వుంటుందో ప్రభుత్వము తరపున అంతమాత్రము చేయడము జరుగుతుంది. ఎలాంటి లోపము జరుగదు.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఇదివరకు కోటి రూపాయలు జిల్లాలకు పోయినపుడు కూడ పర్క్స్ కంటిన్యూ చేస్తారు. వెంటనే ఇన్‌స్ట్రక్షన్సు పోతాయి అన్నారు.

కాని డబ్బు కేటాయింపు రాలేదని, ఇన్‌స్ట్రక్షన్స్ ఏమీ ఇక్కడనుంచి రాలేదని కలెక్టర్లు చెబుతున్నట్లు మన గౌరవసభ్యులు చెబుతున్నదానినిబట్టి తెలుస్తున్నది

(శ్రీ పి. వి నరసింహారావు:— కేటాయింపుకు ఉత్తర్వులు జారీచేయడము జరిగింది టెలిగ్రామ్స్ ద్వారా పంపించడము జరిగింది ఇక్కడ చర్చించిన తరువాత ఏమీ ఇబ్బంది వుండదు. ఎవరైనా కలెక్టరు అచ్చుపడి వారిం రాలేదంటే అది సరియైన విషయము కాదు కార్యక్రమమును కొనసాగించాలని చెప్పాము. తప్పకుండా కొనసాగిస్తారు ఇది వసూళ్ళగురించి చెప్పారు, ఇప్పుడు స్పష్టంగా ఏమి సందేహం లేకుండా చెబుతున్నాను. With the exception of rich defaulters nobody will be touched for collection of arrears అని వుత్తర్వు కూడా జారీ చేయడం జరుగుతుంది యీ టర్మినాలజీ, యీ మాటలతో జారీచేస్తున్నాము, ఇదివరకు మేము యిచ్చినటువంటి వుత్తర్వులో కూడా ఎక్కడ ఎవరిని వేధించి, పరిస్థితులను గమనించకుండా వసూలు చేయుమని చెప్పలేదు, ఎక్కడ ఏకలక్టరును అడిగినా నేను అలా చేయడం లేదని చెప్పడం జరిగింది, చేస్తున్నారని సభ్యులు చెప్పడం జరిగింది, కనుక ఆ మీమాంస అనవసరము, యీ పదాలతో With the exception of rich defaulters others should not be touched for collection of arrears అని చెబుతాము

(శ్రీ మహమ్మద్ రజబ్ అలీ — వంద రూపాయలు శిస్తు కట్టే వారినో మరొకటినో కేటగారికల్‌గా గతములో చెప్పిన ఘటనలు వున్నాయి వంద, 50, 10 రూపాయలు అని ఏదో ఒకటి చెబితే బాగుంటుంది మీరు అన్నమాట నిగూఢమైన పద్ధతిలో వున్నది, దాని డిఫినేషన్ ఎట్లా?

(శ్రీ పి. వి నరసింహారావు:— నేను చెప్పిన దానికంటే చాలా తక్కువ అడుగుతున్నాను. Except rich defaulters అంటే ఎవరికి భూమి ఎంత వున్నా, వేరే వనరులు వున్నటువంటివాడు, మిల్లులు పెట్టుకున్నవాడు, సినిమాలు పెట్టుకున్నవాడు, డబ్బు యివ్వగలిగినవాడు, ఆదాయము వున్నటువంటి మనిషి, అటని నుండి వసూలు చేయండి, రైతులను అడగవద్దు అంటాను అని చెబితే వంద, 50 రూపాయలు అంటే ఎట్లా?

(శ్రీ బి ఎల్లారెడ్డి:— సామాన్య రైతుల పంపుసెట్లు తీసుకునిపోయినారు.

(శ్రీ పి వి నరసింహారావు. — వెంటనే వాపసు యిప్పిస్తాము లెండి, దానిక అభ్యంతరము లేదు. ఈనోటు ఏదైతే సర్క్యులేట్ చేశామో, దానిలో వెంటనే చేయవలసిన కార్యక్రమాల గురించి చేయబోయే కార్యక్రమాల గురించి చెప్పాము ఇవి అన్ని వున్నప్పటికీ డబ్బు వున్నప్పటికి, స్కీమ్సు వున్నప్పటికీ గౌరవ సభ్యులు చెప్పినట్లు యీ యంత్రాంగము దానికి గేరప్ కావలసిన అవసరం వుంటుంది వారిలో తక్షణ చర్యలకు పూనుకోడానికి, వుత్సాహము అనండి, అవసరము అనండి ఆ భావము పుట్టించవలసిన అవసరం వుంది ఇప్పుడు మంత్రులందరు యీ పనిమీదనే వుండాలని చెప్పారు, లేకపోతే పంచాయితీరాజ్ సంస్థలు, అన్ని తక్కిన కార్యక్రమాలు జరిగినా జరగకపోయినా యీ కార్యక్రమాలు జరుపాలని అనేక సూచనలు చేశారు, ఈ సూచనలన్నింటిని పరిశీలించి

రేపో ఎల్లుండో, రెండు రోజుల్లో దీనిని వార్ ఫుటింగ్ పద్ధతిన తక్షణమైనటువంటి కార్యక్రమాలుగా ఏమి జాప్యం జరుగకూడని కార్యక్రమాలు ఎట్లా రూపొందించాలనేది ఆలోచించి రెండు రోజుల్లో దానిని పూర్తిచేస్తాము. ఆర్డర్సు యిప్పడము జరుగుతుంది, తరువాత మంత్రులుగాని అధికారులుగాని దాని పర్యవేక్షణకై వెంటనే బయలుదేరుతారు. కార్యక్రమాలు సాగిస్తారని మనవిచేస్తున్నాను. అందుకని యీనాడు మనము ఎదుర్కొంటున్న సమస్య పార్టీలకు రాజకీయ అభిప్రాయాలకు అతీతం అని నేను అనుకుంటున్నాను, కేంద్ర ప్రభుత్వమువారు యిదే అనుకుంటున్నారు, మిండేగారు వచ్చినప్పుడు అధికారులతో అధికారులతో బాగా చర్చించాము, అన్ని విషయాలు చర్చించాము, ఇంకొక విషయము కూడా వారి అనుమతితో యిక్కడ చెబుతున్నాను, అనలు ఒక పంట పోయింది, యీ పంట పోయిన తరువాత వచ్చే పంట అయినా సక్కగుంచుకొని, యీమధ్యన ఏమైనా వర్షం వస్తే నీటి వనరులు కన్పించినట్లయితే ఆరబ్బీ పంటలో యిప్పుడైన నష్టాన్ని పూడ్చుకోడానికి ప్రిప్లాన్ చేయవలసిన కార్యక్రమము, అది అప్పుడు అనుకుంటే గాదు, గనుక యిప్పటినుండి చానికి కార్యక్రమము వుండాలి దానిని ప్రాజక్టు చేసుకుని యీ కార్యక్రమము చేయబోతున్నామని వారికి చెప్పాము. ఆ కార్యక్రమాలను క్రోడీకరించి వారికి పంపించడము జరిగింది మూడు నాలుగు కార్యక్రమాల గురించి ప్రభుత్వము శ్రద్ధ తీసుకుంటుంది. ఒకటి గత అయిదారు సంవత్సరాల క్రితము స్వర్గీయ ఎ సి సుబ్బారెడ్డిగారు, పి డబ్ల్యు డి మినిస్టరుగా వుండిన సందర్భంలో కొన్ని లిఫ్టు యిరిగేషను స్కీమ్సును సర్వే చేయించి పెట్టారు. ఆ సంఖ్య జ్ఞాపకము లేదు 100, 150 చేయిస్తే 70, 80 తక్షణమే చేయడానికి ఫీజిబుల్ ఎక్నామిక్ అని క్లియర్ చెప్పారు ఆనాడు ధనాభావము వల్ల చేయలేదు. వాటిలో ఎన్ని వీలుఅయితే అన్ని కనీసము యీ రబ్బీ కాంపెన్‌లో పనికివచ్చేవి,– దాదాపు అవి అన్ని జీవనదుల మీద ప్రపోజ్ చేయడం జరిగింది. మళ్లీ పున:పరిశీలన చేసి వాటికి ఫస్టు ప్రయారిటి యివ్వడం జరుగుతుంది ఎందుకంటే అవి పర్మనెంట్ ఎసెట్స్, గౌరవ సభ్యులు చెప్పినట్లు వూరకనే రోడ్సు మీద మన్ను పోయడం కన్న చిన్న చిన్న మైనర్ యిరిగేషన్ స్కీమ్సును తీసుకొని కుంటలు, చెరువులను అక్కడక్కడ వెంటనే మరమ్మత్తు చేయవలసిన అవసరము వుంది, అయితే అందులో ఒక ప్రమాదము వుంది, కార్యక్రమము ప్రారంభించిన 15 రోజుల తరువాత పెద్ద వర్షము పడితే అది నిండిపోతే ఎంత పని జరిగిందో తెలుసుకోవడం కష్టం అవుతుంది. డబ్బు దుబారా అయిందా అంటే కాదనడానికి వీలుండదు, అందుకని యిటువంటి కార్యక్రమాలన్నింటిని ఫిబ్రవరి తరువాత జూన్ కంటే ముందు నాలుగు అయిదు నెల్లలో పూర్తిచేస్తారు. ఇప్పుడు తీసుకునేకార్యక్రమము రోడ్సు, అవి ఎందుకంటే– అవి కనబడుతాయనే వుద్దేశము, చెరువులు, కుంటల కార్యక్రమము తీసుకోవడంలో యీ ప్రమాదము వుంది గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా యీ మాట చెప్పారు గాబట్టి ఒక ధైర్యముతో రిస్కు తీసుకొని పూనుకుంటాము, వారికి చెబుతాను, పోనీ చూద్దాము, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ వుంటే బహుశ: ఎక్కడైనా మునిగిపోయినప్పటికి, అన్ మెజరబుల్ అయినప్పటికీ చానిగురించి ఒక నిర్ణయము

తీసుకోవచ్చు ఆ కార్యక్రమాలు ముందుగా తీసుకోవాలని చెప్పడానికి సిద్ధముగా వున్నాను

(శ్రీ కె రంగదాసు:— కొత్త స్కీమ్సు చాలా వున్నవి, ఫీడర్ చానల్స్ స్కీమ్సు వున్నవి. అవి మునిగిపోయేవి గావు, మంజూరు చేసినవి వున్నవి. వాటిని టేకప్ చేయవచ్చుగదా....

(శ్రీ పి. వి. నరసింహారావు:— వర్షముపడితే ఏమార్క్సులేకుండాపోతాయి. బంటోలుత్రవ్వితే అది నిండిపోతుంది, మట్టిపోస్తే కొట్టుకుపోతుంది, కట్టమీదవేస్తే క్రిందికి జారిపోతుంది యీపరిస్థితులలో వేసినవాడు నష్టపడడమో ప్రభుత్వము నష్టపడడమో ఎవరునష్టపోయేది తెలియకుండా దుబారాఅనేమాటవస్తుంది, ఇదివరకుచేసినచోట్ల యిలాంటి సంఘటనలు జరిగాయి. పదిరూపాయలుచేసి వందరూపాయలుచేశాను అని ఆమనిషి అంటే కాదనలేము అసలుఏమిచేయలేదుఅంటే అది కాదనలేము, ఏదినిజమో తెలుసుకోవడం కష్టముఅవుతుంది, ఆప్రమాదమువుంది అయితే యిప్పుడు అది అవసరము అనుకుంటున్నాము గాబట్టి యీమాత్రమురిస్క్ తీసుకోవడము సబబుఅనుకుంటున్నాను గౌరవసభ్యులు చెప్పినఅభిప్రాయాలను పురస్కరించుకొని యీసారి అట్లా చేయమని ఖచ్చితంగా చెప్పడంజరుగుతుంది.

ఒక గౌరవసభ్యుడు: —ఏరోజుకుఆరోజు కొలతలువేయవచ్చుగదా.

(శ్రీ పి వి. నరసింహారావు:— ఏరోజుకు ఆరోజు వీలుపడదు ఒకబ్లాకులో 200 వర్క్సు ప్రారంభిస్తే చెక్ చేయడానికి 200 మందిలేరు ఏమైనాసరే, చేయాలనుకుంటున్నాము. ఇంతో అంతో రిస్క్ వుంటుంది ఇంకొక ముఖ్యమైన కార్యక్రమము ఏమంటే గత కొన్నిసంవత్సరాలుగా ఎలక్ట్రిసిటి బోర్డువద్ద డబ్బులేకపోవడమువల్ల ఎన్నోగ్రామాలలో ఎనర్జయిజేషన్ ఆఫ్ న్యూ వెల్స్ జరుగలేదు అనేకభావులకు దరఖాస్తులుయిచ్చి డిపాజిట్లు కట్టినా కూడా యివ్వడంలేదు ముఖ్యంగా ఆంధ్రప్రాంతములోగత రెండుసంవత్సరాలుగా కొత్తగా ఎనర్జయిజేషన్ జరుగలేదు. తెలంగాణా స్పెషల్ ఫండునుండి యిక్కడ కొన్ని కొన్నిచేశారు, వాటికికూడా కొన్ని టెక్నికల్ యిబ్బందులువచ్చాయి. అనికూడా కుంటుపడినవి, యీకార్యక్రమము కొత్తగ్రామాలలో తీసుకోవడముకన్న వున్న గ్రామాలలో ఎనర్జయిజుచేసే కార్యక్రమము పెద్దఎత్తున తీసుకోడానికి మనకు సహాయము లభిస్తుందనే ఒకసూచన కనబడుతోంది, అదికూడా తీసుకుంటామని మనవిచేస్తున్నాను రేపు గౌరవసభ్యులను, పెద్దలను పిలిచి యీసమస్య ఏవిధంగా ఎదుర్కోవాలి, ఏవిధమయిన విచక్షణాభావములేకుండా ఏకయికలత్యంగా పెట్టుకుని మనరాష్ట్రంలో ఏవిధమయిన అలజడిలేకుండా, దుబారాకాకుండా ఎంతవరకూ సాధ్యమవుతుంది, ప్రజలు ప్రభుత్వమూకలిసి ఎంతవరకూ సాధించడానికి వీలవుతుంది, ఇదమిద్ధంగా ఖచ్చితంగా మనకార్యక్రమాలు స్పిల్ అవుట్ చేయడానికి రేపు గౌరవసభ్యులను పిలిచాను రేపు పదిగంటలకు వారందరితోనూచర్చించి రెండురోజులలో ఒక సమగ్రమయినసధకాన్ని తయారుచేస్తామని మనవిచేస్తున్నాను. ధరల పెరుగుదలనుగురించిచెప్పారు, ఫెయిర్ ప్రయిస్ షాప్సుగురించి చెప్పారు. ఎనిమిదివేలు, తొమ్మిదివేలు షాప్సుంటే సంఖ్యలోఏమీలేదు 20 వేలటన్నులు

ఆహారపదార్థాలు ఒకలెక్కగాఉంది, 20 వేల టన్నులధాన్యంపంచితే షాప్స్ ఎక్కువఅయితే ఫైరుషాపు సప్లయి తక్కువ అవుతుంది. షాపు తక్కువఅయితే ఫెర్ షాపు సప్లయిఎక్కువఅవుతుంది. ఎక్కడెక్కడయితే అవసరమనితో స్తే అక్కడల్లా పెంచుతాముషాపు మా ప్రాంతంలో 8 ఉన్నాయి 4 షాపు ఉన్నాయిఅన్నారు. కొన్నిచోట్ల నాలుగయిదు గ్రామాలకుకలిసి ఒకదుకాణం ఉండేట్లుగాను, పంచాయితి అయితే ప్రత్యేకంగా ఒకదుకాణంఉండేట్లుగానూ యీవిధంగాకొలిచిచేయడమంటె కష్టము ఏజన్సీప్రాంతాలలో గ్రామాలు దూరదూరంగాఉంటె అదనంగా షాపు పెట్టడంఅవసరం అన్నీ రెవ్యూ చేసి పరియాలో ఒక్కొక్కషాపుకు వెళ్ళాలంటె ఎంతదూరం వెళ్ళాలో ఆన్నీ రి-ఓరియంటేషను చేస్తామని మనవిచేస్తున్నాను లోపంలేకుండా చేయాలనే ప్రభుత్వఉద్దేశము ఒక్కొక్క ఊరిగురించి చెప్పడమంటెకష్టము ఇది రాష్ట్రీ వ్యాప్తంగా ఉన్నసమస్య తరువాత రెండు జిల్లాలను కరువుప్రాంతాలనుంచి మినహాయించమని నేనుచెప్పినట్లుగా ఆరోపించారు నేను ఆలాగ చెప్పలేదు రాష్ట్రీవ్యాప్తంగా యీసమస్యఉందని సిండెగారికిచెప్పాను. నేనుడెల్టాప్రాంతంలో 20-30 శాతం మైనస్ వున్నదన్నాను యీరెండుజిల్లాలుతప్ప మిగిలినవిపూర్తిగా డ్రాట్ ఎఫెక్టెడు ఏరియాస్, యీరెండుజిల్లాలు పార్షియల్లి డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్ అని అర్థంచేసుకున్నారు. నేను కృష్ణా, వెస్టుగోదావరి జిల్లాలకు అపచారంచేశానని వంకాసత్యనారాయణగారు ఆపాదించారు. డెల్టాప్రాంతంలో ఇప్పటికి 80 శాతం ట్రాన్స్‌ప్లాంటేషను అయిందని నేనుచెప్పాను.

(శ్రీ) డి వెంకటేశం: —పుడ్ కార్పొరేషనుకు బాకిపడ్డడబ్బు వసూలు చేయడానికి పార్టీస్‌కు ఆరస్టు వారంటులు జారీ చేస్తున్నారు. ఆ అప్పులు ఆపుచేయించడానికి ప్రయత్నిస్తారా ?

(శ్రీ) పి. వి. నంసింహారావు: —చూదాము

MESSAGES FROM THE COUNCIL

re: THE INDIAN TREASURE TROVE (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1972.

re: The Andhra Pradesh (Andhra Area) Tenants and Ryots Protection (Amendment) Bill 1972.

Mr. Speaker:—There is a message to be conveyed to the House.

MESSAGE

"In accordance with Rule 50 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith the Indian Treasure Trove (Andhra Pradesh Amendment) Bill, 1972 which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 31st July, 1972 and transmitted to the Legislative Council for its recommendations, duly signed by

me and state that this House has no recommendation to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill."

This is from the Chairman of the Andhra Pradesh Legislative Council.

There is another message from the Chairman :

MESSAGE

"In accordance with Rule 150 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith the Andhra Pradesh (Andhra Area) Tenants and Ryots Protection (Amendment) Bill, 1972 which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 31st July, 1972 and transmitted to the Legislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendation to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill."

9-40 P.M.

Now the House stands adjourned and will meet again on 28th August, 1972 at 3 p.m.

(The House then adjourned till Three of the clock on Monday the 28th August, 1972.)